హాతరంగ సముదాయ భయంకరంబగు దుఃఖసముద్రంబున
నెట్లు ద్రోయంబడియె। నెరింగింపవలయుననిన వివేకుండయ్యం
గనతో నిట్లనియె। గీ॥ నీవు సూక్ష్మ దర్శినివి జీవునకు దృష్ట
మైన ప్రకృతి బంధమనృతమగునె। లేవుబంధనములు జీవునక
నుచు వే। దాంతములు వచించుటనృతమగునె॥ ఉ। జీవుడునై
జదీప్తి విలసిల్లును సంసృతిలేనివేళస్వా। భావికమైన దీప్తినె
డబాయును సంసృతినున్నవేళనా। నావిధరత్నజాతి మలినత్వ
ము జెందిన యట్టిరీతిరా। జీవదశాత్మ వాస్తవరుచిం గనుప
ట్టునె వేయునేటికిన్॥ క॥ దైవగతిన్ సంసారము। జీవునకుం లభించు

విడుచు జీవునిమరలం। దైవానుగ్రహావశమున। దేవివాస్తవ
మునీకు దెలిపితినిసుమీ ॥ వ॥ అనిసుమతి వివేకున కిట్లని యె॥
గీ॥ పరమకారుణికుండైన పద్మనాభు। డింతపర్యంతమును దుఃఖ
హేతువైన। ఘోరసంసార వార్ధిలో గూలియున్న। జీవుని
సముద్ధరణమేల జేయడనిన॥ వ॥ వివేకుండయ్యంగనతో నిట్లని
యె। సనాది నిజకర్మరూపంబైన యవిద్యా ప్రభావంబున కను
గుణంబుగా బ్రవర్తించు జీవుండు పరమేశ్వరు చేత సంసారం
బు బ్రవేశించు। గ్రమ్మర తత్పరమేశ్వరానుగ్రహంబున నుద్ధ
రింపంబడు। గలహ కల్పనాజనిత విషమ వ్యాపారాది లీలల
వలనను దయాపరిగ్రహణ జనిత కౌతుకాది లీలల వలనను
పరవశ స్వభావుండగు పరమేశ్వరుండు స్వకృపాజనిత సుకృత
లక్షణంబున గీటకృతలిపిన్యాయంబేర్పడ సమీపంబున బ్రవే
శించుజీవుని రక్షించు బుద్ధిపూర్వకా బుద్ధిపూర్వకంబుల మర
లింప వాటంబుగాక నియతక్రమంబునం బ్రవహించు సుఖ
దుఃఖ వాహినీ ప్రవాహంబునం బడినజీవుల నుద్ధరించి యప్ప
రమపురుషుండు మోదంబునం జెందుననిన సుమతి యిట్లని
యె॥ గీ॥ క్షితిననాదియైన గతకాలమునను లే। నట్టిమోక్షగతి
యనంతమైన। భావికాలమందు జీవునికేరీతి బరిణమించు దెలి
యబలుకుమనిన ॥ గీ ॥ ఉవిద నిగమ శిఖా ప్రమాణోక్తులకువి।
రోధగతి నూహసేయు మర్త్యులవచోవి। శేషములరీతి నీవు
వచించినట్టి। భాషణంబులు నా చెవిబడియె నిపుడు॥ గీ॥ వనిత
కాలస్వభావ దైవ ప్రముఖము। లందు గారణ మెయ్యదో
యనుచు దెలిసి। నట్టిమునులును జింతింతు రాత్మలందు। నిర్ణ
యము సేయుటకును సందేహపడుచు॥ సీ॥ సతియవిద్యాకర్మ

చక్రమై ప్రతిజననాది చిత్ర ప్రవాహంబు నగుచు । బరగు కా
లమునందు బహువిధ కార్యముల్ మునుకొని పరిపక్వమున
ను జెందు । తత్పరిపాకలబ్ధస్వాపకాంక్షుడై గురుకృపాకర్షణాన్వి
తుడగుచు। ముక్తిగోరును ముముక్షుడొక్కడు దశేం
ద్రియఖముఖముహానన దితిజవరుడు। కూటసంసార జలనిధి గుప్త
మైన। లంకయను మేనులోనుంచి పొంకమణప। హనుమదా
చార్య కృపను జీవాత్మభూసు। తాత్మచందంబు నను మోద
మందకున్న ॥గీ॥ బ్రహ్మనామపురము బహుదురితద్వార। యు
తము తత్వరాధిపతి ఖలేంద్ర! యాధికృతులమీద నఖిలంబు ని
ల్పితా। నూరకున్న జెరుతు రొగినివారు॥ వ॥ అనినవివేకునకును
మతి యిట్లనియె॥ గీ॥ దేహన విహితమైన గృహములోనున్న
యుష్మార్తి జెందుచున్న యాత్మనప్ర। మత్తుడగుచు ధీసమన్వితు
డై యేల। గామకొనడు తాజిగమియబూని। క॥ అనినవివేకుడు
సుమతిం। గనుగొని యిట్లనెన నాదిగాదారాగాం। బునిధియ
డిదాటశక్యమె। వనితా యెవ్వరికైన వసుమతిలోనన॥
చ॥ స్థిరతరరత్నకుడ్యముగటిక రహిభిన్నముగానిజీవపు॥ద్వార
త్రిగుణోరుతూలికగరంబునబూనిన శౌరిశిల్పిచే। నరయ బ్రవేశ
పెట్టబడినట్టి చరస్థిరరూపభేదభా। సురతరచిత్రముం ద్రిరుచి శో
భితమై వహియించునిం పుగన॥ క॥ అనినసుమతిపతితోని। ట్లనె
నుత్తముడగు భర్తనసనుకూలగతిం జొనపక యేలయు పేక్షిం। చె
ను బుద్ధివివేక తెలియజెప్పవెయనినన॥ వ॥ అనినవివేకుండిట్లని
యె॥ గీ॥ తరుణిబుద్ధికి దెలియని ధర్మమార్గ। మించుకంతైన
లేదు మహీతలమున। బతికివారాదరాదని ప్రతిదినంబు। ము
గుదగితినూరకుండు నత్మోదమునను॥ మ॥ పతిమార్గస్థితిచ్యుతైన

దమ్మి వెతముంపఁ సుప్తమైనట్లును। ధృతితో రాహువుపర్వకా
లమున భర్తఁ బట్టినన్ రాత్రిని। ద్ద్యుతిమైనట్లు మనీషభర్తఁకు
హానా యోగార్తిఁ జేగుందని। వ్యర్తియుఁ సుప్తయునైన చం
దమున దాసుండుం బయోజానన్నా। కయ్యు అనినసుమతియిట్టులనె
వివేకునితోడ। బుద్ధియుక్తుఁడైన పురుషునకును। బంధమెట్లువ
చ్చెబంధపీడితునకు। జగతిమోక్షమెట్లు సంభవించు॥ క॥ అని
నవివేకుఁడు సుమతిం। గనుగొని యిట్లనియె నాది కారణముఖ
లం। బును దెలిసినట్టినీకున్। వినుపించెద వినుము కరుణ వెలయ
లతాంగియ్యు మ॥ అనిరుద్ధస్థితినొప్పు పాపపరిపాకా యాతసం
సారసం।జనితార్తిఁ బడి గుందు జీవుడు సమంచద్భక్తిసంయుక్తు
డై। సను వత్సంసరణార్తిఁ బాసి పరమానందంబునం జెందు విష్ణు
నిర్హేతుక జాయమాన కరుణానూన ప్రభావంబునఁ॥

వ॥ అనినవినిభక్తిప్రకారంబెరిగింపుమనిన। సుమతితోవి
వేకుండు క్రమ్మర నిట్లనియె॥ గీ॥ మానకామాది పీడితుండైన జ
నుడు। బహుపిశాచగృహీత శాబకునిరీతి। వేదసిద్ధనరోత్తమ
వీక్షణమున। నిపుణపద్ధతిగైకొను నీరజాక్షి॥ గీ॥ మనుజునకు
విధివశంబున ననఘుఁడైన। సద్గురుని కృపవచ్చిన సమయము
నను। గొమ్మమోక్షాంతమైన సద్గుణములెల్ల। బరిణతినిబొందు
సందేహపడగవలదు॥ మ॥ స్వవశాన్య పతిపాతభీతి పరుషస్వ
ర్వాపదుర్వ్యాసనా। నవపాశోదిత బంధనాతురఁడయి దైన్యం
బందు జీవాత్మకుఁ। భువిసిద్ధించు నిరంతరాయకరుణాంభోరా
శియైనట్టినా। తత్పాదంబులయందు భాగ్యగతిచేతఁ భక్తివ
ర్ధ్యాసనా। గీ॥ శమదమాదులు యాజకశక్తిఁజూప। నాత్మను
బరాత్పరునకు హాస్యంబుచేసి। నీవు పత్నివిగాజేతు నేను మఘు

ము। బద్ధుడగు జీవుడపవర్గపదవి జనగ॥ చ॥ అరయగనాత్మ
రక్షణభరార్పణ యోగమొనర్చు దేహికిం। గరుణనపూర్వసం
స్థితిదగందయచేసి జగత్ప్రవర్తన। స్ఫురదమరు శక్తిగల్గినవిభుం
డు రమారమణుండు వేడ్కదద్దు। రితపరంపరల్ దొలగద్రో
యునిరంకురవృత్తిబూనగ॥ క॥అనినసుమతివివేకుని। గను
గొనియిట్లనియె ముక్తికాలంబిజీవుని కెప్పుడుకాగలదో। యు
నినందత్సుమతితో నతండిట్లనియెన్॥ గీ॥ దుస్సహానాదిసంసా
రదుఃఖజలధి। మగ్నుడైనట్టి జీవుండు మగువజగతి। నుద్ధరింప
గబూను దానొక్కకార। ణమున దెలిపెదదత్కారణంబు విను
ము॥ క॥ నిరపాయగురునిదర్శిత। హరిసురుచిర కరుణయను
మహానిశ్రేణిం। బురుషుడెగి నెక్కుచుండిన। బరిశుద్ధంబైనసత్వ
పదవిం జెందున్ ॥ గీ॥ జనులకీప్సితము లొసంగుచు స్వామిస్వ
చ్ఛందలీలశాంతినొంద జేయు। గరుణనిరవధికసుఖంబిచ్చుదత్కా
ల। మందునైనభావియందునైన॥ సీ॥ సమధికసద్గుణచ్ఛాయాస
మేతంబు ప్రబలమాయాతపభంజనంబు పరిహృతాఖిలరజఃప్రం
కసంపర్కంబు తాపత్రయవ్యథోత్తారణంబు। కైటభాసురవైరి
కరుణాస్వరూపంబు వివిధకంటకగణవిరహితంబు। నఖిలసం
య్యమి సమూహాన్వేషణీయంబు దివ్యంబునిగమాంత దీపితం
బు। మగువనేజెప్పినట్టిసన్మార్గ మెవ్వ।డైననాతొవముదము
ననరిగనేని। పమ్ములేపునరావృత్తిరహితమైయ। ఖండమైయొ
ప్పుపురమునందుండుసుమ్ము॥ క॥ అనినసుమతి వివేకుని। గను
గొనియిట్లనియె దుఃఖకారణనిమగ్నునకురయంబునసిద్ధించు
నె మోక్షముమరి సరణిబూపంచగునే॥ గీ॥ అనినసతితోవివే
కుడిట్లనుమబలికె। ధరనబాధితమైన యర్థంబునందు। కొమ్మ

యాక్షేపణము సేయ గూడదనుచు । దెలియదానికుగలతనెం
దితివి మదిని ॥ గీ ॥ వివిధసంరక్షకంబగు వేదమునకు । సకలకా
రణమైన యైశ్వర్యమునకు । సేవకుల బ్రోచుటను శౌరి చేసినట్టి ।
ప్రతిన కేలోకములయందు బాధగలదె ॥ గీ ॥ కలికిసీతోడుమ
ద్దైష్టికంబుతోడు । కఠినసంసారదుఃఖనిష్ఠాగ్నిగోరు । నరుసిర
క్షించునట్టి శ్రీధరునిమహిమ । మానినీ నీవుజూడుమిష్టసంతుష్టి ॥
శా ॥ కాతర్యాన్వితులైనదృప్తులయినన్ గర్విష్ఠులైనన్ హిం ।
దాశ్రితవ్యుల్ శరణాగతుల్ చెలియ యీధర్మంబు సాధారణ
ఖ్యాతింజెన్నలరారె కౌశిక కపోతైశ్వాక రాధేయజీ మూ
తాగ్రాధ్వగ మానినీ శిబులచే మున్నిట్టిచే జెప్పుచే ॥ చ ॥ అ
నిన వివేకునింగని తదంగన యిట్లనిపల్కె వల్లభా । మనుకో
ని బ్రహ్మముఖ్యుల మోముత్కులనేకులు గొల్చుచుండగా । వ
నధిసుతాధినాథుడపర్గ దుడన్యులు మోక్షమీయరే । రను
చు వచింతువీవు తెలియంబలుకందగు దత్ప్రకారముల్ ॥ క ॥
అనిన వివేకుడు సుమతిం । గనియిట్లనిపల్కె విశ్వకారణుడగు
విష్ణునిమాహాత్మ్యమునీ వెరు । గనిగతిబల్కెదవు తత్ప్రకారము
వినుమా ॥ చ ॥ అతివ పయోజగర్భ యవసానవశమైన సమ
స్తసృష్టిసం । స్థితులకు కారణుండయిన శ్రీపతియందువసించుభ
క్తిసం । తతమువిపత్పరంపరల నాశమొనర్పు దదన్యులైన దే
వతల భజంపరాదు హిమనారి పిపాసనడంపజాలునే ॥ గీ ॥
తరుణిభిత్తి చిత్రితములైనబహురవి । మండలములచే తమంబు
వోదు । తక్కినట్టి దేవతాగణసంకల్ప । ములకు సంసరణవిము
క్తిగాదు ॥ గీ ॥ పురుషుని నిరంతరము నిద్రబుచ్చు త్రిగుణ । శ
క్తియనురాత్రి బొందునాశ సమ్యక్తైట । భూరిసంకల్పసూర్యో

దయప్రభావ। పటిమ చేత న బంకజపత్రనయనా॥వ॥ అనిపవినిపి ఽ
ఘని నూాబిసుమతియిట్లనియె। దేవతలకైనను దేవమునులకైన
నుబరాపరవివేచనంబు సేయు నెడపోలాయమానంబై మానసం
బుచలింపుచుండ నని। పెద్దలవలన వినంబడియె నీ వెవ్విధంబున
దద్వివేచనంబు నిస్సందేహంబుగా గావించెదవనిన వివేకుండ
య్యంగనతో నిట్లనియె । నుపబృంహణ సమేతంబులగు వే
దాంతంబులవలన బరాపరవివేచనంబు ప్రసిద్ధంబై విలసిల్లు నిం
తియు కాదు వేదవిప్రకేశవుల కైకరాశ్యంబుగలదు తత్ప్రకా
రంబువివరించెద నాకర్ణింపుము ౪ గీ ౪ అగముములు ప్రి
మాణముల్ హరి ప్రమేయు। డవనిసురుల ప్రమాతలీమైక్యరా
శ్య। మునకుదుర్భుద్ధులైన తర్కినత్రోప। మానులగు వారిప
లుకుప్రమాణమగునే ౹ శా ౪ వేదంబుల్ పరికించి శాస్త్రము
లుశీవింబాదివేదాంత। మార్యాదల్ గన్గొని బాహుదండము ను
మగ్రనస్ఫూర్తితో నెత్తియా। వేదవ్యాసుడు పండితుల్ ముద
ముతోవీక్షింప నారాయణుం। డద్వైవ-బిదిసత్యమంచు పలు
కం జేమూాసు మాన్లంగనా ౪ మ ౪ తరుణీతరల గతుల్ విరు
ద్ధములు వేదవ్యాహృతుల్ సంశయా। కరముల్ సన్మునివాక్య
ముల్ కలహదీకాదకముల్ నూత్నము। ష్కరవాక్యంబుల
కేమి భీకరగుహాసంక్షిప్తనిక్షేపనై। ఖరిదత్వంబల రుస్మహాజ
నుల మార్గంబుత్తమంబేరికిన్ ౪ గీ ౪ శౌనకవ్యాసమను బృహ
స్పతి శుకాత్రివామలూరు భవాదులవర్తనంబు లరసివర్తిం
పగావలె నబలతద్వి। ధంబు దప్పకయుండ దత్వజ్ఞులెల్ల ౹ గీ ౪
మరణజన నాదిబాధలు పురుషులకును। గానరాకుండ జేసిన
ఘనుడు పరమ। పురుషతత్వజ్ఞుడగుప రాశరుడుమమ్ము। జెలగి

సంప్రీతి తోడ రక్షించుగాత॥

వ॥ అనినసుమతియిట్లనియె మహాత్మా ప్రత్యుత్తరబాధితంబు గానివాక్యంబు లుపన్యసించితి విప్పుడు మదీయ ప్రార్థనంబు చిత్తగింపవలె। ననంతసాధననిగమాంత నిరూపణ విలంబంబుస హింపంజాలక త్వరమాణహృదయులగు చేతనుల రయంబున నుద్ధరణంబుగావించు సకలాగమసార వాక్యంబెఱింగింపుమనిన వివేకుండిట్లనియె॥ మ॥ నిజసంకల్పసమాశ్రయ త్రివిధనిర్ణేతావిదాత్మాకృతి। వ్రజుడై సర్వపుమర్థకారణ దశావచ్ఛిన్నుడై యొప్పుతో। యజనాభుండు నదీప్రవాహముల నయ్యంభోధి బోలెంభరిం। చుజగద్భద్రకరంబులైన నిగమస్తోమంబులంగో మలీ॥ మ॥ పరుడజ్ఞాతుడు తత్ప్రపత్తి పరమాప్తంబింతిసం సారసా। గరభీతిర్హరియించుదద్విభుని నంకల్పంబవిద్యాభిశా చరుజంబాపునుదక్షణంబున నె విజ్ఞానంబుబుట్టించుభా। నుత మంత్రంబున నాతడేమహి ముముక్షుశ్రీతమై భాసిలుర్॥

మ॥ పరుడజ్ఞాతుడు తత్ప్రపత్తిపరమాప్తంబుగ్రసంసార సా। గరభీతిందొలగించుదత్ప్రభునిసంకల్పంబ విద్యాభయం। క రభూతాళినిద్రుంచుశీఘ్రముగయోగ్యంబైనమంత్రంబుతద్వ రమంతోన్నతినుద్భవించు బరతత్వజ్ఞానమజ్ఞానన్॥ గీ॥ చెలి యజడబుద్ధులకునైన దెలివిబుట్ట। జేయజాలినరీతి సంక్షిప్తము గను। బారమార్థిక ధర్మంబు పన్యసింప। బడియెనాచేత సంశయపడకుమదిని॥ క॥ ధృతినిగమకవచగ్రంథ। స్థితులైనా గతుల నింద జేతురుమహిలో। వ తిహీనులు గొందరుమా। ని తవృత్తిర్ణశ్యాలికులను నిందించుగతిన్॥ గీ॥ కాంతనే జెప్పినట్టి సిద్ధాంతమునకు। బూర్వపక్షంబుకొందరుబుద్ధినూహ। చేసినను

నేనుసమ్మతించెదనువ్యాసముమలుసమాసంబులిష్టంబులలఘులే
తునుపు వపుఅనిన వివేకునింజూచిసుమతియిట్లనియె। భవదుదీరి
తంబగు తత్వంబుసమాధానంబయ్యె నైననుమజ్జనసంతంబు
లచేత। దిరస్కృతంబులగు నిగమాంతంబులు చోరాకృష్టసాధు
ధనంబుల తెరంగున నన్యదర్శనాసహాయంబులై యుండునో
యని సందేహింతుననిన సుమతింగనుంగొనివివేకుండిట్లనియెపు
చ॥ అనఘజనాశ్రిత స్మృతిశతానుగుణంబగు మచ్ఛ్రుతింగనుం।
గొనగలవేన్వభక్తి కనుకూలముగాని విపర్యయస్మృతుల్। వి
నుముప్రపత్తి సాధనము విద్వదనింద్యముతర్కగుప్తమై। దన
రుమదీరితస్మృతి కుతర్కశతంబులద్రుంచువేరిల్మిడిన్॥ వ॥ అని
యివ్విధంబున వివేకుండు సుమతితో సంభాషించు సమయం
బున॥ సీ॥ పృధివిమూలచ్ఛేదభీతి విసర్జించి పాపాత్ముడగు
మోహపార్థివుండు। జీవునిసంసారసింధువులోనుంచె కంసుం
డుక్రూరసంకల్పుడగుచు।దనతండ్రి నుగ్రసేనునికారలోనుంచు
కరణివివేకవిఖ్యాతచరిత। ప్రబలోపకారపరాయణ కృష్ణుండు
కంసునిజంపి విక్రమము వెలయ। కరుణతో నుగ్రసేనునిగాచి
నట్లు। నీవుమోహుని వధియించి జీవునుద్ధరింపుమనుచుసభో
వాణి ప్రీతిబలికె। నెలమిదత్సభ్యులెల్ల వీనులవినంగపు వ॥ వివే
కుండు తద్గగనవాణి నాకర్ణించి సుమతింజూచిన యాసుమతి
యానందంబునంబొంది ప్రియునితో నిట్లనియె మహాత్మా దేవ
వాక్యంబులు వ్యర్థంబులుగానేరవు నీవు సులభంబుగా జయ
లక్ష్మింగీర్తినింగైకొందువనిన వివేకుండు సుమతితోనిట్లనియె
భవత్ప్రభావయుండనగువాకు జయసిద్ధియుగీర్తిసిద్ధియు
తంబులై యుండునని మఱియునిట్లనియె॥ గీ॥ భ ... ప్రపంచ

బు వెంచుబవము । హరికృపావాహినీవర్ధితాత్మమగుచు। యు
తిగణాచితమైన ప్రయత్నకల్పకమున ఫలయుక్తముగ జేయు
కమలనయనా॥ గీ॥ ఇవ్విధమున వివేకుడాయింతితోడ బలుకుచు
న్నత్తవేళ సౌభాగ్యములర। దుందుభిధ్వని చాలకువిందు సేయు।
సుమతి పతిజూచి యిట్లను మర్ణనచించె॥ చ॥ కులపతి మోహకుణ
ప్రియసుతకుంజనియించు మృదంగనాదమా। తలపరణాఘూర్ణి చ
నుమదద్విరదంబులనాదమానభ। స్థలమున నీలనీరద వినాలగ
భీరమహారవంబు జెన్నలరుననంగదజ్జలరుహాక్షినిజూచి వివేకుడి
ట్లనెన్॥ గీ॥ అమరుల సృజయముగోరిరమణి దుందుభిధ్వనుల్
జేతుతిప్పడు ప్రీతినాత్మ పడుమింపమ్యోనభియాతిపడుమణాప। గా
వలెనటంచువేడ్క నీస్వాంతమునకు॥ మ॥ కమలాకాంతకమకుమా
ఙ్గవదయాగాంభీర్యధైర్యత్రపా। దమవైరాగ్యశుచిత్వసత్వ
నవనోత్సాహాభయజ్ఞానయు। క్షమనిస్వాంతనిశాంతరూపజిత
మాధ్యచ్ఛైత్రనిహారరు। కస్మమనోబాణజయంతశత్రుభయకృ
త్స్వాంతాదినానాయుధా॥ శాంతసవవినుతకీర్తిల। తాంతాభా
వితసమస్తహరిదంతపటా। కాంతానంతానంతయ। వంతరమా
కాంతరక్షితాఖిలకాంతా॥ మాలిని॥ సరిదధిపతిబాలాసన్నా
తాంఘ్రిప్రవాహా। సురనుతగుణజాలాశోభితస్వర్ణచేలా। కరి
పరిబృఢపాలాఖండితాఘౌఘమూలా। స్మరదశశతలీలాసర్వ
లోకానుకూలా॥ గద్య॥ ఇది శ్రీ వేణుగోపాల కరుణాకటాక్ష
వీక్షణ పరిలబ్ధసకలసామ్రాజ్య విరాజమాన రావువంశ పారా
వారపరిపూర్ణచంద్రసమాన నిఖిలశాస్త్రవాసనాసముదిత
విజ్ఞాన శ్రీ మన్మహారాజ రాజ శ్రీ వేంకటరంగారా
య... బహద్దరు। గాయకనాయక దేవాంభుజంగ సరోజాది

మహావిరుదాధేయ విదళితామిత్ర రాజాధిరాజ మహారాజ రాజతేజోనిధి మహారాజ శ్రీ రాయడప్ప రంగారాయనామధేయ ప్రణీతంబైన సంకల్పసూర్యోదయంబను వేదాంత నాటకంబునందు బురుష మోచనోద్యోగ మను ప్రథమాశ్వాసము॥ శ్రీ రామచంద్రార్పణమస్తు॥ శ్రీ శ్రీ శ్రీ

సంకల్ప సూర్యోదయము.

ద్వితీయాశ్వాసము.

శ్రీ కామినీ మనోనా।ళీకాళి సమానశోభాహులే యాజ్ఞ
జకం। రేకాలస్తవనీయమ।హాకీర్తిస్ఫూర్తిధవళితాశాస్థానా॥
వ॥ అవధరింపుము॥ క॥ ఆతరువాతను సభ్యుల్। ప్రీతింగను
గొనగసుందరీమణియగు శ్ర।ద్ధాతరుణి విచారణ వి।ఖ్యాతింగో
లు వంగవచ్చెనచ్చటికెలమిన్॥ వ॥ తదనంతరంబా విచారణ శ్రద్ధ
తో నిట్లనియె॥ గీ॥ వత్సదర్శనోత్సవంబునవిహరించు। గోవురీతి
జాలియ నీవుగాన।బడదువాననమునబటుతరశ్రమవారి।కణము
లుండు వారికణములట్లు॥ సీ॥ అనినను శ్రద్ధ యిట్లనె విచారణ
తోడనేకముముక్షుకృతానేకవేద।వేదాంతమార్గుండువివిధాన్యత
కువిక్షేపణోపాయ భాసితయశుండు। వివిధుడై దనరువివేకు
ని భార్యయాచరిత సత్కార్య భాసురచరిత్ర। మంగళాచారస
మన్విత సుమహ పార్శ్వస్థమణి శైల భాసమాన।మై జలంగ
డు సుమతి రమాధినాథ।చరణకమలార్చనా హాటకాంచనసరో
రు।హములు దెమ్మని నాతోడ నానతిచ్చె। సురనదికి నేనుజనియె
ద సుందరాంగి॥ మ॥ నికటభ్రాజితకల్పవృక్షశిఖరాసీనస్ఫుర
న్మాధవీ।మకరందోజ్జ్వలవాసనాసహితశుంభన్నిర్ఝరాక్రాం
తలో।ఖకదంబాశ్రితతీరమైయెదగు నభఃకల్లోలినిస్వర్గిమా।మకపా
వంబులబారదోలెదనుభామా ప్రీతిరెట్టింపగన్॥ సీ॥ అనినశ్రద్ధను
గనుంగొని విచారణయిట్లులనియె సమీపమందమరతటిని।సజ్జ

నహృదయంబుచందంబునను చల్లదనమ్మ శోభిల్లంగదనర్చుచుండు। మందతరానిలబృందబలాందోళితామరశాఖనిర్గళ్లతాంత। గళితమరంద సద్గంధ బంధురమైన యీమాధవీ లతాగృహమునందు। ఖలవచన సూర్యకిరణ వికారజనిత। తీవ్రతాపము శాంతిబొందించుటకును। విశ్రమింపుము పరమపవిత్రులైన। విబుధులు వసింతురీ లతావేశ్మమునను॥ శా॥ నానాషట్పద శేవ్యమానమకరంద పాళిభవ్యోపేతముల్। మానోల్లుంఛనమీనలాంఛన శితాస్త్రానా శుగవాలితముల్। మేనాదిత్రిదశాంగనావిపులధమ్మిల్లస్రగహారంబులీ। సూనంబుల్ దివిజద్రుమచ్యుతములై శోభిల్లుధాత్రీస్థలిన్॥ క॥ అనినన్ శ్రద్ధ విచారణ। గనుగొనియిట్లనియె నీముఖవ్యాహృతి చొప్పున జరిగించెదనని మెల్లనలతికాగృహము లోపలంగూచుండెన్ యవ్వ శ్రద్ధాదేవి యువ్యథంబునం గూచుండి విచారణతో నిట్లనియె నీవిత్తటికి వచ్చుటకు గారణంబేమియనిన విచారణ యిట్లనియె నిప్పుడు వ్యవసాయ సేనానాయక సమన్వితుండగు వివేక మహారాజు గావించు సన్నాహంబు చారులవలన విని మహామోహుండు బుద్ధులైన నవముఖసిద్ధాంతస్థాపన ప్రవీణులగు విపరీతవాదులను సుమతిజన సహాయసంపన్నులంజేసి పంపిన బురుషోత్తమ పదపద్మనియమిత చిత్తుండగుబురుషునినుప సర్పించివారు చోరులు హాళికునకుజంబుకంబునుంజూపి శార్దూలంబని జెప్పినచందంబుననర్థాంతరప్రసంగంబులవలనవంచనగావించుటకుశీఘ్రంబుగా జనుదెంతురనుచు పెద్దలవలనవిని సుమతి తద్వృత్తాంతంబు వివేకుని సేనానాయకునకుం జెప్పుటకు నిచ్చటనని నన్వేషించుటకే తెంచితిననిన శ్రద్ధయిట్లనియె మహామోహుని ప్రయు

త్వంబునకు దుర్వాదులగు బుద్ధాదుల సన్నాహంబు పిశాచవి
వాహంబునందు గదళ భగానంబు గతిరిగణి ఖుంపవగు వారువ
చ్చిననేమియగు బరసిద్ధాంతనిర్మూలనంబునలసుండై వివేకుం
డు గావింపంగలండనిన విచారణయిట్లనియె। దేవీ దేవగురుప్ర
ముఖప్రతిష్ఠిత ప్రబలానేక ప్రతిపక్ష సమూహంబొక్క వివేకు
నిచేనెట్లు జయింపంబడునని జెప్పెదవనిన శ్రద్ధ యిట్లనియె।
సత్యపదార్థంబు నిత్యంబగు మిథ్యాపదార్థంబుతత్కాలం
బుననె యసత్యంబగునని జనవాక్యంబుగలదది నీవెరుంగవేము
దీయవాక్సత్యత్వంబు నీకుందెలియదా। దృశ్యమానుండగుచ
డభానుండు ప్రబలాంధకారంబునుంబోలె పావకుండు మిథ్యా
టవినింబోలె ఝంఝానిలుండు తూలరాశినింబోలె। నిఖిలదు
ర్మతులమతంబులు వివేకుండు భేదింపంగలండు। వినుమట్లగు
ట వివేకవిజయకాముడగు మహామోహుండు సముద్రంబీవ
నుత్కర్కుండగువాడు పలసంగ్రహంబు శేయు చందంబునబు
ద్ధజైనాదికుమతి సంగ్రహంబుగావించె। నింతమాత్రంబునకు శం
కింపంబనిలేదని శ్రద్ధవచియింప విచారణ సంతోషసాగరమగ్న
మానసయై రాజగృహంబునకుంజనియె శ్రద్ధాదేవి కనకకమ
లాపచయార్థంబు మందాకినీకిం జనియె నంతట వివేకుండు సే
నాపతిస్థైన వ్యవసాయుండునుం జనుదెంచిరి తత్సమయంబున
వివేకుండు నిజసేనాపతింజూచి యిట్లనియె॥ సీ॥ కఠినతరోదగ్ర
కర్ర పాశవాహితబద్ధయంత్రితమహాపత్కరోగ్ర। ముష్కరవ్యా
హార మోహముహ్యమానచేత నమోక్షణ ప్రతతత్పరుండ। నైస
ర్గమార్గంబులాలోచనము చేసి చూచినవాకొక్క పోల్చుబోవ।
ఒడపూరితంబైన జగతిలో [illegible]

క। కలహాముంబును నెపరీశకార్యముంగను। కారణమ్ములైనశా
స్త్రసంఘముంరచించి। జనులకుపదేశ మొనరించిననుదినంబు।
వారినేరీతి గెలువంగవచ్చునఘ॥ క॥ వ్యామోహాత్మకములు
విని। ఘామమునకు కారణంబులగు శాస్త్రంబుల్। పేరిమన్ జెను
లుపకరింపగ। నీమహిమసద్ధ్యాత్మతత్త్వ మెట్లునదింపన్॥ గీ॥ అను
చు గ్రాంత శేషునాత్మనుజింతించి। మోహమోహపూర్ణమా
... కములలజెరించుజనుల మోహనెట్టుదేవి। ఫలము ల
దు దీనివలననినును॥ వ॥ అనిమోహమునినిందించి మహాజీయునిట్లనె॥

క॥ కరపీఠాదులనువసుం। ధరగనిరెను గాని తత్త్వదార్థం
బులలో। నరయగమృతసంజీవిని। సురుచిరమగు మృగ్య ... ను
జూపునరులకేన్॥ క॥ ఏతదుపద్రవశాంతికి। ... తేయకేఘు
... న ... నిసం। శ్రీ ... యింతు భక్త ... కత
... వాసవ్రముముసుమా। మ॥ స్తుతికావార్య ... దే
హుడ మృతాంచత్కాంతి శుభ్రకృతో। త్కట లోకుండు స్వాత్మ
ముచ్ఛవుడ సంతఖ్యాత వేదాంతలం। పటహేమానినదుండు ని
ర్మలిన సౌభాగ్యుండవింద్యప్రభా। పటలుండైన హయాస్యనిన్
మనములో భావింతు నెల్లప్పుడున్॥ గీ॥ బుగ్యజు స్సామభ
వ ... మ జేంద్రనుతము। విఘ్నవిచ్ఛేదకంబు పవిత్రమగుచు। వరలు
హయముఖ హేషారవంబుమాను। కాంతరంగతమిస్రంబు ...
చు గాత॥ క॥ అనినవివేకునితోనా। తనిసేనానాయకు ... ము
దంబలరగని। ట్లనెయనరేణ్యునిచంతం। బున ... రిని నీవు గెలు
వబూనితివరయన్॥ గీ॥ నీవుపురుషుని వేదాంతనిపుణునిగ
జేసితివిగాని యాతనిచెంత శ్రద్ధ। సంతతముమనిల్పనైతివి శ్రద్ధలేని
వారికిలభించునేయపవర్గసుఖము॥ వ॥ అనినవివేకుండు నిజ

సేనాపతింజూచి యిట్లనియె ॥ గీ ॥ మహితచరితుండవైన నీ మాటవలన । శత్రుజయకారణంబైన సాధనంబు । తెలియబడియెను నీవు బోధించినట్లు । నిలుపుదును శ్రద్ధనతని సన్నిధిమహాత్మా ॥ క ॥ శమదమసత్యముఖ్య విలసత్సచివాగ్రణు లింపుమీరనా।సముఖమునన్వసింపుచునుశత్రులంగెలువంగజాలుమార్గ మురహీనీవుజెప్పిన తెరంగున జెప్పగ నేరరైరి నీ।సుముఖతమంత్రవైభవముసూత్రవతీపతికైనగల్గు నే ॥ వ ॥ అనిన సేనాపతి వివేకునితో నిట్లనియె ॥ క ॥ నీకస్త్రప్రాయుడను వి।వేకా సన్నిష్పడేల వినుతించె వీ।లోకంబున బరతంత్రులు । ప్రాకటముసన్నుతింపబడుదు రెచెపుమా ॥ చ ॥ అరయ నిరంతరాయ నిగమాంతరహస్యసమార్జితోజ్వల।స్థిరతన్వతంత్ర విక్రమవిశేషముగల్గి జలంగునీకు ని।ర్ధరప్రతిబింబ వైఖరిని దాల్చినవాండను నేనటంచు నీ।వరసి స్మృతి ప్రవాహవిభ వాకృతి సన్నుతి శేయబాడియె ॥ క ॥ మీనాకృతులము సుమతియు । నేను నుసలింకాకృతివిగణింపగ నీ।వుర్వీనాధ నిన్ను బాశిన । మానప్రాణములు జెడును మాకిర్వ్వరకున్ ॥ క ॥ అనినవివేకుడు వ్యవసాయునితో నిట్లనియె జడసముత్సుకములు దు।ర్జనకృతశాస్త్రములుచరిం।చును తిమిరములినుడు లేనిచో దిరుగు ' తీ ॥

వ ॥ వినుమీ వాచాటకులైన దుర్మతసిద్ధాంతి ప్రవర్తకులు।మధుమథన భుజబలపరిభ్రమితమందర మహీధరమథ్యమానమహార్ణవనిఘోషణ సన్నిభనిరర్గళనిరవధిక నానావిధ వాగ్వాదంబుల వాచస్పతినైనను నోరెత్తకుండం జేయంజాలుమరవ్యాధంబున వితండవాదంబుగా వింపుచు సన్మార్గరంభావనసంహార్షణోద్యుక్తులై విహరించు వితండ వాదులను వేద

డంబులను నిర్మలచిత్త ప్రయుక్తారంభ విధానసమానంబును, ప్రక
టీకృతస్వపక్షసంస్థాపన పరపక్షనిరాకరణ సమర్థసంస్థాయియు
గళవిరాజితంబును, ఆత్మాశ్రయాన్యోన్యాశ్రయచక్రకాశ్రయా
నవస్థాతిప్రసంగనామవిలసిత తర్క పంచక నక్రభయంకరంబు
ను, వేదాంతారణ్య ప్రవర్తనతత్పరంబును, సిద్ధాంతపరాక్రమధా
సమానంబును, నగప్రమాణకంఠీరవంబు సంహరింపంగలదని
సేనాపతి యిట్లనియె దేవా ప్రతిమత నిర్మూలనార్థంబు భవత్ప్రే
షితంబైన వేదాంత సిద్ధాంతంబు వాదసహితంబై కథాసంగ్రా
మరంగంబునం బ్రవర్తింపుచుండెనని విన్నవించు సమయంబు
న సిద్ధాంతవాదంబులు గురుశిష్యవేషంబులు వహించి యచ్చో
టికిం జనుదెంచి సమాసీనులై యున్నయెడ శిష్యునితో గురువి
ట్లనియె, సభ్యసితపరమార్థుండవై ప్రతివాది లంకానిశాచ
రాంజనేయుండవై దసరునిచేత సంచాలితంబును నిష్కళంకంబు
నునైన యధ్యాత్మతత్త్వంబు పొందనిశ్చయించితివని శిష్యుం
డు వినయపూర్వకంబుగా దివ్యంబగు యతివేషంబున దత్తాత్రే
యునింబోలు గురునకు నమస్కరించి యిట్లనియె ॥ గీ ॥ ఆదిని
త్రిదండధారినై యెట్టి కైటభారి చేతను రక్షితంబైన వేదవిద్య
పాషండశాస్త్రాది వివిధ దుష్ట పండితుల చేత దూషింపబడియెని
పుడు ॥ క ॥ అనిన గురుడిట్లనె శిష్యునితో నిటువంటిపాలసు
లనెల్ల జనార్దన రూపము మదమునగైకొని గెలుతును నేను
కేల్కొని సాగంగ ॥ గీ ॥ అనిన గురువును జూచి యిట్లనియె
శిష్యుండనఘ నారాయణస్వరూపునిగ నిన్ను మదిని భావనజేసి
నమస్కరింతు, నన్ను తరియింపజేయు సన్యాసివర్యా ॥ గీ ॥ ఊ
ర్ధ్వపుండ్రధరుని నుపాసించి సుకృతి త్రిదండహస్తుని స్వతంత్ర

చరితు।భక్తవత్సలుని గృపాయుక్తునిఁ శోభా।వంతునిన్ను నెన్భ
జింతు నెపుడూ॥ క॥ అనిన గురుడు శిష్యునకి।ట్లనియె బ్రతిష్ఠితను
హాగమాంతుడవై దు।ర్జన మతభయమున్దవై బుధ।జనను తి
దగునీకు శుభము సమకూర్తు జుమీ ॥ వ॥ అనిగురుండు దివ్యం
బైన పవిత్రంబొసంగిన దత్త్వనిత్రింబు వినయ పూర్వకంబుగా
దక్షిణహస్తంబునం బుచ్చుకొని మూర్ధంబున నిడుకొని శిష్యుం
డు దక్షిణహస్త విలసదనామికం ధరించిన సతనిం జూచి గురుం
డిట్లనియె॥ మ॥ సనకాది ప్రబలషిఁ శేవ్యములతి శ్రద్ధాశత్తో
త్పన్నముల్ । వినుతక్షౌద్రపయోవిమేళన సమావిర్భూతసాక
గ్ర్యతు।ల్యనిజాంచద్గుణమేళనస్ఫురితదివ్యానందసౌఖ్యంబులెల్ల
నుసీకుం లభియించు సీహృ* యముల్లాసంబునొందెందగఁ ॥
క॥ అనిన శిష్యుడిట్లుల నె దేశికులతోడ। శ్రీనివాసనమునకన్నై నసీ
య। మోఘవచన రచనము నివరసిద్ధించె । మానసంబు విమలమ
హిమబూనె ।వ॥ ఇంతియె కాదు కొన్నికొన్ని రహస్యంబులు మి
మ్ములనడిగెద సదుత్తరంబులను గ్రహింపవలయునని న గురుండి
ట్లనియె ప్రియశిష్యుండవగు నీవడిగిన రహస్యంబులకు బ్రత్యు
త్తరంబులొసంగెదనని న గురునకు సాష్టాంగ వందనంబులు
గావించి శిష్యుండిట్లనియె ॥ క॥ ఇలలో బ్రాహ్మణులను కే।వల
విద్యాబలము వలన వందించినవా। రలు వృక్షములై పుట్టం।గలర
ని పండితులు చెప్పగా వింటి జుమీ ॥ క॥ గావున విపక్షులగు ధా।
త్రీవిబుధులతో వివాదరీతికి బోరా। దావిప్రులవాదింపక। నేవిధ
మున గెలువవచ్చు నెరిగింపగదే॥ క॥ అనిన గురుడిట్లనె శి।ష్యు
నితో బ్రాహ్మణుల విద్యనోడించినదు। జనుడు విషవృక్షమై
[illegible] జాతిగో

శ్రోత్రప్రవరశాలవర్ణాదేశ। కాలవర్ణాశ్రమ ప్రముఖప్రసిద్ధ విష
యభేదవ్యవస్థితవిధినిషేధ। పద్ధతులు వేదముల జెప్పబడుటవి
నవే ॥ ౧॥ విధినిషేధప్రవర్తన విడిచిపెట్టి। విషయ సుఖము
లబలుప్పుల విధముగాని। యనుభవించు దురాత్ములనవనిలోన
న। వంచనము సేయవచ్చు వివాదంబునన్ ౪
॥ గీ॥ వేదమతములైన విధినిషేధంబులు। దప్పితిరుగునట్టి ద
ర్జనములు। నీసహాయముగను నిర్జింతురాముని। గూర్చుకొన్న
కుశికకొడుకుబోలె ॥ గీ॥ ధరణిజల్ప వితండవాదములు మాని
తత్త్వనిర్ణయుక్తమైన వాదంబువలన। దెలివిలేనట్టికుజనుల గెలు
వవలయు। సందియముమాను దురితంబు జెందదనఘ ॥ క ॥
నిగమేశ్వరమునిమాపకు। లగుగుజనుల మహిబలాబలాఖ్యల
చేసె। న్నగగెలిచిన రామునిగతి। నొగిజల్పవితండ వృత్తి
నోడింపదగున్ ॥ గీ॥ అనిన గురుని తోడనతడిట్లనె మహా।
పురుషవాదపటిమ బూనినేను। ప్రబలులైన పరుల బరిభవింప
గలను। ననిన గురుపలికెనతనితోడన్ ॥ మ॥ ధరసన్యోన్యసమ్మతి
రహస్యంబులగు సిద్ధాంతంబులన్ మేటినే। పరులైనట్టి య
నేకశిష్యులు గణింపన్ వేట్కనున్నారునే। వరయన్ వారలకెం
తెబుద్ధి బలవిద్యాశాలి వట్లాట। నెవ్వారు నీముందరనిల్వనోపు
దురు సంవాద ప్రమేయంబులన్ ॥ క॥ అనినన్ శిష్యుండిట్ల
నె। ననఘా కథనముపుట్టుకకయంబున నేనే। ఘనసిద్ధాంతము లా
తొలు। తనువాదముసక్రమింతు దానిదెలుపవే ॥ వ॥ అనిన
గురుండు శిష్యున కిట్లనియె సమానకలహంబులయందు సాధా
రణ శాస్త్రంబు ప్రసంగింపవలయును। కేవలవిపక్షులు విరుద్ధా
ర్థంబు లుపన్యసించునెడ బరాశరపారాశర్య శుకశౌనకభో

ధాయన ప్రభృతిమహాముని పరిశీలితంబులైన వేదాంతసిద్ధాం
తంబులభ్యసించి పరమపదమార్గంబు నిరీక్షింపుచుండనరాదు
మద్గురుకటాక్షంబున లబ్ధంబైనవిజ్ఞాన బలంబున నేనురచించిన
పంచపద్గ్రంథంబులు భవదభ్యస్తంబులు గావున నప్రముఖ్యండ
నై తత్ప్రసంగంబులు గావింపవలయుననిన గురునితో శిష్యుం
డిట్లనియె భవదనుగ్రహాతిశయంబునం బ్రసాదంబు నేని యు
డుంజెండను భవత్కటాక్షసంప్రాప్తసకలసుగుణ సంపూర్ణుండ
గుమన్నానసంబునందోచు వేదాంతోక్తులు పూర్వపక్షంబులు
గానేరవు ప్రబలుండగువిరోధి పూర్వపక్షంబు కపోలబలంబున
నొక్కండుయడంగావించిన దత్పూర్వపక్షంబు సభికుల నుపహాసం
బుగాకతనంతనె నశించుననిన శిష్యునకుగురుండిట్లనియె। గీ॥ వ
సుధజల్ప వితండాదివాదులైన। కొంకి దురుబుద్ధ చార్వాకకం
కలకును। గామినీహృదయంబులకరణికతిన।ములు తెదుక్తు మ
ర్యాదమెలగుకతనః॥ వ ॥అల్లాట మనంబున సందేహింతు ని
గురుండుపల్కిన శిష్యుండిట్లనియె॥ గీ॥ యిలనుశాస్త్రంబు తె
ల్లనీవలన నభ్య। సించినీయాజ్ఞ చొప్పున సంచరింపు। చున్న న
న్నన్యుడైన విప్పన్ను డెట్లు। గెలువ నేర్చు ప్రసంగాధ్వములను
సభలా ॥ వ॥ అనిన గురుండిట్లనియె నిప్పుడునీవుపల్కిన పల్కు
లు నున్నింపందగినవనిన శిష్యుండిట్లనియె తమరనుగ్రహింపవల
యుననిన గురుండు తక్షణశిష్యునింగనుంగొని యిట్లనియె॥ మ॥
వినుసంక్షిప్తము విస్తృతంబుసరశాస్త్వేష్యంబు ప్రాధాన్యసం
జనితం బాగమవిత్ప్రియంబు పరభాష్యక్షుణ్ణమాచార్యపా
వనకారుణ్యసముద్భవంబు హరిభావజ్ఞాగమస్తోత్రిశిరో। ఘనర
త్నంబు మదీయ్యభాషణము మౌర్యక్రావ్యమై భాసిలున్॥

॥ వ ॥ అని శిష్యుండు గురుని మహోత్కృష్టగ్రంథ సంశయంబుల నడి
గి తత్త్వాదులైన భావంబులని మరియునిట్లనియె । వ ॥ అనఘ
తానసహాయుండునై తనస్నేహమునం గురుకోధనకేవలుం
డు విశ్వాసనుభావితుడై శరణాగతుల్ మునుగ యనసరాసం
సృతిసముద్రతరణంబునకు నిజాంఘ్రిగురుని నుభాష్యవచనంబుగుం
డనిరంబులు తమ్ముకునువిన్ ॥ మ ॥ భావిసజ్ఞానమూలమునకున్వ
రకృపం గట్టించు నటు చేయుడై ॥ భవమున భావివిశేకశాఖ
మొదటునుండి భావంబు శాస్త్రమునా । స్వనమూర్ధంబు సంగ్రహ ధనత్వ-
థిత శాస్త్రం ఛేక వారంబు మా । సవ్యసవ్యంబునుదైనం జెలిసిన్ విధానం
తత్త్వాంశి లోకోత్తమా ॥ గీ ॥ నేను పంచలమతి హాటపెప్పపూర్వ
మునుచెప్పిన శాస్త్రరహస్య మొకటి । మరవి తెలిసి తత్త్వార్థంబు
క్రమ్మరను మిమ్ము నడిగెదను దెల్పుమనిన నిట్లనియె సంతసమున ॥ వ ॥
శిష్యుంగనుంగొని తద్రహస్యంబు ననుగుమనిన । శిష్యుంగను గురున
కిట్లనియె శ్రుతిస్మృతులు మహాత్ములు తత్త్వదుష్కృతఘలయందు
ప్రవర్తింపని వారును । దుష్కృతనిషేధంబులం ప్రవర్తించిన
వారును నరకంబునకు బోదురని పోలుకనాస్తుంబు క్రమ్మరసన్య
ధానియమంబులం ప్రవర్తింపం జేసిన నిర్ణయంబున దవ్యాక్యం
బాహ్యంబగు । పూర్వవాసనాసమాగతంబులగు పాపంబులు ము
నివారంబులని తెలియంజేసి నిషేధమూలంబులు మానవ
లయునని పలికిన పలుకెవ్విధంబున నాప్తంబగు । చేతనాచేతన
వ్యాపారంబు లీశ్వరేచ్ఛాధీనంబని చెప్పి క్రమ్మర పాపకర్ములకు
నరకంబని పల్కిన పలుకు లెవ్విధంబున విశ్వసనీయంబులగున
ని పలికిన గురుండిట్లనియె । శ్రుతిస్మృతిప్రోక్త విధినిషేధోల్లంఘన
సంచరణంబులు నరకహేతువులని నిర్ణీతంబు లయ్యెంగాని త

త్వత్ప్రవర్తనా ప్రవర్తనంబులుకర్మాధీనంబులై వర్తించును కేవలే
శ్వరేచ్ఛాధీనంబులుగావీశ్వరుండు కర్మసాక్షియై యుండునట్లగు
టనన్యథానియమనంబు కర్మ వశంబునంజనును । బాపకర్మ
బలంబున బాపంబొనర్చువాడు పాపనిర్మోచనంబొనర్చ గోను
టకెట్లునమర్థుండగునని సందేహింపకు । కర్మంబు నిరవధికంబు
గాదు గావున । భోగ ప్రాయశ్చిత్తంబులవలనను । నివృత్తంబగు
నీశ్వరేచ్ఛాశక్తి బాపంబొనర్చు వానికిదండంబేమి నిమిత్తంబని
సందేహింపకు । నీశ్వరేచ్ఛాశక్తి కర్మానుకూల్యంబుగాబుణ్యపా
పంబులు జేయింపుచు దత్ఫలంబులనుభవింపజేయుగాని స్వతం
త్రంబుగానొనర్పదనిన గురునకు శిష్యుండిట్లనియె॥ క॥ పరిమితవి
పులగభీరస్ఫురితంబగు నీవచనము పురుషోత్తమసత్పురుషుల
కెల్లను దెలిపెడి గణియింపుమునన్ను వేట్కగారుణికమునీ॥

చ॥ ఇల బ్రథమోద్భవత్కుమతిబృంద భయంకరముల్
మృషామతానలపరితప్తజీవభయనాశన భేషజముల్ త్రయీ
శిఖావిలసితముల్ నివృత్తిపదవీప్రథనముల్ యతిరాజ శేఖరో
జ్జ్వలవచనంబు లకుంఠదశంబభియింపగ జేయుద్రవేల్మిడిక ।

శా॥ చింతాస్విత నిరర్థకాల్పవచనోత్సేకాన్యనిస్సారసి
ద్ధాంతంబుల్ యతిరాజవాగ్జనిత సిద్ధాంతాను సంధానశా
త్యంతాచ్ఛాభసదీ ధరుండయిన యార్యాభతర కుంభకసం
క్రాంతాల్పోదకతుల్యలట్లక్రియముల్ గానేర్చునే మేదినీ॥

గీ॥ అల్పమైపట్టి బూశాస్త్రిమపరిమితముతైన పరశా
స్త్రములతో సమానముగునె । యనుమనగుదురు పాదిమదాను
చరులు । వారితో దగ్గసంగింప వలెనటంచూ ॥వ॥ వారలకభి
ముఖులై కవటకల్పిత బహుగ్రంథలగ్న హృదయులగు

మీవంటిజడులయ్యతీంద్రకృతగ్రంథంబులం బనిభాషింతురు।
విశ్వంభరుండగు విష్ణునివక్షస్థలంబున భాసిల్లు కౌస్తుభమణి
క్యంబతులపర్వతంబుతోఁ దులతూగంజాలదని నిందింపవచ్చు
నే। వేదవేదాంతసమూహానుగుణ్యంబైనయతీంద్రగ్రంథంబు
కుమతిగ్రంథపరిగ్రహణవిహ్వలాంతఃకరణులు తిరస్కరిం
చిననుదిరస్కరింపకున్నను శాశ్వతంబునంజెందు దులక్షణాక్
షేపసమూహంబు నిజపరిమళాక్రాంతదిగంతంబైన కస్తూరా
సుల వ్యవహారంబు శేయంజూచునే మదీయమతంబు నవీనం
బని శంకింపందగదు వినుడొక్కమతంబుచేత వేరొక్కమతం
బు తిరస్కరింపంబడు। నొక్కసమయంబున తిరస్కృతంబగు
మతంబె తిరస్కరించిన మతంబుందిరస్కరించు। నట్లౌటఁ గొం
దరొక్కమతంబునంగొందరు రెండవ మతంబునంబ్రవేశింతు
రు మరికొందరుప్రమత్తులీరెండు మతంబులుత్తమంబులని వ
చింపరు। వినుమన్యోన్యతిరస్కృతంబులైన యీరెండుమతం
బులు విశ్వసనీయంబులుగావు గావునపరమార్థబంధురంబై
యప్రతిహతవైభవంబునందగు గ్రంథంబు నవీనంబైన నను విశ్వ
సింపవలయు। సర్వగ్రంథంబులు రచియించుకాలంబున నవీన
సంజ్ఞంబరగు కొంతకాలంబుచనిన ప్రాచీనసంజ్ఞం బరగు గావు
న నేతత్సంజ్ఞామాత్రంబున ప్రాచీనంబులయెడ గుణంబులును
నవీనంబులయెడ దోషంబులును కల్పింపంజనిలేదనుచు వాదిం
చుశిష్యునింగనుంగొని గురుండిట్లనియె నీయుక్తులతో వాదిం
పంజనిలేదు మీరుశాస్త్రమాత్రజ్ఞులుగాని శాస్త్రార్థగుణదోషజ్ఞ
లుగారు మరికొందరర్థంబుల నాక్షేపించువాదుగలవారినో
డింపుమనిన గురునకుశిష్యుండిట్లనియె। నిరస్తనిఖిలదోషంబ

క॥ నీమతంబునందు దోషారోపణంబు జేయ నెవ్వరికైనను శ
క్యంబు గాదని మఱియు నిట్లనియె॥ గీ॥ స్వమతదోషంబులుపని
షత్ప్రకాశితమగు। నీమతంబుపయిం జల్లు నీ మలాక్షంబులపై నిజ
గేహరజంబు జల్లు। జనులకతి స్వార్థయత్నులై చెడదురీ నఘా
॥క॥ నీను కమప్రతిహతకన్నై। భూమిం దగు సీమతజనులు బుద్ధిర
హితులై। వ్యామోహంబున వాస్సంగాతము గాంచిరత రవి
ప్రకాశింపదిలన్॥ చ॥ నయనయుగంబు మూసుకొనిసం రవి
చంద్రుసౌని కరణముల్। శయములగప్రకాశ్నంబున
కోకిల కాకమానసై। శ్వయుతసకరిద్వ్రదా దరిగినట్లయినం ము
హిచక్రమానెదు। స్వయుడు ప్రహారణంబొనర్చిన మించిటికి
ద్వాకనేర్చునే॥ క॥ అనపల్కిన గురువాశిష్యనితో నిట్లని
యె నీవు సూనృతవచనంబున గెలుతువు ప్రతివాదులనఘ
విమర్శనకు వివేకుడహర్నిశనిశ్॥ సీ॥ మహితసిద్ధాంతస
మాఖ్యుడై దగు గురుండును వాదనామునైనసరు శిష్యు। డీరి
తిభాషించునెడ వ్యవసాయసేనాపతితోడ సానందుడగుచు।
సవివేకుండు రయంబునవచ్చె గనుగొని యచ్చోటిమనుజు
లెల్ల। వ్యవసాయభాసమానాతప శేషితులై వివేకాఖ్యుడీయ
వసరమున। నిగళితబోధనైన సందేహరాత్రి। ప్రజలకెల్ల
ను వేవేగ బాపుటకును। శేవకాస్యాబ్జములు వికసింపవచ్చె।
ననుచు సంతోషమును బొందె రాత్మలందున్॥ క॥ పండితయుతు
డై వ్యవసాయుండు రయంబునను గొలువ యోగ్యుండు వివే
కుండు మదెంచెను సిద్ధాంతుండగు గురుమూర్తి ముదముతోగ
ను గొనగా॥ వ॥ ఇవ్విధంబున విచ్చేసిన వివేకునింగనుంగొని
గురుడు కుశలంబడిగి బౌద్ధశాక్తేయ చార్వాకాద కపిలచా

ర్వాక శాపాలి కాది విపక్షమత ప్రవర్తక శార్దూలంబులవల
నభయంబు లేకుండ రక్షకుండగు విష్ణుదేవునిచేత। బ్రతికాలం
బున రక్షింపంబడినశ్రుతి నిన్ను సంతతంబు రక్షించుగాతయ
ని యాశీర్వదించిన వివేకుండు గురునకిట్లనియె॥ గీ॥ తావకీయ
పదాంబుజదర్శనమున। సకలకళ్యాణములుమాకుసంభవించు।
వేడ్కతో మీరు మాకు దీవింప నేల। యనినగురుడు వివేకున
కనియెనిట్లు॥ క॥ నీవీసేనాపతితో దేవరవిచ్చేశితివి విభుత్వ
ముమీరన్। శ్రీం వెలయగ మచ్ఛిష్యాఖ్య। గావించుప్రసంగ
ముంపుగా వినవలయున్॥ గీ॥ అని వివేకునితో జెప్పి యగ్గు
రుండు। శిష్యునింగని యిట్లనె శ్రీనివాసుఁడైన దేవుని భజి
యింపు మఖిలవాద। విభుడవై వోట వాదాఖ్యవెలశెనీకు॥ గీ॥
శిష్యుడామాట విని రాజు చెంతకేగి। నీవుచెప్పినచోట సం
దేహపడక। నేబ్రసంగింతుననిన వానిన్వివేకు। డాదరంబునజూ
చి యిట్లనుచు బలికె॥ మ॥ తెలివిన్ సాత్వికులం భజింపుమ
తిసద్వృత్తిం బ్రవర్తింపుమె। ద్దలనారాధన శేయుకించన ని।
గ్రా త్రైవర్గికుంజూడు భాసిలులక్ష్మీపతియందు నీభరముని క్షే
పించు మెల్లప్పుడున్। జలదైకాంతికమూను చాతకముతో సా
మ్యంబు బూనందగున్॥ గీ॥ చదువు వేదాంతములు బాహ్య
జనులవిడువు। సుజన సాంగత్య మొనరించు కుజనులైన। విమ
తులదిరస్కరింపు గోవిందునందు। నీభరంబెల్ల నిలుపువర్ణితచ
రిత్రా॥ గీ॥ ధరప్రమాణ విరహితంబై నవిమతాగ। మమున
వాదమొకటివిముఖమయిన। సకలవాదములును స్థాలీపులాక
మ। ద్దణివహించి విముఖతందొలంగు॥ గీ॥ ధరణివిమతాగమస్థ
వాదములలోన। నొక్కవాదంబు సభలోననోటువడిన। దశీ

నవి చర్చ జేయరంతటనుగీటు। బెట్టుదురెనేర్పరులు హేమసిం
డమున గౌ॥ క॥ అనినవివేకునితోని। ట్లనియెను శిష్యుండుమీా
రలాజ్ఞాపనజేసినరీతి విమతపండితులను వాగ్వాదంబునందో
లంగింతుసుమీా ॥ గీ॥ సకలవిద్యానదీజన్మశైలమతులు। సంసర
ణపద్ధతిశాంతశక్రశాఖి। కుమతిజనకుహానాని శాకుఱుండునిగ
ము। వనధిచంద్రుండు యతిరాజుదనరుగాత ॥ వ॥ అనునెడనే
పథ్యముఖంబునం గొందరువిపక్షులు ప్రవేశించి యిట్లనిరి॥

శా॥ న్యాయవ్యాకరణాది శాస్త్రసముదాయస్ఫూర్తి
చేనన్యులన్। శ్రేయోహీనుల జేయనేర్తుఱము విమర్శింపన్విప
క్షుల్ తృణప్రాయుల్ మాకు సము ద్రముద్రిత మహీభాగస్థి
తాభిజ్ఞులం। బ్రాలేయాంబుకణంబులన్ రవిగతిన్మర్దించవే
వేర్మిడిన్ ॥ క॥ ఆవాక్యంబులువిని సేనావరుడిట్లని యెవాద
నామునితోనా। నావైరుల గర్వోక్తులు। నీవీనుల బడవెయను
చు నేర్పునబలుకన్ ॥ వ॥ శిష్యుండు సక్రోధుండై యిట్లని
యె। క॥ యతిరాజకృతాగమసుర। భితమతుల పదములుమా
ళిబెట్టుకొనియెదు। బ్రతిభటమతప్రవర్తకు। లతలలపయివా
మపదతలము బెదుదుజుమీా ॥క॥ అలుకనుశిష్యుడు పలికినప
లుకులువిని గురునితోడపలికె వివేకుండలఘుతర భక్తినీతడు
పలికెన్ సముయోచితముగ బవనజుని గతిన్ ॥క॥ శుద్ధిసిద్ధాం
తసముద్ధురుడు। ప్రతిపక్ష భయంకరోగ్రభాషణుడగుస త్ప్ర
తికర్తబలుకువచన। ప్రతతులు సత్సభలయందు భాసిల్లుజు
మీా॥ వ॥ అనినవాదుండు విశేషపూర్వకంబుగా నిట్లనియెనుస
హింపక నాత్మస్తవంబు గావించుకొంటివి తద్దోషపరిశమనా
ర్థంబుమదియ్యగురుపరంపరాస్తోత్రంబుగావించెదనని యిట్ల

నిమె॥ మ॥ కలితంబై హృదయాబ్జ సంస్థితతురంగగ్రీవహే
షోర్మిః కా। చలితారాత్యవలేపమైసుగుణవేశ్మంబై హరిత్సో
ధబాద్ధల సత్కేతనవాతజర్ఝరిత తత్త్వద్విరి వాహ్యాలమై
యిలనొప్పారుగురు వ్రజంబులనునే నెల్లప్పుడుం గొల్చెదన్౹
చ౹ శ్రుతికివియోగబాధ హరిజూపితొలంగగ జేయశాస్త్రప
ద్ధతియతిరాజు పశ్నవిశదంబొనరింపక యుండెనేని నిందితు
డగుబాదరాయణుడుదీనత జెందును సూత్రకారుడుద్ధతిచె
డికుంమపూర్వకవి హాస్యరసాస్పదుడౌకుకుండగున్౹వ౹ అని
వాదుండు గురుపరంపరా స్తోత్రంబు గావించిన విని వివే
కుండిట్లనియె ॥మ॥ భగవద్భాగవతాంఘ్రిభక్తుడు గురుప్రా
ధేయుడాచార్య వంశగుణజ్ఞుండ మితప్రపత్తి పరుడఘామప్ర
భావుండు పన్నగ తల్పేతర భక్తిహీనుడ సమాన జ్ఞానసంప
న్నుడే। నిగమాంత ప్రవరుండితండరులనం దేహింతునే గెల్వ
గ౯ ౹వ౹అనినశిష్యుండిట్లనియె౹ మ॥ భువిబోధాయన సూత్ర
మార్గ శుభగంబుల్ వ్యాససూత్రార్థ వైభవ విభ్రా
జితముల్ శ్రుతిస్మృతిశిఖాభావానుసంధానముల్ కవిహృద్యం
బుల బాష్యముల్ యతిపతి గ్రంథోత్తమంబుల్ సముత్సవ
విజ్ఞాన విశేషహేతువులు విద్వచ్ఛ్రేణికెల్లప్పుడున్ ॥సీ॥ విశ్వో
ద్భవస్థితివిలయ కార్యంబులు కారణాభావంబుగా జరుగునే
సకలవేదాంత గోచరమైన తత్వమభావంబటంచును బలుకవ
శమె। కావున జైనసౌగతముఖ్యనాస్తికుల్ నేనున్న సభలోనని
లువలేరు। ప్రబలరమావల్లభ ప్రధానంబు నాథాఖ్యంబు బహు
మునీంద్రాశ్రితంబు। యామునేయోపచితము మహాయతీంద్ర
విమలకారుణ్యలబ్ధంబు వివిధదోష। విరహితంబు జగజ్జనవినుత

తమైన। శాస్త్రమేనభ్యసించితి సభికులలరా॥ వ॥ తద్వాక్యం
బులువిని వివేకుండు శిష్యునకిట్లనియె నేపథ్యంబు నంగ్రమ్మర పరి
వంధులు పూర్వోక్తమార్గంబున దిరస్కరింపం బూనిరనిన
శిష్యుండు పూర్వోక్తమార్గంబుగా బ్రత్యుత్తరంబిచ్చిన వివే
కుండిట్లనియె। సీ॥ అవనిలో సర్వజ్ఞుడగు దేశికునిమూలమున
సర్వవేదాంతముల్ గ్రహించి। యప్రతిహత సముద్యద్బుద్ధిశా
లివై యలరారుచున్న నీవతులవృత్తి। నేతద్విచక్షణవాక్యసందే
హముల్ బాయంగ శిక్షాంత పద్ధతులను। జనులు మెత్సంగ బ్ర
సంగింపవలెనని పలికినవినినవ్విభయములేక। శిష్యుడై నట్టివాడు
డు శ్రేకమునను। యావివేకునితోడ నిట్లనుచుబలికె। నన్మదీ
య గురుప్రసాదాతిశయము। వలన నేతద్విరోధుల గెలుతుననఘ॥
సీ॥ మోదంబుతోడ కణాదతర్కంబెల్లనభ్యసించితిని న్యాయజ్ఞు
లలర। గౌతమతర్కసంగతులు గ్రహించితి చతురతమీమాం
సజదువుకొంటి। సాంఖ్యయోగంబుల సరణు లెరుంగుదు తదిత
రానేక శాస్త్రములయందు। వాదింపనేతు పావనుడైనయ
తిరాజుచేత బూర్వమున నిర్జింపబడిన। మలినమాయాసమే
తాగమ ప్రవిష్టులైన యీ జనులనే ననాయాసమునను। గురు
కృపాస్వీత వీక్షణ స్ఫురణవలన। ద్రపను జెందింతు నిముషమా
త్రంబులోనా॥ మ॥ కలివేళన్ యతిరాజ కల్పితము శోకధ్వాం
త సూర్యోదయోజ్జ్వలమై నట్టి ప్రబంధ మొక్కరుడు వాంఛం
బారముం జేసిన। విలయంబై చెడుదత్త్వదర్శ మతగర్వోష్టోదితం
బైన సంకులదుష్టాగమ మార్గవర్తక మహాకోలాహలం
బయ్యెడ॥ చ॥ అనిన గురుండు మోదమలరా రవివేకుని
జూచియిట్లనెన్। శుభకములెల్ల పండిపయిశూరతజూపగవచ్చు

రీతిదుర్జనులకు వీరలందరు నిరర్థక వాక్యము లుచ్చరిం
పుచుఁ। వినయము లేక దుందుభుల వృత్తిరవంబొనరింతు రు
గ్రితఁ ॥గీ॥ యీవిరోధులెల్ల నేకమై వాదింప। కుండనీచ
మూవిభుండు శిక్ష। శేయవలె ప్రసంగమే యుగంబున నొక్క
జనునితోడ నొకఁడు జరుపవలయుఁ ॥వ॥ అనిన శిష్యుండు వి
వేకసేనాపతులతో నిట్లనియె ॥సీ॥ సర్వోత్తమములైన శాస్త్ర
ముల్ తుచ్ఛములందురు వాదమోహము వహించి। తథ్యం
బులయినట్టి తర్కంబులెల్ల నతథ్యంబులందు రుత్సాహమున
ను। గర్విష్ఠులగుచు సంకల్పింతురాత్మలో మర్యాదదప్పనమా
ర్గంతతిని। రోషసమాక్రాంత భీషణాననులయి నిందింతురవని
బండితులనెల్ల। దుర్జనులు వారిమతములు తొలగద్రోచి।
స్వమతము ప్రతిష్ఠావైభవం బొనర్చి। చెలగినాతోటి యీ
యుప్రసిద్ధి లేక। మైప్రసంగించి ననుగెల్తు నక్రమమున ॥ ॥
తీనిరంధున కంధుడు పద్ధతి జూపినరీతి పంక్తలిని వహింపఁ
మదిదలచిన పంగులగతి। వితథుండగు మోహజనకను వీరై
రిహితుల్ ॥చ॥ వినులఘు వాహినుల్ ప్రబలవృష్టి బలంబు
న మొరియుచున్న యట్లనిలుని చేత కీచకమయూటవ్రలాపఁ
టి జేయుచున్న యట్లనుచిత వృత్తినేతదభియాతులు నేయు
ప్రసంగముల్ ముదంబునవిని సంతసించెదరు మోహభటుల్
వలె కొందరుర్వరన్ ॥వ॥ అనినవలికి సేనాపతింజూచి వాదుం
డిట్లనియె ॥క॥ ఖరగానము వినిసకలులు పరమానందంబు జెం
దు పగిదినివినుమీ। దురితాత్ములమాటలు పామరులగుమా
నవులువిని కుమతులైరిజుమీ ॥క॥ కావునవీరల నిక్కట। వే
వేగ వసింపకుండ వెడలంగొట్టం। గావలె నొక్కొక్కనితో। నే

వాదింౘెదను తన్మనీషులుబో గర్వ ॥వ॥ అనినవిని సే నాపతి త
త్పుస్తక సమూహములంజూచి। వేదబాహ్యులును కుమతులు
నునగుమీా రలిత్సట వసియింప। వలదని తెలియం జెప్ప క్రమ్మరశి
ష్యునింజూచి। యన్యోన్యశ్లాఘా సముత్పన్న తుచ్ఛగర్వంబు
లును। పండితజన తిరస్కృతంబులును।నిలయీాకృతా నృతంబు
లునునగు నీకురాష్ట్రుల తుచ్ఛవాదంబులవలన। భయంబులే
దు వివిధ శాస్త్ర।ప్రవీణులగు విచక్షణులు విచ్చేయుదురు నేడు
నీకు వాగ్బంధనంబు సంభవించునని యుని సంశయించెదననిన
సేనాపతితో శిష్యుండిట్లనియె ॥సీ॥ అంగవంగ కళింగ బంగా
ళ కాశ్మీర సింధు మాగధ సూరసేన కచ్ఛ।సౌరాష్ట్ర పాంచా
ల సౌవీర బర్బర గౌళ కాంభోజ నేపాళ చోళ। కర్ణా
ట మరహాట గాంధార ఘూర్జర కొంకణ టెంకణ కురుపు
ళింద। మాళవ ద్రావిడ మద్ర కేరళ మళయాళ దశార్ణ సిం
హళభోజ। కుంతల కిరాత కేకయ కోసలాది। సకలదేశ రహ
స్య భాషావిశేషములు గ్రహించితి తత్త్వజ్ఞుల జయించితి।దత్త
దా మగురు సాంప్రదాయములనూ ॥క॥ యిలలో బిశాచ
భాషను। గెలువవలె పిశాచములను గేవలదివి జో। కృత్తులు పనికి
రావు ప్రాకృత । మలిన జనవ్రజముతోడ మాట్లాడు నెడల్ ॥
క॥యీావివేకునకును దేవతాభాషమిక్కిలి ప్రియంబటంచు దే
ల సునాకు। ప్రాకృతులను గెలువ ప్రాకృతభాషాప్రసంగ మ
భ్యసించితింగణం౧ ౪ వ ౪ అనిన సేనాపతి వివేకునితో నిట్లని
యె॥ చ ॥ భయదకథాప్రసంగ రణపండిత గర్వపయోధికుం
భజో॥భయ సహితుల్ నితాంత విలసన్నిగమాంత పరిశ్రమ
ప్రభా। వయవయతీంద్రచంద్ర పదవారిరుహాస్పత యార్చనార్థి

తా।క్షయ సకలాగమార్థుఁలగు సత్పురుషుల్ భజనీయుతె
య్యడన్ ౚ మ ౚ యతికంఠీరవ శబ్దసంశ్రవణ మత్యంతాపసి
ద్ధాంతధీ।యుత నానాప్రతివాది కుంజర విడంబోదగ్ర గంభీర
బృంహితఘోషంబడగించు శ్రేష్ఠిదిని మీరేతద్వైరోధిద్రాగ్ప్ర
తిసిద్ధాంతరవైపున్నతిన్నది చెలింపం గూడ దేమాత్రముఁ ॥గీ॥
దేవసాంఖ్యమతస్థులై దిరుగుచున్న। వీరినిజయింపవచ్చు నెవ్వా
రికైన। వినుము కాణాద మతభంగమునకు యత్న। మింపుతో
సేయుమనుచు వచింపుచుండెన్ ౚ క ॥ అనినవివేకుండిట్లనె। నళ
ఘాయూవాదశిష్యుఁడాచార్యునిచే। తను నాజ్ఞాపితుఁడయ్యెను।
వినుతశ్రుత్యంతసరణి విమతులఁ గెలువఁగ ౚ వ ౚ అనినశిష్యుం
డిట్లనియె ౚ క ॥ ఆకాణాద మతస్థులాంప్లోద హేతువైన శివ
వల్లభుని సామ్య మపహసించి। రాక్షపాషాణ సాధర్మ్యఁలక్ష
ణంబు। మోక్షమని చెప్పుదురు మోహమున మహాత్మా। గీ॥
వారు పల్కిన పల్కులు వాస్తవంబు। లైనయెడ కుంభకర్ణుం
డుమానసీయు। డతని సతతంబు నిదురింపుమని శపించె। నజుఁడు
తచ్ఛాప మొకవరంబగును జగతి ॥ వ ౚ అనిన సేనాపతి యిట్ల
నియె ॥గీ॥ కడిమిచెడియర్థఁ వైనాశికవ్రజంబు। క్షితినివిముఖీ
కృతంబయ్యె నితనిచేత। నిగమదూషితవైనాశికగణములను।
నాశనమొనర్పఁ వలెనుపన్యాసగతినీ ౚ క ౚ అనినవివేకుండిట్లనె।
ఘనతర తర్కేంద్రజాల కల్పకులగుదు।జ నులను వాదము
ఖంబున। నన ఘాగెల్చెదవు నీవనాయాసమునఁ ౚ క॥ అనిన
విపేకుని తోని। ట్లనెశిష్యుఁడు నీకృపాకటాక్షబలమునం। దన
రారునన్ను సభలో। నన ఘా గెలువం గజాల రభి[illegible]తిజను[illegible]
వ ౚ విశ్వంబు క్షణభంగురంబని బల్కువై భాషించుండును। వ

తంబు శాస్త్రాంబను మితంబని పలు సౌత్రాంతికుండును
విశ్వంబనృతంబని పలు యోగాచారుండును। నిఖిలంబనృతం
బని వచించుచదదితరుండును। మఱికొందరునుమదీయ ప్రసంగ
బువిని గర్వంబుబ త్యజించిరి। దంతాకంతి ప్రధానలంపటమ
నీషులగు దిఙ్నాగప్రముఖ విచక్షణులు భగవత్పాదుం బుగా నేను
ప్రసంగించు ప్రసంగంబు మధ్యస్థులై వినవలయు। బుద్ధాదుల
నుజయించిన మదీయ వాగ్వైభవంబు మీరు మఱువక భవ
దీయుల కెరిగింతురు వారు నాచేత జయింపంబడ రేని నన్ను
దిఙ్నాగ ప్రముఖులపండితునిగాదలంచెదరనిన సేనాపతి వివేకు
నింజూచి యిట్లనియె పరిమితంబును। గంభీరంబును। నక్షోభ్యం
బును। నధిక మనోహరంబును। నగునిమ్మహాత్ముని వచనంబు
విని బౌద్ధాదులు పలాయితులైరి। బౌద్ధమత ప్రవిష్టులలో
ప్రబలుండగు। మాధ్యమికుండు కథితంబులగు దూషణంబుల
నాదరింపక నిజామాత్య ప్రేరితుండై పాండిత్యబలంబున। ప్ర
సంగింప నుద్యుక్తుండయ్యె నతని గర్వంబణంగింపవలయునని
మఱియు నిట్లనియె। శా॥ ఆవైభాషికవాణి మంగళయుతం
బౌగాత సౌత్రాంతిక।ప్రావీణ్యంబు జలంబుగాతభువిన ప్రామా
ణికుల్ యోగవిద్యావిద్వత్కాధికుల్ తదీయులగు తత్త్వచ్ఛం
కరాద్యజ్ఞులుం। భావింపంబనిలేద సత్యమనుచుం భావింపరీ
విశ్వముం॥ వ॥ అనినవివేకుండిట్లనియె॥ గీ॥ అఖిలవిశ్వంబు
మిథ్యయటంచుబల్కు। చున్న వైతండికాఖ్య విద్వన్ములింపు
తోడ వాదింపు పద్ధతుల్ తొలగద్రోచి। వారిమాన్యుల చే
యంగవలయు స్వామి॥ వ॥ అనిన శిష్యుండిట్లనియె జననీవం
ధ్యాత్వ ప్రతిపాదకంబులగు వాదంబులచేత నితండు స్వజన్మ

మరణ ప్రసంగంబునందు ఘూనంబువహించు బరస్పరతిరస్కృ
తంబులగు తర్క చమత్కారంబులచేత వైతండిక పండితుం
డు కుంఠిత ప్రయత్నుండై తన దేహంబుపై ముద్గరప్రహారం
బు తానేగావించుకొనిన చందంబున నుండునని సేనాపతి వివే
కునింజూచి యిట్లనియె॥ గీ ॥ నాస్తికోచ్చాటన నోదితాన ద
మెల్ల। భావిరుతహానివలన నుత్పన్నమైన। భయముచే గార్శ్య
మును జెంద బహుపిశాచవర్ణులైన దిగంబరుల్ వచ్చిరనఘా।
క ॥ ప్రత్యక్ష పరోక్షములగు। నిత్యానిత్యప్రమాణ నికరం
బులచే। నత్యంత జడుల నిజమతభృత్యుల గావించుకొందురీని
ర్భాగ్యుల్ ॥గీ॥ జగతిలో శిఖిలో దయసప్తభంగి। జనితశిక్షా
విషమవాద చతురులైన। యీమలీనసులజ్ఞుల నెల్ల మోహావ
రుతురు నుయూరపింఛవిభ్రమణములను ।గీ॥ ప్రబలులైనట్టి
యీదిగంబరుల గెలువ। నేనుచు శిష్యునితో జెప్పుమనఘ య
నిన। నూటిగా వ్యవసాయునిజూచి యున్వి। వేకుడిట్లనిపలికె బ్రా
డ్వ్యాకమునను ॥క॥ పుడమింబ్రతిషేధంబులు। విడువరు విడిచెద
రు శాస్త్రవిహిత క్రియలీ। జడమతులు వీరిసేగతి। బడలుపడం
జేయుదునను ప్రతివాదమునన్ ॥వ॥ అనిగురునింజూచి వివే
కుం డిట్లనియె॥క॥ వనజాప్తమంగల స్యం। దనముపలస్ఫోటనం
బు ప్రతిమాత్రజజ। ల్పనము మొనలైనచిత్రము। లొనరింతురు
వీరు వీరినోడింపరె హీన్ ॥క॥ అనినంగురుడు వివేకుని। గనుగొ
ని యిట్లనియె నిట్టికఠినాత్ముల నెల్లను దండింపగవలయును। మ
నుజేంద్రుండనిన కుపితమానసుడగుచున్ ॥వ॥ శిష్యుండిట్లనియె॥
చ॥ జడతనభక్ష్యభక్ష్యముల జూడటెరుంగక నాత్మపక్షముల్
వెడలుట శత్రుపక్షములు వృద్ధివహించుట గానలేకనా। ల్గడల

జరింతురిఖలులు గట్టిగపీరికిశిఖ పద్మజుం। డుడుగక కేశలుంభవ
మెయూహనొనర్చి దదన్య మేటికిన్॥ క॥ ఆమాటలువిని
ట్లనె। భూమీశుడు తనచమూవిభునితో వడిగా। నీముఖ్యాఖల
వెడలింపుము। పేమీకుజనులను జూతు మేకలనైనన్ ॥ చ॥
అనిన చమూవిభుండు మనుజాధిపు గన్గొని యిట్లనెన్ భవ
ద్ఘనతర సత్ప్రతాపరవిదండితలోచనులై దివాంధవ। ర్తనము
వహించి శైలకుహరంబుల నీకుమతుల్ చరింతురం। చును వ
చియింప దజ్జనునిజూచి వివేకమహీశుడిట్లనెన్॥ క॥ వీరెవ్వ
రునైగమికా। కారంబులుబూని తపముగావింతురుదు। ర్వార
ప్రభావములు గల। వారి తెరంగునను గానవచ్చెదగుసుమా॥
వ॥ అనినగుడుండు వివేకునకిట్లనియె॥ గీ॥ ప్రమథతుల్యులు వీ
రునైగమికధర్మ। కలమభక్షణ నిపుణులై మెలగుచుండు। రిదు
రాత్మలబశువుల నలమిబారి। ద్రోలిన తెరంగునను బారద్రోల
వలయు॥ వ॥ అనినశిష్యుండిట్లనియె నీపాశుపతజనుల బారం
ద్రోలంబనిలేదు వారింతటవారె పలాయనులౌదురదియట్లనిన
కపిలకణాదకచలుంభసబుద్ధతంత్రికథాకలకలకి విడులగు కథి
కులతోయతిరాజ కృతగ్రంథంబుల నాక్షేపణంబు శేయుంద
లంచు దుర్బుద్ధుల కామోదంబు శేయంబూని ప[illegible]పతి కల్పిం
చినశాస్త్రంబు[illegible] కనుగుణంబుగాజరించుచున్న [illegible]
లు[illegible]డల[illegible]చున్న [illegible]రనినసేనాపతి యిట్లనియె [illegible]
యీకుమతులు క్రమ్మర[illegible] చార్య [illegible]నంబుల[illegible]
లోస్వసిద్ధాంత సముద్ధరణంబులకు ప్రయత్నంబు[illegible]
నిమాయాబలంబుననకాలవృష్టింగల్పింతురు। నేడు నేపథ్యంబు
ననొక్క కలకలంబుదయించెదత్కలకలంబునకు గారణంబుని

THE TANJORE ... SARASWATI MAHAL

వీక్షింపంగాంచి వివేకుండునిఖిలదిగ్భా
గమయంబున ॥ శా॥ ఆమందాకినికరజాలహారిణియై యభ్రా
బ్ధికత్యంతవేలామూలాటవియైతటిత్కటుల కెల్లన్నీలనేపథ్య
మై ప్రేమంగంటికిఁ గాటుకై గళిత వారిశ్రేణికిన్ వేణియై । కా
మేభంబునకున్ మదాంబుఝరియై గన్పట్టుమబ్బయ్యెడన్ ॥చ॥ అ
విరళనీప పుష్పనిచయస్రవముజ్జ్వల సన్మరందమై । భవసురభీకృ
తంబులు నభశ్చరదంబు ధరప్రభేదనో । త్సవసహితంబులుజ్జ్వల
మదద్విరదానుగుణప్రచారముల్ । నవజలసిక్తభూపరిమళంబు
లుగాడ్పులు వీచెనయ్యెడన్ ॥ వ ॥ వివేకుండుగురునింగనుంగొ
నియిట్లనియె నేతచ్ఛత్రుకృతోపద్రవంబునకుఁ బ్రతీకారంబెయ్యా
దియనిన గురుండప్రతిహతంబులగు మహిమా పదవిభవంబుల
భగవంతుండు మరల్పవలయునని మరియు నిట్లనియె ॥ గీ ॥
కైటభతమిస్రరవిమధుగర్వహరుడు । కాలనేమిభసింహుం
డు కనకకశిపు । శైలపవి పాపజలధి నిస్తారకుండు । నాస్తికుల
నెల్లనిర్మూలనంబు జేయుఁగాక ॥ వ ॥ అనిగురుండు పలుకునవసరంబు
న । భగవదనుగ్రహంబువలన దత్ప్రతినామములుగావించిన మా
యాజలదపటలంబుదొలంగి । క్రమ్మరసభ్యులైశ్వర్యంబునుం బెం
దదిక్కులు ప్రసన్నంబులయ్యె నయ్యెడ గురుండిట్లనియె । భ
క్తవత్సలుండగు పరమపురుషుండు ప్రసన్నుండైననప్రయత్నం
బుననే సకలశుభంబులనుభవించునని దద్గురునింగనుంగొని వి
వేకుండిట్లనియె ॥ సీ ॥ ఎత్తఱి నాచార్యులెల్లను పాంచరాత్రంబ
భ్యసించి సద్వ్రతస్థులైరి । త్రయ్యంతవిదుల చందంబున దిరుగు
చు శైశవాభ్యస్తాల్ప శాస్త్రములను । వదలి శ్వేతద్వీపవర్తుల
గతి బహిరంతఃప్రసన్నులైనట్లురయము । బూరనేతత్సభాగా

రంబునకు జనుదెంచుచున్నారు విధేయులగుచు। విష్ణుభక్తిగలి
గివిమతులగలయట । తదనుసరణమునను ధన్యులగుచు । న
మరపూజ్యులై మదాటోపములుమాని। రసఘ పీరుపూజ్యు
లగుదురో కో ॥ గీ॥ అనిన గురుడిట్లనియె మహాత్మ పాంచ।
రాత్ర తంత్రస్థులెల్ల నారాధనియ్యు। లగుదురన్యోన్యము
ను వారి కవనియందు। కలవె బాధలు ప్రతిరోధ గతులు
దలపు ॥ వ ॥ శ్రుతివిరోధభ్రమ బరీక్షకులు వారించుగలి
స్వల్పమతులభ్రమ వారింప వలయుననిన శిష్యుండట్లు గావిం
తునని యిట్లనియె పరమపురుష ప్రణీతంబైన పాంచరాత్ర తం
త్రంబునందు తదన్య శాస్త్రంబుల యందుంబలె దోషారోప
ణంబు శేయందగదు ॥ మ ॥ తలమోదంబున నూచుచున్
సకలవిద్యల్ నేర్చుకున్నట్టి పక్షులరాజింపగ బూనుకుండల
మణిస్తోమచ్ఛవిరి సంతతోజ్జ్వలనీరాజితవృత్తి భాసిలుమం
చత్తర్క సిద్ధాంతసూక్తులువేవేగ వసించుగాతరిపు సందో
హోత్తమాంగంబులర్ ॥ చ॥ మనుజనుతస్వకీయ మతిమంద
రనిర్మథితాగమాబ్ధిసం। జనితసమగ్రభారతనిశాకర చారుమ
యూఖమాలికా । వినిహతదిక్తమిస్రుడు పవిత్రచరిత్రుడు బా
దరాయణుండను ముని పాంచరాత్ర నిగమాంతము ముఖ్య
మటంచుదెల్పెడే ॥ చ ॥ నిగమశిఖాసహస్రరమణీయ్యగతుల్
పరికించివ్యాసుండిం। పుగనిజశిష్యబృందముల బ్రోచుటకై యు
పవర్గకారణం। బగు ఘనపాంచరాత్రనిగమాంత ముతాబ్రకటి
చెముక్తిదం। బగణిత యుక్తి దంబిదియ యర్హమటంచు
వచింతురుత్తముల్ ॥ వ ॥ అనిశిష్యుండు బలికినవిని శేనా
పతి వివేకునిం జూచి దేవా యీ వాదుందు రెండవవ

రాశర తనయుని చందంబున బాంచరాత్రింబు నిర్వహిం
చననిన వినివివేకుండు గురునిం గనుగొని యిట్లనియె। నేతద్గు
రుకుమారిల మతప్రవర్తకులు భవచ్ఛిష్యునిచే నిరసనియ్యు
లుగారుగదాయనిన గురుండిట్లనియె మహాత్మా ఎతన్మీమాం
సకులు వేదాభిరక్షణ ప్రవర్తకులగుట బహుమాననియ్యుల
గుదురు వేదాంత పరిత్యాగులగుట నింద్యులగుదురనిన వినిశి
ష్యుండిట్లనియె। నిర్దోషంబులైన నిగమాంతంబులు పరిహరిం
చి కబంధ రూపంబగు మీమాంస నవలంబించి వర్తించెద
రిది యోగ్యంబుగానేరదు। సకలవైదిక శిఖామణులైన య
ధ్యాత్మ విద్యావిశారదులకు బాపంబుల చందంబున గామ్య
కర్మంబులు పరిహార్యంబులగుట నిత్యనైమిత్తిక కర్మం
బులు ఫలాపేక్ష విడిచి జరిగింపుచు విష్ణుభక్తులు గావలయు
నట్లు గావునబూర్వోత్తర మీమాంసలకు విచక్షణులైక కం
ర్యంబు గావింతురనినవిని వివేకుండు సంతసించి సిద్ధాంతునిం
గనుంగొని యిట్లనియె శాస్త్రాను సరణంబు దప్పకుండ య
థాభిప్రాయంబుగానుపపాదించి భవచ్ఛిష్యుండు స్వపక్షరక్ష
ణంబును బరపక్ష ప్రతిక్షేపణంబును నిగమాంత సంశయవి
చ్ఛేదంబును గావించి స్థూణానిఖనన న్యాయంబున విజ్ఞానంబు
స్థిరీకృతంబు గావించెను। వినుమట్లైనను ముక్తినిగమ కంచుక
లగు ముక్తిబాహ్య ప్రవర్తకుల నెవ్విధంబున జయింప నగు
ననినగురుండిట్లనియె॥ శా। దైవానుగ్రహమై పరీక్ష్య గతిచేత
న్సూక్తవేదాంతులై త్రైవర్ణానుమతస్వకీయ మతనిర్దిష్టోక్తు
లైనిందితా। ప్రాప్తిన్యాయలవులైనయీచపలులం బ్రజ్ఞాఢ్యులం
జేయగా। దేవజ్యేష్ఠుడు జాలడన్యులను ధాత్రిం జెప్పగా నేటి

కీఁ ॥క॥ అనిన వివేకునితో ని। ట్లనె శిష్యుడు బాహ్యమతవిహా
రులతో నీ। గురు నిజితులైరి మనం। బున జింతింపకుము మో
దమును బొందఁ దగుఁ ॥మ॥ సుగతోక్తుల్ నశియించె కాపిలవచ
స్తోమంబంతం గెఁ గణా। దగణాలాపములో పమయ్యె విధిరుద్రి
[illegible]గంధశూన్యతం జెందెను భాట్టముఁ గురుమతం
బప్రకృతంబై చెడెఁ। నిగమస్వాంతిఁ యతీంద్రుతో సములెత్తో
ణిఁ శంకరాద్యల్పకుల్ ॥గీ॥ ప్రబలపరికల్పనోర్మికోద్భవము
లైన। నిర్మలానిర్మలవికల్పధర్మములను। సిద్ధికాముల మోహింప
జేయుచున్న। యీదురాత్ముల గెల్తు సంమోదమునను॥ వ॥ అని
హస్తాస్ఫాలనంబు గావించి నవ్విట్లనియె॥ క॥ స్వపరాన్యంబగు
బ్రహ్మాండప్రకృతివ్యాపారశక్తిన్ జనా। ధిపగంధస్వపురంబు
మిన్నున బ్రొలెందీపించు విశ్వంబుని। క్కపుమార్గంబిది యంచు బ
లుక్కజడులం గట్టన్వలెన్ గట్టిగా। న్వృపవైతాళికకోటియందు గతి
నానేక ప్రసంగోక్తులన్ ॥మ॥ సగుణధ్యానము విశ్వశూన్యకథకు
ల్ జాగింపుచున్ నిశ్చలం। బగుణంబాది మతత్వమేయుచుచు బ్రి
త్యక్షప్రమాణంబులన్। జగతిన్ వాదమొనర్తురట్టి కుహనా
వ్యాపారముల్ ప్రత్యవా। యగతిన్ వ్యర్థములై చెడున్ స
మత మధ్యస్థుల్ విమర్శించినన్ ॥సీ॥ మహినిందజిత్కృత
మాయకై వడిజగద్వ్యామోహనప్రదంబై చెలంగు। శంకరకల్పి
తశాంబరీతంత్రిమాహాత్మ్యంబుచే సమానాధికరణ। శాస్త్రిం
బులను గీడు జనియింప జేయుచుఁ గబుఁరప్రకృతులైగానబడు
చు। బలుమారు నిగుణబ్రహ్మానుభావించు దామసులను గెల్వ
దలచి భువిని। లక్ష్మణాచార్యుడుదయించె లలితగతిని। పౌండ్రి
కాద్వైతులైన యీపామరులకు। నిత్యమూర్త ప్రసంగంబునిశ్చ

కుముగ । నిత్యముక్త పరిసంగమై నెగడుభువిని॥ గీ॥ నిత్యము క్తులు కల్పించ నేర్తురేయ । పూర్వమగు ముక్తినన్యులకుర్వి లోన। స్వప్నలబ్ధ ఫలానుభవంబు పరుల । ననుభవింపగ జేయ నెవ్వరితరంబు ॥వ॥ కావున రజనీచర బాంధవులును రాహు మీమాంసకులు నగువీరి పరివర్తనంబు స్నుపాభిక్షుక న్యాయంబునవతి ంచు నేతన్నిగమాంత పరిత్యాగులు పరులనధి క్షేపింతురు నిగమాంతంబుల నాక్షేపింతురు సభాకంపా భావ వచన ప్రతిపాదనోద్యుక్తులై భసాపంకాభావంబని వచించు జడుల తెరంగు ననిందితులై నయీమూర్ఖులతో బరిసంగించు టకు లజ్జించెద వివిధవేదాంతంబులు త్రిభువన సంరక్షకంబు లట్లగుటజనులయజ్ఞానంబు నశింపజేయు చిదచిదీశ్వర జ్ఞానవి రహితులై చరమయుగలక్షణ లక్షితులై తమఃప్రధానులై చ రించువీరలకు నిత్యా నిత్య వివేకాదిసాధనచతుష్టయంబీశ్రు తులెరింగించు సమార్జితంబైన తత్సాధన చతుష్టయంబు త త్త్వా తత్త్వ విచారాభావంబువలనను రాగద్వేషాదులవలన ను। లౌకికవైదిక కర్మానుష్ఠానవైముఖ్యంబువలనను జిహ్వా చాపల్యంబువలనను పరిహాసింపబడునని మరియునిట్లనియె ॥క॥ దనరిరి వేదాంతులనంగను భాస్కరయాదవప్రకాశు లువాదంబున వారిగెలువకున్నను। కని కని వీరలజయింపగా నేటికిక ॥గీ॥ వసుధలోనిర్గుణబ్రహ్మవాదులెల్ల । వినుము ప్రచ్ఛన్నబౌద్ధులు వీరినెల్ల। తాత్త్వికులైనగంధ వేదజ్ఞులను చు। జెప్పెదురు తద్వచనములు చెవినిబడియె భ్రమ। వినుభే దశ్రుతులెల్ల తత్త్వములకుర్విన్ భేదమనన్యమే।యనుచుంజా టునుతద్విశిష్టములకైక్యంబంచు విన్నశ్రుతుల్। వినుతించుకా

హరియేతదర్థయుగళికిఁ వేమారు రక్షింపఁగా। నను కంపఁగా
మరికొన్ని కొన్ని శ్రుతులందా యర్థముల్ నిప్పుడే
అనినవిని వివేకుండు శిష్యున కిట్లనియె తత్త్వరహితులైన శైవా
దులచేతను వృత్తభ్రష్టులగు విశిష్టాద్వైతైక దేశులచేతను
నుభయభ్రష్టులైన జ్ఞానమార్గత్యక్తులైన వైదికాచారులచేతను గ
తకాలంబు మలినీకృతంబై యుండె। కుశలమతివైన నీచేతని
ప్పుడే తత్కాలంబున విమలంబై యుండెననిన వివేకునింగ
నుంగొని శిష్యుం డిట్లనియెంచ। కలుష కణాద శాస్త్రములు
కాపిల నీరస వాక్యముల్ కుమారిల కృతదర్శనంబు గురుకృ
తకృతి బృందము తత్తదాగమావలి చతురోక్తి భువనవైఖ
రినెల్ల నశింపజేయబో। నిలయతిరాజు దామరల నీగతినిల్పె
ను నైజవాణిచే॥మ॥ జలజాతాక్షు పాదారవిందయుగళశ్రీ
ద్ధోత్ఫలజ్యోత్స్నలు। జ్వలమోక్షప్రదలాత్మశాస్త్రతిమిరా
వాసభ్రమద్వైరిదు। ర్బలఘూకాకరమరీచులీ యతిపతి ప్రా
మాణిక వ్యాహృతుల్। తెలుపంగావశమానె తత్కృతజగద్వి
ఖ్యాతశాస్త్రోన్నతిన్ ॥వ॥ ఇవ్విధంబున శిష్యుండు పలికిన సే
నాపతి వివేకున కిట్లనియె ॥క॥ స్వమతోద్ధారణ చతురుఁడు వి
మతనిరాకరణదక్షు విద్యాన్వితుడు। త్త్రముడీతండితనికియో। గ్య
ము ఘనపారితోషికంబొనగద కరే ॥వ॥ అనిన శిష్యుం
డు సేనాపతితోనిట్లనియె ॥గీ॥ అస్మదాచార్యులనుకంపనా
దరించె వేట్కతో నన్ను జూచె వివేక విభుడు। సంతసించితి
వాత్మ నీవింతకంటె। నధికమా పారితోషికంబనఘ చరితా॥
వ॥ అనినవివేకునితో సేనాపతి యిట్లనియె ॥క॥ ఘనతరభ
క్తియుతుండీ। తనికిఁ శిష్యుండు విమతవిదళన చతురుం। డనఘుం

ద్రైదన రెడుళిష్యునకున్ బహుమానవిప్పుడొసగగవలయున్॥
వ॥ అనిన శిష్యుండు వివేకునితో నిట్లనియె పారితోషికాహుడం
డు మన్గురుండగు సిద్ధాంతుండేయనిన గురుండు శిష్యునకిట్లని
యె మదీయాజ్ఞా ప్రకారంబున నీవే పారితోషికంబు బరిగ్ర
హింపుమనిన వివేకుండు గురునకిట్లనియె॥ చ॥ దిటముగ తత్వ
మార్గ ముపదేశము చేసె సమర్థకంబుగా। బటుతరమైన శా
స్త్రములు పాఠముచేసె విపక్ష పండితా। ర్భటులణగించె నీ
ఘనుని పాదమునం దపనీయ విస్ఫురత్కటకము గట్టి దం
బరమతస్థులు నెమ్మది తల్లడిల్లగన్ ॥క॥ అనిపలికి వివేకుడు శి
ష్యుని వామపదంబునందు సురుచిరమణి కాంచన కటకము
గట్టించెను। దనగురుడు చమూవిభుడు ముదంబును జెందన్॥
మ॥ ధనసత్కార యశస్సమూర్జనల నిత్యంబున్ పినస్తుండవై
వినుతాచారులకున్ని రంతరము ప్రత్యక్ష తత్వముల్ దెల్పు
చున్। ఘనశారీరక దర్శనవ్రత సమగ్రస్ఫూర్తి దేహంబుగా
యని పర్యాంతము జేయుమంచు గురుడు ప్రీతిఁ దీవించినన్॥
క॥ వినిశిష్యుండిట్లనెమిా। రనఘా శాస్త్రోక్తమైన యాచార
ము వేట్కను జెప్పితిరాచొప్పున। జనులు ప్రవర్తింపలేరు సం
మివర్యా॥ మ॥ కలుషాత్ముల్ కఠినక్రియుల్ జడులు రాగద్వే
ష నామప్రసిద్ధులు మోహప్రబల ప్రధానులగుచున్ దోర్గర్వ
మొప్పన్ వివిర్మల భక్తిన్విలసద్విరక్తిని సమగ్రస్ఫూర్తిఁ గా
రాగృహంబుల బంధింతురటంచు బల్కినను సభ్యుల్ జెంది
రాశ్చర్యమున్॥ మ॥ అనినన్ శిష్యునితోడనిట్లనె వివేకాఖ్యుం
డు కర్మాంతమం। దునఁ భేతాళ భయంబు రాగలదు తద్దోషం
బురాకుండగా। కని పిల్లునగాలె మిూరు నేనిపుడు సంగ్రామంబు

గావింపబు। నినమోహుంగెలువంగ బోదునసినన్ని స్తారిం తు

లై రందరుౙ౺మ॥ శతమన్యుప్రముఖామరా ర్చితవహాసంగ్రా

మ సంచారసం। స్తృతవాణీలలితప్రచార జలదశ్రీసన్నిభా

కార నిర్జిత దుష్టాసురవీర సేవకజన క్షేమంకరోదారని। ర్మిత

నానాభువనప్రకార నుతచారిత్రా పవిత్రాకృతీ॥ క॥ త్యాగీశ్వ

ర యోగీశ్వర। భోగీశ్వర హృదయనిటల భోగనిలయునా। నా

గమశిఖాభినుతి లక్ష్మీగాఢాలింగిత ప్రసిద్ధశరీరా ౧ మాలినీ॥

మదనశతవిలాసామాని చేతో నివాసా। త్రిదశనుతవిశాసా ద్వే

షిభీకృచ్చరాసా। ముదితసకలదాసామోద కృన్మందహాసా।

పదమలతిలనాసా చారుగాంగేయవాసా ౧ గద్య॥ ఇది శ్రీవే

ణుగోపాల కరుణాకటాక్ష వీక్షణా పాలబ్ధ సకలసామ్రాజ్యవి

రాజమాన రాఘువంశకలశ పారావార పరిపూర్ణ చంద్ర స

మాన నిఖిలశాస్త్రి వాసనా సముదిత విజ్ఞాన శ్రీమన్మహా

రాజ రాజ శ్రీ వేంకట రంగా రాయ నరేంద్రపుత్ర

ర యరాహుద్వేశ్యాభుజంగ సర్వజ్ఞాది మహాబిరుదాంకేయ

సమరవిదళితామిత్ర రాజాధిరాజ మహారాజ రాజతేజోనిధి

మహారాజశ్రీ రాయడప్పరోహారాయ నామధేయప్రణీతం

బైన సంకల్పసూర్యోదయంబను వేదాంత నాటకంబునందుప

రపక్ష భంగమను బేరుగలద్వితీయాశ్వాసము॥ శ్రీరామచం

ద్రార్పణమస్తు శ్రీసీతారామార్పణమస్తు॥

సంకల్ప సూర్యోదయము.

తృతీయాశ్వాసము.

శ్రీ కాంతాహృదయేశ హృషీకేశ నమద్విగీశ శేవచ్ఛతురా। స్వాకాశ కేశవిదళిత। నాకౌకఃక్లేశ భవవినాశపరేశా॥ వ॥ అవధరింపుము। క। ఆతరువాత ను సభ్యా! వాక్తంబు నద్భుతము జెందరాగ ద్వేషుల్। ప్రీతిజను జెందిరి వివే। కాతిశయంబునకు నోర్వక తత్స్వ[గసతిర్ ॥వ॥ తదనంతరం బారాగునితో ద్వేషుం డిట్లనియె। గీ। నీవు నాకు సహాయుఁ డనగ సుకృతను। వినుము మోహుని గెల్వ వివేకవిభుఁడు। చేసినట్టి ప్రయత్నంబు జెరుపఁగలను। మాకుఁ తత సహాయుఁడగు వహ్నిమందు డగునె ॥వ॥ అనిన ద్వేషుండు రాగున కిట్లనియె। ఉ। నీకు విరోధవృత్తి నవనిన్ విహరించు వివేకుని సము। త్సేకము తో జయింప మని చెచ్చెర మోహుడు నన్ను బంపెనీ। వాకుల వృత్తిం బాపకును హౌత్స్య భవత్ప్రట వృత్తి బూనినా। నాకరణీయముల్ మునమునన్ సమకూర్చెదనోక్క వేళిల్ని ఁడిన్ ।వ। అనిన రాగుండు ద్వేషు కిట్లనియె నేతత్స్వను హూను గుణంబులగు కార్యంబు లుపదేశించెదనని మరియు నిట్లనియె ॥ చ॥ బలిమి వివేక భూవిభుఁడు పన్నిన మాయల చేత మోహులు। త్ముల కునివాసమై పరగు మ్మహి నెప్పు త్రివర్గమార్గముల్। కులత నశింపకుండ విడగొట్టి విరక్తిని బాయదోలెదన్। చెలగి ముకుంద భక్తిని నశింపఁగ జేయుము నీవు వేగిరిల్లడిన్ ॥ గీ॥ విష్ణుభక్తి విరక్తులు వెలికి బోవ। స్వర్గ సౌఖ్యాతిశయ మపవర్గ జనిత। దుఃఖ

బాహుళ్య మఖిల మర్త్యులకు తేట। పడగపోల బలంబునబ
లుకుమనఘా। గీ॥ అనఘమారీచ మైథిలీన్యాయమునఘోరశక్తిని
తపస్వినిగజేతురావణుని తెఱంగునను విష్ణుభక్తిని భంగప
రుపవలయు మోహుండుసంతోషవార్ధిఁదేలా ॥వ॥ శిద్ధాంత
శిష్యుండగు త్రియ్యుతవాది చేత మహామోహాను చరశ్రే
ష్ఠులగుకొందరు మీమాంసకులు హిరణ్యాక్షుపురోహితుల తె
రంగున దిరస్కరింపబడి రిప్పుడు స్వామి కార్యార్థంబుతన్మ
తంబుద్ధరణంబు గావింపవలయు ననిన ద్వేషుండిట్లనియె నీవ
చనంబు సమయోచితంబయ్యె నిప్పుడు నాస్తిక్య ప్రవర్తకు
లైన మహామోహసైనికదురంధరుల విజయధ్వజంబునీశ్వర
మీమాంసయందు నిలిపెదననిన రాగుండిట్లనియె ॥గీ॥ అల్ప
మస్థిరమైన యాహ్లాద మభిలషించు వానినిరాగంబు జెందె
నేని। సుస్థిరమనంతమైనట్టి సుఖముగోరు। వారి నేరీతి రాగం
బు జేరలేదు॥ మ॥ శ్రుతివేత్తల్ పరమానుభూతి సుఖముంచుంబ
లు గాగూడదుర్ధీ తిరామేతరమైన మోక్షఫలరుపార్థంబా
సుఖంబిచ్చు సంతతమన్యత్రిప్రియమ్మైయనీశ్వరకతిర్ దర్శించు
మీమాంసుకప్రతతిఁ పికాంచునునాక సౌఖ్యంబులు మర్త్యులశ్రేణి
కెల్లఫ్ఫుడుర్ ॥వ॥ అనిన ద్వేషుండిట్లనియె మహామోహకృత
సకల తంత్రపారంగతులగు పరమార్థోపదేశికుల నిరంతరా
ను పూర్విక గురుపరంపరా సమార్జిత రహస్యంబెఱింగించెద
నాకర్ణింప వలయునపిన మఱియు నిట్లనియె ॥చ॥ జననజ
రాలయాద్యసుఖ సంయుతమైన ప్రపంచమందు మేళనమగు
బ్రహ్మతత్త్వము దలంచిన వానికి గల్గునేసుఖంబనయము సర్వ
మున్విడిచినట్టి పరాత్పరు డెవ్విధంబునన్ తనభటులైన వారి

కని తా తసుఖంబులొందుదు సుర్వాక ౯ ॥

వ ॥ కావున వేదాంతంబులు నిగదమాత్ర శేషంబులుగాని తదీయ వచనప్రకారంబున వర్తించువారలకు చరితార్థంబు గానంబడదనిన రాగుండిట్లనియె భవదుదీరిత వాక్యంబు వలన దానవపావకదగ్ధంబైన తరుకోటరంబుననుండంజాలక పలాయితంబైన పక్షిపంజిచందంబున విష్ణుభక్తి పలాయితంబగుననా దిభోగవాసనా జాలజటిలబుద్ధియగు పురుషునకు నిర్వేదకుండగు వివేకుండు సంసార సంచరణంబెవ్విధంబునం దప్పించు నింతియుగాదు భూలోకస్వర్గలోక సంచరత్కామినీ విలాస గుణంబులచేత నిటుమీదటనవ్వివేకుండు గట్టిగా గట్టంబడు హృదయంబున సందేహింపకుము పురోభాగంబునం బ్రవర్తించు కామినీ గుణులంగనుంగొనుము । పురుషహృదయ భేదన చతురంబులీయింతుల నూగులనిమఱియునిట్లనియె ॥ ఉ ॥ చన్నులురస్థలంబుల లసద్విభవంబున నాక్రమింపగా । నన్నులు కర్ణశష్కులుల గ్రాని వేట్కనుజెందుచుండగా । చెన్నగు మేనులంగజుని సీమలరీతి జలంగుచుండగా । కన్నెలు సంచరింతురు జగజ్జయ కారణమైన సుంధరను । కన్గొనుతింపగ యౌవ్వన జృంభణామటులుండంగ నిమ్ముపంకజవదనా । మణులలసద్విభ్రమములు । ఫణిభూషణ ముఖ్యదిగధిపతుల భ్రమించును ॥ చ ॥ అనశ్వరతవృత్తులైన పురుషార్థములందధికంబు కామమే । యనుచును భ్రూపతాక గనకాంగులు దెల్పుకరాసరోజ లోచనలగతుల్ తదన్యగతి సౌఖ్యములన్ నిరసించు మన్మథోపనిషదు దీరితార్థముల భారము పూనును వారి నేత్రములు ॥ వ ॥ అనిన ద్వేషుండిట్లనియె సకలపురుషార్థ విశేషంబులెరింగి భవన్మత ప్రతిష్ఠాప

నంబు గావించు కామ పురుషార్థకారణములవలన। గామంబు
నిర్ణీతంబయ్యె। మహాత్ములగు నందికేశ్వర ప్రభృతులు కా
మానందంబఖిలానందంబుకంటె నధికంబని వచించెదరుగావు
న పురందర పురీచరత్రిదశ భామ్యాదిభోగణ సంభోగసౌఖ్యం
బు విద్వజ్జనంబులకు విడువందగదు వినుమేతత్సౌఖ్యంబువిడిచి
కొందరు కాముడు ప్రభువుగాడెట్లనిన। సర్వాధారుండగు పు
రుషుండు సర్వదోష వివర్జితుండుగా నేరడనియును। సర్వకా
మంబులపేక్షించువాడు నిరపేక్షుండగు ప్రభుండుగా నేరడ
నుచును। విరుద్ధంబుగా వాదింతురనిన వినిరాగుండిట్లనియె।

ఉ॥ ఇంతియొకాదు నుద్ధయుత హేమఘటోపమితంబు
లై నత। త్కాంతల సుందర స్తనయుగంబులు మాంసపు ముద్ద
లంచునే। కాంతమునందు గొందరు దురాత్ములు బంకితులుంబ
లెంజడ స్వాంతులతోడ జెప్పెదరు వారది నమ్ముదురబ్రమయ్యె
డునూ। గీ॥ జగతినధ్యాత్మ విద్యావిచారుడగు విివేకినకు భ్ర
తృ్యలైనట్టి లోకులకును। తెలియనికామ సౌఖ్య మంధుల
కుగానమ్మునే వాదివిమర్శలత్వంబు మహిని। సీ॥ బధిరులకు
కోకిలావ్య క్తమధురకంఠ। కాహళధ్వని జనితకుతూహలంబు।
సంభవించనిగతి కామసౌఖ్యమీవివేకపరతంత్రలకు సంభవిం
చదెపుడు। క॥ జేతవ్యంబు వివేకుండీకని ప్రమించినత నాప్తులి
లబడుమేరు భూజాతంబు నరికినను తదుపేతములగుతీవె లెల్ల
పృథివింబడవే। వ॥ అనిన ద్వేషుండిట్లనియె। చ॥ అనఘగతిన్
సమస్తపురుషార్థము లిచ్చుచు సద్గుణంబులెల్లను తనయం
దునిత్యము జెలంగ సహాధికసత్త్వమాహాత్మ్యమై। ...... వైష్ణవా
గమనితాంత సమగ్రపదంబు నెన్నవిల్పినయశ దద్విశేషదు చ

లింపక మూహోర్ణ ని నిర్వహింపుమన్న వ॥ అనిపల్కు నెడ నేపథ్యం
బున నొక్క కోలాహలంబుదయింప విని భయసంభ్రమాకలి
తచిత్తుండై బహూపద్రవంబు సంభవించెనని రాగునితో
గ్రమ్మర ద్వేషుండిట్లనియె నింక మోహుని కార్యంబు నిర్వహిం
పఁజాల। మస్విభాని వైభవంబునకు హానిగావించు కాలంబా
సన్నంబైన తెఱంగూహింపంబడె। నీవును నేనును జేయుచూ
యలంబడ విష్ణుభక్తి విరక్తులిరువురు వివేకు సమీపంబు నం
బ్రవర్తింపుచున్నవారు వినుమవ్వివేకుండు విష్ణుభక్తి విరక్తు
లు భజింప సుమతిసమేతుండై యిచ్చోటికి విచ్చేయంగలండు
జితేంద్రియుండితండోట నితని సమీపంబున నస్మదాదులకు వ
సింపందగదు। కావంబులుండిన శుభంబులు వదయావదు। మ
త్సరహారుండగు క్రోధుండును। భవత్సహోదరుండగు కా
ముండును సవిలంబితకార్యకారులైనను వారలకైన నేతత్స
మయంబు విలంబనీయంబు విను మోహవ్యవసాయ సహాయుం
డగు వివేకుండు దుర్జయుండస్మద్రాజ కార్యంబు భ్రష్టీకృతం
బయ్యెనని మఱియు నిట్లనియెను। వ్యర్థములయ్యె నిర్జరల
తాంగల పికధ్వనివిభ్రమావళుల్। వ్యసనములయ్యె మన్మథశ
రాసననిర్గతబాణవర్షముల్। వ్యర్థములయ్యెకోకిలారవంబు
లు తక్కిన మోహనక్రియల్ వ్యర్థములయ్యె నాకసుఖవైభవ
మెల్లను వ్యసనమైచెడెను॥ మ॥ బలునిర్జరక్రుడు జంపుచం
దమున విభ్రాజద్గతిస్మోహునిన్ కలనంద్రుంచి వివేకుడాత్మునకు
వేట్కన్ బంధముల్బాపి నిర్మలి నానందజబాష్ప బిందువు
లచే శాంతిచేసె దుఃఖోదితావిల బాష్పబుంలఁ బాపునంచు వెలి
కిన్। వేంచేసిరయ్యిరువురు నూ॥ క॥ ఆతగాంతేన సూచ

తిస।మేతుడయి వివేకుడా సమీపంబున కేగ। ప్రీతిజను

దెంచి తనకాం।తా తిలకము మోముజూచి తానిట్లనియె॥

గీ॥ పరులు పీడింపకుండ దోర్బలము వెరయ। విష్ణుభక్తి

విరక్తులవెలది నీస। మీపమున నివృతిని మదిలోపలను వి। చా

రముడుగుము మోహుని సంహరించుతూ॥ క॥ అనినన్ సుమతి

వివేకుని।గని యిట్లనె కుమతులగాచు కాలాంతరమం।దున రా

గద్వేషులు వం।చనమొనరింతురని సాధ్వసము జనియించెను॥

క॥ అనినవివేకుడు సుమతిం।గని యిట్లనె తేరిజూడగలరే కమ

లా। ననరాగద్వేషులునన్నని లోనీవాత్మలో భయము బూన

కుమీ॥ మ॥ నరకస్వర్గగతాగతోదితనితాంత క్లేశముల్

జెందనెవ్వరికింగూడదు క్రీడికింగరుణతో వైకుంఠు డాజిస్థలిన్

చిరమం బందు ననుగ్రహించిన రహస్య శ్లోకమే లక్ష్యముంబురు

హాక్షీ శరణంబు జెందిన మముంబోషించు ముకుందుండిలసూ॥

వ॥ అనిసుమతి యిట్లనియె స్వర్గ ప్రళయంబులయం ను

స్వర్గనరకంబులయందును జాగ్రత్స్వప్నసుషుప్తి మూర్ఛా

మరణావస్థలయం దును। దుఃఖంబులంజెందుచు పశువులచందం

బున విహరించుచు నస్థిరంబులగు విషయసుఖంబులనుభవింపు

చు। దగ్ధాదగ్ధంబై జీవమాత్రావశిష్టంబగు తరువుచందంబున

దీనత్వంబువహించి జీవుండు ముక్తుండుగా నేరకయుండు విచి

త్రచరిత్రుండగు భగవంతుని లీలామారుత ప్రేరణంబువలనవి

భక్తంబులగు। భావికామ్య విపినసింధు విస్ఫూర్తులచేత జటిలం

బులగు పాపంబులచే గలుషితంబై యస్థిర యౌవ్వన సహితం

బై జరామరణ భయంకరంబై బరగు విశ్వంబునందు జీవుండు

విహరించుననిన వివేకుండిట్లనియె॥ గీ॥ నీవు జెప్పినమాటలుని

[౭౩] [౭౪] [౭౫] [౭౬] [౭౭] [౭౮] [౭౯] [౮౦]

ఈ పైని వ్రాసిన నెంబరులు పొరపాటున తెలిపోయి ౭౩ వకు బదులు ౮౦ పడినది.

పండితుని మనీషతృష్ణను వదిం బరమేశ్వరునందు గూర్చినం తతమును దత్సమర్థత నితాంత సమాధి వసించు నింపు గనూ ఉ౹ చ ఉ౹ మలిన విహీన సద్గుణ సమాజముచే నుదయించినట్టి నిశ్చల హరిభక్తి చేజలగు శాంతుడు భాగ్యవశంబునన్ వినిర్మల విధిగంధ వాహవిషయంబులచే నలరారుచున్న నిష్కలుష సమగ్రబుద్ధుల వికల్పములెల్ల గ్రహించు వేషుకనూ ॥సీ॥ ప్రబలసద్గుణ సముద్భవమైన భక్తిచేదనరారు జీవుండు దైవగతిని। నిర్మలామృత ఝరీనిభ మనీషలయందు స్వధర్మ భేద వైషమ్యజనిత। మైనవికల్ప మొయ్యననూ హానేయుచు హరిపదాంభోజ షట్చరణుడగుచు। సురనగరంబెన్న నరకంబుగా జూచి గమనాగమన భీతిగడలు కొనగ। నాత్మసంసార వైరాగ్యమల వరచుచు। బరమపురుషుని మ్రొదు పదాబ్జములయందు। నతనిబొందుటకై హృదయంబు జేర్చి। చిత్తమున మోహము బరిత్యజించు సుమతీ ॥క॥ ఆదిని గుణ గణభేదా। భేదనిరూపకములైన బృహదారణ్యా। పాదితవిద్యలపై సం।మోదముతో విడువవలయు మోహముసుమతీ ॥సీ॥ సాధన భేదంబు సంభవింపదు సమానంబె ముక్తులకు నానందమనిన। దారతమ్యము ముక్తిదశయందు జెప్పిన నమర లోకమువంటి దనగ వలయు। ననుచుశాస్త్రజ్ఞాన మనుసరింపక మదిసందేహపడుచున్న జనములెల్ల। శాస్త్రజన్య

జ్ఞాన సంపన్నులయిన తత్వజ్ఞుల వచనముల్ తథ్యమనుచు । న
మ్మగావలె బహుసాధనముల వలన। నుద్భవించు రయంబున
నొక్క ఫలమటంచు దమ తమ శిష్యుల కాదిమహానుభావులింపు
తో నుపదేశించి రిందువదనా ॥ ఉ॥ ఈనిగమాంత వాగ్వి
భవమెల్లను నమ్మరి చంచలాక్షుల । జ్ఞానులు వారికెన్నటికి
జ్ఞానము బుట్టదు కాంతకాకిపై బూని యనేక కోటిజల పూ
ర్ణ ఘటంబుల నీరుజల్లినన్ । దానిశరీరమందు సముదగ్రత తె
ల్లదనంబు బుట్టునే ॥౪॥ కుటిలవానులగర్వంబు కొంచపరచు।
నట్టిసుజనుల వాక్యంబు లాదరించి।సంచరించు ముముక్షుండు జ
లజనాభు। కరుణచేతను మోక్షంబు గాంచుసబలా ॥౫॥ అని
న విని సుమతి వివేకున కిట్లనియె భవదుదీరిత వాక్యంబుల
మదీయ హృదయంబు నిర్మలినంబయ్యె। శాస్త్రనైపుణ్యావి
భాసురంబులగు భవద్వచనంబుల వలన। సమానాధిక రహి
తంబైన పరమపదమార్గంబు బ్రకటితంబయ్యెననిమఱియునిట్ల
నియె ॥మ॥ లయకాలప్రకటీకృతప్రబల నీలగ్రీవ నాట్యక్రియో
చ్ఛ్రయ విభ్రాంత జటాస్థితాభ్రతటినీ ప్రాంతస్థితేందు ప్రభా
చయవిభ్రాజితమైన నీయశముశశ్వత్ప్రీతితో జల్పకాన్వయ
తెల్లన్ సతతంబు శౌండమురు పాండిత్యంబు దీపింపగన్ ॥చ॥ సు
రుచిరజృంభమాణ పరిశుద్ధ ముకుందదయాభ్రవాహినీ।గురు
తరభంగతుల్యములగున్ భవ దాగమముల్ తదాగమస్ఫురణ
ములూహసేయుచును బోద్ధులుబుచ్చుచునున్న వారికిన్। గ
రతలమందునున్న గతిగన్పడుముక్తిపథంబునిత్యమున్ ॥౬॥
అనిన వివేకుడు సుమతింగని యిట్లనె మోక్షచింతకమలావన
జీవునకు న్నిచ్చెన్నమై చూపును పరమపదంబు భువనపూజిత

మగుమ॥ ౪గీ॥ ధరణిసంసారకోశ సందర్శనోదితము ము
కుందదివ్యకా విమానపథితంబగు విరక్తిపురుషుని కంబుజా
క్షుదత్తమైనట్టి పృథులో పధానమగునూ౹౹మ౹౹ వినువిద్యాన్య
నిషిద్ధకామ్యముల బృథ్వీవ్యాప్తినిత్యంబులెల్లను గోవిందుని శ్రీ
తికైనము నిత్యోల్లాసంబు నంజేయుచుమ॥ వినుతాస్తిక్యపయఃప
యోనిధినమావిర్భూతపీయూషపావనమైనట్టిపరమార్థి జే
యునదికావాసంబు మత్ర్యాణంబొగిని ॥గీ॥ యెవ్వివిషయసు
ఖగంధవ్వ నగరమనన్య తబని మనంబు దలచినదలచుగాక
నేనుచేయూతయిచ్చిన మానవుండు లనయేకాంతిమై భ
వజలనిధాయమ॥ సీ॥ అనిరవేదనిగని తరంగన యుష్టులనియె
బ్రహ్మోపసంయమిగణంబు లనఘుయశాది క్రియావాస నాద
శితాఖిల విషయ సౌఖ్యంబులనెను తోడరినగాలంపు సిడి
మానసులయుంపు పరమానురక్తులై దిరుగుచుండ గునల
యాప్తనిబట్టికొంను నటుంను దానెలమిచేతులు మీదికెత్తిన
ట్టి బుద్ధివిరహాహేతులకును బహిసిద్ధులైన సనకముఖ్య మహా
యోగిజనులకెల్ల సలవడని ముక్తితనధనంబనుచు బలుకు
మానవులకును భేదంబుగానరాదా ॥వ॥ అనినవివేకుండునను
తికిట్లనియె ॥గీ॥ నిపుపరమార్థతత్వామావిత చరిత్ర వల్పుల
తెరంగునను నందియును వహింప దగదు సందేహపడిన త
త్వజ్ఞులకును గలుగునే భ్రాంతిలోపల నాక్యసిద్ధి ౹౹
గీ॥ విషయుతామృతమగు బహిర్విషయసుఖము పరిమిత
మటంచు జీవుండు పరిహరించి తానసంసార విముఖుడై పూ
నగలడు దైవవశమున నిర్వాణపదము సుమతి॥ గీ॥ అతిసమ
ర్థుడైన నవనీజమెక్కి తత్ఫలముజెందలేక బడలుపడును త

త్ఫలంబెవ్వారికున్నదై నవశమునను। యత్నపరుసకంబుజాయతాక్షి
॥గీ॥ ధీయుతులమార్గమున బ్రవర్తించెనేని। కలుషము
లకెల్ల నిష్కృతుల్ గలిగెనేని। వృజనములు భావి వేళగావిం
పడేని। బ్రోవడేనిసగర్హితుండైన భువనవిభుడు॥ సీ॥ దావా
గ్ని పరివృత తరుకోటరస్థితకీటంబుగతి సుడిసీటవడిన। నక్ర
చందమున శునకపరివృతమైన మృగముపోలిక మహోరగస
మేత। సదనంబులోనున్న జనునికై వడిరామసాయకతుభితా
బ్ధిఝషగణంబు। సరణిజంఝానిల చలితపోతంబులో వర్తించు
పాంథులవర్గమట్ల। దర్పితాసార సంవర్ధితప్రవాహ। భరితమైన
ట్టినదిసకూపమునయున్న। తెరువు తెరగున వర్తించునరుడు నీస
హాయమాత్రంబునను ముక్తుడగునె చెపుమా॥ వ॥ అనివివే
కుండు సుమతింగని యిట్లనియె నీవువిద్యావిహీనంబైనబాల్యం
బుననున్నదానిచందంబునం గనుపట్టుదువు। మోక్షోద్యోగు
నిముక్తునిగా దలంతువని మఱియు నిట్లనియె ॥క॥ వర్ణితగు
ణప్రకర్షణలు। వర్ణాశ్రమ నియమదేశ వరకాలాదుల్। దు
ర్ణయమునస్కులకు వర। వర్ణినినిత్యంబు భయనివాస ములు
జుమీ॥ గీ॥ అప్రమత్తునకు భయాభయస్థానవే। దికివిమృశ్యా
కారికకుటిలునకు। ముక్తిమార్గ విఘ్నములబుట్టు శంకాభ
యంబు హేతువగునుసభయమునకూ॥ క॥ పండితుడజ్ఞునిపలె
భీతుండగునేయనుచు బల్కుదురు కొందరుదు।ష్పాండిత్యయు
తులు ముక్తుడ।తండైనను విడుచు భీతిధవళాబ్జాక్షీ॥ గీ॥ కాల
దేశవిహితకరణాకరణములు।యందు భోగహేతువైన దేహా
మందు దురిత తతుల నాలోచనముసేయు। లోకులకునుభీతి
లేకయున్న ॥గీ॥ అనిన సుమతి యిట్లులనియె సమస్తంబు। నా

ధభీతి కారణంబటంచు। బలికితివిభయంబు బాసిమొక్కటికి సు
ఖంచు పురుషుడనిః కృపదలిపెః ॥గీ॥ వినివివేకు డిట్టులని
మె దత్సు మతితో। నతివనీవు పలికినట్టి పలుకు। సముచితం
బు శాస్త్రసమ్మత మట్లయిన। గలదు సూక్ష్మ మొకటి తెలి
య వినుము ॥చ॥ మతికలుషంబు బాపిభవమండల మెల్ల
హరించునట్టి శ్రీపతి విలసత్కృపన్ విడిచి పండిత వేషులు
కొందరుర్విలో। సతతము కర్మమే సకల సాధనమంచు నటింతు
రట్టి స।ంతతిలవణాబ్ధినుప్పనను గట్టిన కట్టుగతింగృశంబగున్ ॥చ॥
వినువిజన స్థలంబున బవిత్రగతి న్వసియింపుచు న్విర।క్తిని మ
దిబూనుచున్ విషయభేదము లంద్యజయింపుచున్ నివృ।త్తిని
వహియింపుచున్ స్థిరమతిన్విహరింపుచుభక్తజనా।ర్దనుని
పదంబు జెంది నిరతంబు సుఖంచును నిర్భయాత్ముడై ॥వ॥
అనిన సుమతి యిట్లనియె భవదుదీరితంబులగు వాక్యంబు
లు శాస్త్రసమ్మతంబులై శ్రవణానందంబు గావించెనైనను నే
నొక్కవిన్నపంబు గావించెద జిత్తగింపవలయు నిర్మలినగు
రూప దేశిత వేదాంతరహస్యులును। తిరస్కృతాంతర్బహిశ్శ
త్రుసమూహులును। తృణీకృతత్రిదశ లోకులును। నిర్దో
షులును సకలశుభ కార్య ప్రవర్తకులును। జనార్దనచరణ
సేవాపరాయణులును। సమ్యగాచరిత నివృత్తిధర్ములును। నిర్వి
ఘ్న ప్రయత్నులును। నిర్మలినచిత్తులగు మహాత్ములకు శీఘ్రం
బుగా నెట్టికారణంబున మోక్షంబుసిద్ధింపదనిన సుమతింజూచి
వివేకుండిట్లనియె। నీవుశంకించిన ప్రకారంబునకు బ్రత్యుత్తరం
బు పండితోత్తములకుంగాని తక్కినవారికొనంగ శక్యంబుగా
దు సనకసనందన సనత్కుమార నారదశాండిల్య ప్రభృతిపర

మైకాంతులు చెప్పిన పరమపహాస్యం బెఱింగించెద నల్పమత్స్యం బును నధికమత్స్యంబు భక్షించు। దదధికమత్స్యంబును దిమి భక్షించు। దిమిని తిమింగిలంబు భక్షించు। దిమింగిలాదులను। రాఘువంబను జలచరంబు భక్షించు నివ్విధంబున బ్రబలకర్మం బుచేత దుర్బలకర్మంబులు నశియించుంగావున సకలదు రితసాగరగ్రసన కుంభజరూపంబైన నివృత్తిధర్మంబు తత్త్వ జ్ఞతిరస్కారణంబుచేత నశియించు నివృత్తి నశించుటవలన। పర మపదసుఖంబు దయంబున సంభవింపదు వినుమింకొక్క రహ స్యంబు వినుపించెద సకల పాతకంబులకంటె కృతఘ్నత్వంబధి కంబంతకంటె క్రియమాణఘ్న త్వంబధికంబతకంటె కరిష్య మాణఘ్న త్వంబధికంబు భూత కాలంబున దత్త్వోప దేశంబు చే సినమహాత్మునకపకారంబు జేసిన యతండె కృతఘ్నుండు। వర్త మానంబున దత్త్వోప దేశంబు జేసిన మహాత్మున కపకారంబు జేసినయతండు క్రియమాణఘ్నుండగు। భావికాలంబున దత్త్వో పదేశంబు శేయనలెనని కోరుచున్న నమ్మహాత్మున కపకారంబు జేసినయతండు కరిష్యమాణఘ్నుండగునని చెప్పినవిని సుమతి యిట్లనియె ॥ క ॥ సమమధికములేనిభపాత్కమనీయ గ్రం థమహిమ కఠినప్రతిబంధములుత్యజింపగవలె మో। క్షమున కటంచును వచించుసమ్యగ్జ్ఞులన్ ॥ గీ ॥ అవని దొలగంగ ద్రో వశక్యంబుగాని। పటుతర ప్రతిబంధముల్ బాయుటకును। నీకుమించ నుపాయముల్ నేర్పుమీర। జూపువారెవ్వరనినద త్సుమతితోడ ॥ వ ॥ వివేకుండు ముదంబున నిట్లనియె ॥ క ॥ క్రమ్మరతద్గురువుల పాదమ్ములపై శిరము మోపి దండంబిడి నేర మ్ములుదలచకుమని నైచ్యమ్మున శేవింప మోక్షసంపద గలు

గున్ ॥ చ ॥ జలములలోన భాసిన ఝషంబులశక్తి నిగుండు రీతికే। వలగురుసేవమానుకొనువారు తమంబున గుందుచుందురో।చిలుకల కొల్కి క్రమ్మర విశేషముగా గురుసేవజేసినం। దొలగునుదత్తమోహగుణ మధోక్షజలోకము గల్గుద్రేల్మిడిన్ ॥ గీ॥ సుదతిపూర్వజన్మ సుకృతసిద్ధుఁడు బ్రహ్మ। విదుపకర్తయగు పవిత్రచరితు। ననుసరించు రక్తుడైన యపవర్గసా। ధనికమైన విద్యయనఁగనంబుగా॥

క॥ తరుణీనివృత్తిధర్మ। స్ఫురిత గుణంబులను చెదిరిపోని ముకుంద। స్థిరభక్తిపరుఁనుని భవ। జలధిందాంటించు నావచందమున నొగిన్ ॥వ॥ అనినవివేకునింగని సుమతియిట్లనియె। భవద్వాక్యంబులుమనఃకల్మషంబు నిశ్శేషంబుగా హరించెనింకొక్కటి విన్నవించెద మునీవారంబగు దైవబలంబున బక్వపురాకృతసుకృతుండగు పురుషునకు మోక్షనిరపేక్షా కారణంబులగునణిమాద్యష్ట సిద్ధులు పరమపురుషార్థసాధనంబునకు విఘ్నకారులు కావుగదాయనిన వివేకుండిట్లనియె నేతదష్టసిద్ధులుదుర్జయంబులు దురంతవైరులునై మోక్షంబునకంతరాయంబులుగావించు। నేతత్సిద్ధులుసంభవించిన దత్తత్సౌఖ్యంబులనుభవింపుచు విహరించు వారల బరమ పదానందంబున కుంజననీయవు సంభవించిన సిద్ధులను బరిహరించిన మోక్షప్రతిబంధకంబులుగానేరవనుచు వివేకుఁడుసుమతితో భాషించు సమయంబునందు భూర్జపత్రి భూషితోత్తమాంగుండగు దూతయేతెంచి కరంబులుమోడ్చివివేకునింగనుంగొని మహాత్మా యేను మహామోహుని సమక్షంబున సంతతంబు వసియించు వ్యావహారిక సత్యుఁడను చిత్తగింప వలయునని శి

రంబుననున్న భూర్జపత్రంబు జూపి యీపత్రంబు చతుర్ద
శభువన చక్రవర్తియు సంశయమంత్రి నిర్ధారిత నిఖిలకా
ర్యుండును దుర్మతి నుత ప్రతిష్ఠాప నాచార్యుండును నైన దన
రారు మహామోహునకు గణకుండగు లోభుండను। గణకుం
డు వ్రాసి తమసన్నిధికి నాచేతంబంపెనని వివేకుండు తద్వా
క్యంబుల నాదరంబున నాకర్ణించి తద్దూతంజూచి నీవు మా
కు శిష్టుండవగుట తత్పత్ర లిఖిత ప్రకారంబు నీవెఱిఁగింపుమ
నిన నట్లకాకయని తద్దూత వివేకునితో నిట్లనియె॥ క॥ కామా
దిమాన్యుఁడైన మ। హామోహుని శాసనంబనఘసంసార। గ్రా
మస్థితులైన సమ। స్తామయుల కలంఘనీయమై దనరారున్॥
క॥ అనిన వివేకుఁడు సుమతిం। గనియిట్లనె వీనివచనగతు
లూహింపఁ। దన మోహుని యాజ్ఞకు। దప్పనివారము మే
మటంచు భావించెజుమీ॥ కం॥ దురితాత్ముఁడైన మోహుని
పరుషంబగు వచనరచన పంకజవదనా। పరచిత్త వేధనకువే। ము
రుకారణమనుచుదోఁచు మాన్యుల కెల్లన్॥ వ॥ అనిన వివేకుండు
దూతంజూచి తక్కిన పత్రాక్షరంబులు పఠింపుమనిన। నతండిట్ల
నియె॥ క॥ నీవుపరోపాస్తి ప్రశ్ర। ద్ధావధికంబైన కమలమతిసంధ్య
ముగా। భావింపుము నైశ్వర్యసు। ఖావాసుడవైన మాకు నతి
మోదమగును॥ గీ॥ అనిన సుమతినిగని యిట్టులనె వివేకు
డిందుబింబాస్య యీమాట లెన్న భిక్షు। కాంఘ్రికమలప్రసా
రణన్యాయమునను। గానసమ్మె నిరర్థక క్రమముబూని॥
క॥ వనితాశవముష్టి తెరం। గున మోహుండు మొదట పట్టు
కొనినపదార్థం। బొనరదనంతట దావిడు। చు నియతనిస్వభా
వమిదియె సుమ్ముగణింపన్॥ వ॥ అనిన దూతంజూచి పతి

యింపుమనిన నతండిట్లనియెన్ ॥క॥ వినుముమదాజ్ఞోల్లంఘ
న। మొనరించితివేనిమామకోజ్జ్వలకోపం। బునక్రబలిభటుడవై
మే। దినిలోనవసింపలే విదిరమె నిజము సుమీ ॥క॥ ఆకలతమా
ట వినుచువి। వేకుడు తద్దూతతో బ్రవీణతననియెన్ ।మాకిది
యాశీర్వచన। శ్లోకముపరియింపు లిఖితసూత్రముతెల్లన్ ॥వ॥
అనిన దూత యిట్లనియె ॥ ఉ॥ పౌరుష మొప్ప శంకరుని ఫా
లమునన్ వసియించు కన్నుశ్రుం। గార రసాతి సీతలముగా నొ
నరించిన మేటిసుందరా। కారుడు వీరుమజ్వాలు డఖండిత శౌ
ర్యుడు కాముడాతనిన్। మారుకొనంగ నెవ్వడు సమర్థుడు
లోకమునందు దెల్పుమా ॥శా॥ కాముండగ్రమునం జనించెన
ని వేట్కన్ బల్కు యోగ్యశుద్ధితుల్ కామస్ఫూర్తిన్ జని
స్థితి ప్రళయముల్ గావించు నీశుండుని। ష్కాముండైనను కా
మయుక్తునిగ తింగాంచుంజుమీ ముక్తిద। తాకముం డెక్కడు
బ్రహ్మాదుఖ్యులుసముల్ గానేతున్ శేవానికిన్ । క।అనినన్ సుమ
తి వివేకుని।గసుగొని యిట్లనియె నాధ కాముడుత్రిజగ।జ్జనదుర్జ
యుడాయన నిట్లనియె వివేకుడు తదంబు జాసనతోడన్ ॥క॥
ఆనిర్ధ్యా దృష్టికివిభు। డామోహుడు వానిపలుకు లనృతము
లనుమన్ । నీమదినమ్ముము వినవలె। నీమాటలటన్న దూత
యిట్లని పలికెన్ ॥క॥ లీలాధనమయిన కోపం। శాలోచింపం
బ్రవృద్ధమగు తక్కసనా। నాలోపకోపములుని। ర్మూలింపగ వశ
ముశక్రముఖ్యులకైనన్ ॥క॥ అనినన్ సుమతి వివేకుని। గనియి
ట్లనె క్రోధుడవని శాముకంటెన్। వినుతపరాక్రముడనితో।
చును తద్విదళనము మీకు సులభమె చెపుమా। క॥ కామ
ప్రముఖారులసం। గ్రామములో నీవు గెలువగాగలవాయు।ద్దా

మక్రోధ సహాయులు । భూమండలినీకు లేకపోయినయవెల్ల ॥
క॥ అనిన వివేకుడు సుమతిం। గని యిట్లనె శత్రు విజయకాల
మువగాసం। జనితమగు కోపమ్మట్టా। ననపాపంబునకు గారణ
ముగాదుజమీ॥ క॥ అనుచు వివేకుడు మాతం। గనుగొని యి
ట్లనియె నీముఖంబున నిఖిలం। బును వింటిమి చెప్పుము మో।
హునితో మద్వచన రచనలను మోదమునన్॥క॥ జనులప్రా
ణిత మోహుం। డనుచు ననంగీకృత మనోజుడనుచు విమతమ
ర్దనుడనుచు నన్నుబొగడుదు। రని తెలుపుమటన్న దూత
యాగా కనుచు॥ వ॥ వివేకునకు వినయపూర్వకంబుగా న
మస్కరించి మెల్లననరుగుచు మార్గమధ్యంబున నిట్లని విత
ర్కించె సుప్తుండగు బురుషుని ప్రబోధకు ప్రయత్నంబుగావిం
చుసుమతితో విశ్వంబునకు హితంబుగావింపందలంచు వివేకు
విం జయింపనెవ్వనికైన। శక్యంబుగాదు మోహుండు తద్వి
వేకునింజ యుంతునని యత్నంబు గావించుట నిరర్థకంబు నేనే
మని మోహునికిం దెలుపుదుననుచు గ్రమ్మర వివేకుని చెంతకే
తెంచె। మహాత్మా, కులసంరక్షణార్థ మొక్కని బరిత్యజించుట
ధర్మంబని విన్నవించి విశ్రాంతుండయ్యె దదనంతరంబ సు
మతి వివేకునకిట్లనియె। మోక్షసాధన సమర్థుండగు పురుషుండు
మోహప్రేరితులైన కామక్రోధాదులచేత వంచితుండైనఁభవ
త్ప్రియత్నంబువిఫలంబై చెడునుగదాయనిన వివేకుండు సుమ
తితో నిట్లనియె॥క॥ దేవీ నీవివిధమున। భావింపకు మోహము
ఖ్యపరిపంథిజనుల్। జీవుని చెంతకు జేరం। గావెరతురు నేనమిా
పగతుడనగుటచేవ॥ నిగమాంతంబులచే విరోధగతి దాని
ష్ఫాలితంబైనత। ద్భగవత్ప్రాప్తికి గారణంబులగు సత్కర్మం

ఖలం జేయుచుఁ। మహేవా కల్మషపంకసంకలిత కామక్రోధ
మత్సరాంతకోరగనిస్త్రస్తగతింబరగపదము చేకం బోవుకేవుండా
గిన్॥గీ॥ అమరవైతాళికద్వితయంబు వేటఁ। విజయయుత
దపుగమ్మని కేళియందు మ। బల్కె నేపథ్య భూపమీద నున్నిల్చి।
యందులొనొక్కరుండిట్టులనుచుఁబలికె॥మ॥అల రెన్ సధ్య నిశా
వసానక్షణపటంబై రాగసంపన్నము। జ్వలనైంపంచశరాంగరా
గము దివ్యంబై పరిటీచీకుచ। స్థలపత్త్రాంకుమవంకమై వియు
దగోద్యత్పల్లవ శ్రేణిమై। యంబుమిస్సోహ మదేభశోణకుథమై
శృంగారసంయుక్తమై ॥వ॥ ఆమాటలువిని రెండవ [illegible]కం
డిట్లనియె ॥మ॥ అరవిందాప్తవియోగదుఃఖయుత సంధ్యా
స్త్రీవిభూతోదబంధుర శేణీభ్రమకారిమైనలిలసందోహస్ఫుర
ద్భ్రమజాం। కురితానేకతరంగ సిలరుచిమై కూర్పరాకృతింబూ
నిరా। మకసంబుల్ ముకులింపగా దమముపెమ్పవ్వచ్చినిచ్చో
కేటికిఁ ॥క॥ వైతాళికవచనంబులు। పీరితిన్వని నుమలితో గ
రిమచువివేక। త్ర్యాతల పలిపుల్లినెఖ। ద్యోతుండస్తమితుండయ్యె
దోయశనయవా ॥క॥ యీవైతాళికవచను। పాపీనృము
లాకతుల్య పరిపంథులకుఁ భావించిచూడసూచన।గాలించెఁ
సౌప్తిక పరికావనరణులఁ ॥చ॥ దివకరుడస్తమించిన
వతిమణి విశ్వవికాసముచ్చన్నత్త్రిని వహించుదు జీకటులు [illegible]
స్సుఖముల్ శరవృత్తిగమ్పగార్। న్నసవిలుకా [illegible]
బులనెల్ల వసంతయుక్తుడై। యరుచిత కామహాస్త్రములంచు
దుబ్రివిక్షులజేయు వేల్మికిఁ ॥చ॥ అనవరత పరిభాన్విత
మహాధరణ ద్వారశీథమ్ని కే। తనలరిత్ప్రదీపసముదాయము
లంనిమిరపరిమంచ మైల్లారు నశించు జేయుమ విలాసిను లక్కు

తయుక్తత్తైనికి। ధినినితొలంగ జేయగ మదిందలపోసి రాకోగ
ళింపగా ॥క॥ కావున నేనియ్యెడసం। ధ్యావిధు లొనరించి
హూతుడశగౌ రేడుడ। జ్జెవుని రక్షింతుజుమీ। నీవరుగుముః శాం
తిదాంతి నీతులుగొలువగా॥గీ॥ మంగళా చరణాంచిత మం
దిరమున। నస్మదాగమనము మదినభిలషింపు। చునువిశుద్ధ
చరిత్రివై జనులుబొగడ। గాంతవసియింపుమనుచు నిష్క్రాం
తులైరి ॥మః॥సకల స్థావరజంగమాత్మక జగత్సంరక్షణో
త్సాహపావకశకాద్రిది సమస్తనిర్జర నుతవ్యాపార సందోహ
నందక ధారాదళితా హవాభిముఖ దైత్యవ్యూహజంభాసు
రాంతక మాణిక్యవినీల దేహానిఖిలాంత వాణిచింతామణి॥
క॥ దేహధవిప్రిహసిత బాలాహకనానా జగద్విలక్షణదై
త్య। వ్యూహాట విదాహక ఖగవాహ కలిధ్వంసి భక్త
వత్సల వరదా ॥ మాలినీ ॥ కలుషతిమిర దీపా ఖండితా
మర్త్యతాపా। విలసిత శర చాపా పీత దైత్యా వలేపా।
కలితగుణ కలాపాకంజమిత్రి ప్రతాపా। జలనిధితనయాపా
సచ్చిదానంద రూపా ॥ గద్యము ॥ ఇది శ్రీ వేణుగోపాలక
రుణాకటాక్షవీక్షణ పరిలబ్ధసకల సామ్రాజ్య విరాజమానరా
ఘువంశకలశపారావారపరిపూర్ణచంద్రసమానదిఖిలశాస్త్రి
వాసనాసముదితవిజ్ఞాన శ్రీ ... హా రాజ రా... శ్రీ
... రాయ ... రాయరాహు ద్వేశ్యాభుజం
గసర్వజ్ఞాది మహాబిరుదాధేయ సమరవిదళితా మిత్రరాజాధి
రాజ మహారాజ రాజతెజోనిధి మహారాజ శ్రీ రాయడప్ప
రంగారాయ నామధేయప్రణీతంబైన సంకల్పసూర్యోదయం
బను వేదాంత నాటకంబునందు ముక్త్యుపాయారంభమను

దృతీయాశ్వాసము ॥ శ్రీ రామార్పణమస్తు శ్రీ సీతారామార్పణమస్తు. శ్రీశ్రీశ్రీ

సంకల్ప సూర్యోదయము.

చతుర్థాశ్వాసము

శ్రీరాఘూమణి గుమవాత్సోరుహ పాటీరపంకసురభీకృత వానారుచిరహార వినుతాచార సదాకార భక్తజనమందారా ॥క॥ ఆతరువాత వసంతసమేతుండై ముదముగదుర మీనవతాకుండేతెంచి వసంతునితో నీ తెరగున బలికె నక్షులెల్ల నులింపఁ బ్రేమ ॥ వినుమీ కార్ముకమిక్షుదండము త్వదావిర్భాతపుష్పంబులెల్లను బాణంబులు చాపమార్పి మదగోలంబాలిద్రుప్యద్విలాసినుల స్వధ్బలమంచు నన్నితరులాక్షేపింప రాదగ్నిలోచన ముఖోత్యత్తములం జయించితిని నేసంకల్పసిద్ధుండనై ॥గీ॥ నీవు శస్త్రాస్త్రచయములు నేర్పుతో నొసంగుచుండగ నేను నిస్సంశయముగ ధాత్రియెల్లను నేకాతపత్త్రితముగ బ్రీతినేలింతు మోహుని చేతననఘా ॥చ॥ అనిన వసంతుడిట్లనె ననంగునితోడను బుణ్యకర్మమైనను నఘకర్మమైనను జనప్రవరుల్ భవదీయ శక్తిచే నొనరిచి తత్ఫలంబులు సముత్సుకతం భుజియింపుచుండికా మునివలనఁ లభించెనని ముత్సటలాడుదు రుర్విలోపలఁ ॥గీ॥ నీవరాక్రమంబు నిటలాక్షుదెఱగువిహారభూమినీకునమరసభ యెయుదధివలయు తెలయుద్యాననీమనీ మహిమ బొగడవశమె మనుజులకైనా క॥ అనినవసంతునితో నిట్లనియెం గాముడు భవన్మహామహిమ జగద్వినుతంబై దనరారును వినుమీ నీశౌర్యంబునీకు విదితంబగునే ॥మ॥

సుమనస్సంభవ ముఖ్యకారణుడవై శోభానమితుండవై। విమ
లర్తుప్రవరుండవై ఘనుడవై విశ్వప్రధానుండవై। కమలాగం
ధ్భృత పద్మసాధనుడవై కందర్పమిత్రుండవై।రమణీయాకృతి
నొప్పునిన్ను మనుజవ్రాతంబు కీర్తింపదే। మ॥ అళిధూమంబు
లతో సమగ్రసుమయుక్తాశోక కీలాళితో। విలసచ్చంద్ర ఘృ
తంబుతో మలయపృథ్వీభృత్సమీర ప్రధానులతో భాసిలు
నీవు ఘోర దహనాసూన ప్రతాపంబునన్। బలభిన్ముఖ్య విరక్తి
తూలపటలిం భస్మంబు గావింపవే। వ॥ అనినవసంతుడు కా
మునిం గనుంగొని యిట్లనియెంగీ॥ మామకాతి శయంబులు
కామినీప్రసాదమునసం భవించెశస్త్రంబులస్మదనుచరముల్రై
న ఋతువులాహ్లాదమునను సృజనగావించు నీవుసంప్రీతిజెంద
గీ। విజయసమయంబు దెలుపును విధుడునీకు। విక్రమావస
రంబు పవిత్రుడైన। మిత్రుడెరిగించు నీవు కంపింపజేయ। జాల
వేమూడులోకముల్ క్షణములోన॥ వ॥ అనిన విని కాముం
డు వసంతునితోనిట్లనియె। నేతదన్యోన్య ప్రశంసావిస్తారంబువ
లన జరితార్థంబుగలదే రాజకార్యంబప్రసక్తతవిచారింపవల
యుననిన వసంతుండిట్లనియె। సమాధినిష్ఠులగు పురుషుల మ
నఃక్షోభ గావించుటకు శృంగారోద్దీపన విభావంబులగు కుసు
మోత్పాదనాది కృత్యంబులు మదధీనంబులై యుండు। నా
యికానాయక సంఘటనా రూపంబగు। నాలంబన కృత్యంబు
భవదధీనంబై వర్తించుననిన గాముడిట్లనియె। భవదుక్తప్ర
కారంబున ప్రవర్తించెద నపరిచిత మోక్షాశ్రయ ధారణాభి
లాషియగు పురుషుని జిరపరిచిత కామసుఖంబున సశ్రమం
బుగా ప్రవిష్టునింజేయవచ్చును దేవాసురసిద్ధ గంధర్వ విద్యా

ఖచర కిన్నర కింపురుష మానుషాది సర్వజీవులకు లోచనగోచ
రంబు భామినీరూపబ్రహ్మంబు బరిహరించ నెవ్వారివశంబు ప
రమానందప్రదంబును బ్రజాసృష్టి కారణంబునునగు కామినీ
త్వంబు బ్రహ్మస్వరూపంబు గానేర దేయనిన వసంతుండిట్ల
నె భవదీయాభిమతార్థంబు వేదాంతసమ్మతంబు కాది
తులు బ్రహ్మంబని మొదటంజెప్పుదురు పురుషుండు పరబ్రహ్మ
బని కొందరు కపోలబలంబున వచియింతురని మరియు నిట్లని
యె॥చ॥ యువతుల వాడిచూపుల ముహుర్ముహురుద్ధతులౌ
యుత్న సం। భవరమణీయవృత్తులు సమంచిత వాగమృతంబు
లిందిరా। ధవపదభక్తియుక్త పరతత్వపరాయణ మానసంబు
లం। దివిరిహరించు దావకవిధేయుల మాటలు జెప్ప నేటికిన్।
గీ॥ అనిన జైతుడ్రినితోడ నిట్లనియె గాము। డసఖు నీపలుకె
ల్ల నత్యముగనమ్ము। చెనువి వేకుడు మోహుండు చెడనిపడని
సంచరించును సందేహసరణివలదు ॥క॥ శరనిభ కటాక్షులగు
న। చ్చరలు మహాయోగులైన సంయములమన। స్స్ఫురణంబు
మద్యాజ్ఞంగా। తరతం జెందింతు రనితధకేళిడలచే ॥క॥ అనినవ
సంతుడు కాముని। గనియిట్లనె శత్రువిజయకారణములు మో
హునకుంభవద్వశీకృత। వనితామణులనుచు బల్కవచ్చు ధరి
త్రిన్ ॥సీ॥ గానముదిత కర్ణులై నృత్య తోషిత। నయనులై
మహాభినయవశీకృ। తాత్ములై మునీంద్రులై నగాంతలయందు
నిలుపుదురుమనీష నిశ్చయంబు ॥మ॥ అనినంజైతుడ్రినితోడని
ట్లనియెపుష్పాస్త్రుండుమద్దైవభవంబునకుంగీడగు నట్టియత్న
ము బలస్ఫూర్తిన్ వివేకుండొనర్చిన నపట్లన్ బురుషుండు సా
భరిదశం జెందుంజు మూనతతంబును శాంతాశతమున్నధాహవ

ముఖాంభోరాశిమగ్నాత్ముఁడై ॥ చ ॥ అనిన వసంతుఁడిట్లనె నన
గునితో భవదీయశౌర్యమె । వ్వనికిని ధాత్రిలోనని వార్యము
సారభసంయుతామరా। వనిజనుమస్థిత భ్రమరవర్గముగుంక
వు కోకిలాళి ఘటీ। విమతవిపంచికా పణవ, వేణురవ ప్రబలుండు నె
న్నఁగన్ ॥ క ॥ ఏతల్లఘు కార్యవ్యా । ఘాతములకు మీరునన్ని
గట్టఁగవలెనా । నీతాత్పర్యమునకు సం। ప్రీతిగ నవి నేమి చెప్ప
బెట్టఁగ లేమా ॥ చ ॥ చెలఁగియమోఘబాణముల జిష్ణుభవత్ప
లితేక్షుచాపమూ।గులతనునంచ నేలవిరిగోలలుమాస్త్రవికూప్ర
నేలశా। ఖిలనుభిషంగపఙ్క్తులన ఖండత నేనుదయింపఁజేయు ని
ములుకులు గాచి కన్నఁగవమూయు విపేకుఁడు సాధ్వసంబునన్

చ ॥ అనిన నుడైత్యుఁ డింగని సుమాశుగుడిట్లనె వైరివై
భవం। బునను నికేగు వెంచునని బుద్ధి నెరింగి యెఱింగి మంతతం।బ
నదు వసింపనేక కరశక్తి నశించుతమంబు తత్తమం । బినుఁడు నశిం
పఁజేయుటకనేక కరంబులు జూపఁడే మహిన్ ॥

॥గీ॥ ఖ్యాతమందు పరిభవప్రాప్తులయుందు వా। క్కులహామం
దు నాపదలు సముత్ప । వించునని కవుల్ వచించెద రాజ
యుం। దాతుఁడలుద్భవింపవనగదగునే ॥వ॥ అనిన వసంతుండు
కామునిం గనుంగొని యిట్లనియె భవత్ప్రతాపంబు గోపనం
బు గావించి సకల జగంబులు సాధింపం జాలిన నీవు వేరొక్క
నీచునిచేఁ బరాభవంబు సంభవించునని శంకింపకు ఖద్యోత సహ
స్రంబులకునైన భానుని బరిభవించు సామర్థ్యంబు గలుగ
నేరదు విపులతర శృంగారంబులను । పదాతి వర్గంబులు
ను సువిలాసంబులను వివిధాశ్వంబులును । మధుమదంబులను
మదగజంబులును సురత సుఖంబులను । రథంబులు నంగల

సౌందర్యవతీ సైన్యంబులు భవదధీనంబులై యుండ నెవ్వం డైనను జితేంద్రియుండై మోక్షోద్యోగంబు సేయంజాలడు నీ మనోరథంబునకు విరుద్ధంబుగా మోక్షసాధంబధిష్టింప నె వ్వానికి శక్యంబుగాదు గావున నీ మనోరథంబుల ప్రతిహతం బుగా బ్రవర్తించు చుండు మహాత్మా కార్యంబులు గోరు చుండును తద్విరోధ ప్రవర్తనల వర్తింపు చుండును పరబ్రం హ్మాప్రాప్తి మార్గంబ పేక్షింపు చుండును గృహస్థ ధర్మం బు లాచరింపు చుండును భోగంబు లనుభవింపుచుండును ల జ్జా సముద్రంబున మగ్నుండగుచుండును నట్లగుట వినుమి ప్పటి మోక్షోపాయంబులు మలినామలిన మార్గంబులబ్ర వర్తించుననిన వసంతునిం జూచి కాముడిట్లనియె ॥చ॥ అర యగ ప్రాప్తి కావసరమయ్యెను సూక్ష్మ సమాధి నిష్ఠుడై। ప రగిన యోగిపై నిఖల బాణముఁ జేయుట కింతకంటెని। ద్ధర స మయంబులేదు రథసారథ్యము దప్పిన వేళనేసుమీ। నరు డు వధించె గర్ణుని రణంబున దద్గతి నీ వెరుంగవే॥క॥ అనిన వసంతుడు కామునిః గనియిట్లనె నీవు వేడుకన్ సంకల్పిం। చిన కార్యము కళ్యాణం।బని తోచెను సేయు తత్ప్రయత్నంబన ఘా ॥చ॥ భ్రమద విరక్తి పద్ధతిని బాపసమన్వితమైన మో క్షపం।కమున బడందలంచిన యొకానొక యోగి భవచ్ఛరా వళీ। శమితనివృత్తిరక్తుడయి సంతతముర్వి విషయోపభోగ ముల్।క్రమగతి గోరుచున్ భవపరంపరలో జరియించక యుండు నే ॥చ॥ మలయ సమీరకోకిల సమాజ మధువ్రత మల్లికా సము।జ్వల తరచంద్రికాది విలసద్భవదీయ చమూజనంబులో పలను ప్రధానలై పరగు పంకరుహాస్యల మందహాససం।క

లిత కటాక్ష వంచితులు. గాని మునుల్ గలరే జగంబులన్.
చ॥ అనిన ననంగు డిట్లనె నిజాప్తునితోడ మనోజ్ఞ్యకల్రు
జ॥ । మనుజుని పీడబెట్టగ సమాధి బలంబత డెట్లు గాంచుని।
జ్ఞాన మహాభూమి మజ్జనము సాగరలంఘన మభ్రచుంబనం।
బనువగు నేవివేకుని ప్రయత్నము నిష్ఫలమై చెడుంజుమీ॥
చ॥ అను దినభోగ తత్పరుల నంతమహా విషయాభిలాషులై। తన రెడు జీవులంతరమ తత్త్వములోను వివేకుడేగతిం। జొనుపు సుధాబిమగ్న పరిశుద్ధ సమంచితగోస్తనీల తా।జనితఫలం బులందెగడు శ్యామలకీలలు తానెయుంగడే॥ చ॥ పురుషుడు తద్వివేకుని ప్రబోధము నావయి కోపగించినన్। గురుతరకోపనిర్జితుడగు నామది గోపము నానసుండినం। బరిభవమందు మద్విశిఖపంక్తుల చేతను క్రోధుని జనమున్।సరభసవృత్తి గెల్వగవశం బెవిరక్తిని బూనువానికిన్॥ సీ॥ స్మరుడీవిధంబునజైత్రునితో బలుకు-వేళ క్రోధుండును ద్వేషుడగుచు।నచ్చోటికేతెంచి యంగజాతోడనిట్లనియె శుభంబెనీ కనఘచరిత। వసుధలోన వివేకవశవర్తియగుచు గామక్రోధులనువిక్రమమున గెల్తు।నని విజ్ఞపీగెడు మనుజు డెవ్వడు రణభూమి నటదీర్వరపుంగవులకు। వరుసనైనేను ధీరత బరగుచుండ। నవ్వివేకుని కథ జెప్పుటనుచితంబు। ధరణి మదుపగ్రహీత దైత్యప్రతాపా।వహ్నిభయమూర్ఛబాయదు వాసవునకు॥ మ॥ అనినం గ్రోధునితోడనిట్లనియె పుష్పాస్త్రుండు మద్వైరినం। చనగావింపు మహారథుండవున మంచ త్స్వామికార్యప్రవ।తనశీలుండవు గోర్వ్వశీకృతకృతాంతధ్వంసి ముఖ్యాది తే।యని కాయుండవు నీవునిన్ను నుతి చేయ శక్యమే మేటికిన్॥ గీ॥ జగతిభవదీయ సాహాయ్యశ

క్తైవలని గెలువగావలె మోహుండు బలవదరులు దక్కినట్టి భటుల్ సముత్సాహ రహితులైనగలినున్నవారు దీనాస్యుల గుచూ ఘగ్గులు ఖండితారంభుడయ్యె దంభుండు చలితు గాత్రు డయ్యెను జైత్రుడౌత్కంఠ్యహీనుడయ్యె మానుడనుత్సాహు డయ్యె మోహుడనఘ నీచేత నవ్వైరులణగవలయు॥ వ॥ అని వసంతుండు క్రోధునింగనుంగొని యిట్లనియె। భవత్కామ సంయోగంబు పవనాగ్నిసంయోగంబు గతిగానంబడియె వివేక విజయంబునకు సకల సాధనంబులు సమృద్ధిగా గానంబడుచుండ నుపేక్షింపంబనిలేదు నిరుత్సాహులకు గార్యసిద్ధులు గానేరవట్లగుట నీకుబ్రియుండగు కామునిచేత నేతత్కార్యంబు సిద్ధించునని తోచు నిట్లనిన యౌవ్వనసౌకుమార్యసౌందర్య విరాజమానలును తరళలతాస్త్ర బక సన్నిభ కుచకుంభ భారకించిన్నమితమధ్యము ప్రదేశలును కటాక్షవీక్షణశరపరంపరాచకిత యోగి జనమనస్సరోరుహలును। నగుదివిజసుందరులు విరక్తిధనంబులు హరింతురనినగాముడు క్రోధునితో నిట్లనియె నీ వసంతుండు కాలోచితకార్య సంధానసమర్థుండగుటనీతని సేనాగ్రంబున నిలిపి ముముక్షులపై దండెత్తి నడిపించెద నతని వెనుక నేనును సధిజ్యశరాసనుండనై నడిచెద నీవును పార్ష్ణిప్రదేశంబున జాగరూకుండవై గనుంగొనుచు రావలయుననిన వసంతుడు కామక్రోధులతో నిట్లనియె। మహామోహ సంగ్రామ ధురంధరులగు మీకిరువురకు సాప్తికపరికారంబున సమరంబు శేయుటకిదియె సమయంబది యెట్లనిన విన్నవించెదనని మఱియునిట్లనియె ॥ చ॥ చతురపయోనిధిజృంభకుండు కుముదసహాయుండంతకుండుంబు జ। ద్యుతివిచ్ఛేదకు డంగనావదన మా

ధుర్యాధిక నానా కళా। న్వితుఁడైనట్టి మృగాంకుఁడిత్తరిని దావి
చ్ఛేయునంచుంభయో। ద్ధతితో వెల్వాలబారు చీకటులదైన్యం
బియ్యాడం దెల్పెడునూ ॥మ॥ కలశాంభోనిధి జృంభమాణసిత
దుగ్ధపాత్రిభవ్రా పేతముల్। విలసద్ధాత్రీ విలాసహాసలలితో
ద్వేగంబు లత్యంత ని। ర్మల కర్పూర సమేత చందనరుచుల్
మాహేంద్రీదిగ్భామినీ। తిలకాలంకరణంబులై విధుకళల్
దీపించె నొక్కుమ్మడినీ ॥ ౧ ॥ ఉదయశైలోపకంఠ సముజ్జ్వ
లేందు। బింబమధ్యస్థమైన యంకంబు మత్త। సామజోరుగళస్య
స్త హేమఘంట। సంటెనతదీయ మదపంకమట్లుదనరె ॥క॥
అనినం గ్రోధుఁడు కాముని। గనియిట్లనె నీసఖుండు కందర్పవ
చిం। చిన మాటనిక్కమని తో। చెను బాలజ్యోత్స్నలణచె చీ
కటులరహిన్ ॥మ॥ కలశాంభోనిధినవ్యచం గువలయాగా
రంబు లందుండు కాంతులతో దుల్యములైన చంద్రికల సం
తోషంబుతో జల్లుచున్। విలసత్తారకమైన రాత్రిముఖిమిన్వో
శం దమః కేశము। ల్వాల తంబట్టి యలంకరించినగతిన్ వతిం
చు జంపరిండాగిన్ ॥క॥ అనినంగాముఁడు క్రోధుని। గనియిట్లనె
పూజ్యుఁడమృతకరుఁడఖిలతమో। హాననసమర్థుండు త్రిలో
చనుని శిరోరత్నమాత్మ సఖుఁడరయంగన్ ॥ చ ॥ కలువలు
మోదమంది చెలగం జలి వెన్నెలలన్ సృజింపుచున్। ఖిలుని
గతిన్ రథాంగ విహంగంబుల దుఃఖపయోధిముంచుచున్। ౘ
లుమరు కారుచీకటుల బారగదోలుచు నీసుధాకరుం। డలఁ
సుమహాత్మతీయ పురుషార్థ మహా నిగమజ్ఞుఁడై భువిన్ ॥చ॥ వ
రిపదమందు బుట్టియుదయాచల మార్గము నంధరిత్రిని। స్ఫా
రితము పెంపొందు ఫేనగంబు రితమై ప్రవహించు చంద్రికా। మం

రత్నసీవతంసము తమఃకమలప్రియ నృకార్యుఁడం। గరుణాజిత
పఙ్గాగ్రబలకాంతి సమేరుచే నెజెచ్చెరనూ ॥ ఉ॥ ఈమ
ధుడస్మత్సఖుఁడీవిను డెన్న మదీయ బంధుడ। క్కాముది
నాస్వాయుష్యమునకారణమీశరపంక్తి నీవు సం।గ్రామవిపత్ప
రంపరల రక్షకవృత్తి వహింతు వృద్ధిలోనే। నుసుజుంమున న్ను
ద్యజించుచు సుజీవన వాంఛగల్గి నన్॥ క॥ అనినంగ్రోధుసు
కాముని।గనియిట్లనె దైవబలము గలసీకుధరి। త్రినిలభియించని
కోరికె। లనఘాకనపడవుబుద్ధినాశసిమాడవ్॥ క॥ కాముడవగుని
నుగెలువగ। గామించునతండు విగతకాముడగునెని। ష్కాముడ
గుసీపువిశీచిన। ఘూమినకాముడగు నీవుబొడముచునున్నన్॥
గీ॥ అనిన గాముడిట్టులనియెనేతద్వచ। నముల కేమి మానసమున
యోగ। వృత్తిబూని బాహ్యవిషయముల్విడిచిన। వానిమీఁది
కరుగవలయునని నా॥

ఉ॥ అందరు నట్లు శేయవలెనంచు వచింపవసంతుఁడాక మా
నందను గోడనిట్లనె జనార్దన పాపసమూహితాత్మనై। ముం
దుగ దద్బహిర్విషయముల్ త్యజయించివివేక చోదితా। నం
దమునం జెలంగు మునినాథునిజూచి తిరేరయంబుననూ॥ ఉ॥
ఈమునివృత్తితోడ బరియించుప్రబంధము నిద్రితుండగుం। శే
ముషినాత్మదర్శనము శేయువిధిందమురక్ష శేయు నిష్కామ
తగోపసౌఖ్యముల జాడలుగన్గొను రెండుత్రోవలన్। వేమరు
చిత్తవృత్తులనునిల్పి తపించుసమాధిమాటికిన్॥ క॥ అనినం
గాముడుక్రోధునిఁగని యిట్లనె చైత్రుడింపుగాఁ జెప్పినచొప్పున
ఘూ యీపురుషుడుధా।త్రినినాథ్యుడుమాకటంచు చెలుపుటసు
ద్ధ్యా।గీ॥నిజ శాంతబహిర్వృత్తునిచయుడై నామునులకనుదు

ర్గ యములు మేదినిననాది।వాసనాంకురితాంకుర భాసురంబు
లైన విషయప్రరోహంబులనఘ చరితా ॥శా॥ మోక్షేచ్ఛ
బురుషుండు యోగిజనావాజుదల్ వాదింబూనితానత్యు
మూనిన యామునగాక మమతావ్యాపార వర్తనః రాద్దీక్షా దీ
క్షిత మైన మానసముసందేహింపుచుర్ మోహాప్తిచక్షుర్న్యాం
బున మయ్యెరియ్యేదు సమంచన్నేత్రిపద్మంబులనా ॥వ॥ అ
నిన వినివసంతుండిట్లొకట తెరంగువిన్నవించెదనని యిట్ల
నియె సర్వసంగపరిత్యక్తుండైన సర్వజనస్తవనీయాచారంబు
సమాధిపరిపంథియగునట్లు గావున జనస్తుతుండగు యోగికి యో
గహానియగుననియును జనావమానితుండగు యోగికి యో
గసిద్ధియగుననుచు హిరణ్యగర్భుండు వచియించెనట్లగుటసం
వర్తజడభరతవిదుర ప్రముఖులన్నర్హుల తెరంగున జనావమాని
తులై ప్రవర్తించిరి విను మీ పురుషుండు జనావమానాపేక్షా
న్వితుండుగాకుండు సమయుండునన నేక్రోధుండు పురుషునియం
దు ప్రవేశించి జనావమానద్వేషంబుబుట్టింపవలయు। నట్లుగాకు
న్న నిప్పురుషుండు పురుషోత్తము చరణసేవాపరాయణుండై హ
రికథాశ్రవణంబు గావింపుచు। బరమపురుషునిచరిత్రలు శిష్యులకు
బోధింపుచు నారాయణ ప్రబంధంబు లధ్యయనంబు గావింపు
చు దత్సందేహా నివర్తనంబులవ్యాలసదుగుచు గొనియాడుచు నిబూ
జింపుచు వైకుంఠునిగీర్తింపుచు। తదీయాచరణల సంస్మరింపు
చు। దదాకారంబునికీక్షింపుచు। బహువిధంబులనచ్యుతునిను
తింపుచు। స్థిరవివేక యుగస్థితుండయిన సాధింప శక్యంబుగా
దు ।వినుమింకొకటిబిన్నపంబు గావించెద। జ్ఞానసాధనభూ
తంబగు దేహంబు నిలుచుటకు దగినధనంబు బ్రతిగ్రహింపుచు

దేహయాత్రామాత్రానుకూలధనంబైనను। యోగ్యజనులవ
లన బరిగ్రహింపుచు నయాచితోపపన్నంబైన దుర్జనధ
నంబు బరిత్యజింపుచు భూతదయాన్వితుండై యజగరవ్రతం
బు గైకొని సంచరింపు బురుషుని సాధింప నెవ్వనికైనను వా
టంబుగాదనిన వసంతునితో గాముడిట్లనియె ౧౫౯ అప్రగ
ల్భునికీర్తి భయాస్పదంబులైన పలుకులు బలుకుట మానుసమర
సమయమానస్యమన్యొవిక్రమము మెరయ। శత్రువులు భీతిజెం
దంగ సంచరింపు ౧౬౦ ఋతువుల నెల్లనేలుదు మత్సుహృద్వైద
నగారుమన్ననీ వతులపరాక్రమాన్వితుడనై విలసిల్లెదు నేను
సత్ప్రతాపహితుడగు గోత్రనుతున్నను మహానత ముప్పురమేక
మై సమున్నతగతి సాధ్యకక్రమ మొనర్ప వలెం గృపముఖ్యు
లుంబలెక్ ॥చ॥ అని వసంతుడిట్లనె సుమాయుధ యీ పురు
షుండు భావివేళను బలసంయుతుండయి జెంగిన గెల్వ నశక్య
మంచు నే ననియెదగాని సాధ్యకమనహ మటంచు వచింప
విత్తముల్ గొనిచనినట్టిదొంగలను గొట్టగ నేర్చునే యామినీసం
డిలనా ॥క॥ విను మీ పురుషుడు పరమే। శునినన్నుతి శేయు నా
త్మ శుద్ధికొరకునయ్యున రోగిభిషగ్వరునిం। దనువృద్ధిని గోరి వినయ
తి దా జేయుగతిన్ ॥క॥ అనినం గ్రోధుండిట్లనె। మనసిజ నీ భటులు
నీవు మును మును వినవ। చ్చును సకలజనభయంకర। ఘనతరము
ద్వికరిము ప్రాకారములెల్లనూ ౧౬౩ రావణముఖ్యులైన యసు
రప్రవరుల్ మదమేతులైకదా। దేవతలన్ మనుష్యుల వధించిరి త
జ్జమదగ్ని శక్తిముఖ్యావని నిర్జరుల్ కుమతులై వడినన్ బరి
త్యజించి నిర్జనదశన్ వహించిరి వచింపవశంబె మదుగ్రవ
ర్తనలూ ౧౬౪ అనిన వసంతుడు క్రోధుని గనియిట్లనె నీవు నిజ

ముగాబల్కితి వైనను బీతరాగుఁడగు స । జ్జనుని మదిఁ జొరఁగనీ
కు శక్యమె చెప్పుమా ॥క॥ అనినం గ్రోధుం డిట్లనె । వనఘా నేవి
తరాగులందు బ్రవేశిం । తునుదగ్ర ప్రకార మెల్లను । వినిపింతుఁ బ
విను మునీవు వేడుకతోడన్ ॥ శా ॥ వైరాగ్యంబున నీపుణాశ్రిత
యముల్ వర్జించు సన్యాసులం । జేరం బోయి తిరస్కరింపరె
జపముల్ సేవింపుచున్ గొండెముల్ । బారం జెప్ప రెశాటికాదులు
హరింపన్ జూడ రేయత్తరిన్ । ధీరత్వంబున దద్వ్రతీంద్రులను
సాధింతు నన్నోవతీన్ద్రునై ॥క॥ గిరిచాపప్రముఖ మహా । పురుషు
లచిత్తముల గలత బుట్టింతు జుమీ । విరసులగు నూత్న యౌ
గుల । గరువంబణఁగింతు నెంత గణుతియొనర్పన్ ॥ చ ॥ అమరప
తి ప్రహించుట సురారుల గెల్చుట గొప్పగొప్పశై । లములను
వెల్లగించుట ఖలుం గదలించుట వేద్కతో నరణ్యా । ములు నశిం
పజేయుట మదాన్వితమైన బలారి దంతికి । శ్రమమగు రీతిని శ్రమ
ము సర్వము నామకే శక్తికెయ్యెడన్ ॥ మ ॥ అనినం జైత్రుని
తోడ నిట్లనెలతాంతాస్త్రుండు క్రోధుండు పల్కినపల్కుల
నిజముల్ తదుష్క్రవతము క్లేశంబు నిర్మోహన్నతా । యనముల్
గప్పడపడ జేయుచును వర్ణించత్ప్రభేదంబులో । య్యన నే
కంబొనరింపు మన్ నిఖిలమందావిర్భవింతుం జుమీ ॥ గీ ॥ నిదు
రజెందిన మూర్ఛనొందినను మరణ । దశను జెందినదత్క్రి
ధ నుమణంగ । దంతకంతకు బ్రళయ కాలాభ్ర విజృంభితా । కర్ణ
న్యఘురంబట్టు లధికమగుచు ॥ క ॥ భూమిన్ వాల్మీకాఖ్య మ
హాముని జనవినుతమైన యస్మద్బాణ । స్తోమాతిశయముకొం
చెము । గా మదిలోపలను దలపగా దగదు సుమీ ॥

ఉ॥ చంపె విరాధునిన్ని శితసాయక వహ్నుల వార్ధి నీర

పులకింపగ జేసి దక్షురుని గీటణగించెను గుంభకర్ణునిం। బంచె
యనగాలయంబునకు బక్షిగ్రాముఖుందును మా దెజానకీ। దంప
కబంధికై మనురుశక్తిని రాఘవుడు హాపంబునకు ౪ క॥ అని
నందై త్రుడుగా ముని। గని యిట్లని తావకీన ఘనశౌర్యముచే
తను దృఢతరమతులకు నై। నను మదినుస్నాకవిశే జననమగును
జామా ౧ క॥ వనితావాంఛామదిరా। జనితోన్మాదమున రాగస
హితాత్ముండై। జనుడుచితానుచితంబులు। గను గౌనకవచించు
చిరుగుగంపింనుజుమా ౪క॥ నీవును క్రోధుడరి స్వాంధావార భ
యంకర ప్రతాపంబుటంచున్। భావింతుగానిసమర। పారి పీణ్యము
నాకు సహాయుడగు మవలవ దే౪ వ౪ అనివచియించి చరణధ్వని
హింసంబడిన దిరిగిమాంది క్రమ్మర వసంతుండిట్లనియె ౪ శా॥ ధర్మ
ధ్వంసధురంధరుండధిక విద్యాసౌఖ్యవిచ్ఛేది సత్కార్యారంభవి
నాశకుండు పరమార్థద్వేషి లోభుండుతా। దుర్మార్గుండ
గు మోహుడంపిన యతీంద్రుల నమ్మదింబగ్గిలగ। గూమిడం
జేరగ వచ్చెనిచ్చటికి లోకులమెచ్చదాదృష్టతోడ ౪ వ॥ అప
లుకులు వినికామక్రోధులు లోభునింజూచి సంతసిల్లిరిలోభుం
డీసమయంబున విచ్ఛేయుట మోహునికార్యంబునకు బలక
రంబని వసంతుండు పలికె। గాముడు మందస్మితంబు గావించి
తలయూచె గ్రోధుండు ముదంబున నట్టహాసంబు గావించె
దదనంతరంబా లోభుండు తృష్ణాసమేతుండై యచ్చోటికేతెం
చి యిట్లనియె ॥చ॥ మునుకొని పుష్పదండవతి మోహుని
యాజ్ఞ దలంధరించి పా। వనగతిమైన తృష్ణగొలువం జనుదెం
చితి సుమ్ముతస్త్ర కాం। చన మయపత్రజాండకలశ వ్రీ ముల్త
నయాజ్ఞలో మెలంగినను మనస్వికుండు కృతకృత్యుడ గాము

సుధీం గణింపగ‌న్ ॥ చ ॥ అనిన వినియించిలోభుఁడు ప్రియాం
గనఁ దృష్ణను గౌఁగిలించి యి ట్లని తాను వీరించి సర్వదిఙ్నాగజము
ఖలలితాభి రూప్యముఁ గనియు జహాద్వయాంద్ర విణాగుం
ఖితవైన నిన్నుఁ స్పృజించె జాహ్నవి కనకాద్రి మ్రింగిన భవత్కృ
శగర్భ మునిండఁ దెంతయుఁ ॥ వ ॥ అనిన లోభుని జూచి
తృష్ణ యిట్లనియె । నేను నీభార్యను । మదీయ రమణీయ
త్వంబు సర్వరమణీయంబు నిస్సమాభ్యధికంబగుట చిత్రం
బుగాదు । దేవాసుర మందిరగత సకలరత్నంబులు పార్జిం
చి కటక కేయూర కంకణ ప్రముఖ నిఖిలాభరణంబులు ని
ర్మించి నన్నలంకరింపవలయు । ననిన లోభుండిట్లనియె । పిత
ర్భ కార్యంబు నీకు గోరంతగదు । దేవాసురకిన్నరకింపురుష వి
ద్యాధరముని మనుజ తిర్యగ్జాతులు పూర్వంబున నాచేతనిర్జిం
పంబడి పరస్పరవిరోధంబున బ్రవర్తిల్లుదురు ధనదబిరుదవి
ఖ్యాతుండు త్ర్యంబక సఖుండగు । నగుగుబేరుండును మదీయ
ప్రభావంబున లబ్ధంబునిధుపడు । బహువిధంబుల ధనోపార్జ
నంబుగావించు యద్ధేచ్ఛగా భుజియింపడు । నిదురం జెందక ని
శాసమయంబున నిధులకుం గావరియై వర్తించుచునని పలికినదృ
ష్ణయిట్లనియె । ద్వితీయపురుషార్థ శ్రద్ధాపరాయణులై సర్వ
లోకనివాసులు ప్రవర్తించుచుండ వివేకబలపరిగృహీతుండగు
పురుషుండెవ్విధంబున ముక్తిదశం జెందును దెలియం జెప్పవే
యనిన లోభుండిట్లనియె । నీవుచేసిన ప్రశ్నంబునకు నుత్తరంబి
చ్చుటకిది సమయంబుగాదు । వివేకగృహీతుండగు భవదుక్త
పురుషుననాధికౌతుకంబు గాంతింబొందించుటకై మహామో
హుని చే నియుక్తులగుచు గామక్రోధులు మదాగమనంబు ని

రక్షింపుచున్నవారు మనకు వందనీయులని చెప్పి తన్నివాసం
బున కరిగి లోభుండు సభార్యుండై వారిరువురకు నమస్కరిం
చి తదాశీర్వచనంబులు వైకొని ముదంబున గాయకోత్తముల స
మీపంబున నిలిచిన వసంతుండిట్లనియె నిదాఘపవన దవాన
లంబుల తెరంగున మీరు ముప్పురుంగలిసిన మహామోహంబని
కార్యంబ నాయాసంబున సిద్ధించు భవత్పుత్త్రులగు రతిశిఖాం
పాత్రస్థా దేవుల సౌభాగ్యంబుల కొరత లేకుండ నేయుననిన
దద్వాక్యంబులు వినిపరస్పరకుశల ప్రశ్నలు గావించికొని సు
ఖాసీనులై యున్న సమయంబున గోత్రిధుండు లోభునిం జూచి
యిట్లనియె। క॥ నీవు పరంపర సుఖవార్తా నై దేశికుడనగు
చు దర్పంబున యుద్ధావని వివేకముఖ్యుల। నేవిధమున గెలిచి
నిర్వహించెదవనఘా॥ క॥ అనిన లోభుడు గోత్రిధుని। గనియి
ట్లనె నేనొనర్చు కార్యము మోఘంబనుచు। గ్రహింపుము దు
ర్యోధన ముఖ్యులు నన్నువిడువరల విరె మాదిలో॥ గీ॥ అనని
నన్నగ్రహింతునైనట్టి పురుషు। డర్థ పురుషార్థ వైన్నట్టిక న
విడువ। డా తడపనగ వాంఛా సమేతుడగునె। తెలియుకవివే
కుడు దురాశ దిరుగుజగతి॥ చ॥ మృగచరణ ప్రమాణమగు మే
దిన్నికై కలహింతురు రిపుల్। దిగధిపతుల్ నిజోన్నతి ను
గ్గడబూనిరో వైరులంచు వే జెగడి దురంధ తర యముతులు పే
మిఱబరస్పర దూషణస్పృహన్। దెగడు దురీ ప్రపంచమునన్ భే
యనాస్మాయకు నీవ్వనె కెవ్వరున్॥ చ॥ తిరుగుదు దిన్ని దిక్కు
లను దీరన గతిన్ మహాప్రవర్ణనన్ దుగా। తురులయి రాజు
లనుదమ్ముతో భజియించుచుదుర్లోడ నెక్కినా। గరము దరించుదురు
గ్రిరదగ ర్వమునన్ సమరంబునత్తుక। పురుషులు పుత్త్రవాంఛ

యనుభూరి పిశాచముచే గృహీతుఁడై ॥ వ ॥ అనినవినివసంతుం
డు లోభునిఁజూచి యిట్లనియె మహామోహమహత్వశేఖ
రా। తృష్ణాప్రాణనాయకా। జగద్వంచకుండవగు నీకు ధర్మా
కామరూపపురుషార్థ సాధకంబును । సకలజనమనస్సంతో
షసంధాయకంబును। సర్వసర్వంసహావల్లభ సేవితార్థశాస్త్ర
సిద్ధంబును । నగు ప్రత్యక్షార్థ పురుషార్థంబునంకు విఘ్నం
బులు లభింపంజాలవు । ధర్మాధర్మంబులవలన దత్తాల
ప్రాప్తంబులైన। ధనంబులు ధనకాములు భవన్మాహాత్మ్యంబు
ననంతతంబు వృద్ధిబొందింపుచు । పాత్రప్రదానంబులు పరిహ
రించి నిద్రాహారంబులు కొంచెపరచి తద్ధనంబులకు హాని రా
కుండ సంరక్షణగావింతురు నీ వతిసమర్థుండవని పలికినను
వారినందరిం గనుంగొని యిట్లనియె। వివేకకవచదుర్భేదదంష్ట్ర
నుండగు పురుషుండెవ్విధంబున మనచేత వంచితుండగుననిరం
గాముడిట్లనియె వసంతానీవు సెప్పినవాక్యంబులు నిజంబులు
వినుమట్లైనను మనమీపట్లగాతరత్వంబు వహింపం గూడ
దు సమరసన్నద్ధుండనై నేను ముందర నడిచెదనీవును లోభ
క్రోధప్రముఖులును మధ్యభాగంబున తృష్ణాదేవి నిమకొని
యుభయపార్శ్వంబుల నడవవలయు మోహాదుల విధ్వంసం
బుగావింపంగోరుచున్న వివేకుండు నశియించునని నట్లకానం
పవలయునని యందరున్ సమ్మతించి కొంతదవ్వరిగిన గాముడం
దరికింజూచి యిట్లనియె

సీ॥ మహాకాజ్యసమన్వితాస్మద్ధనుర్వి। ముక్తంపుష్పశరాసా
రములకు లక్ష్య।మిప్పుడు లభింపగాజేసె నీశ్వరుండు। చంచరీత
దూని చూడుడీ సమయమునను౹చరు౹ అని మరికొంతదవ్వరిగి

యీ స్వాంతనాముడ భేద్య యోగసంజనిత మహాప్రభావ బలసం
యుతుండై సకలేంద్రియవర్గంబులను నడగించి యావరణవిము
క్తత నొప్పుచు వాయు ధారణంబొనరగ జేయుచుఁ జెలగు
చున్న నివృత్తిపరుం గసుంగొనెన్ ॥వ॥ ఇవ్విధంబున జెలంగు
పురుషుని గాముడు వసంతునకు జూపిసంజూచి వసంతుండు
కామునితో నిట్లనియె ॥గీ॥ ప్రబలమాయాబ్ధి మగ్నుడై ప
రగు పురుషునిండ బాలున నుద్ధరింపందలంచి విమలినత్వుని
జేసి వివేకుడాత్మయువతితో నప్రమత్తుడై యుండుననఘ॥క॥
అనిన వసంతుని గ్రోధుడు గనియిట్లనె కాము గెలువగావశమె మ
వివేకునకనిలో సాహాయ్యం బొనరింపరే లోభముఖ్యులాగి
గామునకుఁ ॥చ॥ చెలగిన నార్థి సంపదనశింపగజేయగ జా
లుమన్మథుండలఘుమహార్తి జాల సహితాఘసముద్రము
లోజరించు కేవలజడబుద్ధిజంతువులవంచనజేసి హరించుమాం
స సమ్మిళితమ్ములైనగాలముల మించుసుఖంబులు వేడ్కజూపు
చుఁ ॥ఉ॥ జ్ఞానముసౌధమై సుగుణసంపదలాభరణంబులై హ
రిధ్యానము భోగమై జపకథల్ రతులై నిగమాంతముల్ మి
థస్థానములై చెలంగను శాంతిమిషం బకియింపుచుండు స
న్యాని విలాసశాస్త్రములు మాటికి మాటికి సభ్యులెన్నగన్॥
మ॥అనిన గ్రోధునితోడ నిట్లనె వసంతాఖ్యుండు శ్రోత్రోక్తి
వార్తసలంపథైర్యసమేతులై సబలవద్వైరుల్ మృతుల్ గారు కో
రినచందంబున గావు కార్యములు దారిద్ర్యంబు కల్యాణక
ల్పనలందీగదు దానికిందగిన వ్యాపారంబు సేయఁ వలెఁ ॥క॥
అనిన వసంతుని లోభుడు గనియిట్లనె తృష్ణ రణముఖంబున
పరిపంథిని గెలువగ శక్యముగాదని భయపడుగాని భీతియణ

పగవాయుఱ్। క॥ అనిలోభుడు తృష్ణంగను। గొనియిట్లనె నే
ను మరుడు క్రోధుడు నీచు। ట్టనువసియింపగ మదిలో। వనితా
సాధ్వసము బూనవచ్చునె చెప్పుమా॥ గీ॥ అవర దానవదుర్జ
యులైన మీరలిందరును జెంతవసియింప నెంతమాత్ర। మైన
మదిలోన భయము నేబూనననఘ। యనినగాముడు భీతికిట్లని
పలించెన్॥ సీ॥ సొపిక్రోద్యోగమునకిది సమయమనుచు। వచ్చి
శిఖిగాన్నిశరి- దర్వారశౌర్యానిహితుడై యప్రమత్తత సం
చరించు। సంగరమువారి వెనుకకు జరగవలయునుచువ్వు అల
ఘుమనీషయుఱ్ సహజమైన బలంబును ధైర్యశక్తిని శ్బలత
తితిక్షయుంగలిగి సత్యదయా కవచాభిరాముడై। మలినత
లేని సత్త్వగుణవ మంత్రరథంబుపయిఱ్ వసించి చంచలగతి నొం
దజేయు మనసైన్యమునెల్లవివేకుశిత్తరిఱ్ యువ్వు అనివ వసం
తుడు కామక్రోధులంజూచి యిట్లనియె ।మ॥ అనిమిషులున్పు
రిలోననొక్కడు తనుత్యాగంబు గావించిన। స్వని మోహుం
డునశించునవ్విభునితో వేవేగజచ్చుఱ్ దదం। గనయుంగానసమై
నిర్గుండసవయి శ్రీమంబీయెడం గాసి మో। హునకుం బ్రీతిగ
బోవలెఱ్ మొదలనుద్యోగింతురే యుద్ధముల్॥ క॥ అనినగా
ముడిట్టులనియెరాజకం। బైనయుద్ధమేరికైనదగదు। నిర్వ
హించుకొనును నిఖిల కార్యంబులా। మోహుడనిన గుణిత
మూర్తియగుచు॥ గీ॥ క్రోధుడిట్లనె మోహభూనాథ కార్య।ము
ద్ధరింపుమటంచు శౌర్యోక్తు లెల్ల। బలికి సమరభయంబున భ
యముబూని। మరలవచ్చునె వసుధగాతరులరీతి॥వ॥ అనిన లో
భుండిట్లనియె॥క॥ మించినకార్యము నశో। కించుట తగదెట్టి
వానికిన్ సేతువుగ। ట్టించునె గతజలములకు సు। మంచితగతి నా

స్వబుద్ధిమంతుండవనిన॥ గీ॥ బలియుడు వివేకుడతనితో బవర
మునకు। సమయమిదిగాదు దేహరక్షణము జేసి। కొనగ వల
యును ప్రాణముల్ తనువునందు। నిలిచినను శోభనములచే
నలరవచ్చు॥ క॥ ఆమాటలు విని యిట్లనె। గాముడు లోభు
నిపైచు పరికారములెల్లన్। ప్రేమన్ వినవలెనీతడు। ధీమంతులలో
న మిగుల ధీమంతుడగున్॥ ఉ॥ ప్రేమను సాత్త్వికంబు నడిపింపు
మటంచును నన్ను మోహబుద్ధి। సీమకు బంపెగాని యనిసేయు
మటంచును జెప్పలేదు సం। గ్రామము మంగళప్రదముగావున
మానుట మేలు దంభుడు। ద్దామత వచ్చునిచ్చటికి దర్పునితో
గ్రహనాసమేతుడై॥ గీ॥ భువివివేకా వికుంఠితైన పురుషవరుని।
చెంత కేగిన మీదట జేటువచ్చు। జనులు నిందించెదరు మో
హుడను మతింప। డింతయేలయటంచు నిద్రపొంగిరి॥ మ॥
పలభుగ్వీర భయంకరాయుధ కళాపారీణ నాగాంతకో। జ్వల
కంఖాణ శరీర కాంతిజిత భాస్వచ్చక్రపాషాణభూ। వలయత్రా
ణ ఘరీణ దివ్యవిశిఖవ్రాత స్ఫురత్తూణ ని। ర్మలసౌందర్య ల
తాంత బాణ హ్వాతిసక్రప్రాణ నారాయణా॥ క॥ లుంఠిత కైట
భ దానవ। కుంఠ గదా శంఖ చక్ర కార్ముకధరవై। కుంఠ జనా
ర్దన కౌస్తుభ। కంఠాలంకార జలధికన్యాధీశా॥ మాలిని॥ సురు
చిరనుతిపాత్రా సుందరీస్తుత్య గాత్రా। సరసిజనిభనేత్రా స
త్యభామాకళత్రా। గిరిశనుతచరిత్రా। కింకరోద్యానచైత్రా
పరమగుణపవిత్రా పాపవల్లీలవిత్రా॥

ఇది శ్రీవేణుగోపాల కరుణాకటాక్ష వీక్షణ పరిలబ్ధ సకల
సామ్రాజ్య విరాజమాన రావువంశ కలశ పారావార పరి
పూర్ణచంద్రసమాన నిఖిలశాస్త్ర వాసనాసముదిత విజ్ఞాన

శ్రీ మన్మహా రాజ రాజ శ్రీ [illegible] వేంకటరంగా రాయ స
[illegible] రాయరాహుద్వేశ్యా భుజంగ సర్వజ్ఞాది మహా
బిరుదాధేయ సమర విదళితామిత్ర రాజాధిరాజ మహారాజ
రాజ తేజోనిధి మహారాజశ్రీ రాయడప్పరంగారాయనామ
ధేయ ప్రణీతంబైన సంకల్పసూర్యోదయంబను వేదాంతనాట
కంబునందు గామాది వ్యూహ భేదనమను చతుర్థాశ్వాస
ము ౪ శ్రీ రామచంద్రార్పణమస్తు. శ్రీ శ్రీ శ్రీ

సమాప్తము.

N

సంకల్ప సూర్యోదయము.

పంచమాశ్వాసము.

శ్రీమత్పాథోజనివహారిముఖనాళీకచంచరీకసుపర్వాస్తో
మస్తుతభీషణసంగ్రామపునర్జితమహాసురపరానీకా॥క॥ అత
రువాతను గుహానాస్నీతుండై దంభుడతిపవిత్రునిగతిసంప్రీతిజ
నుడెంచి కుహానా॥ శాతోదరితోడ నింపెసగ నిట్లనియె॥గీ॥
గౌతమునకు నహల్యవైఖరి బృహస్పతికిని దారవిధంబున దే
వీవు పాయ వెప్పుడు నన్ను నిర్బంధ పెట్టి నను నిరీక్షింప వన్య
మానవుల నెప్పుడు ॥సీ॥ అనినను గుహానయిట్లనియె దంభునితో
డ నరవరామాత్య తస్కరదురాత్మ పాషండకితవశైలూష
కన్నేజపగ్రామణి ప్రముఖమర్త్యవ్రజంబు సతతంబు నన్ననుస
రణంబు జేసిన జేతురుగాక నాచిత్తమునను సంస్మరించెదను
నాస్వామిగానిన్ను నీవేమిచింతించితివొ మహాత్మ సాధ్వినై
నయరుంధతి పాటిదేక గౌతమత్రిదశాచార్యకంజముఖుల
వంటిదానవటంచు నీవంటివిపుడు సిగ్గుపడియెద నట్లువచించు
టకును॥గీ॥ అనిన సతితోడ దంభుడిట్లనుచు బలికె నీవుపలికిన
పలుకులు నిక్కవములు సకలలోక పతివ్రతవకట నీవు నిన్ను
నుతిసేయ బద్మజునికిని వశమె॥సీ॥ అగ్నులారినను మదగ్ని
హోత్రమునకు లోపంబుగాకుండ లోలనయన యాయ
తనములలో నన్నాగ్నులిడుదువు ప్రకటితపుష్పవై ప్రతిది
నంబు సద్ధర్మపుణ్యమాసములకు ముఖ్యకాలాతిక్రమణ దో

షమంటకుండ। జేతువు నెలనెల జెడకుండగా పింఛ బిత్రృయజ్ఞ
మునను దృప్తి నివహింతు। వనినదంభునితోడ నిట్లనియెగువా
న। కడిమి గలదేవతల యనుగ్రహాము వలన। ననలమారదు
పుష్ప దర్శనము గాదు। సత్క్రియల్ సేయబూనిన సమయ
ములను॥సీ॥ అనిన దంభుడు తదంగనతోడ నిట్లనె బరమపతి
వ్రతవరయసీవు। మదనపాయిని వి సన్న్యాస్యచరిత్రవు ధర్మపత్ని
వి వేదకర్మనిరత। వుత్తమకులజ వత్యుత్తమాచారవు భాగ్య
వశంబున బత్నివైతి। వశనోదకంబుల కాయాసపడుననుృవా
రివా సరంబని యన్నమిడక। గతదినమున నోరుగట్టితివిప్పుడు
ద్వాదశీవ్రతంబు మోసమునను। జరగనిమ్ము నీకు లజాస్య
యొక్కరహాస్య మేర్పరింతు నదియువినుము॥సీ। కలిభూమి క
లరీతి కఠినులై వర్జితాఖిల ధర్ములై మాయలలర జేసి। సన్న్యా
సులను నిశాచరులగూరిమితో ధనంజయరావణాన్యాయమున
ను। హరియించెదరునిన్ను దయుణి వన్నెడబా సియుండకుమీ
బ్రాహ్మణోత్తముగ। గణ్యుండ నేను మత్తై - ఙకర్యమునకు
నీకంటెనన్యులు కలకంఠిలగరు। స్వర్గభూభోగ ఘుటనాప్రచా
ర నిరతు। డగుమహామోహునకు వైరియైన యూవివేకునిశ
శింపజేయు వేవేగయనుచు। బంపె దుర్మతిననీన్నప్రపంచమున
కు॥ గీ॥ అతతాయియైన యూవివేకునిజంపు। మనుచు మో
హపత్నియూనతిచ్చె। యుర్విని శ్వనిష్ఠ హుడను నేనెట్లైన దేవి
యాజ్ఞవలన దిరుగవలయు॥ గీ॥ ఆతతాయుల వధియింప
నట్టిశక్తి। మంతులనురౌరవంబుల నంతకుడు।।ద్రోచుని వ
ధియించు శుక్రుల్ లతాంగి। తద్వివేకని వధ సేయ దగును సు

ష్మ: ॥వ॥ కావున నేనొక్క మహాదేవతను। భక్తినారాధిం
పనిర్ణయించి తదీయ దీక్షారంభంబు గావించితి। దివ్యగంగా
జలప్లుతంబులు। లోకపాలపురోహితసేవితంబులునగు పారిజాత
పుష్ప ఫలంబులు శీఘ్రంబుగా దెమ్మనిన గుహాన దంభునితో
నిట్లనియె। మోహాక్షేత్ర భార్యాహరణంబు సేయండలంచు
ట। వివేకుండాతతాయియయ్యె। నతని వధియించిన బాపంబు
లేదని నిశ్చయించి। నీవీయభిచార కర్మంబారంభించితివి। య
ద్వివేకుండు సకలాగమవిరోధుడును। శమదమప్రముఖా
మాత్య గణాభిరక్షితుండు నట్లగుట నీవునర్పంబూనిన యభి
చార కర్మంబువలన నతనికుపద్రవంబు రానేరదు సమర్థుని
సంహరింప నభిచారంబొనర్చిన దదభిచారోపద్రవంబు కర్త
నంజెందునని యాగమజ్ఞులువచింతురనిన దంభుండు కుహాన
తో నిట్లనియె। మదీయ విభవంబు విచారింపక నీవివ్విధంబు
న బలుకందగదు వినుమనియిట్లనియె॥క॥ పదునెనిమిది విద్య
లు నరువదినాల్గు కళల్ గ్రహించి బహుయజ్ఞము లింపొ
దవగ జేసితినిలిపితి। ముదితా ధర్మధ్వజము లు ముల్లోకము
౮౯ ॥వ॥ అనిన గుహాన యిట్లనియె। పదునెనిమిది విద్య
లరువదినాల్గు కళలు నేనెఱుంగుమనని పలికితివి। తద్వివర
ణంబు లేపరింపుమనిన దంభుండిట్లనియె। శిక్షయును। వ్యా
కరణంబును। ఛందంబును। నిరుక్తంబును। జ్యోతిషంబును।
కల్పంబును। ననువేదాంగంబు లారును। ఋగ్యజుస్సా మాథ
ర్వణంబులను వేదంబులు నాల్గును। మీమాంసంబును। న్యా
యంబును। పురాణంబును। ధర్మశాస్త్రంబును। నను విద్య
లు నాల్గును। చతుర్దశ విద్యలనంబరగునే తచ్చతుర్దశ వి

ద్యలు వినుమాయుర్వేద ధనుర్వేద గాంధర్వాగమశాస్త్రం
బులంగలసి యష్టాదశ సంఖ్యంబరగె। నింక చతుష్షష్టికళల నె
రింగించెద। నాకర్ణింపుము। కావ్య నాటకాలంకార ప్రకార
ంబును। నీతి పాకసాగమంబును। గానంబును। కవిత్వంబును।
గామశాస్త్రంబును। ద్యూతంబును। దేశభాషాది విజ్ఞానంబు
ను। లిపికర్మంబును। వాచకంబును। సకలావధానంబులును
సర్పశాస్త్రంబును। శాకునంబును। సాముద్రికంబును। రత్న।
శాస్త్రంబును। రథశాస్త్రంబును। నశ్వశాస్త్రంబును।మల్లశా
స్త్రంబును వచనకర్మంబును। వృక్షలతా దోహదంబును।
గంధవాదంబును। ధాతువాదంబును। ఖనివాదంబును। రసవా
దంబును। జలవాదంబును। వహ్నిస్తంభంబును। జలస్తంభం
బును। వాతస్తంభంబును। జయస్తంభంబును। వశ్యంబును। నా
కర్షణంబును। మోహనంబును। విద్వేషణంబును। నుచ్చాట
నంబును। మారణంబును। గాలవంచనంబును। జలప్లవచాతు
ర్యంబును। పాదుకాసిద్ధియును। వాక్సిద్ధియును। ఘుటికాసిద్ధి
యును। నింద్రజాలంబును। నంజనంబును। బరదృష్టివంచనంబు
ను। స్వరవంచనంబును। మణిసిద్ధియు। మంత్రసిద్ధియు। నౌషధ
సిద్ధియు। చోరకర్మంబును। చిత్రకర్మంబును। లోహక
ర్మంబును। శిలాకర్మంబును। మృత్కర్మంబును। దారుకర్మంబు
ను। వేణుకర్మంబును। చర్మకర్మంబును। వస్త్రకర్మంబును। న
దృశ్యకరణియును। దృశ్యకరణియును మృగయాకర్మంబును।
వాణిజ్యంబును। పాశుపాల్యంబును। కృషియును। మద్యక
ర్మంబును। లావకకుక్కుట మేషాదియుద్ధకారణ కౌశలంబు
ను। వినుమరువదినాల్గువిద్యలనంబరగు। నేను సకల విద్యా

ధురంధరుండ నింకొక్క రహస్యంబు దెల్పెద వినుము। చతు
ర్దశభువనంబులు సస్మత్ప్రమాణుండగు నిస్పృహుండు లే।
డు। తత్ప్రకారం బాకర్ణింపుము ॥ చ ॥ సకలనృపాలురంగనిని
సాగరవేష్టితమైన ధాత్రి నే। డు భృగురాముఁ డిచ్చిన నతఁ డ
త బూని పరిత్యజించితిం। బ్రకటగతిన్ సురోత్తములు స్వర్గము
మత్పదవాస కాంక్షులై। యకుటిలవృత్తి నిచ్చిన మహోత్తము
లు మెచ్చ బరిత్యజించితిన్ ॥ గీ ॥ రహి వివేకాభిచారకర్మంబు నీ
వు। జేయ బూనితి వది మహాశ్యేన విధము। తదితరవిధాన మా
తెల్పఁదగదె యనిన। దంభుఁ డిట్లని గుహానతో దర్పమున నా
క॥ భువిని మహాశ్రోత్రియుఁడ। త్నవిమచ్ఛిష్యులకు నేను దెలు
పుదుమీ పల్లవపాణి యీరహస్యము సవినయగతి వినుము చె
ప్ప జన దితరులకున్ ॥ క ॥ నేనే కర్మము జేసిన। శ్యేనాదుల చ
ందమునను క్షితి లోపలవి। ద్వానన యభిచారగతిన్। బూను
ననిత గుహానతనవి భువనకిట్లనియున్.

క॥ ఈపరకీపర కర్మం। బేపురుషుని మూలమున గ్రహిం
చితి వనినన్। గోపంబున దంభుడు తా। దూ్రపవతిం జూచి దానితో
నిట్లనియెన్ ॥ శా ॥ నే సర్వజ్ఞుఁడ కోట పండితులు సందేహంబు
లెల్లన్ మదావాసంబున వసించి నన్నడిగి మద్వాక్యంబులం
దృప్తులై। దాసత్వంబు వహింతు రిప్పుడు జగదాథ్యా మం
దైసముల్లాసస్ఫూర్తిన్ జరించు గర్వాని నుపాలంభింపమో
హాష్ఠవే ॥ గీ ॥ మోహ దేశికుండు మునితిరస్కారణా తప్తరుఁడు గ
ర్వాపను దలమనట్టి। కలుషితాభిచార కర్మంబునకు సాక్షి।
మాత్రుడగుచు నుండు మందయాన ॥ క ॥ అతఁ డవచ్చిన నేన
జ్ఞాతతా న యీమహాభిచారక్రియను। ప్రీతిం జేయఁగ దలచిమ

హాశతాపసవృత్తి గతిని నధివసియింతున్ ॥క॥ కుడికన్ను బె
దరుచున్నది। కుడిభుజము చలింప దొడగె గోమలి వినుమి
ప్పుడు మిత్రదర్శనం బలరవడు ననుచు పఠించె నయ్యవసరమం
దంమున్ ॥సీ॥ వితతప్రభాకంచు కితదుర్నిరీక్ష్య శరీరుడై పా
దుకాధారియగుచు। సమ్యక్ప్రకంపితాంచ ద్బ్రహ్మదండుడై
పాదకంపిత మహీభాగుడగుచు। దండావలంబితోద్య త్ప్ర
తిజ్ఞ ప్రతిధ్వాన ంచలితమంచి గాత్రుడగుచు। దమృణదేశేం
చి తత్సభవారు వినగని। ట్లనిరె పండితులైన జనుల నెల్ల।
గడిమితో మోహమునకు బ్రీతిగా దిరస్క రించుట కులోకము
ల సంచరిచు చుండి। బ్రహ్మముఖ్య సురాళితో పథుడనగు
చు। వచ్చితిని నేను భారతవర్షమునకూ ॥చ॥ నవమవసుం
ధరాగ్రవ ధనంజయుడ దశవరాంబు జాతసంభవుడ ద్రోణా
దశాంబురుహ బాంధవుడ న్ననుగెల్వ బూని మానవులు చ
రింతురే జడులు నాభటులుండినచో వసింపలేరవని గణింపగా
జగము లన్నియు మూఢతా దిమ్మరుంజుమీ ॥సీ॥ తొలగించితి
నిశాబ్దికులను శిక్షావేత్తలను గెల్చితిని ఛాందసులను బారు। దో
లితి శాంబరీ ప్తోమంబులను జయించితి నిరుక్తపరుల జన్న
ముచ్చితిని జ్యోతిషజ్ఞుల గెరలించితిని సుకర్మ బ్రహ్మదేవమీ
మాంస పరుల। బరిభవించితి న్యాయపరుల నాసించితి ధిక్క
రించితిని మాంత్రికుల నెల్ల ॥నసుచు జెపిమీరు కత్త యారార
నీకు। శిక్షకుండెవ్వ డెట్టభ్య సించితివి మస్త విద్యలటంచు
నం బరమువలను। జనితమగునట్టి వాక్యంబు వినివసించి ॥శా॥
నీ: క్షీరవిభాగమొప్పడులతో నేర్పైర రహంసహంసకుం। బారా
వారజలంబుగ్రోలెదు మహోత్ప్రాజ్ఞత్వ మెవ్వాడు తెస్నారం

నేర్పునగస్త్యసంయమికి దైవానుగ్రహస్ఫూర్తిఁ జె। రారాదా
నిఖిలాగమంబు లితరారంభంబు లేకుండగన్ ౹౹గీ౹౹ ప్రబలగతి
నొప్పు సకల శాస్త్రంబులందు। నతిసమర్థుండితండని యఖిల
జనులు। నన్ను సన్నుతిగావింతు రన్నిదెసల। దద్విధంబున నే
మి వాస్తవము వినుము౹౹మ౹౹ ధర వర్ణాశ్రమజులందఱుందగినయా
ధ్వర్యంబు లేకుంట। నధ్వరముల్ మాని చరింతురింద్రియ ని
రోధత్యాగులై సర్వసంచరితంబై ప్రబల ప్రభావయుతమై స్వ
చ్ఛందమై దృష్ట్యగోచరమై యొప్పను మత్తపోమహిమమా
హాత్మ్యంబు రాదే కీర్తి౹౹మ౹౹ అనుమానముం దఱ సంచరిం
చు నిజశిష్యశ్రేణులం జూచి వీరిని విద్వాంసులు నిందఁ జేయు
దురు పేర్మిఁ లోకులన్వీరు మోహాన వాక్యాతురిబం గులం
బధిరులస్వల్పధీశాస్త్రులం దుష్ప్రవృత్తులం జేతురు వీరికంటెను
సమర్థత్వంబు లేదేరికిన్౹౹మ౹౹ ప్రతిపక్షంబుల నన్నిటిం బరిహ
రింపఁ లేని శాస్త్రంబులేఁ గతి సాధించును నన్ను నేనిపుడు నే
టన్ మంత్రమణ్యౌషధోద్ధతులన్ మాయల నప్రపంచము స
మస్తంబు స్వదీయంబుగా। నతిచాతుర్యము మీఱ జేసెదను మో
హాస్త్రాధరుండెన్నఁగన్ ౹౹చ౹౹ మహిని ప్రతిష్ఠితంబగు ప్రమా
ణము భాసిలుచుండఁ శాంబరీ సహితములైన వాక్యములున
న్వయించనన్ మదినమ్మరంచు నే। తహతహ బూనమింటి యసిత
త్వము జూచినవారమూర్తి మిథ్యహాగ। పథంబటంచు బృధి
విన్ శ్రుతిదెప్పిన సమ్మరెప్పుడున్ ౹౹చ౹౹ మునికథితంబులై శ్రుతిస
మూహసమేతములై ధరిత్రిలో। దనరు షడాగమంబులు వ
దంపసీ ప్రాసినయైక కంర్వమె। వ్వనికి ప్రియంబు నేను జెలు
వంబుగ జెప్పెదు భేదశాస్త్రముల్। మననము సేయుచున్ ది

ఖగు మానవకోటులలో గణింపగఁ ॥ వ ॥ అనుచునపసవ్యం
బుగా మొగంబు ద్రిప్పి మగధ కళింగాంధ్ర ద్రవిడ కర్ణాట
కేరళ కొంకణాములగు జనపదంబులిది యేతద్దేశంబుల నుం
డు జనులకుహితంబుగా దత్త్వస్నిచభాషా పరంపరల నలుబదె
నిమిది బౌద్ధశాస్త్రంబులు నిర్మించి వైదికాచార సంపన్నుల
కు దుఃఖోదయంబు గావించినది మొదలుకొని తత్తచ్ఛాస్త్ర
నామంబులు వహించి విపక్షుల ననాయాసంబున జయింపు
చు మదీయ శిష్యులు సప్తద్వీపంబులయందు జయస్తంభంబు
లు ప్రతిష్ఠించుచు ననర్గళప్రకారంబున సంచరింపుచురని మ
రియు నిట్లనియె ॥ శా ॥ ద్వైతాద్వైత సమాఖ్యలం బరగుసి
ద్ధాంతంబులుం దత్సముద్భూతాద్వైతము న్ప్రకల్పితము
లై భూమండలిఁ భాసిలం బ్రీతింగొందరు తత్కథాసిధరుల్తై
పోట్లాడుచుండంగ నాచ్చేతోవృత్తి వసించుమన్లి సమరోత్సే
కంబునం దెప్పుడుఁ ॥ వ ॥ అనుచున్వెరొక వంక జూచియతడా
హ్లాదంబుతో నిట్లనె। స్వనుమీ దేశము లెల్ల మ్లేచ్ఛ యవనా
క్రాంతంబులై యుండ నయ్యైన వేరొక్క ద్విజుండు పాదపనాము
ద్యత్ప్రీతితో జేసి మోదినరీతిం జ్వలనస్థలైయు వనవాటిం ద్రి
మ్మనన్నిత్యముఁ ॥ క ॥ ఆమనుజుడె యన్నా బుద్ధామరగురు
ముఖ్య కల్పితాగమముల చే। వ్యామోహపెట్టు శిసువులమా
మక మాయాసమగ్ర మహిమాన్వితుడై ॥ క ॥ పీరుపసుపక్షి
మృగముల తీరున భ్రమ్మరుసురస్మదీయ కృపాసంపూరిత దృ
ష్టికి బాత్రులు గారని వేరొక్క దెసను గనియిట్లనియెఁ ॥ శా ॥
ఈదేశస్థులు కష్టపుస్తకధరుల్ హీనాకృతుల్ పీత విద్యా
దార్ఢ్యల్ ధృతదూర్వు లల్పమతు లన్యాదోపస్త లాచార్య

నేవాదూరుల్ బహుజల్పకుల్ వింహిత స్వర్గాపవర్గుల్ చల
త్పాదాగ్రుల్ జపమాలికాధరులు మంత్రాత్మవరామాత్యు
ల్గా ౪మ॥ అనుచుఁ గేరొక వంకఁ జూచు నెడ గోత్రాద్రిదిత్స్యు
డొక్కండు సయ్యన నేతెంచినవానిఁ జూచి యిరదుద్యత్ప్రీతి
తో దక్షిణం। బన నేతెంచుచున్నవాఁడితఁడు దెల్పుఁగా ము
ద్రీయాశాబ్ధ్యప్ర సలంచున్ మొగ వెత్తి తద్విజునితోఁ దా
నిట్లనెఁ గేమి ౯॥ వ ౪ నీవుత్తరదేశంబునుండి వచ్చెదవ
వి తోఁచుచున్నది। మోహపత్నియగు దుర్మతిసమాదేశం
బున హిమవత్పర్వతంబునం దస్మద్భార్యలైన యీర్ష్యాసూ
యలిరువురు సంచరింపుచునుండురు। వారల వృత్తాంతంబు నీ
వెఱుంగుదువేయనిన నవ్విప్రుండిట్లనియె వివేకపత్నియగు సు
మతికి నెచ్చెలులగు మైత్రీముదితాకరుణోపేక్షలు భవ
త్పత్నులైన యీర్ష్యాసూయల నివృత్తియను గారాగృ
హంబున నిర్బంధించిరనిన దర్పుండు తద్విప్రునిం గోపంబునం
జూచి దుర్భాషలం దూషింపుచు నిట్లనియె

చ॥ అనృతచరిత్రి భూసురకళాధమ మద్వనితల్ పతివ్రతా
వినుతలు వారికిట్టి యపకీర్తి మనోవ్యథలెట్లు సంభవించును
వనభూములందిరుగుచున్న కిరాతుల సేవ సేయుచుఁ। దినము
బువ్వచ్చు నీకుజగతిఁ సుచరిత్రత సంభవించునే ॥ క ॥ ఈత
వి గ్రిందటనేను గిరాత గ్రామములలో దురకపల్లెలలో బాల
కవృత్తి వహింపుచు। గాతరతందిరుగుచుండ గనుగొంటిజమీ
గీ॥ ఈమురాచారు డిచ్చోటికేలవచ్చె మామకీనుల కుశ
లంబు ప్రేమతోడ। నేలయడిగితి నిది దేశకాలమహిమ। నే
తలఛియించా దీనికి నంతయేల ॥ సీ ॥ ఇలపేని తల్లి దండ్రిలు

పాశుపతశతుల్ బౌద్ధులు వీనిసంబంధులెల్ల। వసుధ దిగంబర
శ్రితనిరతులు వీనిశిష్యశాశిష్యులు నిస్సంశయముగ। సాం
ఖ్యయోగోన్నవ సహిత వీని వధూటి వైశేషికుడు వీని దేశి
కుండు। విరుద్ధ చార్వాకులు వీని మిత్రులు వీనియాఖ్య మిథ్యా
వాదుడన్నత వాడు। వీనితోడను మాపంటి మానవమాత్రము
లకు భాషింప దగదు భ్రష్టులిని వీని। తోడ భాషించినట్టి దు
దోషమ మెల్ల। భానుసందర్శనముచేసి పాయుకొందు॥
మ॥ అనుమర్మ మోమొకవ కదెప్పి రవికన్యా జాహ్నవీ
ముఖ్యసీమను కాసిల్లు పురంబులోలి గని పేర్మిన్ శంకరాం
భోరుహాసన దత్తోరు వరప్రభావుడయి యాసక్తిన్ వేశంబు
శాస్త్రమున్ దానిచ్చుటకాతనింగెలుతుమంచు బల్కరాదేరికిన్
మ॥ అపవర్గ ప్రతిపత్తికై పరమమోహాస్పదు యత్నాంగ
శాస్త్రప్రౌఢ్యై మ్లేచ్ఛముఖుల్ వసి చెడపు ప్రత్యగ్భ్యూములం
దుంధనాభవ దేశంబులయందు వానినమునుం దే వాకృతుల్
బూని నేరుపుతో దాంభికులుం దురాత్ములును బాహ్యంబు
లేనట్లుగన్॥ ఉ॥ యాచనసేయరన్యుల నయాచితలబ్ధ ధనం
బు ధాత్రిలో। లోచనమెత్తి చూడరతిలుబ్ధత నెంతటివాడు
వేడినం। గాచమొసంగరాగ మఖిలాసరణిన్ నటియించు రో
మాంచమునివంటి వానిబెదిరింతురు మాయలచేత దాంభికుల్॥
గ। కలిపురుషుని భాగ్యగౌరవంబో మహామోహపూర్వ సు
కృత ముఖ్యఫలము। పుణ్యభూములందు బుట్టిన యీదాంభి
క ప్రకల్పిత ప్రకార మహిమమ్ములెల్ల॥ వారస్త్రీ రతికేళులందు
మదిరాస్వాదంబు మోదంబు కైన్కారం జేయుచు వారితోడ
మరవాసరంబందు నిద్రింపుచు॥ గూఢరత్నంబున రాత్రిబుచ్చు

చు బగల్ ప్రత్యక్త వేషంబు లింపారంబూని హరింతురక్ష
ల సమస్తార్థంబు లీదాంభికుల్॥గీ॥ యవనదేశ ప్రసక్తి బా
యంగలేక, తమతమ కులాశ్రమాచార తతికృశింప, నస్వగ
తిలేక తిరుగుగోత్రామరులకు, నెలవులీ యగ్రహారముల్ నిర్ణ
యంబు॥మ॥ శ్రుతిసంస్కారము లుత్సవైక తనువుల్ శోధం
పగా సంధ్యావర్జిత కాలావశివాద జర్ఝరిత మూర్తి స్ఫూర్తి
గాయత్రికుంచిత మత్యంత శుచిత్వమీ ద్విజుల కుత్సేకంబు
తో మోహాభూపతి యాజ్ఞంగలివేళ సాంఖ్యమతముల్ భా
సిల్లెనుద్యద్గతిన్॥మ॥ తరుణాకారులు కృష్ణవర్ణకచులే తద్దం
పతుల్ వీరు బంధురవృత్తిన్ భువినగ్నిహోత్రములు నిర్దో
షంబుగా జేయనేర్తురె కందర్పుడు సవ్యసాచి సమరోద్యోగం
బువాటించి యుర్వార శాతాశుగ వృష్టిముంచి మతినారోపిం
చు జాంచల్యముల్॥క॥ అపరిక్షితులగు శిష్యుల, కపరిమితో
త్సవముతోడ నాగమములు నేర్పుమీరం బ్రతిభాషలనుప
దేశించెదరు ధనసముత్సుకులగుచున్॥గీ॥ అనుచు వేరొక పెన
నుగ్గొనుచు వీరు, చిత్రలిఖితముముక్షుల చెన్నుబూని, వేది
కాసీనులై మునివృత్తితోడ, బరుల చేతను భూషింపబడుదు
రెప్పుడున్॥ఉ॥ ఈ వసుధా సురాధముల హీనకుశాఖరణాం
గుణాన్వితం, బైవిలసిల్లు దక్షిణాశయంబున ముక్కులు మూసి
తారకల్, తావులు దప్పనట్లుగ బడంపడచేయుచు దత్త్రాణంబు
నం, జావదలంచు మానవుల చందము బూనెద రబ్రమయ్యె
డున్॥గీ॥ పూనిరి భజింపనేరక మానవృత్తి, రక్షకులు లేమి
బూనిరి మోక్షసరణి, నర్థహీనత భిక్షుకులైరిగాని, విమలము
లు గావు వీరిచిత్తములు నిజమ్ము॥మ॥ అనుచుంగ్రమ్మర దర్శి

డిట్లనియె వీరక్షీణమానాన్వితుల్। మునివేషుల్ మదసంయు
తుల్ నిగమనిర్ముక్తుల్ దురాచార వాసనులత్యున్నత డంభ
వృత్తులు తిరస్కారప్రియుల్ వీరలఁ। గనరాదంచు మొగం
బుద్రిప్పి యొకవంకఁ జూడగానచ్చటఁ॥వ॥ కొందరుజాపకు
లు వసింప వారినింగనుంగొని దర్పండిట్లనియె॥సీ॥ మృదులత
రాముష్టిమేయ యజ్ఞోపవీతచ్ఛన్న వక్షోవితర్దులగుచు। మం
త్రవర్ణన్యాస తంత్రసంస్పర్శిత వదనప్రముఖ నిజావయవులగు
చు। బహుజనసంచార పద్ధతికల్పిత చిత్రదర్భాసనాసీనుల
గుచు। నత్యంతకఠిన హస్తాంగుళి సంభృతరుద్రాక్షమాలికా
రాధులగుచు। మోక్షమునకిప్పుడే మోదముననుబోవు। వా
రి తెఱగు వహించియున్నారుగాని। త్రైర్థికధనంబు దోచుకోద
లచియిట్టి। భూమికలు వీరుపూనిరద్భుతముగాదు॥చ॥ పటుత
రడంభ కేతువుల పద్ధతిభాసిలు దర్భముష్టి సంఘటితహస్తులైన
దండములుగట్టిగ నేలనుబ్రాతి వానిచెంగటను వసించివీరధీర
గర్వముగఁ ధనమిచ్చి ప్రమొక్కుచు। కూటపు మనుష్యులన్ మ
హిని గన్గొనరాశలు లేనివైఖరిఁ॥వ॥ ఈ మహాదాంభికులు
నయనంబులించుకమూసి మానసంబుల బరమేశ్వరధ్యానం
బు సేయువారి చందంబున సమాసీనులై సమీపంబుననున్న
దేవతలనైనం గనుంగొనరు। పితృ మాతృ గురుసాక్ష్య లెదు
టికిం దెచి పలుకరించినను బ్రత్యుత్తరంబియ్యరు ప్రత్యుత్థా
న ప్రణామ ప్రముఖ కర్మంబులు జరిగింపరని వచియింపఁబని
లేదు। శమదమవృత్తి సమాధులయందును। నిస్పృహా భావం
బులయందును నిష్ఠగలిగిన పురుషులు దంభాన్వితులగు మహా
త్ములదశకోట్యంశలలో నొక్కయంశంబుననైనం బోలరు। వీర

అలోనివ్వాకుముండు ధూర్తత్వంబు వహించి బకవృత్తింబూని
యుక్తసాధ్యంబుగాని తపంబు సేయువారలలో నగ్రగణ్యుం
డని మఱియు నిట్లనియెను॥ ఊర్ధ్వబాహుండు తాపసోద్యో
గరతుండుత్కటశలస్థితి యుతపదాంగుష్ఠ మాత్రుండచలితాకా
రుఁడై దాంభికాగ్రగణ్యుండను పరిత్యాగ మొనరించినట్టిదోచు
వ॥ అని మఱియొక వంకఁ జూచి యిట్లనియెం॥ చ॥ అనలమునందు స
మిత్తులిడి యజ్ఞులు మెచ్చఁగ మాటిమాటికి న్ననలునకుం గా
మస్కృతులు దారతఁ జేయుచు గాంచనాద్రి గోరిన యధికారి
యై పడి నిష్కృత్తికమేమున దోఁపుచుండ నీవనటి జన్మంబు జన్మ
ములు జేసినట్టి నడి గానవయ్యెనుఁ॥ క॥ అని వేరొక వంకఁ గ
నుంగొని కలిసన్యాసి జనులకుంబుట్టిన కాంచన నిస్పృహత్వ
ములనేమనుచును వచియింపవచ్చు మదిలో నహహా॥ ఉ॥ ధీ
రుఁడనొసంగుమంచు దనభృత్యుల కర్థమొసంగుమంచు శాటీ
నియమమ్యోసంచును బటిష్ఠముగా నిగమాంత లేఖకిం దక్షి
ణలిమ్మటంచు ధనదాతల పంచల వెంబడిం ధనాపేక్ష జరింతురీ
యతుల నీషణులాఁ గణుతింప ధారుణిన్॥ ఉ॥ ఈ యతులీ తప
స్విజనులీ నియమస్థితులీ వ్రతస్థులన్యాయము గోపనంబుగను
నర్పి చరింపుచునుండ శాస్త్రవాదియుడుగాడె మోహులు వ
సించు వివేకుడు వేట్కఁ జహ్నుకన్యాయమునా తటంబుల స
టంచు వచింతురు కొందరజ్ఞతన్॥ మ॥ అనఘాచారపయో
ధి సైకత నిభంబై యొక్కచో మృద్ద్వజంబును బాపంబుల ద్రుం
చు కత్తులగతిం బొల్పారు దర్భోత్కరంబును వేరొక్క యె
డన్ ఫలంబులు సుమంబుల్ తేజిగుళ్ళోవికర వంకను భాసిల్లె
డు వేదశాస్త్రిమము వేట్కన్ గన్గొనంగా వలెన్॥ మ॥ తగని

యాశ్రమ మధ్యమున విరుద్ధక్రూర జీవంతుముల్ । త్రిగుణో
ద్యత్స్ఫుట వాగురల్ విషమవృత్తిస్థూల వింధ్యాటవుల్ । వ్యగ
తృష్ణానదులై త్రివర్గములు తొల్తిందాటి వర్తించు మౌనిగ
ణంబీమునులందు ముఖ్యుడగువానిం జూడగానేగెడన్॥ వ॥ అ
నితలంచి మఱికొంతదవ్వరిగి తదాశ్రమ మధ్యంబున దీపించు
చున్న యొక్కపురుషునిం గనుంగొని యిమ్మహాత్ముండు భా
మనకు దండ్రియో భ్రాతయో తనయుండో కాని మఱియొ
క్కండుగాడని వితర్కింపుచు నాంగికంబులగు శుభనిమిత్తం
బు లాలోచించి యియ్యాశ్రమంబున మదీయ భార్యయగు
యనసూయం జూతుననుచు మెల్లమెల్లనె చనుచుండ నంతకం
టెముందుగా దపస్వినీవేషంబు వహించి యనసూయ తదాశ్ర
మంబు ప్రవేశించి యిట్లనియె వివేకాక్రాంతంబులగు చతు
ర్దశభువనంబులు సంచరించుచు బ్రియాగతిథ్యంబున నవగాహ
నంబు చేసి పూజ్యుండును కులపతియునగు ధర్మధ్వజుండును
నైన యిమ్మహాపురుషు నాశ్రమంబునకు జనుదెంచితి గుణ
వంతులగు వారిచ్చట నుండిరేని వారియందు దోషారోపణం
బు గావించెద నేను ప్రవేశించితినేని విశ్వదోషాపహారి యగు
పరమేశ్వరుండైన నిదోషుండై ప్రవర్తింపంజాలడు। మదుప
గృహీతులగు పురుషులు నిరంకుశులై నిదోషులయందు
దోషారోపణంబు గావింపనేర్తురు దోషాన్వితులగు జనులయం
దు జెప్పనేలయని మఱియు నిట్లనియెం॥ చ॥ మదుపగృహీతు
లై పరమమానవులుర్వి సముజ్వలద్గుణాగ్రస్రుడగు రాము
నిగ వనిత జంపినటంచును బొంచివాలినిన్। మదమణగించి
పంచు బలుమారు తిరస్కృతి జేతురన్యులం।బదపడి సన్నుతిం

చెదరరె వల్కులనెవ్వరినైన మెత్తురే॥సీ॥ సోపర్వతటినీ సమీపనీపాటవీ క్షితికల్పితాసనా సీనులగుచు। బటుతర పర్యంక బంధబంధుర నిశ్చలోన్నత దేహసంపన్నులగుచు। దీర్ఘజటాసముద్దీపిత గ్రంధిసంపర్క స్ఫురచ్ఛిరోభాగులగుచు। దపము గావింతురీతాపసుల్ ముక్తుల వైఖరి వీరలవర్తనంబు। నేనెరుంగుదు యౌవనాన్విత వధూమణి న్యస్తహృదయులై నిత్యమతను। దేవతోపాసనంబు సుస్థితిని జేతు। రనుదినంబును గంటకితాంగులగుచు॥సీ॥ శ్రద్ధాన్వితులరీతి సంచరింతురు పీఁకడప్రిసోపేత భోజననిరతులు। కామనిష్ఠాపరుల్ హేమదాసులు లుబ్ధశేఖరుల్ సజ్జనాక్షేపరతులు। మార్జారచరితులు వర్జితాచారులు బకసమానులు మహాపాపహృదయు। లక్రమ జపతపోవ్యాపారు లన్యాయమార్గ సంచారులుమహాఘ్య యుతులు। హారికిశయన యోగ్యమగు దళంబులుగల।మంచివటము క్రింద సంచరించు। చునుదదీయ పత్రిజనిత పాత్రిలలో భుజింప గోరుదురు నిషేధమనక॥క॥ అనిలిరిగిచూచి యచ్చటఁ ఘనులైన యతీశ్వరులను గనుగొని తత్కామిని యిట్లనె సన్యాసుల। కనయము పరపీడ సేయుటనుచితముగదా॥క॥ మీరందరు సుతసోదర। దారాదులపై మదీయ తాత్పర్యమునన్। వైరపడి సన్యసించిన। వారుగదా నిందసేయవచ్చునెనన్నునే॥క॥ అనుచును సన్యాసులనెల్లను బరిహాసనంబు చేసి లలితగతింగ।న్గొనె వేరొక మార్గంబున।జనుదెంచుచునున్న గర్వసంయుతు నొకనిన్॥వ॥ అతనింజూచి యంతర్గతంబున నిట్లనియె॥సీ॥ దండకమండలు మండితహస్తుండు కాంస్యకుండలయుక్త కర్ణయుగుడు। దృఢదర్భరజ్జు సందీప్తశరీరు

డు మోదకాశన పూరితోదరుండు। హుంకారచకిత నిశా
చాంతమనుజుండు వచనతృణీకృత వనజభవుడు। సకల దిశా
వ్యాప్తచటుల నేత్రద్వంద్వు డఖిలలోకైక భయంకరుండు।
దేవదానవులకు నైన దేరిచూడ। రాని ధర్మధ్వజుని మహాశ్రీ
మమునకును। నిశ్చయంబుగ బరుల నిందింపు మనుచు। ముజ్జ్వల
స్ఫూర్తి నేతెంచుచున్న వాడు। క॥ వీనికులాశ్రమవృత్తి। స్థా
నంబులు తెలియవలయు దప్పక యనుచున్। వానిసమీపంబున
కుం। దానయు నేగి వానితోడ దర్పుండని యోర్। సీ॥ భగవతీబా
లిక భారతసత్కథా భారప్రసిద్ధ వైభవలతాంగి। ప్రవ్రాజకా
శ్రమ ప్రథమ దేవత యోగసిద్ధిప్రసిద్ధ విశేషనటన। భవదీయ
కులగోత్ర పట్టణప్రముఖముల్ వీనుల వేడ్కతో వినదలంతు
ననిన దర్పునితోడ నయ్యనసూయాదేవి యిట్లనెగుపితయై యి
ట్టులడుగ। వమ్ము నేయతులకు నీవు వందనంబు। జేయవైతివినీ
యభిప్రాయమేమి। యనిన దర్పుడు దానియాస్యంబు చూచి।
పరిహాసింపుచు నిట్లని పలికెనపుడు ॥ గీ॥ ఇలవయఃకర్మవిద్యా
ప్రభృతుల నేను। మగువ యుత్కృష్టుడను నాశ్రమంబువలన।
నీవు పెద్దవుగాన సందేహబుద్ధి। వందనము జేయనైతి నవంద్యవ
నుచు॥ గీ॥ అనిన నయ్యనసూయ యతనితో నిట్లనె। నేతదాశ్ర
మమున క్షీణుడగుచు। దనరు కులవిభుండు ధర్మధ్వజుడు వాని।
చెంత కేగు మెమ్ము శీఘ్రముగను ॥క॥ అనినన్ దర్పుడనసూయం। గ
ని యిట్లనె సంశయింపగా నేటికి నీ। యనుమతము వొప్పనను నే
జను దెంచెద మధ్యవర్తి సన్నిధిక బలా ॥క॥ నీవాజ్ఞాధుర్యము
నీ। భావము నీమాపు నీశుభప్రకృతులు రా। జీవాక్షి చూచి మ
దిలో। భావించితి నిన్ను బూర్వపరిచితవనుచున్ ॥వ॥ అనిననసూ

తు యిట్లనియె వినుం బూర్వకాలంబునం గనుంగొనినరీతి
నూహించెద నేతత్ప్రసంగంబింతియె చాలు। మహానుభావుల
గుచు దనరారు పరమహంస పరివ్రాజకులు మత్పదంబులకు
నమస్కరింతురు నీవనసూయదవై పాషండునితెరంగున నాచరిం
చితి వింతియెకాదు ధవళవస్త్రంబులు ధరియించితివి। నీకు
బ్రాహ్మణులచేత బ్రాయశ్చిత్తంబు చేయించి నిన్నుబరిశుద్ధు
నిం జేసెదననిన దద్వాక్యంబులు విని సందేహింపుచు దదాశ్రి
మస్వామి సమీపంబున కయ్యంగన వేసువేంటం జనుదేర
దంభుండయ్యిరువురం జూచి మౌనవ్రతం బవలంబించి కుహాన
కంగనున్నగావించిన యక్కుహాన వారిరువురి చెంతకుంజని
మీరిరువురు దూరమార్గాగమన దూషితుల కృతస్నాను
లునగుట నీయజమానుని చెంతవసింపందగదు। మీఛాయ
దగిలిన మంత్రసిద్ధి కపాయంబగునట్లగుట దూరంబుగానుండ
వలయు నింతియెకాదిప్పరమ పవిత్రుండు మహామునీంద్రుల
నైనను సమీపంబున నుండనీయండు తత్కరార్పిత గంగాజ
లంబైనను స్పృశింపండనిన దర్పుండు రోషాక్రాంతుండై యి
ట్లనియె ॥సీ॥ మీధర్మనియమ మగాధంబు పూర్వదంపతుల
కైవడి గానబడుదురబల। గంగాకపుత్రికా సంగమంబున
బవిత్రములైన వేదమంత్రములు ప్రీతి। బఠియింపుచును శాస్త్ర
పద్ధతిస్నానంబుగావించి సూర్యునిగతి జెలంగుచున్న మావంటి
వ్యుత్పన్నులనీడ మీమీద బారినను శమింపగలరె। మామక
చ్ఛాయదగిలిన మాత్రమునను। నిరయమునమీరు వడుదురు
నిజమటంచు। మందహాసంబుగావించి మరియుదర్పు। డవ్వధూ
మణితోడ నిట్లనుచుబలికె ॥సీ॥ సకలసంయమి జనసంభావితుం

కనై కొమరొప్పగా జెలఁగుదును నేను। సర్వసంగములు వి
సర్జించి యోగినైతి దనరారు నీయంబుజాక్షి। మేమిద్దఱము
సంయములు వనస్థలమందు వందనంబునకు వివాదపముచు। నీత
నిసన్నిధికే తెంచితిమిగాని రమణి మాకితర కార్యములు లేవు।
మానవృత్తి వహించి దుర్భాగుఁడగుట। దనజడత్వంబు పరుల
చిత్తంబులకును గానరాకుండఁ జేయును గరిమ డితఁడు। వీడు న
హావాస యోగ్యుండు గాఁడు భువిని॥ వ॥ అనుచుండఁ నప్పుడు వ
శిష్టసన్నిధి కృతాంతాకారుఁడై దంభుఁడా। తని పైఁ హుంకృతి సే
యఁగా గుహాంతర్గత ధ్వజంజేరి యిట్లనె నీవాజ్ఞ యమవ్రతం
బున కపాయప్రాప్తి రాకుండ వీరినిమన్నింపుమటంచు బలికి
నను దేశ్మీన్ దప్పుసింబూచుచున్ ॥వ॥ దంభుండిట్లనియె నిర్లే
పకంబుగా బ్రాహ్మణవేషధరుండవై మూఢజన శిఖామణివై
చరించుము నీతో సంభాషణంబు సంభవించె నీమాహాత్మ్యంబు నీవె
ఱుంగక నన్ను మూఢుండని నిందించెదవు। బహువత్సరార్జితం
బగు తపంబు నశించుననుచు నేనుసందేహించి శపియింపక శాం
తించకతన నీకుస్మృతి సంభవింపదయ్యె బహుజనులు నన్ను
నిందించి భస్మీభూతులగుట నీవెఱుంగవని తోఁచుచున్నయది
మదీయ దృష్టిపథంబున నిలువక బ్రతుకనిశ్చయించితి వేని మా
ఱంబుగా జనుము నీవప్రసిద్ధుండవగుట నిన్నెవ్వ రెఱుంగరనిన ద
ర్పుండు రోషారుణిత లోచనుండగుచు దంభునితో నిట్లనియె
గీ॥ మూఢచిత్త నీవు మునివేషధారివై। భూమిసురుని రీతి బొ
లుచుకతన। వామపాదమునను నీమాఱిబగులంగ। దన్నెదతి
శాంతదశవహించి॥ మ॥ విమతాభిజ్ఞుల గెల్చితిన్ సభలనద్విద్యా
బలస్ఫూర్తి క్షేత్రము సత్యవ్రత మన్వయాధిపతి సహ ౯ద క్షా

విభుండుత్తమోత్తము తుండీరము మండలంబుపుర రత్నంబె
న్నగా గాంచికాపురి మిళితూర్కర్మమువంటి వాడెఱుగునే ప్ర
ఖ్యాత చారిత్రులన్। గీ॥ మామకాచార మెఱుగక మండిపడు
చు। సన్నాచారమార్గ సంపన్నునిగను। దూరమున నుండు
మంటివి దుర్జనప్రధాన దాంభిక సద్గుణహీన నీచ॥ గీ॥ అని
యనూయుజూచి యాదర్పుడిట్లని। పలికెమాయిక ప్రభావమిం
చుకైన నీడెఱుంగడే నీచుడెవ్వడో। తోచదనుచు దంభుతో
డననియె ॥చ। సనకసనందనప్రముఖ సంయములైనను య
జ్ఞదానవర్తనకల ధర్మసత్య సముదగ్ర తపోవిభవంబులం జ
గంబున వినుమచ్యుతాంశమునబోలరుచెప్పగనేల యన్యులన్।
మునుకొని శ్రోత్రియుండయినప్రముఖునకును త్ర్యబ్దము లల్పమైనె
చో॥గీ॥ అస్మదీయధర్మ మజ్ఞుడవై నీవెఱుంగకున్ననేమి రూ
ఢముగను। దెలియజేతు వినుము మలినచరిత్ర రోషంబువిడి
చిపెట్టి సంతసమున॥ చ॥ వినుము పతివ్రతామణి వివేకసము
న్నతమై చెలంగుమజ్జననిని జారబంధువుల సన్నిధికేగెనటంచు
దత్కృతాశనము భుజింపనైతి గుణసంపదలన్ వినయంబున
గలంబుననుసమస్తవిద్యలనుబోలునె సన్నివహైనధారుణిన్
మ॥ అనినందంభుడు దర్పునింగని కృతాంతాకారు
డై యిట్లనెన్। వినరాదుర్జన నేనుసద్గుణగణాన్వితుండ నం
చున్ మదంబుసభాషింతువు లజ్జలేక సుజనుల్ భూషింపగా
నీతపస్వినికిన్ వందనమేల మానితివి పృథ్వీదేవవంశాధమా॥
చ॥ జనకునిరీతినన్ను సురసంఘము లర్చనజేతురీ ధరిత్రిని
గలపెద్దలెల్ల వినుతింతురు వందులవై యిరిన్ మహామునులకునై
న బూజ్యుడ నముజ్జ్వలవృత్తిని నేను నాకు వందన మొసరిప

వైతివి పదంబుల పైబడి భూసురాధమా॥ మ॥ బలభిన్ముఖ్య స
మస్తనిర్జర శిరోభాగస్ఫురద్రత్న నిర్మల శోభాన్విత పాదప
ల్లవ జగత్ప్రఖ్యాతి చారిత్ర కోమలిమద్భార్య పతివ్రతా విను
తదుర్గానంబునందీని యంఘ్రులపై నేలశిరంబు మోపవని యా
క్రోశంబునం బల్కినన్॥ సీ॥ దర్పడిట్లిక నీ దద్ధర్మ ద్విజునితోడ
బరనిందయాత్మ ప్రభావవినుతి। సతతంబు జేయుచు సద్బ్రా
హ్మణులను బూజింపక మదిని దుఃఖింపజేయు। దువు నీవు దు
ర్మార్గుడవుగాన రాగలజన్మంబులందు నీచంబులైన। చండాల
శునక వార్జాలాది యోనుల జన్మింపగలవు సంశయము
లేదు। సకలలోకంబులందు నేసంచరించి। చూచితినిగాని నీవం
టినీచమతుల। బూజగావించినట్టి విప్రులను భూవిపతుల నైన్యె
డజూడ దౌర్భాగ్యసహిత॥ గీ॥ పశుపతుల జూచితిని నవబ్రహ్మ
లను ముకుందంబుతో జూచితిని వజ్రధరునిజూచి। లినిమ హీన్వారి
కంటె నీఘనత గానబడదు మాకు నమస్కరింపవు దురాత్మ॥
క॥ ధరణీసురవేషమహా। దురిత గుణాధార నిజధూ
ర్తకింకర ముష్కరచరిత నీవు పడుదువు। నిరయములో ననిన ని
ట్లనెన్ దంభుడోగిన్॥ గీ॥ వాచాలుడనై లజ్జా। మోచన మొనరిం
చి శునకము తెరంగున దుష్టాచార మొఱ్ఱబెట్టకు। నీచాలా
పములు నేగణింతునె చెప్పుమా॥ ఉ॥ జాతికి బాహ్యులై సకల
సంయమి ముఖ్యుల నిందసేయుచున్। బీతియు లేదయున్ విడి
చి పెద్దలతో గలహింపుచున్ బరిజ్ఞాతలరీతి దేశముల సంచ
రణంబొనరింతురీ ధరిత్రీతలమందు గొందరు వరిష్ఠుడు నీడనిత్తో
చు వారికిన్॥ వ॥ అనినదగ్బ్రంపు కరంబు లప్పళించుచు యథా
ర్థంబు వచించిన నీవు కోతి తెరంగున గోపగింపంగూడదని సదం

ఖండిట్లనియె మీరిద్దఱ శిఖామణి కాపరంబు తెఱంగునటువలుండనైతి వింతియె కాని విశ్వవృత్తాంతంబు నీ వెఱుంగవని మరియునిట్లనియె ॥చ॥ గొనకొని సత్యలోకమునకున్మద మొప్పగ నొక్కనాడు నేఁజనిన సనందనాది మునిసంఘముతోడ విరించి నేనసించిన కడకేగుదెంచి నుతిజేసి నిజాలయసీమకోజ దోటొక్కనిచని హస్తముంగదుగుకొంచు సమర్పణ జేసె సర్వశ్రీము ॥వ॥ సరసిజసంభవ సముద్భవులగు సంయములు కొన్ని కొన్ని ధర్మసందేహంబులు నన్నడిగి మదీయ వాగమృతంబున నిస్సంశయ మానసులై నాకు నమస్కరించి నిజాశ్రమంబున కేగుదురనిన గుహానదర్పనింబాచి ధర్మధ్వజు వాక్యంబులు నమృతంబులు గావనిన దర్పుండు మనంబున నేతద్ధర్మధ్వజుండు దంభుండే వేలంది కుహానయని గ్రహించి దానితో నిట్లనియె నీవు కుహాన వితండుదంభుండు మీరిరువురు మాకు బంధుభూతులు మీచరిత్ర యన్యులకు సంభవింపదు మీరిరువురు విశ్వవృత్తాంతజ్ఞులగుట మీతో విన్నవించు కార్యంబులు లేవు నీవు పరధనహరణ ప్రవీణవు భవద్విభుండు పశుహింసామాత్ర చరితార్థాధ్వరుడును వశీకృతాఖిల జనుండును। గావున మీరిరువురివలన। నేతత్ప్రవాలికామణికిని నాకుంజరిగిన వివాద దీరవలెనని దంభుండు మందహాసంబుగావించి యసూయాదర్పులతో నిట్లనియె॥

క॥ ధ్వనిమాత్రసాధుడవు స। జ్జన దూషణ పరుఁడ వాత్మసఖుడవు దర్పుండనువాడ వీవు నీ భాషిని నైమిన యసూయ యిదసుమీ నమ్ముమది॥ ఉ॥ ఆసమయంబునన్ సభికులందరు దర్పునిదంభునిన్ సముల్లాసముతో గనుంగొని చెలంగిరి పుష్కరవాణిగా

జ్ఞ భూతాపానులరీతివీరు చెలువంబగు ధార్మిక వేషము౯ రహి౯
దాల్చిసము లేక పూనిరని తప్పక దిక్కుల మ్రోసె నయ్యెడ౯॥
క॥ ఆ మాటల్ విని దంభుఁడు। ప్రేమం జెందెను నమస్కరించె
ను దర్పుం। డామోదించె నసూయా। భామిని ముదమందెగు
హానపలుమారుమదిన్ ॥ క॥ దర్పుం డంజలి చేసెను। నేపున న
దంభునకు దర్పునింగని దంభుం। డర్పించె సఖ్యమింపు చె
గుర్వగ భాషించుకొనిరి కుహనాసూయల్ ॥ మ ॥ కుహనా
సూయలు దర్పదంభులు వివేకుం దద్వధూటిన్ మహా।మహుల్లై
పట్టి తదీయమంత్రుల జయింపంగోరి తత్తత్క్రియల్। తహినా
లోచన సేయుచుండగను దుమ౯త్యన్వితుండై దురాగ్రహవృ
త్తిం జనుదెంచె మోహుఁడు సమగ్రస్ఫూర్తి౯ సచ్ఛ్వేటిక౯
వ॥ ఇవ్విధంబున నేతెంచి మోహుండు దుమ౯తిం జూచి యి
ట్లనియె మహాసాహసికుండును గులఘ్నుండునగు వివేకుని
విధ్వంసనంబు సేయంబూని సమాధిన మేతపురుష సంక్షోభ
ణంబుకొరకు నేనుంబంపిన సింహావనగుప్తి న్యాయంబున బ
రన్నురాశి రక్షితులగు కామక్రోధాదులు కాలోపపన్న భ
యకలుషితాత్ములగుచు వాలుకాకల్పిత సేతువుల తెరంగున
భగ్నవ్యూహులై పలాయనం బొనర్చుట మదీయసందర్శ
నంబునకు రావెరచి పలుదెసలకుంజని ప్రాయోపవేశంబునే
యంబూనిరని వింటి నీవుతత్త్వద్భార్యలకు రతిజిఘాంసా తృష్ణా
దుల సమీపంబునకుజని తత్పరస్పరంబుగా మదీయమంత్రుల
నూరడింప వలయునని న దుర్మతి తనవిభునిం గనుంగొని యి
ట్లనియె। భవదాజ్ఞా ప్రకారంబున వారల నూరడించి భవత్స
మీపంబునకుం దెచ్చితినేమి చరితార్థంబవిన మోహుండిట్లని

రాము నీచేత నూరడింపంబడితేని కామాదులు ప్రమోద వ్యే
శోద్యోగంబు మాని సంగ్రామ సమయంబున మనకు సహా
యంబు సేయుదురనిన యుద్ధంబున వెవ్వ రెల్లయ్యెదరో యని
దుర్మతి రోదనంబు గావింప దాని నూరడించి మోహాండిల్లని
యా నవ్రశోహితకీర్తి సమేతుండనగు నేను మత్సమానుండు
గాని వివేకునితో నిప్పుడు సమరంబు సేయుట కుద్యోగింపను
నమర ప్రయత్నంబు కాలాంతరంబున సంభవించెనేని కామా
దుల చేత గండణగింపింతువని మరియునిట్లనియె ॥గీ॥ నీకునను
లైన కాంతలు నిన్ను మించినట్టి కాంతలు మహినిలేనట్టి రీతి
మదధికులు మత్సముల్ లేరు మహిని బురుషు। లందు నాతోడ
నొకడు పోల్లాడగలడె ॥క॥ ప్రతిఫలితార్కచ్ఛవి భాసితమ
ణిమకుటాన్వితాత్మ శిరములు దితిజా।దితిజులు పూనుమర ప్రతి
హతగతి నే వ్రాసి పంపినట్టి లిఖితముల్ ॥చ॥ దివిజులు నేను
జెప్పినగతిఁ జివారింతురు సద్భటుల్ మహీ।ధవు లరవింద
వార్ధి వసునాథర సీమలయందు బద్ధసం।భవ హరి రుద్రముల్ లోలి
నిలుపంబడి రీజగదుద్భవస్థితి। వ్యవనములెల్ల నాదు కనుసన్న
నగుఁ జను బోలదెవ్వరుఁ బసీ॥ కాలవశంబున గడుఁ బ్రకాశిం
పుచు జెన్నుమీరి వివేకుమన్నవాడు। భానుదీధితులం బుదా।
సీకములచేత గప్పంగబడిన వైఖరిని వనిత। మత్కల్పితములై
న మహనీయశాస్త్ర భేదములు వేదాంత వాదముల వలన
నాచ్ఛాదితములైనవని తోచుచున్నది కామాదు లొనరించు
కార్యములకు। విఘ్నములొనర్చునట్టి వివేకునిం జ।యింపజాల
క ప్రచ్ఛన్నవృత్తి బూని।రి మొదను పేతు బూనితినేని వైరి।
సకల జగముల నెల్లను సంహరించు ॥గీ॥ ఇలనభేద భేదముల

ను భేదాభేదములను జేతునిపుడు జలజనయన। చెలగి పూ
ర్వపక్ష సిద్ధాంతముల దలి। క్రిందు జేసి రిపుల గెలువ వలయు॥ సీ॥
క్షితి నహంకార ప్రభృతి సమ్మతంబును। శ్రుత్యంత శాస్త్ర వి
రుద్ధగతియు। సలలిత లౌకిక జనమనోహరమును। ధనకామ పు
రుషార్థ దర్పితంబు। చరమ విద్యాలతా శాతకుఠారంబు। వి
ధేంద్రియ శ్రమ విరహితంబు। చార్వాక సౌగత శాస్త్రానుగు
ణ్యంబు వైదికాచార వివర్జితంబు। దారుణంబైనయట్టి సిద్ధాం
తమొకటి। నేనుగల్పించి గంభీరమైనవాక్చ। మత్కృతిలె పెద
రించి శంభుగ్రతిన్వి। వేకునిల బెంపుపరతు నాళీకనయన॥ వ॥
ధరణీ నీరకృశాను వాయువుల తత్వంబులే తదన్యోన్య సం।క
రవిస్ఫూర్తియె సర్వ కార్యములు లోకంబందు గావించు ధా।
తుచైతన్యము లాత్మలన్యు లనుచుం జూపట్టెరే దేహముల్
డొరుగ సౌఖ్యము లబ్బునే గురుమతోక్తుల్ జూడ జెల్లుం
డిలన్ ।చ॥ ఉపనిషదుక్తసంప్రబలు లొయ్యన జెప్పిన య
ద్ధపద్ధతిం। జపలతనేను గాన వద నగ్రతుంగా దివిజాసురాళికిన్
గపటములేక జూపు నఖిలంబుల నేయని చేని వైరుల।త్రప జ
య పత్రమిచ్చినం తెరం నమ్మది సంతసించెదన్ ప్రక॥ స్వ
వాతము తిరస్కరించిన మతుల లోకాయతన నిగూఢార్థ
ములన్। శమియింప జేతునని నను।దమి దుర్మతి విభునితోడ చా
విట్లనియెన్ ॥గీ॥ అవని బ్రత్యక్ష సాధితంబైన దేవ। గురురచిత
శాస్త్రమొక్కటి కుదురుపడునె। శ్రుతిశిఖానేకకథిత పరోక్ష
విషయ। శాస్త్రములొనర్చు పూర్వపక్షములవలన॥ వ॥ అ
నిన మోహబుండిట్లనియె।చ॥ పరమొకచోట నున్నదని పల్కె
డు పండిత వేద వాక్యముల్। పరములటంచు బల్కు శ్రుతివర్గ

ము లీగురు కల్పితాగమోత్కర కృత పూర్వపక్ష సముద్గ
వచో విభవ ప్రసంగ వైఖరులను మౌనముద్ర పరగఁ వహిం
యించు సరోజలోచనా॥క॥ కలశశతప్రతిబింబిత కలుషార్క
లు వివికినములు గానిగతి సహంబులుగావు వైదికాగమము
లులోకాయ తనశాస్త్రమునకు లతాంగీ॥క॥ అనినం దుర్మతి
మోహునిగని యిట్లనె కురుమతప్రకారమునకు సయ్యనమో
క్షమెద్ది సుఖవర్తనమెద్ది గణింపనేది దైవంబనఘా॥క॥ అని
సందుర్మతి తోనిట్లనె మోహుడు ముక్తి మరణ మంగజుకే
ళిందనియుట భోగము రతివర్తన సౌఖ్యమొసంగు తరుణి దై
వంబబలా॥గీ॥ అతివ తత్వప్రదర్శి నిన్నైనసీకు సూక్ష్మగతి దత్వ
మార్గంబు జూపబడియె నేతదంభోజ నయనాకృపాతిశయ
ము చేవివేకాఖ్యరిపుని సహింపజేసు॥ అనినదుర్మతియిట్లనియె
క॥ చేతనసహితలు సల్లాపాతిశయాన్వితలు వనితలా వనితల వి
ఖ్యాతా నుగ్రహమున నేరీతిజయింతువు వివేక పృథ్వీభర్తన్
॥అనిన మోహుండిట్లనియె॥చ॥ మునులకు శాస్త్రముల్ నిగ
మముల్ పఠియించినవారికిఁ యమ నియమ యుతులైన వారికి
ని బూర్వసమార్జిత వాసనాత్మభిత్తిని లిఖియించినట్టిరుచి దీపి
త చిత్రములైనయట్టి యంగనలు సమాధి నాశనలు గారె స
రోజముఖి గణింపగఁ॥చ॥ కపటములేక ముక్తిగతి గన్గొని
వర్జితసంగులై మహాతపమొనరించు వారుసముదంచిత వృత్తి
బరంపదంబునం జపలవిలోచనాద్యఖిల సౌఖ్యములం బరి
తృప్తులౌదురం చుపనిషదర్థవేత్తలగు యోగులు వల్కు దురా
ప్తులెన్నగఁ॥గీ॥ తెలుగుట్టునని మదిఁ భయమందిన నరుడు
సర్ప ముఖమునఁ వసింప జనునెవ్వై హికోరు సౌఖ్యముల్ కో

ర్తైన! బరసుఖంబుమేలు బంతియగునె॥చ॥ తిమిరమువంటి కొ
ప్పు హిమదీధితివంటి ముఖంబు మించుమట(ద్దముల జయించు చె
క్కులు సుధఁ మరపించెడు మోవి పువ్వుగుచ్ఛముల హసిం
చు జన్నుఁగవ సన్నపుకౌను గలట్టికాంతలం। దమిని మదింక
లంచుచును। ధైర్యము పూనవశంబె యేరికిఁ॥క॥ మారమ
హాగసగంధా(వారాంతర సంచలిత సువర్ణ పతాకా। కా
రలగు కంజలోచన। లారయజెరుపుదురు ధైర్యమార్యుల కై
నఁ।వ॥ విను మింతియ కాదనాది వరి శుద్ధాంత రంగులును।
వైకుంఠ నివాసులునగు వైనతేయ విష్వక్సేనాదులకు బరిణా
య పాప్తలగు భార్యలు గలరని। పురాణంబుల బలుకంబడు।
సకలసంసార నివర్తకుండగు జనార్దనుండును లక్ష్మీ భూనీలా
నాయకుండని చెప్పుదురు కామ పురుషార్థ పరాయణులైన
వారన్యులకు నిష్కాములై యుండుడని బోధించుట తనగృ
హంబు వదిలంబు చేసికొని సమీపగృహంబుననలంబిడు
చందంబని తోచుచున్నది యే దేవుండు ముక్తి(ప్రదుండని ము
ముక్షులచేతం బలుకంబడునో యద్దేవుండు సత్వ(ప్రదుండు
పురాణ పురుషుండునునగుచు బహుముఖ భుజంగాంశ స
హితుండై మథురాద్యనేక నగరంబుల నపరిమిత విలాసినీ స
మేతుండై సురతవాంఛం (బవర్తించెననుట (ప్రసిద్ధంబుగా వినం
బడు జారాద్యాక పక్ష(ప్రతిక్షేపంబు గావించుటయు దివ్యదంప
తులగు లక్ష్మీ నారాయణులకు సత్కర్మ ఫలంబు లర్పించుట
యు శత(ప్రదాన (ప్రతిక్షేపకాండగు విద్వాంసునకు వింశతిపంచ
శంబాసంగుమ ననిపబుసు చందంబున నపహాసింపంబడు (గ్రా
హ్యంబులగు మోక్ష ధర్మ (ప్రబంధంబుల రచియించిన (బ

ష్ఠామలకు నిష్ప్రమాణ ప్రయుక్తంబగు బ్రహ్మచర్య వ్రతా
దంబు భోగప్రాప్తికొఱకు గల్పింపఁబడియె జగత్కర్తృకుల
శ్రీనారాయణులకు దాంపత్యంబు సహజంబై చెలంగుచున్న
యది తదీయ చ్ఛాయావశంబున దత్కైంకర్యార్థంబు నరులకు
గామిన్యాది భోగరచన సిద్ధంబయ్యెఁ గాఁ శేషి శేషత్వంబు
భగవత్సార సంవర్ధకంబైయుండు విద్వాంసులలో గొందరికి
జార్వాక శాస్త్రంబుపై వైరస్యంబుదయించుటకు గారణం
బు గనంబడదనిన సతనింగనుంగొని దుర్మతి యిట్లనియె
గీ॥ అస్మదీయదాస్య మాచరింతురు జగంబు నవసించు కాం
తలనఘువారి। చేతవిజయలక్ష్మి సిద్ధించునని పలికి। లింతకంటె
మోదమెద్ది చెప్పుమా॥మ॥ పరమానంద కరాంగనా సురతజ
ప్రీత్యాత్మ సంభోగబం। ధురసౌ భాసిలు తావకాగమ శిఖా
నూనోక్తమార్గంబులి। త్తరివర్జించి నికృష్ట శాస్త్రసరణిం ధా
తింజనుల్ సంచరిం। తురువారేమి మదిం దలచిరని నన్మో
హుండు దానిట్లనె॥క॥ రమణీయవిచారితమా। ర్గమునన్ వ
ర్తించు నాస్తిక ప్రబలపిశా। చములం ధపరంపరలకు। గమనీ
యంబైన తోవ గానంబడునే॥చ॥ అమరగురుప్రణీత మన
హాయ సుఖప్రదమైన శాస్త్రమా। ర్గము దిగద్రోచి వాక్కుల
హా కౌతుకులైన జనుల్ పఠింతురిం। పమర హిరణ్యగర్భ కపి
లాది కృతాగమముల్ కణాదబు। ద్ధముఖ కృతాగమంబులు
ప్రధానములంచు సరోజలోచనా॥చ॥ వినుము చరాచరాత్మ
మగు విశ్వముకొప్ప మయూరపింఛలో। చనముల నైపడిన్ న
వాజసౌష్టవ చిత్రము కంటకప్రజం। బున కతితీక్ష్ణభావమది
పొల్పుటయేగతి నయ్యెనంచుబు। ల్కినను దదీయ కారణ మకిం

చనుణ్డైనను జూపనేర్చునే౹౹ చ౹౹ అటువల్కం దగదుర్విలోనవీ
మొ సిద్ధాంతంబు సిద్ధాంతమో| న్నటికిం గాదదియంచు బల్కు
కటిగాంతర్వాణి సంఘంబుచే| ఘటితంబైన కుతర్క కర్కశ
సమగ్రిగ్రాన్రివ మార్గంబునన్| నటియింపం దలపోతు రజ్జులిది
యన్యాయంబు శాతోదరీ ౹౹౪౪౹౹ నారీ స్వాభావిక గుణమాత
య పదునంగ శక్యమగునె జనులకున్| గారణ కార్యోత్పత్తు
లు| ధారుణిలోపలను గాక తాళీయ గతుల్౹౹ చ౹౹ కలికివిరో
చనుండు చిరకాలము బ్రహ్మనుగొల్చి తత్కృపా| విలసనశక్తి
బుణ్యాజనవేద శిఖార్థ రహస్యవేదియై| చెలువలరం బ్రబంధ
ము రచించెను గొందరు తత్ప్రబంధసం| కలిత చమత్కృతుల్
మదినిగానక నిందయొనర్తు రజ్ఞులై౹౹౪౫౹౹ ఇంద్రియాంగ విలయ
మింతి ముక్తియటంచు| గ్రంథకర్త లనుటగాదు నిజము| కుం
భసన్నిభోరుకుచ విరాజద్వధూ| బ్రహ్మభోగమగును బరమ
ముక్తి౹౹ మ ౹౹ అనినందుర్మతి భర్తకిట్లనియె మోహాసీవు కల్పిం
చుచ| ర్శనమార్గంబున సంచరించుజనులన్ శాస్త్రాంతరస్ఫూ
ర్తిచే| తనునీవైరులు మోహపెట్టి నిజసిద్ధాంతాను కూలప్ర
వ| ర్తనలోఁజొన్పినశింపజేతురిది ధర్మంబా విచారింపగన్ ౹౹
క౹౹ వారట్లుప్రవర్తించిన| నారీమనకేమి వెలితినైజగుణము నా
చారులు విడుతురెదూరవి| చారుల వారేమి సేయజాలుదుర
వనిన్౹౹ శా౹౹ వేదాంతజ్ఞులు నవ్వుచుం గుసుమతద్వేషంబు రెట్టిం
పము| ర్వాదోల్లంఘన మాచరింపుచును జార్వాకాగమ ప్రాజ్ఞు
లన్| వైదగ్ధ్యంబున నిందజేయుచును వాగ్వాదంబు గావింతు
రు| న్వాదస్ఫూర్తిని వారిపల్కులకు జింతం జెందగా నేటికిన్౹౹
వ౹౹ ఈసమయంబున వస్మచ్ఛిద్ధాంత ప్రతిష్ఠాపన నిపుణు

లైన పురుషు లెవ్వరు గానంబడరని మోహుండు దుర్మ
తితో బలుకు సమయంబున గుహానా సూయా సహితులై
దంభ దర్పులు సమీపంబునకే తెంచి సాష్టాంగ దండప్రణా
మంబు లాచరించి దేవా భవత్కింకరులమగు దంభదర్పుల
ముభవదాజ్ఞా ప్రకారంబున బ్రవర్తించెదమనిన మోహుండు
వారల నాదరించి కామక్రోధాదు లేప్రకారంబున నెచ్చట
నుండిరోయనిన దంభుండంజలి గావించి ప్రభుసన్నిధానంబు
న వాస్తవమ్ము వచియించెదనని యిట్లనియె వసంత విషయ
స్పృహాంభోధి మగ్నంబైన మానసంబు చెలంగ మలయమారు
త సమన్వితంబై వసంతసమయంబు విజృంభింప సాహాయ్యకం
బు సేయంజని భయంబున దద్విధంబును జేయంజాలక పలా
యితుండై మన్మథుండు నిద్రితుని చందంబున బరస్వప్నంబు
గావింపంజాలక యున్నవాడితరుల తెరంగెరింగింప వలయు
నే పురుషుండు వివేకప్రేరితుండగుచు నిజశరీరంబుపై విరక్తుం
డయ్యె గృపణ జనార్చితుండగు లోభుండు నతని చెంతకుంజన
లేక విముఖుండయ్యె ననిన దర్పుండంజలిచేసి మోహునితో
నిట్లనియె ప్రళయ కాలంబున జతుర్దశ భువనంబులు భస్మీ
కృతంబు గావింపగల తేజంబు మాత్రంబున సమయింపంజాలు క్రోధుండు వి
వేక సంరక్షితుండైన తత్పురుషునిం గాంచి మూర్ఛితుండ
య్యె ననిన విని మోహుండు చింతాక్రాంతుండై వేడినిట్టూ
ర్పు నిగుడించి క్రమ్మఱ దంభ దర్పులం గాంచి యిట్లనియె న
స్మదాదుల మందర మదమత్తులమై కులనాశనంబు గావింపం
దలంచి సవివేకుని మదంబణంగించెదము। స్వాముల సంరక్షణా
ర్థంబాక వివేకుని జంపుట యధర్మంబని జనులు మనల నిం

దింపహో గావున నధర్మంబని చింతింపక నా లపరిపంచంబు రయం
బున మనముంకర మాక్రమించిన వివేకుండు నిరవకాశుండ
గు దత్సమయంబున ననాయాసంబుగనతని జయింపవచ్చును
మహాశాక విచ్ఛేదనంబుంగావించుటకు లవిత్రంబు లేటికి
యోగీశాగ్రిని హిత తూలంబింధనంబు చండంబు వహ్ని
తో సంరంభింపంగలదేయని దుర్మతిం గనుంగొని యిట్లనియె॥

క॥ ప్రారంభించిన కార్యము। నాకీమఱి నేనువిడుతు నా
ప్రబలగుణా। ధాకుం డితడనుచు నుబలు। మారు నుతించెదరు
నన్ను మానవులెల్లన్॥ ఉ॥ కాముడు క్రోధలోభులు సుఖంబు
ననుండునుగాక దానవ। స్తోమములం జయించు ఖరసూదనురీతి
వివేకసేనలు। ద్దామతదుర్చెదం గలిరథంబుగ సారధి మద్వ
ధూటిగా। హైమతనుత్రమై పటహమై మహిదర్పుడు దంభు
డొప్పగన్॥ క॥ అనినందంభుడు మోహాని। గనుగొని యిట్ల
నియె సర్వకార్యంబులునె। మ్మనమున నీవుడలంచిన। ననఘా త
త్క్షణమునం దెయగు సఫలంబుల్॥ చ॥ అరయంగ గామతంత్రము
లయందు స్వతంత్రుడవైన నిన్ను నే। పురుషుడు గెల్వనోపు ర
ణభూమిని నిన్నెదిరింపజాలరె। వ్వారును గిరివ్రజంబెగరవైతు
ప్రోలును వంబురాసులం। ధరవడి బింగి చేసెనపు దైవము
నుం బెదరింతువత్తినన్॥ ఉ॥ నీవసహాయశూరుడవు నీకితరుండొ
నరింప కార్యముల్। లేవబుద్ధైననున్నిను బలీము ఖులాఘ
భర్తకుంజగ। తోకవిదుడైన కృష్ణునకు గోపకుమారులు చే
టకుమారగా। సేవయొనర్చు చందమున సేవయొనర్తుము దు
ర్మతీశ్వరా॥ మ॥ అనినన్ మోహుడు దంభునిం గుహాసతో న
త్యంత మోదంబునం। బనిపెం బున్యానది తటంబులకు దర్శా

నీవు నీభాగ్యతో। జనుపుణ్యాశ్రిగ నీమహించు బలికెన్ స్వామీ
భవచ్ఛాసనం। బున నేనట్లొనరింతునంచు జనియెన్ మోహాగ్రుం
డు మెచ్చంగమికిన్॥ వ॥ తదనంతరంబా మోహుండంతర్గతం
బున నిట్లనియూహించె శత్రు విజయోపాయంబును జతుర్వి
ధాన్నంబులు పరిపక్వంబు గావించు జఠరాగ్నిని దుర్మతి సహా
యుండనై పరిపాలింపవలయు నింతమాత్రంబున సభక్ష్యద్ర
వ్యంబులు భక్షింపుచు మృష్టాహారంబులు నంభవింపుచును
దుష్టమతపరివిష్టుండై శిశ్నోదర సుఖంబులు గోరుపురుషుం
డు వివేకసంపన్నుండు గానేరడనుచు దుర్మతింగనుంగొని యి
ట్లనియె॥ మ॥ అమరత్న్యాకర కోటులున్ రజత శైలానేకముల్
స్వర్ణలో। కములుంబబ్రహ్మభవాండసంఘములు పేర్కొన్నాకుసిద్ధిం
చినన్। రమణీ నెమ్మవి సంతసిల్ల దరిపీరవారితహాజిస్థలిన్। సమ
యంజేయక మున్నటంచు బలుకం జంద్రాస్య దానిట్లనెన్॥

మ॥ అరివిధ్వంసన సాచరింప భవదీయామాత్యులన్ నీవు
శిరః పుష్కరసంప్రీతుంజేసి పంపవలె నామాటల్ మదిన్నమ్ము మం
చవిందాసన నిల్వ మోహవిభుడాత్మాంతఃపుర స్థానమున్ జ్ఞా
రుదుర్వాసనచ్చి యిట్లనియె సంతోషంబు రెట్టింపగన్॥

క॥ నామంత్రులకొడకుంబని। ప్రేమన్ బ్రాయింపు మొక్క
ప్రియలేఖ నమాటీమగి తత్క్రమ మెల్లను। నీకదికిం దేటపడ
గ నేనెరిగింతున్॥ సీ। శ్రీమన్మహా రాజసింహాసనాసీనమహా
మోహరాట్స్వాభౌము డెలమి। స్తంభ కామక్రోధ దంభ
లోభాఖ్య మాత్సర్య మదాది మత్సచివులకును। సప్తసము
ద్రముల్ సప్త ముక్తి స్థానములు దీవులేమను సలలితము
నర్పింతుననుచు రయంబున వ్రాయించు మదధికారమువిన్న

మాతముగను। విబుధుల గొల్పకఖిల మానవులస్వేచ్ఛ। సం
చారము విను సమస్వస్తిముఖ్య। ములును స్వాహాదులును
చంద్రముఖ మనీయ। వినుము గుటంచు నీవు భావింపవలయు॥
క॥ అనినన్ దుర్వాసనయి టనిమె మహామోహాతాపకా
క్షవర్తింతు నటంచు జనిమె నాకస్వని। మునుకొని నేత్ర
మున సముద్భవమయ్యెన్। చ॥ అనుభవ యోగ్యమైన నను
నైకరుచిన్వి శదంబు జేయుచున్। జనులను స్వప్రతాపమున
సాధుగత ప్రతిబంధకుండనై। విను మపరాత్మపై హృదయమెని
నటింపగ జేయుచున్ మునం। బున దనరారు నీతిధము బూనె
దినేశుడటంచు గ్రమ్మరన్। క॥ ధారాంతంబై స్వార్థ్యం। బై బుధ
రాజాంబు రాష్ట్రియంబై దగు నా। హారంబులొకడు సుస్మతి
పేరెవరు సేయకెచ్చె ప్రేమ జిగుర్పన్॥ క॥ అనువాక్యం
బుగగనం। బునకుంజెవిమెత్తి విని విభుత్వముమీరం। గను వా
కుడు దుస్మతికి। మునుకొని దానిష్టులనిమె మూఖులంబు
దనరన్। గీ॥ సర్వసిద్ధాంత సమ్మతమ్ము లైన। వేల్పులను బూజ
గావించు వేళయయ్యె। నను మహైతాకుడు దెల్పె నరుగనం
యు। సంతిపురముపకనుచు నిస్సారంతులైరి॥ ము॥ అరవిందా
యత నేత్ర వార్థి తనయాహార ప్రభాంచన్మనో। ధరసన్మ
ద్వయులిప్త చందన సముద్యద్వాసనా వాసితా। భరగా స్వక
పవిగాత్ర హుతభుక్కాంత కాంతవిని। ర్జర బృందస్తుతి చా
త్ర శత్రు భయ దస్ఫాత్రారమా వల్లభా। క। శ్రీవనితాక
ల్లభరా। జీవభవభవామరేంద్ర సేవితచరణా। శ్రీవైభవ
దళితనా నాభక్తాఘానుపూతనా ప్రాణహరా॥ మాలిని॥ జలద
నిభశరీరా సర్వలోకప్రచారా। దళితదనుజవీరా స్థాపితేంద్రా

ధీకారా। బలరిపునుతసారా భక్తచేతోవిహారా। నలలితమణి
హారా శాతకుంభాద్రిధీరా॥ ఇది శ్రీ వేణుగోపాల కరుణాక
టాక్ష వీక్షణ పరిలబ్ధ సకల సామ్రాజ్య విరాజమాన రావు
వంశ కలశ పారావార పరిపూర్ణ చంద్రసమాన నిఖిలశా
స్త్ర వాసనాసముదిత విజ్ఞాన శ్రీ మన్మహా రాజ రాజ శ్రీ
వేంకట రంగారాయ నరేంద్రపుత్ర రాయ రాహుత్త ద్వేశ్యా
భుజంగ సర్వజ్ఞాది మహా బిరుదాధేయ సమర విదళితామిత్ర
రాజాధిరాజ మహారాజ రాజతేజోనిధి మహారాజ శ్రీ రా
యప్ప రంగారాయ నామధేయ ప్రణీతంబైన సంకల్ప సూ
ర్యోదయంబను వేదాంత నాటకంబునందు దంభాద్యుపాలం
భమను పంచమాశ్వాసము.

సంకల్ప సూర్యోదయము.

శ్రీరమణీనాయక బృంద। దారక మునిబృంద మోక్ష దాయకనానా। క్రూరాసుర సేనాసం। హారక సితదివ్యసాయకా వైకుంఠా॥ అవధరింపుము ॥ క॥ తదనంతరమునకంచుకి। ముదమున నొకఁడేగుదెంచి మోహునిచెంత। న్మదమున దిరిగెను దప్పన। కుదయించితి స్తంభుడను బహుజనవిరోధిన్॥ క॥ జగతి సదాగమ భయదుఁడ। నగునన్ను జరాఖ్యవనిత యనుకూలగతిం। దెగనాడక బాల్యంబా। దిగనవిరళ వళులతో నధిష్ఠించెఁజుమీ ౹ఉ౹ మోహుని ద్వారపాలకుఁడ మోదముతో జర నన్నుఁబట్టెనా। మోహుని యాజ్ఞయుం జరయు మూర్ఖతనన్ను జరింపనివ్వరీ। దేహము జీర్ణమైనను మదిన్ వసియించిన కోరికల్ సభో। వాహినులట్లు జీర్ణవిభవంబు వహించును వేయునేటికిన్ ౹గీ౹ సకలజనులకెల్ల సాధారణంబైన। జరకు చింతఁజెందఁజనదటంచు। ధర్మవిదులు పల్కెదరు దానికేమిరా। జాడ్యమిగుల దుస్సహంబుసుమ్మి ౹చ॥ జలధి దరింపవచ్చు బెలుచన్ రణభూమి జరింపవచ్చుగే। వల కరినాచలాగ్రముల వాసము సేయగ వచ్చు గానిమ। ర్త్యులకు ధనాంధులై ఖలులతో సహవాసము సేయు భూమిభ। ర్తలగొలువంగ బోయినను దక్కదుమానము వేయునేటికిన్॥ చ॥ అవయవ కంపనతిన్ శ్రిత సమంచిత కంచుకమై వికీర్ణమై। ధవళతనూరుహాప హసితస్ఫుటయావనమై స్వతంత్రమై। భవమున్ వైన లేనిమెయిమైని జరాపరి జీవితేచ్ఛచే। నవిరళ రక్తిఁగల్గిన మదాత్మను నవ్వ మదంత

రాత్మయుఁ॥మ॥ పరతంత్రుఁడగు వానికిఁ సుఖము సంప్రా
ప్తించునే మోహాకిం। కరతంత్రిమ్మకు నాకుఁగల్గు నాకొసౌఖ్యం
బౌ మహామోహుఁడే। కరణిం ద్రిప్పినట్లు ద్రిమ్మరుటయే కా
ర్యంబు చారాంబకుల్। ధరణీభర్తలటంచు స్తంభుఁడు సము
త్సాహంబున న్నెన్నదిఁ ॥వ॥ ఇట్లని వితర్కించె మహామో
హుఁడిప్పుడు చారులవలన విపక్షులవృత్తాంతంబు గ్రహింపం
దలంచి పాకశాసన ప్రముఖ విపక్షస్థానంబుల సర్వధర్మనిర్మూ
లన సమర్థంబులై విఘ్నరూపంబులగు దూతల నునిచి త
త్తద్వృత్తాంతంబులు గ్రహించి తన కెరింగింపుమని నన్నం
బంపిన నేతెంచితి దర్శనంబులు పండితులగు మహాత్ములు
గావించు యమనియమాదుల గృహీభూతంబులై యుండె మ
నోరథ రథారూఢుండై తర్కసారథి సమేతుండగుచు వివేకుం
డు సంయమి స్థానంబులు గనుంగొనరాగలండే తద్వృత్తాం
తంబు మోహున కెరింగించెదనని స్తంభుండు నిష్క్రాంతుం
డయ్యె దదనంతరంబా తర్క సారథిం గనుంగొని వివేక రథి
కుండిట్లనియె॥

సీ॥ సాధుశాస్త్రప్రరోచనశైనబో కవు వసుధ నిరాక్షేప
పక్షనుఁడవు పరిపంథిభీకర ప్రాసంగికుఁడవు న్యాయంబు ద
ప్పక నడుతువెపుడు। ప్రతిమనేతర శాస్త్రబల పరంపరుఁడవు
సూత్రజ్ఞుఁడవు చక్రచోదకుఁడవు। ధర్మమార్గప్రవర్తనుఁడ వా
ఒప్తుత చారిత్రుఁడవు బుధసన్నుతుఁడవు। నీవు సారథివౌట మ
ద్భావజనిత। ఘనమనోరథ సాఫల్య మనఘవృత్తి। బరగున
నుచు వివేకుండు వలుకదర్కు। డింపు దళుకొత్త నతనితో ని
ట్టు లనియె॥ క॥ పరపక్షంబు స్వపక్షం। బిరువుగ నీవాది నిర్ణ

యుంపకయున్నం। బురుషుడు కృత్యాకృత్య। స్ఫురితవివేకార్థ మెల్లు శోధించుమహిని॥సీ॥ జగతివశీకృత సర్వేంద్రియుండగు పురుషునకు నివాసభూమియోగ్య। మగునది యేలోకమం చుభాసిల్లునో యనుచును విమర్శింప నరుగుదెంచి। కొన్ని లోకముల గన్గొనుచు నప్పుడు మధ్యలోకావలోకనోత్సేకమున ను। వచ్చిజాంబూనద వసుధాధరంబుపై వసియించితిమిచూడు దసమెత్తి। మన్మనోరథ చక్రాగ్రమర్దితోరు। శైలములతో డవల యుత చక్రవాళ। పర్వతముతోడ జలనిధి సప్తకనకూల వలతితోనొప్పు ధాత్రిని వేట్కమిగుల॥వ॥ అనినవివేకుండిట్లని యె॥గీ॥ త్రిగుణ మరుభూములందు నదిరిగితిరిగి। తన్నుబైనట్టి మనుజుల ఖేదముడిపి। కామితార్థంబు లొసగు నీకాంచనాద్రి మగనుగాంటివే తర్కనామధేయ॥గీ॥ శేషనాళ విరాజిత క్షితిసరోజ। కర్ణికాకృతి దనరారు కనకశిఖరి। సీమయందు నుగంటివే కామితార్థ। దాయకమ్ములైన దేవతాతరువనము లు॥చ॥ విలసితచంచరీక పరివేష్టితమై కమనీయ పుష్పనిర్గళి త మరందనిర్ఝర విరాజిత చారుతరాలవాలమై। ఫలపరి పూరితోరు విటపవ్రజమై సురదంతిధామమై। చెలగెడు దేవతావిపినసీమ గనుంగొను మింపుమీరగన్॥చ॥ అలఘుత రోరుదాన జనితాధిక కంపనమేత గండసంచలన విధూత షట్పదమృషాకృత చామరభా సమానమై। జలధి నటద్గిరీంద్ర కట సంజనితా కర ధాతుకుంకుమోజ్జ్వల రుచిరమై చెలంగు సు రసామజమాళిని జూడు వేడుకన్॥శా॥ సంతానద్రుమ పుష్ప బృంద నటనాంచత్కారణంబైన భోగదంతిస్థూల కరాగ్రశీక ర గరాదర్శింబై లతా తాయుధా। సంతోదేశిక చరత్సవ

ర్వ జలజాస్యా పుష్పమాలా సమా।శ్రాంతో ద్యత్కచాళి
తంబగు జగత్ప్రాణంబు వీచుంజుమీ॥గీ॥ చారుతరమైన యీ
హేమశైలమెన్ని। దివసములు జూచినను దృప్తి దీరదనఘ। కే
సరీకృత కేసరగిరియు తామ।రాద్రి కర్ణిక భూపద్మమనిగ్ర
హించు॥చ॥ భువనములెల్లజూచితిమి భూమిది వర్గ సుఖాస్ప
దంబులై। యవిరళవృత్తి భాసిలు సమంచిత వర్షములం దృ
జించి వై।భవము చెల్లఁగా నడుపు భారత వర్షగతిన్ రథం
బు శా।త్రిపులు చలింపగాననిన దర్కుడు దానటుచేసె వేఁ
ల్మిడిన్॥చ॥ చను నెడ మార్గమధ్యమున శంకరశైలము జూచి
తర్కునిం।గనుచు వివేకుడిట్లనియె గాముని గెల్చిన దేవుడీన
గం।బున వసియించు నిగ్గిరి విభుత్వము జూతునటంచు బల్కి
నన్।వినియతడట్లుచేసిన వివేకుడు తర్కునితోడ నిట్లనెన్॥
చ॥ హత కుసుమాయుధుండగు పురాంతకుడీ రజతాద్రి
యందు సం।తతము వసించుగాన జపతంత్రములిచ్చట జే
యరాదు పం।డితులకు సామజాస్యముఖ నిస్స్రుతదాన ఝరీక
ళింద జాసితలహరీ పరంపరలచేతను గంబళితాకృతిం దగన్
క॥ అనుచు వివేకుడు పలికిన। విని సారథి యతనిరథము వే
ట్కనడుపుచుం। గనుగొనియె మార్గమధ్యం।బున సుందరగిరి
ని మోదమున మదిచెలఁగన్॥సీ॥ అరదంబచ్చట నిల్పిచూడుము
వివేకా మందరాహార్య వై।శిరులంచుం బల్కె నవ్వివేకుడు మ
హాగంధర్వ సంగీత భాసురమైయొప్పు తదద్రిజూచి పలికె
సూతాభవ్య స్మనో।హార సౌఖ్యంబులకెల్ల మూలమిదియే
యంచున్ దలంతున్మదిన్॥గీ॥ సిద్ధసేవ్యంబుగాదు వీక్షింప నే
తా।దద్రి సాధకులకు నివాసార్హమగును। దేవతలకెల్ల నీధరిత్రి

ధరంబు। మరణ విరహితమైనట్టి మందో సంగ్రహ॥ ప్రియతో
మసేవ్యమాన శబరీ కబరీ విలసత్ప్రసూన సంచయ సముదీరి
తప్రబల సౌరభసార ధురంధరంబులై। భయరహితేభ గండ
యుగభద్ర మదార్ద్రమ్ములై చెలంగుచున్। దయ దళితోత్త
మారుత వితానము లీనగమందు భాసిలున్॥క॥ అనుచు వివే
కుడు వల్కినవిని తర్కుడు రథమునడిపి వేరొకట తపోవన
మగ్రిభాగమున గనుగొనిచూపె వివేకునకు నకుంఠితబుద్ధిన్
గీ॥ తత్తపోవనంబు తరుణుండు చూపెన। వేటుక జూచుచును వి
వేకుడెలమి। సారథీ మదీయ సారథీయనిపిల్చి। యతనితోడ
నిట్టులనుచు బలికె॥చ। స్వరచిత జానకీరమణ సంగరరంగ క
థాపరంపరా। పరివృత కావ్యగాన పరపండిత సేవితుడై రణా
వనీ। భరణయుతాంగుడై కనక పర్వత సన్నిభ కాయుడై
కపీశ్వరుడొక డవ్వనంబున నివాసము జేయుజుమీ ముదం
బునన్॥మ॥ ఫలమంచున్ రవిబింబమీతడు భుజింపంజూచె
నాగాంతకా। నిలుఁలన్ వేగమునం జయించె మహనీయస్ఫూ
ర్తి లంకాపురీ। నిలయంబుల్ నిజవాలవహ్నికొసగెన్ నిశ్శం
కితుండై రణస్థలి లీలారథమయ్యె రాఘవునకీ సామీరి సా
మాన్యుడే॥సీ॥ శ్రీరాము డవతరించినరీతి కౌశికు జన్నంబు
గాచినసరణి శిలని। విల్లుఖండించిన విధముజానకిని వివాహ
మై దగునట్టివైభవంబు। భార్గవరాముని భంగించు క్రమము
ఖరాదులదును మాడినట్టిసరణి। జలధిగట్టినకథ సకలరాక్షసు
లను జంపినకథ విభీషణుని కఖిలవిభవములు కృపజేసినశోభన
వృత్తి। ప్రబల పట్టాభిషేకసంభ్రమము మొదలు। గాగల రఘూ
ద్వహుని సమగ్రాగమములు। గాన మొదించు నిమ్మహా కపివ

రుండు ॥ శా॥ ఈ రామానుచరుండు నిర్జళీత పుష్పే
షుండు నిద్రోణవనం। చారుండై తగుగాన సీతనిసివాసంబందు
నిత్యంబుగాం। ధార్గ్రామసమగ్రగీతములు గంధర్వోత్తముల్
పాడుచుండ్రా। దోరంబొప్పుగ సంచరించెదరు। సిద్ధుల్ నిల్వరా
దీయెడ్డ॥చ॥ శ్రుతిసురభీకృతంబులయి శోభిలుతంతులెబుట్టి
నట్టిరం। కుతములసుస్వరప్రకరగుంభిత మూర్ఛనలం జెలంగుగీ
తతతుల సంవిధాను గుణతత్వ విహారము మానిచిత్రమౌ ల్।
వితతగతింజలించు బృహతీస్థలిరాగము బూను కేవడిన్॥ గీ॥ సక
లగీతవాద్య చాతుర్యములుసమ్మ। పమున జరుగునపుడు పం
డితులకు। శక్యమగుని విషయచయపరిత్యాగంబు। సంశయుం
పవలదు స్వాంతముననుం॥ మ॥ స్మరహస్తంబున నిల్చుసర్పసు
బలా మంజీరనాదంబుత। త్తరుణీస్ఫురణ దర్శనాను సంగా
ద్యక్రీడలంబుట్టుతే। త్తరపాటుల్ గణియింపనేమిటికి ముక్తిశ్రే
ణికైనందలో। చరులంజూచిన వేళబుప్పుశరసంతాపంబు వాటిల్ల
దే। క॥ పురుషుండు కథననియమ। స్ఫురణాన్వితుడై నేమిను
దటీవైశ్వానర కుండికాంతికంబున। బరగెడునవనీతకుంభ పక్ష
తినం ఘూర్॥ క॥ అనినం దక్షుండరదము। వినుతగతి నడుపుచును
వివేకునితో నిట్లనియెన్ హిమవత్పర్వత। మనఘా యిది దివి
యతిశయముగనుగొనుమా। క॥ సాలామలీలతాదుల। సకల
లముచుల్ సకలశైల సముదికమహిమల్। సకలవిభవాతిశయ ము
ములు। ప్రకటగతింగలిగి యిద్ధరాధరమలరున్॥ మధ్యస్య గృం
దంబుల కీశుడై శిఖ నికెన్న మావమైయె యూవితేయ గిరీంద్రం
బున కల్లుడై యవని కుద్యద్వత్సమై మేనకు। స్నిగ్ధై మంచును
జంద్రశాలయ యిమ్మైనాకాక్రకిం దంష్ట్రియై। దగెభూమిధరం

బు దీనిమహిమల్ తర్కింపగా చిత్రముల్ ౪వ. అనినవినివివే
కుండు తర్కానితో నిట్లనియె నీనగంబున భగవతి యగు
భాగీరథింజూడు మనిమఱియు నిట్లనియె॥౪ మ॥ కలవుర్విన్బ
హువాహినుల్ మహిమశృంగళుల్ను కూలచ్యుతాఖిల పంకా
న్వితవారిపూరిత లసంగీకార లీగంగతో॥దులసేయంబల భిన్న
ధూగణ సముత్తుంగ స్తనద్వంద్వమం॥జుల కాశ్మీరయుతాం
బు పూరయిదియోసుమ్మీ వితర్కింపగన్ ౪ క౪ ఈధరణీధరము
నను దపోధనులు వసించి కోర్కెలబొందగవచ్చున్ । మాధవ
చరణజతటినీ। సాధుర్ఘురీముఖరితోరు సానువిదిసుమీ ౪
క౦౪ వినుసంయములకు నిచ్చట। నునికి దగదుతుహినపూరి
తోదకములు మూర్కొనుటకు నైననవాటంబనితో చదు శై
త్య సహితమగు నగమిదియే ॥శా॥ ఆరామాగత దేవతావి
ధున పుష్పాస్త్రా హవాయాస సంహారం బేపునజేయుచుండు
హిన సిక్తాంగంబు లాప్వార నీహారాంతు స్ఫురదం కతుల్య
మృగ నాభ్యంచత్సు పర్వాంబుజాతీ రమ్యాననవాసితా ని
లములం జెన్నొందు నియ్యద్రియుంద్ ౪వ। కావున నార్యావ
ర్త దేశంబునకు రథంబు నడుపుమనిన నతండట్లు సేయ వి
వేకుండు తదార్యావర్తంబున కేతెంచి తత్ప్రకారంబు తె
ల్లంగనుగొని తర్కానితో నిట్లనియె నవయౌవన దుర్మదాం
ధ నారీకృత దురితోపప్లవంబుల దూషితంబులయ్యెను। నన
పాయ పతివ్రతా పుణ్యబలంబుల నిప్పటికిని జాతులీదేశంబు
నజెడకయున్నవి యనినదర్కుండతని కిట్లనియె వివిధ తీర్థం
బులును దపోవనంబులును గలిగి హిమవద్వింధ్య మధ్యప్ర
దేశంబు భాసిల్లు ననివింటిమి। యిప్పుడిచ్చోటికిం బ్రవేశించితి

మి తీర్థయాత్రార్థంబు బహు దూరదేశంబులనుండి చ
నుదెంచిన పుణ్యాత్ములు పుణ్యలాభజనితానంద పూరితహృ
దయులై గజస్కంధాధిరూఢుల తెరంగుననున్న వారు కనుం
గొనుమని విన్నవించి ప్రముఖ దద్దేశసంగతులెల్ల విమర్శిం
చి వివేకునితో నిట్లనియె నిరంకుశ కలియుగ బలసంకుచితని
గమమార్గంబులు గలయీదేశంబుల ప్రాచ్యోదీచ్య పా
శ్చాత్య పాషండగణంబులు వర్తింతురు ధర్మదేవతకుఁజ
రణత్రయంబు భగ్నంబయ్యెఁగాన ముఁరభిదవతార నిష్క
త్కకలషంబగు సాకేతజనపదంబు జూడవలయు నిది సాకేత
పురంబు వైకుంఠతుల్యంబది విరజానదీతుల్యమై తనరునదియె
సరయూనది తత్తీరంబున బహుమాత్ర విహీనంబులగు యూప
స్తంభంబులు సీతావల్లభుని ధర్మప్రచారంబులు ప్రకటంబుగా
దెల్పుచున్నయవి నిజపదంబునకేగు సమయంబున సమ్మహా
నుభావుండీ పురంబున వసియించు జంగమస్థావరంబులకు సా
లోక్యంబొసంగె ననినఁ బని వివేకుండిట్లనియె ॥చ॥ నిపుణతవే
దశాస్త్రముల నింద్యగతిం బఠియింపుచుండు నీయుర్వ్యపథసంకీర
బృందము సమున్నతి భానుకులేన్దులైన భూమిపతులు పాతి
నట్టి హయమేధ మహాధ్వర రత్నయూపముల్ । జపితల కీర్తి
భాసిలును। సన్నుతిసేయ దరంబె యీనదిన్ ॥చ॥ ధరణిదశేం
ద్రియాస్యసముదగ్రమనోరజనీచరేంద్రునిన్। స్థిరతరసత్కృ
పానిశితదివ్యశరంబుల గీటణంచి సత్పురుషులకెల్ల నిచ్చునభ
యంబు మహాత్ముడు జానకీమనోహరు డుదయాసముద్రుడ భ
యంబెలమి న్నినువేయు నేటికిన్ ॥మ॥ అనుచుం బ్రాంజలి
యై వివేకుడు దశాస్యధ్వంసికిన్ మ్రొక్కి యిట్లనియెన్ సీ

జల సాలసాక్షుల సనాయాసంబున బోరి మటల్ । వినుచిత్రంబు
లు గాపు గౌతమసుడావిభూర్జిత పాపాణ మంగన మెయ్యెర
భవదంఘ్రి పల్లవ పరాగ స్ఫూర్తిఁ సీతాధిపా । అని జా
నకీ వల్లభు సన్నుతించి వివేకంబు తరుణిం గనుంగొని యి
ట్లనియె నిమ్మహా క్షేత్రంబునందు గలియుగోచ్చాటిత కృ
తయుగ ధర్ములై సకల జనులు నివృత్తి మార్గంబెరుంగ
రింతియె కాదు పాషండధర్మ ప్రవర్తకులై చరియింతురు
క్లొట మధురాపురంబునకు రథంబు బట్టుమనిన సతండట్లు కా
వించిన భూభార సంహారణార్థంబు బలరామ సహితుం
డై కృష్ణుండవతరించిన మధురం గనుంగొని సంతసించి వివే
కుండు విష్ణుమూర్తి నిమనస్సరోజంబున నిల్పియిట్లనియె॥ శా॥
నాగేంద్ర స్తుతిలోల నిర్దళిత నానాశత్రు భూపాల మా । గూ
గోపాల కృపాలవాల ముదితాగార్యాది దిక్పాల గో । పీగీతో
జ్వల కీర్తిజాల సకలాభీర ప్రభామూల వే । వేగ నన్ను ద
యాంబురాశి వగుచున్ వీక్షింపుమీ వేడుకన్ ॥ మ॥ కల
శాంబుధి వెన్న ముద్దను గ్రాసంబాయ్యానం జూచి దిక్కులు
వీక్షించెడు వేళ నల్లి తనచక్షు గోచరంబైన సాక్షుల హస్తం
బున మూసి రోదనపు బల్కుల్ వల్కుచున్ మీది మిక్కిలి
రాకుండగ జేసికొన్న హరిని గీర్తింతు నెల్లప్పుడున్ ॥ మ॥
కమలానాథుండగు నీదు మోహకృద్ధను సాటిచ్చిత్రకృత్యంబులన్ ।
సముదంచద్ధ్యానసంబులం బెనుపుడున్ సర్వేశ్వరుండయ్యు
మోహనమున్ దానొక గోపబాలుడయి యుద్యత్కాళి యా
సీవిహోత్తమ భోగంబులపై నటించు నటనల్ ధ్యానింతు మున్
వేడుకన్ ॥ చ॥ గొనకొని యామునాంబువుల గోపవధూ

టులు క్రీడసేయు దద్వనితల వస్త్రిముల్ గొనుచు దస్కర
వృత్తి హరించి చేరవం।దనరునమేరు వెక్కినను దద్వసనంబు
లు వారువేడినం।దనకు నమస్కరింపుడను దైవము మమ్ము
ను బ్రోచుచుగావుతఁ ॥ఉ॥ ద్వారక వార్ధిఁగప్పబడు వైఖ
రి గప్పబడెంజుమీ దురాచారుల చేత నీమధురసం యము
లిచ్చట నిల్వరాదు యొవ్వారికినైన గాలగతి వచ్చుజుమీ విప
రీత వృత్తులీ। ధారుణియందు సందియము లేకఁ మదిఁ విషవం
దగుంజుమీ॥ క॥ అనిన వివేకునితో ని। ట్లనియెందకుఁ డు పరా
త్పరా విభాణవం।బున మథురా సాకేతము।లనఘ పవిత్రంబు
లయ్యె నన్నిటి కంటెఁ ॥ క॥ వినుమీ క్షేత్ర ద్వితయం।బున
కంటెను యోగ్యమైన పుణ్యస్థల ము।ర్విని గలదే భావింపగ
ననుచు న్వోరొక్కచోటి కరదము బల్కెఁ ॥ చ॥ చనజనమా
గఁ మధ్యమున జక్రసమేత శిలాభిరామమై। తనురుచు విష్ణు
దేవుని విధంబున బండిత సేవ్యమానమై । ఘనతర చక్రతీ
ర్థఁ పరికల్పిత ముక్తివిశేషమై చెలం।గిన ఘనపుణ్య భూమి బ
రికించి వివేకుని తోడనిట్లనెఁ ॥ చ॥ అనఘులు పుండరీకము
ఖులాత్మను మోక్షముగోరి యీస్థలం।బున వసియించిరీ యు
నఘ భూమిని భాసిలు తీర్థఁ మందు మజ్జన మొనరించు సజ్జ
నుల జక్రధరుండు భవాబ్ధియందు మజ్జన మొనరింప నీయడ
నిశాస్త్రవిదుల్ వచియింతు రెప్పుడుఁ ॥ వ॥ అనిన వినివివే
కుండీ క్షేత్రంబు పుణ్యతమంబై నది సందేహంబు లేదు గాని
యిచ్చోట వసియించుటకు మనసొప్ప దెట్లనిన సాలగ్రా
మ శిలాగర్భఁ స్థితకనక కణికాలుబ్ధ పరివృతంబగుట బరబ్ర
హ్మధ్యాన సుధామనోహరులగు ముముక్షు లిచ్చోట వసియిం

వ రాద నిన దళుఃండిట్లనియె। భాగీరథీతరంగ ధౌతపర్యంత
భాగంబున దపంబుగావించు మునిపుంగవులచేత సేవింపబడు
వసుమతీలలామ భూతంబగు వారణాసీ పురంబున రథంబు న
డుపుదుననినవివేకుండట్లు కావింపుమనిన నతండవ్విధంబున రథం
బు వారణాసీ పురంబున నిలిపిన దళుఃనితో వివేకుండిట్లనియె॥
చ॥ శివునినిరీక్షణంబుననశించిన కాముడు క్రమ్మఱన్ రమాధవుని
కృపం జనించి వసుధన్విహరింపుచు నిమ్మహాస్థలిః। వివిధ తప
స్వి ... టులకు విఘ్నము సేయడటంచు సంయమి। పవరులు మో
క్షకాము ...యి ప్రత్యహము న్వసియింతు రెప్పుడుః ॥ఉ॥ ఇం
తి మొకాదు వాధిః తనమేను నెఱుంగని వారికైన బ్రాణాం
తము వచ్చినప్పుడు పురాంతకు డీస్థలమందు వేట్క వే। దాంత
రహస్య మంత్రములు దారకతిం దెలియంగ జేసి దేహాంతము
నందు ముక్తికిరయంబున బంపుదయా సముద్రుడై ॥శా॥ ఈ
కాశీపురి యోగ్యమైన నపుగాకిచ్చోట నున్నట్టి వా। రేకా
లంబుననైన సాగరసుతాధీశు న్మదిన్మెచ్చర। స్తోకా ర్థేఃచ్ఛజ
రింతురాగమ సపత్నుండీ పురస్వామి సుశ్లోకుండిచ్చట నుం
డరాదనుమ దోమః దకః తకిఃంప గః ॥ శా॥ ఆకంజా
క్ష కథావిహీనము లయో గ్యారంతికా కాశహ। స్తి కాంచీ
మథురా ప్రయాగ నగరీ శ్రీశైల సింహాద్రి మా। యాకాశీ
ముఖపుణ్య భూములిల నట్లౌటః దదీయస్థలా। నీకంబందు
వసింపగా మదికి నున్మేషం ... లేదెంతయున్ ॥ క॥ విటులు వి
దూషకులల్పులు ! నటులుంగాయకులు పుణ్య నగరంబుల ను
తూ టవృత్తి దిరుగుదురు మిాకు టమగు మోహుని బల బు
కతనమహాత్మా ॥ క॥ ముక్తి ప్రయత్నపరులగు। భక్తులు గనవ

దరు భూమిభాగమున ధనాసక్తులతో నేగతి ననురక్తిఁ గాల
హరించి రిపుల రణమున గెల్తుఁగా॥ చ॥ కలియుగ శక్తి చేత న
నఘంబగు మర్త్యలోకమెల్ల నిర్గళిత సమస్త ధర్మమయి క
ల్మషపూరితమయ్యె దివ్యభూములుగల దక్షిణంబున నమో
ఘులువైష్ణవులుందురంచు పెద్దలు వచియింతు రొయ్యన దక్షిణం
బుగదల్పుమ సంశయంబుగన్ ॥ క॥ ఈ వింధ్యభూమి సుజనా
భావము కీకటకిరాత పరివృతనగుటన్ । ధీవిలసితు లిచ్చోట
ను । గావింపగరాదునుమ్ము కాపురమనఘా ॥ గీ॥ మృగమరీచు
లుగల మరుమేదినిబలె । బౌద్ధపరివృతమైన సభాస్థలివలె । వి
టనటాక్రాంతమైన యీవింధ్యభూమి । గోరి వసియింపగారా
దు కోవిదులకు ॥ ఉ॥ భానుమరీచితప్తమగు పాంథజనుండొక
డీమరుస్థలిం దానొకయంధకూపమున దప్పఁ ఘటంబున నీరుదో
డితఁ త్రావనఘటప్రతీతనము దగపయఃపరిశేష నీరముల్ । ని
ములనకులన్ హృదయ వీథుల జల్లుకొనుం దపించుచున్॥ వ॥
కొందరు ధనవాంఛన్ ధర్మకామంబులు పరిత్యజించి కీకటకి
రాతాశ్రయంబులగు పరభూములయందు వాణిజ్యంబునకై ప్రవ
ర్తించుచు నన్నోదక ప్రముఖ వస్తుసంకోచంబున దుఃఖింతు
రు వినుమేతద్దేశాధిపతులు ధర్మమార్గంబులెరుంగక మో
హాబద్ధులై నయానయజ్ఞాన శూన్యులగుచు వర్తింతురు । మ
ద్యపానంబు గావించుచు ధనమదోన్మాదంబున సాధుజనులగు
విద్యాధికులను దృణప్రాయంబుగా నవమానింతురు నర ప్ర
ప్తిహేతువులగు దౌర్జన్యంబులు గావింతురు । పరమేశ్వ
రుండీమహీపతుల నేమికారణంబునం బుట్టించెనో తెలియదు
కొందరు పండితులు మహానుభావులగు రాజులసన్నిధి వి

సనాథంబు ధరణిదుర్జనులగు భూపతులం బరమేష్ఠి పుట్టిం
చెనని చెప్పుదురది యెట్లనిన । దౌలుత్ర దేజః పుంజంబు సృజి
యించి తదుత్కృష్టార్థంబు తమఃపుంజంబునుం బుట్టింపఁడాయు
నియించుదురు వినుమేతత్పూర్వపక్ష సిద్ధాంతంబులకుంబనిలేదు
రథంబు నడుపుమనిన దర్పుండట్లగావింపుచు మార్గమధ్యం
బున వివేకునింగని యిట్లనియె॥ చ॥ విడిచితిమిప్పుడే శబరపీ
రవిజృంభితమైనవింధ్యమి । క్కడగనుపట్టువాలిపురిగన్గొను మ
ల్లదె దేవదీర్ఘికం । గడువడిమించు సహ్యగిరి కన్యకనంబు తి
రస్కృతామృతన్ । బుడమిజెలంగు వైష్ణవులపుణ్యమునంబ్ర
వహించువాహినిన్॥ వ॥ అనినవివేకుండిట్లనియె॥ గీ॥ దక్షిణా
శాభగీరథతనయ మధుర । సలిలపూరితయీనది చౌర్యగుణధు
రీణులీనదిచెంత వర్తింతు రల్పు । లాగమాంత ప్రవర్తకులై
నరీతి॥ క॥ ఈవొంగలచేత యతీం । ద్రాదిమహాత్ములు మనో
వ్యథాన్వితులగుచున్ । ఖేదమున జరింతురుకద । భేదశములు
వాతహతి జలించినరీతిన్॥ క॥ చరమయుగభటులగతిగొం । డ
రు నీచులు సిగ్గులేక ధరణీహార । స్ఫురదగ్రహారముల కాం । తుర
తజనింపంగ జేయుదురు సంతతమున్॥ మ॥ కలియంగట్టినబో
రుమానరిల ముక్తాహారసాంగత్యముల్ । గలుగం దన్గొరువృత్తి
కంతరము వేటన్ జూపరుస్వాగమం । బులశైత్యంబును శీత
లాగమములన్ భూరిప్రతాపంబుని । శ్చలతంబూనుదురు కేతన
క్షోణీశుల్ శ్యామాకుచపాళియుక్తై॥ మ॥ అనినందర్పుడున
ల్కె నీనదితటంబుందా సురాచార్యధీ । వినుతుల్ విష్ణుపదాబ్జ
సక్తహృదయుల్ విద్వజ్జనుల్ సంతతం । బును సేవింపజెలంగు
మానవగిరిం బొల్పారుచున్ గన్గొనన్ । వలెసిపర్వతమాయు

దూద్వాహునకావాసంబుసుమ్మీ మహిన్ ॥ చ ॥ హరమతపం
కమందు గపిలాగమవాగురయందువిశ్వస్తు। ద్విరచిత యంత్ర
తంత్రముల వీధి గుదృష్టిముఖంబునందిర। స్ఫురణమతి వ్యాసింపని
జగత్పతిహస్తముబట్టినట్టినే। ధ్వరిపరతత్వవేది యతిరాజశిఖా
మణి నెన్నశక్యమె ॥ క ॥ ఇలమునిసేవితమైని। ర్మలవత్మీణ బ
దరికాశ్రమంబనగాజె। న్నలరుచు నారాయణగిరి। యలరుం బ
రికింప లక్ష్మణాశ్రయమగుచున్ ॥ మ ॥ కమలాకౌస్తుభభాసమా
నుడగుచున్ గంసారివైకుంఠసం। యమిబృందంబులకుం బ
లెన్ గురుతరాహ్లాదంబువిద్యోర్మికా। సముదంచత్కలశాబ్ధి
బంధురయతీ। శగ్రామణిస్థానమై రమణీయంబగు నిగ్గిరిందిరు
గుమర్త్యశ్రేణికిచ్చున్ గృపన్ ॥ చ ॥ అమృతరసాధిక స్ఫురద
పాంగ విరాజిత లోచనాబ్జవి। భ్రమ విరళీకృతస్వపదభక్త।
మనోరథ దానదీక్షుడై। యమిజన సేవ్యుడై సురుచిరాభయ
దాన సమర్థుడై మహిన్। సముచిత వృత్తినొప్పు మధుసం
హరునిన్ నుతియింతురుత్తముల్ ॥ వ ॥ అనిన దర్పనితో వివే
కుండిట్లనియె సహ్యపర్వత సమీపంబీ స్థలంబగుట సహింపశ
క్యంబుగాని గంధవహ స్పర్శనంబున దుర్బలబుద్ధు లిచ్చోట
వసింపదగ దింతియెకాదు కర్ణాటదేశ రాజ్యలక్ష్మికి గర్ణా
లంకృతంబై చెలంగు నేతద్యాదవశైలంబు నివాస యోగ్యం
బనిచెప్పితి వదియట్లుండనిమ్ము తక్కిన దివ్యస్థానంబులు గనం
గొనుట కస్మన్మానసం బుద్యుక్తంబై యున్నయది రథంబు
నడుపుమనిన నతండట్లుగావించి మార్గమధ్యంబున భాసిల్లు
పరశురామాశ్రమంబు వివేకునకుంజూపి తరుణుండిట్లనియెదం
భోళిదారుణ పరశుదారిత దుష్టరాజన్య రుధిరభరిత ఒహ్రా

కాసారతర్పిత పితృసమూహుండును। బాత్రార్పిత భూమండలుండునునగు భార్గవుని నివాసంబు గనుంగొనవలయు। నిక్కడను నాభీకమలంబున వసియించు వనజగర్భుండు కాలకంఠుండేనను సకలదివిజులును విష్ణుపదంబెరుగమని వచియింపుచుండ నాకర్ణింపుచు బద్మనాభసమాఖ్యుండగు పరమాత్మలక్ష్మీసమేతుండై శయనింపుచున్న వాడనినవిని వివేకుండు తర్కునితో నిట్లనియె ॥ను॥ ముదమొప్పార గుఠారపాణి యుగుచున్ ముయ్యేడుమారుల్ మహా। కదనక్షోణి నృపాలురం దునిమి తత్కాయ స్ఫురచ్ఛోణితహ్రద సీమంబితృతర్పణంబు జను లాహ్లాదింపగా జేసి భూ।త్రిదశశ్రేణినుతింప భాసిలు కుఠారింగొల్చెదన్ వేడుకన్ ౪ఉ। భూవరులన్వధించుచు విభుత్వమువిూర మఖంబుజేసి భూ।దేవులకుర్వియిచ్చి తనతేజము దిక్కులు పిక్కటిల్లగా। గేవలవార్ధిదత్తమగు క్షేత్రమునందు వసించు భార్గవుం। డీవిపులప్రపంచముల నెల్లను వేడుకబ్రోచు గావుతన్ ॥చ॥ మలయగిరీంద్రవాసులగు మానులకెల్ల నివృత్తి ధర్మముం।బలరగజేసి తక్కిన జనావళికెల్ల బ్రవృత్తి ధర్మముల్। దెలుపుచు వార్ధిదత్త వసతిన్వసియించు కుఠారపాణికిన్। బలుమరు మ్రొక్కుచున్ బరమపావనులీ జనులైరి వేర్మిడిన్ ॥మ॥ జనులీ క్షేత్రమునందు గొందరశనేచ్ఛన్ లబ్ధసన్న్యాసులై। యనయోపార్జిత విత్తమత్తులగు దుర్వ్యాపారులంగూడి పా।వనులైనట్టి ముముక్షునోటి గుహానా వాక్యోపదేశంబులన్। ఘనమోహాంధుల జేతురిచ్చుటను వేట్కన్ నిల్వరాదేరికిన్ ౪మ॥ అనినం దర్కుడు చందనాద్రికి రథంబక్షీణ శక్తిన్రయంబున బోనిచ్చి వివేకు

నింగని గుణాంభోరాశి యియ్యది౹చం౹ దనశైలంబు ఘటో
ద్భవాశ్రమము తథ్యంబంము బల్కుగ మ్రుదంబున వీక్షించి
వివేకుడిట్లనియె సద్బుద్ధుల్ మదిన్మెచ్చగ ౪మ॥ జలధిం బా
నముజేసె నానహుషునిఁ సర్పంబుగావించె నిశ్చలతఁ వి
ధ్యమదంబణంచె సముదంచత్స్ఫూర్తి వాతాపి మాంసల
మాంసంబు భుజించె దక్షిణమహాశా సంచరద్దైత్యులం ౹ దొల
గించెన్ గలశోద్భవుండు గుణవంతుల్ మెచ్చ రేయాతనిఁ ౪
శా॥ ఆవాతాపి శరీర మాంసము సముద్యత్స్ఫూర్తి భక్షిం
చి పారావారోదకముల్ కరంబున సమగ్రస్ఫూర్తితో గ్రో
లుచున్ ౹ దేవేంద్రాతి శయాన్వితుఁ నహుషు ధాత్రింగుండ
లింజేసి నానా విద్వన్నుతుడై చెలంగు మునినెన్నఁ శక్యమే
యెరికిఁ ౪చ౪ నిరవధికప్రభావ మహనీయ చరిత్రుడు వేద
వార్ధిఁ బంధురతర కణఁధారుడు మనోహర వర్తనుడైన
కుంభజుండిరవగు కాలమందు నుడయించిన నీరములట్ల నిర్మ
లస్ఫురణ వహించు నస్మదురుపుణ్యములెల్ల విచార మేటికిన్
ఉ॥ ఈ మునివాసమందు బగలించుకమైనను లేవు తాప
ముల్ ౹ యామినులందు శీత భయమూరసి చూచినలేదు సిం
హముల్ ౹ సామజముల్ సఖిత్వమున సన్నుతికెక్కు శుకంబు
లెల్ల విద్యామహిమం బతించు నిగమాంతము భూరుహ శా
ఖలెకుర చుఁ ౪క॥ ఈ మునికిఁ సఖులైన మహామునుల స
దాశ్రమంబులనఘాం యేతత్సాన్నిహ్యంబున దనరును ౹ గా
మితసకలార్థఁ దాయకములై జగతిన్ ॥చ॥ లలితములైన
స్వాశ్రమములఁ శ్రుతిపాఠకులై సదీక్షులై ౹ యలరుచు య
క్షకములయందు జరించు మహానుభావులం ౹ బలువు

రు ధర్మపత్నులెడబాయక యుండును జీవసంయుతంబులయి
న మేనినీడలను బోలిమనంబున కబ్రిమయ్యెదుర్ ॥ శా ॥ ప
లాలింగిత చందనంబయి వనంబేపారు ముత్యాలకు। స్మాలంబి
చ్చటి తామ్రపర్ణీ క్రముకంబులున్నాడ నొప్పారు దాం।బూ
లీయుక్తముల్తై పటీరలలితంబుల్ వాయువుల్ మోగులీ। సే
లన్నిల్పిన భోగులయ్యెదరు సందేహంబు లేదెంతయున్॥

క॥ కాంతలతో నిర్జరులీ । కాంతార నికుంజములను గలి
సి తమిని వర్తింతురు మునులిచ్చోటను । శాంతికొఱకు దప
ముసేయ జనునే చెప్పుమా ।క॥ అనిసం దరుకొండు వివేకు
ని చిత్తమెరింగి రథమకుటిలత బోనిచ్చెను పాండ్యదేశము
న కొయ్యన నలకృత సేతుయాత్ర కర్థ్యంబనుచున్ ॥వ॥ అ
చ్చోట రథంబునిల్పి వివేకునితో నిట్లనియె నిది పాండ్యదేశం
బు సేతు యాత్రాపరులకు మార్గంబు వినుమీపాండ్యదేశం
బునందు వేదంబులకెల్ల నాధారంబును వేదాంతంబులకు నా
టపట్టును । సాత్విక గుణోచ్చాటిత గాఢాజ్ఞాన తిమిరంబును
నగు శరరిపుపరిబంధంబు సంసార సముద్ర మగ్నులగు జనుల
కు మోక్షప్రదర్శకంబై విలసిల్లు నింతియె కాదు చందనా చ
లానిల చలచ్ఛాత శాఖా తాడిత సుధాకర బింబచ్యుత సు
ధారస సంవర్ధిత జలప్రవాహ పూరిత మంజీర నది విరాజ
మానంబగు వృషాచలంబు గనుంగొన వలయు । ననిన వివే
కుండిట్లనియె నింతియె కాదిచ్చట విహరించు జనులు తామ్ర
పర్ణీ తరంగ సహోదర సరస్వతీ విరాజితుండును । విష్ణుజీ
వాతుండును నగు శరారికి సంతతంబు నమస్కరింతురు । పర
మేష్ఠి నీచేతం జూడంబడి యిప్పర్వతంబున సంతుష్టుండగు ।

మృడానీపతి యిప్పర్వతంబున విహరించు సునాసీరుండిచ్చో
టనే వసియించి లోకత్రయంబు బరిపాలించుననిచెప్పి దక్షి
ణభాగంబున భాసిల్లు సేతువు గనుంగొని కపిస్మర నిట్లనియె॥

మ॥ ఇలలో మందర ముఖ్యశైల శిఖరాహీనోపలంబుల్
కపీంద్రులు వేట్కన్ దనచేతికిచ్చినను సంతోషంబు రెట్టింప
గా। నలుడుద్వృత్తిని గట్టె సేతువు నదీనాథోర్మి ఘంజంబు
లంజలసంబంధదు జానకీధవుని భాస్వత్కీర్తికిన్ మూలమై॥

చ॥ అనయంబు న్నలహస్త కీలిత గిరీంద్రాస్ఫాలనా మేడి
తాంబునిధి క్రూరనినాదముల్ చెవికి దంభోళిక్రియన్ సోకగా
మునులేరీతి సమాధిపూనుదురు సమ్మోదంబుతో నీస్థలంబున
కీశాన్యముగా రథంబు వడిగా బోనిమ్ము తర్కా యనన్ ॥మ॥ వి
నితర్కుండు రథంబు తద్విధమునన్ వేవేగ బోనిచ్చి చాల్లని
ఘాదోటల నారికేళ పనసాలంకార భూతోజ్జ్వలద్వన సం
ఘంబులనొప్పు చోళమహిచెంతన్ నిల్పి సందరుల నింగనిమో
దించి వివేకుడిట్లనియె నాకర్ణింపు మంచున్ మదిన్॥

శా॥ వాణీకాంచన నూపురధ్వనులతో వాదింపగా జాలు
గీర్వాణాంచద్వచన స్ఫురత్సుక వితావాసాస్యులై భూమి గీ
ర్వాణుల్ వశ్యులజేసికొందురు పటువ్యాపారులన్ యోగులీ
క్షోణిన్ నిల్చిన భోగులాదరన దర్కుండిట్లనెన్ వేడుకన్॥

వ॥ నిఖిల నిగమ హృదయాంతరంగంబును । సభంగుర ప్ర
సారిత భగవదను కంపాతరంగిత వివిధ వైభవంబును నగు
శ్రీరంగక్షేత్రంబు గనుంగొంటివే యనిన వివేకుండిట్లనియె
సంతతప్రఫుల్ల మల్లిక వాసనావిలసిత చందనాచలానిల డిం
భక ప్రసారశమిత సకలేంద్రియ వ్యాపారుండనై యేతద్రిం

గక్షేత్రంబు గనుంగొంటి రంగనాయకాధిష్ఠిత విమల పులిన ప్రదేశంబును యోగనిద్రాముద్రిత భగవత్తల్పీభవదురగ నాథసన్నిభ తరంగ విరాజమానంబును । నగుకావేరీ తరంగిణి నేత్రపర్వంబు గావించె । గరుణామృత ప్రవాహ భరితంబును । సంసారతాప హారంబును । దురితతూల దావానలంబును । విశ్వమాలిన్య విచ్ఛేదకంబునగు రంగభర్త కటాక్షవీక్షణంబు మమ్ము రక్షింపవలయునని పరమేశ్వరునుద్దేశించి యిట్లనియె ॥మ॥ అవలోకింపరు కూరవర్తుల సమీపాసీనులం గోపదృష్టి వికారంబుల జిన్నబుచ్చెదరు యాచింపం గృపాశూన్యులై । యుపమానాక్షరముల్ వచింతురు ధనాఢ్యకుల్ తమ స్వత్వ మానవృలంగొల్చుట మాని నీపదములానందంబునం గొల్చెదన్ గమ । అనుచు నా రంగ విభు న్నుతించి పరమాహ్లాదంబుతో దర్శనిం । గనితానిట్లనియెన్ వివేకుడిది యోగ్యంబైన పుణ్యస్థలంబనుచున్వింటిని దీనికేమి రథమన్యక్షేత్రముం జేరనిమ్మనిసన్ సారథియట్లొనర్చి మృదువాక్యస్ఫూర్తితో నిట్లనెన్ ॥గీ॥ వేడ్కతోడను జూడు వివేకయిది యొ । సకలభువన వతంసమై ప్రకటవృత్తి । మహిని భాసిల్లు తుండీరమండలంబు । రమ్య సత్య వ్రతక్షేత్ర రాజితంబు ౪

గీ॥ సకల బుధసేవితంబు సంసారభయవినాశకంబు పవిత్రమీ దేశమందు । జనునునుతియింప హరినిజతనయ కృతమహోశ్వమేధావసరమున నవతరించె ౪సీ॥ జీవేశ్వరులకైక్య భావంబటంచు శక్రాదిదేవతలకైక్యంబటంచు । హరి హరాదులకంటె నధికుండు గలడంచు నములు బ్రహ్మోచ్యుతేశ్వరులటంచు। భవకేశవాంబుజ భవులేక మేయంచు జలజాప్తముఖ్యులీశ్వరు

లటంచు। వాదించుజడుల వాగ్వ్యాపారముల నాదరింపక వే
దాంతరీతిదనరు। బాదరాయణు ఘనవాక్య పద్ధతులను। ము
క్తభోగ్యుండు హరిమాకు ముఖ్యదైవమనుచు విహరింతు రి
చ్చటిజనులు వీరికరయ నాజన్మసిద్ధమీ సరణియనఘ ॥

క॥ మునిజనవినుతుడు భూసురుడనఘుండు పవిత్రుడౌ హి
తాగ్నియొకడు పావనవర్తనుడై యీస్థలమున విహరించును
సుకర్మముల మూలంబై ॥క॥ న్యాయంబులైన కర్మోపాయం
బులు విడువరాదు ప్రాజ్ఞులకు రఘునాయక పద సేవాదిప్రా
యశ్చిత్తముల దెగవె పాపంబులనన్ ॥వ॥ అనిన వివేకుండి
ట్లనియె ॥చ॥ ద్విరద నగేంద్ర కూటమొక వేశ్మముగా దన
రారుచున్ విధిస్ఫురిత తురంగమేధ కృతశుద్ధ వితర్దిక యం
దుబుట్టి భాసురగతి హవ్యముల్ గొనిన సుందరమూర్తి ము
కుందు డిందిరావరుడు మదీప్సితంబు లనివార్యగతిన్ దయసే
యుగావుతన్ ॥చ॥ భవతటినీ సముద్ధరణ పాటవసంయుత
దేశికోక్తి వైభవమున నన్యకర్మముల పద్ధతిబాసి దయాన్వి
తుండనై। భవదమలాంఘ్రియందు సమభావముగైకొని తత్వ
దృష్టి మాధవ హరిమద్భరంబిడి ముదంబున నిర్ణయవృత్తి
బూనితిన్ ॥వ॥ అని విష్ణుదేవునకు నమస్కరించి వివేకుండు
తర్కునితోనిట్లనియె నీ దివ్యక్షేత్రంబు దృక్పర్వంబు గావిం
చె వేంకటాచలంబునకు రథంబునడుపుమనిన నతండట్లకావిం
చి వివేకునితో నిట్లనియె దేవా పరాపరతత్వజ్ఞ పరివృతంబై
పరంపదంబునుంబోలె భాసిల్లుచు ననేకదేశ దర్శన ప్రయా
స పరిశ్రాంతులమగు నుభయులకును విశ్రాంతి భూమిచందం
బునం గనుపట్టుచు। సమున్నత స్వర్ణకూటంబుల నలరారు

చు। నిజప్రభాపటల పరిహృత దశదిగంధకారంబును నగు
చు గలికల్పిత సకలదురిత ప్రశమనంబునగుచు వేంకటాచలం
బుసమీపంబునంగనుపట్టుననిమరియునిట్లనియె॥ ఉ॥ ఈనగకూ
టసీమలరమేశ్వరపాద సముద్భవాపగా। మానితనిర్ఝరోది
తసమగ్రవనస్థలులన్వసింపుచున్। జ్ఞానము భక్తియున్ గలిగి
శౌరిపదంబులు సజ్జనుల్ మదిన్। ధ్యానము సేయుచుందురు
మహాత్మ పరస్పర వైరహీనులై ॥ఉ॥ కొందరుమానులీ శి
ఖరికూటములన్నగవ త్కృపాజగ।ద్వందిత సర్వపాపవనదా
వ కృశాను శిఖాపరంపరా। నందవిధాయినీ మృదు మనస్విని
పోషిత సర్వదేవతా। బృందయటంచు దత్కృపను ప్రేమను
తింతురు మోక్షకాములై ॥ మ॥ భగవత్పూర్ణకృపా ఝు
రీగుహా రుమాప్రాణేశ కుబ్జా కుచే। లగజేంద్ర ప్రజకామినీ
దృషద హల్యామాల్య కృత్యాళిమో। రగకాంతా శబరీ
వినిమ్నతలు సర్వజ్ఞోన్నతుల్ తుల్యమై। దగునీశక్తినటంచు
గొందఱు మదిన్ ధ్యానింతు రేతత్కృపన్॥ శా॥ శ్రీరంగం
బు వృషాద్రి దంతిగిరి కాశీ ముఖ్య దివ్యస్థలుల్। శ్రీరంజిల్ల
గ నీవు సూచితివి ధాత్రిన్ వీనిలోనంగలి। క్రూరాఘౌఘ ని
వారకంబును ముముక్షుస్థాన యోగ్యంబనం। గారాజిల్లెడు
దివ్యభూమి కడువేట్కన్ నిల్వరాదాయనన్ ॥ వ॥ అనిన వి
వేకుండు తర్కునితో నిట్లనియె। జితేంద్రియుండగు వాడెచ్చ
ట వసియించిన దత్తద్భూములెల్లను గయా ప్రయాగ కురు
క్షేత్రంబులకంటె నుత్తమంబులని పండితులానతిత్తురు। సక
ల పుణ్యక్షేత్రంబులు కలియుగ బలంబున మోహాక్రాంతంబు
లై యున్నయవి సమాధి ప్రకారంబెచ్చోటనైనను నిర్విఘ్నం

బుగా జరుగునని తోఁచదైనను గృతయుగక్రియా యోగ్యం
బును భాప రహితంబును నగు పుణ్యక్షేత్రంబు శోధింప వల
యు శ్రేయస్కరంబులగు కార్యంబుల కనేక విఘ్నంబులు
సంభవించు నారాయణధ్యాన పరాయణుండై పరిత్యక్త తది
తర వ్యాపారుండగు మహాత్ముని చెంతకు విఘ్నంబు లరుగవు।
భగవత్ప్రపన్నుండగు వాడు మాయం జయించునని వేదాం
తంబులయందు జెప్పంబడు పురాణ కల్పిత పరివృతంబులును
బాహ్యాస్థంబులును। వివిధ విఘ్న సమాక్రాంతంబులు ను।
నగు దేవతా స్థలంబుల నిర్విఘ్నంబుగా సమాధి జరగ ద
ల్లాట నిదోషంబును। సుగుణ భూయిష్ఠంబును। నగుహృ
దయ పుండరీకంబు సమాధి స్థానంబుగా నిర్ణయించితి। సం
గాంగీ భావంబున పృథగ్భావంబులేని ప్రపన్న జీవేశ్వరులకు
నివాసస్థానంబు మనఃకమలంబని నింటెనని మఱియు నిట్లని
రు ॥మ॥ విమలాచార తపోవనైక నియతుల్ విజ్ఞాన శైలా
శ్రయుల్। కమలాకాంత పదస్పృహామర నదీ కల్లోల కేళిప్రి
యుల్। రమణీయాత్మ విచార నిర్దళిత దుర్వారాఘులై నట్టి
సంయములు లెచ్చోటికి నైననేగరు ఫలంబాసింప నెల్లప్పుడున్
శా॥ గంగా సేతు సరస్వతీ దివస కృతకన్యాక వేరాత్మ
జా। తుంగాగౌతమ పుత్రికాది నదులందుఁ మజ్జనంబాడునా।
మాంగళ్యాన్వితమైన బ్రహ్మను మనో మార్గంబునం జూచు ని
స్సంగుండేగునె ఘర్మపీడితుడు కాసారేతరక్షోణికిన్ ౪౧॥ పురు
షునకు ధారణాది నైఖరులనంత।రాయము గ జెల్లుచుండంత
రంగమందు। ననుచు వేటక విదేకుడయ్యవసరమున! సారథి
సమేతుడగుచు నిష్క్రాంతుడయ్యె ॥శా॥ కోటీరస్ఫురితో త్త

మహాంగ కరుణాంకురాంకితాంసంగ చ। క్రాటోపత్రపీతా
హితాంగ సుభగత్వాసంగ బాణాసన। జ్యాటంకారపలాయి
తారి చతురంగా పాపభంగామహా। ఘోంటీభూతవిహంగ స్వీ
కృతరమాఉత్తుంద్రాంత రంగాంబుజా ॥క॥ పారా వారా గా
రా। నారాచార ప్రదళిత నానాదైత్య। కూర్మాకారా ధీరా
శ్రీరామా రాధితాంతి శృంగారహారీ ప్రమాలిని। కలశ జలధి
కన్యా కౌస్తుభోపేతవక్షా। బలభిన్ముఖదేవ ప్రార్థితాం
చక్రటాక్షా। సలలిత నిగమాంతా చారసంయుక్తవక్షా। వి
లసిత జలజాక్షా విశ్వకర్తృత్వదక్షా ॥ గద్య॥ ఇది శ్రీవే
ణుగోపాల కరుణాకటాక్ష వీక్షణ పరిలబ్ధ సకల సామ్రాజ్య
విరాజమాన రావువంశ కలశ పారావార పరిపూర్ణ చంద్ర
సమాన నిఖిలశాస్త్రవాసనా సముదిత విజ్ఞాన శ్రీమత్సహ
రాజరాజశ్రీ వేంకటరంగారాయ నరేంద్ర పుత్త్ర రాయరా
హుత్తద్వైశ్వా భుజంగ సర్వజ్ఞాది మహా బిరుదాంధేయ సమరవి
దళితా మిత్రరాజాధి రాజ మహారాజ రాజ తేజోనిధి మహా
రాజశ్రీ రాయడప్ప రంగారాయ నామధేయ ప్రణీతంబై
న సంకల్పసూర్యోదయంబను వేదాంత నాటకంబునందు స్థాన
విశేష సంగ్రహంబను షష్ఠాశ్వాసము॥

సంకల్ప సూర్యోదయము.

శ్రీకాంత మునిమనోనా । ళీకోరు నిశాంతకీర్తిలీలాక్రాం తా । నేకదిగంతవిలాసవ । శాకులిత మనోజవిధుజయంత వసం తా ॥వ॥ అవధరింపుము । కవిక్రీడిత్సంస్కారాఖ్యం । డాత ర్వ్యాతను నిజాప్తులం దారగదా । నేతెంచి యనుభవుసకుఁ । నేతనయుఁడ దర్వివేకునికి శిల్పినకుఁ ॥గీ॥ విబుధశిల్పియైన వి శ్వకర్మ నైశిత్య । శిల్పిరాజవ యుని శిల్పవిద్య । నోటుపరచి పెక్కు పూటలుసిరింపు । చుండ మోహ మహాత్మ నుత్సహించి ॥

వ॥ తత్సమయంబున ఘనాఘనైటభ సన్నిభులగు రజస్తమో గుణాల బరిషలు నాక్రమించెదనని పేరిరేపణగావింప సట్లు గావించిరి పురుషుల ప్రబుద్ధులగుట రజస్తమంబుల చేత జ యింపఁబడక తత్సమయంబున బరమపురుష దయాచోదిత యగు వివేకవశ్యకి బరిచారికలగు దృష్టి సదృశ దృష్టుల చేత నేను ప్రబోధితుఁడనై తత్ప్రతిపక్షుల బారంద్రోలితి దదనంత రంబా విశ్వ చిత్రదర్శనోత్సుకుఁడగు వివేకుండు నిజసేనానియ గు వ్యవసాయునిచేత శుద్ధాశుద్ధ విభాగార్హంబగు విశ్వప్ర కారంబు చిత్రింబున లిఖియింపవలయునని తెలియంబడ జే యించె దత్ప్రకారంబున గర్మయోనులగు దేవాదుల యప రిశుద్ధ రూపంబులును బరమాత్మ పరిశుద్ధ రూపంబును లిఖి యించితి । నేతచ్చిత్రంబు సూక్ష్మస్థానంబై పొందరిలగ్న విలే పంబై స్నిగ్ధ వర్ణంబై స్వల్ప రేఖావిరాజితంబై మదీయాం తరంగంబులరింపుచున్నయది యనేక సహస్ర చిత్రంబులేను

లిఖించితిగాని దీనిచందంబుగనవి యుండవు। శిల్పవిద్యాఫలం
బి చిత్రలేఖనంబువలన బరిపక్వంబయ్యెనని తలంచెద నాలే
ఖనియంబులను భగవదవతారంబుల కృపాకటాక్షంబులవ
లన శిల్పవ్యాపారంబులు సులభంబులయ్యె నేతద్విశ్వచిత్రం
బువీక్షించి వివేకుండానందించునని తలంచుగాని రాజులునిరం
కుశలష్టిగుట। నాకానొక కార్యంబునందు విపరీతపరివర్తనం
బు గావించుచు వివేకుండతి శోభనంబుగావున దననుగ్రహం
బున కేనుబాత్రుండనగుదు విశ్వకర్మను స్విష్టి పుట్టించు జాలు
మదీయ శిల్పక్రియంబులవలన మానవుండకీక సమానీనుండ
గు పరమాత్మను రత్నమంటపంబు గావించితి దదీయ మణి
స్తంభ దీప్తులు సోపాన గోపానసీ గవాక్షకతానాదియూపం
బుల బరిణమింపుచున్నయవి యనుచు వచించు నగయంబు
న వివేకుండు వ్యవసాయ దత్తహస్తుండై సుమతి సేవింప
శిల్పశాల కేతెంచుచున్నట్టు గానంబడిన సంతోషయుండు ని
ర్వాణంతుండయ్యె దదనంతరంబ సర్వాశ్చర్య సముద్భ
యాలోకన కుతూహలాయమాంత పురందర పురంధ్రి పరిష్కృ
తగృహాభ్యంతర ప్రదేశంబును బహిరంతః ప్రకాశిత మందా
ర పుష్పవాసనా పూరితంబును బరస్పర ప్రకటిత భిత్తిభాగం
బును నగు సంస్కార కల్పిత మంటపంబునందు సుమతి సమే
తుండై వ్యవసాయ దత్త హస్తుండగుచు వివేకుండు ప్రవేశిం
చి యిట్లనియె ౹చ౹ పరిచయశక్తియుక్తుండయి పాకభిదాది
సురలు నుతింపగా। సురుచిర వృత్తినిల్పి పరమస్థగితేః వీక్ష
యించె జింతనా। నిరుపమభిత్తియందు రమణీయమపిం బ్రబు
ల ప్రపంచమై। ఖరులు నవీనసంపద నగంబు వహింపనకరిత బ్రో

పగణ ౪౯॥ కల్పితములైన నేమియకల్పితముల । రీతిసీభిత్తిచి త్రముల్ భూతవర్త। మానగతులభవిష్యద్వి ధానములను । వి రళముగ జేయుచున్న విశ్వేశమదకి॥ ౫౦ తనుతబూనియు న పరిమితప్రపంచ । గుణములు వహించె నీచిత్ర కుడ్యమహహా। దీనికిదియె గణింప సమానమనగ । జనదు పైనొక వటపత్ర శాయిగలడు ౫౧॥ భువనములు గర్భమందున బూని బాలు డగుచు గ్రీడింపడే యశోదాత్మజుండు। పరిమితముకాని విశ్వ వైభవము చిత్రభిత్తి పరిమితమయ్యె జూపించుటరుదే ॥

ఉ॥ తూలికబట్టి వర్ణములతో రచియించిన యట్టి చిత్ర ముల్ । చాలవు దీనితోనెపుడు సాటివహింపగ మాధవార్చ నా । తూలికబట్టి భావనలతో రచియించె మదీయ శిల్పిసీపి లిఖితంబు జూడగదవేయని పత్నికి జూపె వేడుకన్ ॥గీ॥ సుమ తితచ్చిత్ర లిఖితంబు జూచి మదిని । సంతసము జెంది విభుని యాస్యంబుచూచి । యనఘుడట్టి సంస్కారు డాచరించి।న ట్టికార్యంబు మెచ్చరె యమరులైన ౫౨॥ హరి యొక్కడు నీవొక్కడ ।వరయన్ సంకల్పసిద్ధులట్టాట భవాత్కారణ సం స్కారుండీ। తెరువున జిత్తరువువ్రాసె దివిజులు మెచ్చన్ ౫

చ॥ అనిన వివేకుడిట్లనియె నంగనతో భగవత్ప్రియాంశువై మనుజుల కాశ్రియం॰ యి సమస్తమలీమచ సృష్టిరూపమై।త నరెడు చిత్రభిత్తిక విధానము తావక లోచనోత్సవం। బనవ రతంబు జేయును గదాతరళీ కృతచారు లోచనా ॥చ॥ సక లగుణాభిరాముడగు చక్రధరుణ మదిజూడ గోరువా।నికి దొర వట్టినట్టి రమణీయ దుకూలమురీతినొప్పుబాలిక గుణరూప చిత్రితబలిష్ఠులు దీనిబరిత్యజించి ము।క్తికి జను త్రోవ జూపెద

ర కిల్బిషవృత్తి వహించి నిత్యముఁ ॥౮॥ ఏతదురుచిత్రభిత్తిక
నింపువదన। నీవు వీక్షింపవలదని నేర్పుతో వివేకుఁడానతి యి
చ్చిన విని ప్రమోదమలర వ్యవసాయుఁడిట్లనె నతనితోడ ॥

వ॥ వివిధ విషయ వ్యాపారోపావ రోపాలస చిత్తులును।
నన్యోన్యవిరోధవిచారాభిలాషులును। గమఠమఃర ప్రాయులు
నగు బుద్ధిహీనులకు సంసార సముద్రంబాశ్రయంబై యుండు।
బుద్ధిసంపన్నులగు మహాత్ములు తత్సముద్రస్థితి బరిత్యజింతుర
నిన సుమతి వివేకునితో। భవదాజ్ఞా ప్రకారంబున సపరిశు
ద్ధంబగు విశ్వంబు నిరీక్షింపననిన వ్యవసాయుండు క్రమ్మరనిట్ల
నియె। నిటమీఁదట బరిశుద్ధసృష్టి మయంబగు భగవద్విభూ
తి భాగంబు మీరిరువురు నిరీక్షింపవలయునని మరియునిట్ల
నియె ॥ మ ॥ పరమ వ్యూహములై తదంతరములై భాసిల్లు
లక్ష్మీమనో। హరురూపంబులయందు మీమనసుదీప్యద్వ్ర
త్తి బోకున్న నిర్జర తిర్యఙ్నర వేషధారియయి వైజాత్యంబు
లేనట్టి వైఖరివర్తించు మురారి రూపముల వేట్కన్నిల్పుడీ
మీమదిఁ ॥౯॥ అనిన వివేకుఁడు సుమతింగని యిట్లనె సైన్య
నాయక వ్యాహృతులెల్లను సముచితగతి దగురును। మును
కొని తత్ప్రకారములు వివరింతుఁ ॥సీ॥ అతివపరంబువ్యూ
హములు వ్యూహాంతరంబులు జూచినట్టి వారిలనులేరు। నంద
జోపేంద్ర మీనప్రముఖావతారముల సాదృశ్య రూపములు
మదికి। దెల్లంబులగుట దద్విభవంబు లెల్లన యత్నలబ్ధము
లగు నాత్మకెపుడు। ధ్యానంబుగావించు మానులకెల్లను సు
లభముల్ విభవాకృతులు గణింప। మామకావతార మర్గం
బులెరిగిన। మానవులకు జన్మమరణ భయము। బాయద్రోచి

ముక్తిపద్ధతి నిలుపుదు । ననుచు విష్ణుదేవుడానతిచ్చె ॥వ॥ ఆనిన దద్వచనంబులు విని వ్యాసాగునుండిట్లనియె ॥గీ॥ వీక్షణ ధ్యాన సంస్పర్శ విధులశౌరి । భువనముల నెల్ల బోషించు భూరిమహిమ । మీన కూర్మ విహంగముల్ పూనియాత్మ । సంతతుల నెల్ల బోషించు చందమునను ॥చ॥ అనఘుడు సద్గుణాన్వితు డనంతు డనీశ్వరుడైన శౌరి పావనగతి దివ్యగాకృతులపారణావృత్తి వహించి కచ్ఛపంబన విహంగంబన జలచరాఖ్య మనగ వనసూకరంబనం । దనరుచు బ్రాకృతాకృతివిధంబు వహింపడు చిత్రమిద్ధరన్ ॥చ॥ అనిన వివేకుడిట్లనియె సంగనతోడ నశేషసజ్జనావననిరతుండు భక్తజనవత్సలుడాతగ శరణ్యు డాజనార్దనుడు కృపాంబురాశి యవతారములెత్తుట మోహవార్ధిలో । మునుగు ముముక్షులన్ సముద్ధరణం బొనరింపగా జుమీ ॥చ॥ అనఘు డనాథులం గనానాకృతి సర్వజనస్తుత ప్రవర్తనుడగు విష్ణుదేవుని నితాంతసమగ్రత మోహముఖ్యదుర్జన పరివేష్టితంబగు ధరాస్థలియందు వసించు మర్త్యులన్ । మునులు నుతింప రక్షణము ముక్తుల జేయుజుమీ తలోదరీ ॥క॥ జగములు రక్షించుటకై భగవంతుండవతరించు బహురూపములన్ । మగువా తత్స్వరూపము లగణితములు బ్రహ్మకైన నూహసన్నైనన్ ॥వ॥ వినయమునం జమూపతి వివేకునితో నపుడిట్లనె మాయుం । గను విధి విశ్వకర్మయు ననానగతిన్ రచియింప నేరదే । నను భవాండచిత్రము గ్రుడ్డంబుగ శ్రీరమణీ మనోహరుం । డనలనునై రచించెను జరాచర భేద సమన్వితంబుగన్ ॥మ॥ అనఘా మూడవతారముల్ పడదు తేజన వానిని నాద్యమై । తన

కన్ మీనము తుంగభంగ రచితోద్యత్కల్లోలలం బూగుచున్ ।
వనమగ్నాగమ మార్గణాస్ఫురిత భాస్వద్వీక్షణాబ్జంబు లో
య్యన దర్శింపము నింపెదజ్జలధి గర్భాంభః ప్రవాహంబులన్ ॥
క॥ అనిన వివేకుడు సుమతిం । గని యిట్లనె చూడుచూడు కలి
కిభవల్లోచన సదృశమైన భగవద్ఘన మీనాకారమనిన గా
మినివేడ్క ॥వ॥ కనుంగొని సంతసిల్లి విభునితో సుమతి
యిట్లనియె ॥చ॥ జలధినిమగ్న వేదములు సయ్యన దెచ్చినయట్టి మీ
న రూపమున్ । దలచుటకంటె మోహన ముదగ్ర పయోధి
మునింగినట్టి ప్రాబల్యముల నుద్ధరించిన శుభప్రదమూర్తి న
రాకృతిన్ నినుం గొలుచుట యోగిపుంగవులకున్ సులభంబని
తోచు నెమ్మదిన్ ॥గీ॥ పరమపురుషుని కిట్టిరూపము లనేకము
లు మహిం గలవంచు ముముక్షులందు । రనఘ తెలుపనె యు
నిన సేనాధినాథుడవ్వధూటినిజూచి యిట్లనుచు బలికె ॥
గీ॥ అమృత కమలా సుధాంశు జన్మములకాది । కారణం
బైన కమఠావతారమబ్ధి । సంచరింపుచున్నది జలజనయన
కన్నులనుజూచి మ్రొక్కుము కరములెత్తి ॥మ॥ కమఠాకా
రము బూనిమందరకు భృత్క్రోడమాయనోద్ఘాతసా । ఖ్యము
నన్ నిద్రితుడై స్వనిశ్వసన వాతాందోళితాంభోధి భంగము
హాతల్పమునన్ రమారమణి వేడ్కన్ గొల్వగా బ్రహ్మకల్పము
లుద్యద్గతి బుచ్చుమాధవుని రూపంబింతి వీక్షింపుమా ॥
క॥ అనినవివేకుడు సుమతిం । గనియిట్లనె బ్రహ్మతోడ గనుల
జనించెం । జననమునకు హేతువునే । ననుచున్ వాదించినట్టియాత
డితడెనుమీ ॥క॥ అనిన వివేకునితో నిట్లనె సుమతి రమాస్వ
యంవరాహాంబగువి । ష్ణుని సుకుమారశరీరంబునకీ కాఠిన్య

మెట్లు పుట్టెను జెప్పుమా ౪౪ క॥ వనితా మందరగిరిపై । ఘనధ
రియింపగ నవ్వెంబె భువిలోపల దక్కి । నజాతువులకు గలిగెనత । వ
నజాతుండు బూనె కమఠమైఖరి వేళన్ ॥క। అనిన న్వ్యాసవా
యుండిట్లనె దేవానవధి మంథనావసరమునన్ । వనజాతుం
డాసరించి ఘన తనకార్యంబు బొగడగా వశమగునే ।మ॥ జ
లధిన్ నిర్జరదానవుల్ దరువగా జంద్రుండుదిగ్జాగ ముఖ్య
లదుచ్చైశ్రవ మింద్రాసతి సుధాంచత్కుంభమున్ బుట్టునే
వేళ దద్వార్ధిన్ మునుంగకుండగను శైలంబెత్తి కూర్మేశ్వరుం
డలసత్వంబు పరిత్యజించి సుఖనిద్రాసక్తుడయ్యెంజుమీ ౪౫
మ॥ జననస్థానము కౌస్తుభంబునకు వేద్యంబిందిరాభర్త
కిన్ శునకున్ దూరము దేవబృందముల కస్తోకాశనాగార మిం
ద్రునకున్ మందిరసాశికిం బ్రపసురద్రుశ్రేణికావాలమీ । వన
ధిన్ వర్ణన సేయగా వశమె విద్వద్రాజకైనన్ మునీన్ ॥
క॥ అనిన నివేకువ సూనుతో గనియిట్లనె యాపయోధి క
నుధన్యుండై తన గుణాత్రయ యుతుడై యున్నంబుకుపోత్ర
మ పరిగ్రహోద్యోగమునన్ ॥మ॥ తనయందుద్భవమైన సం
ద్రకములాదంతావళోచ్చైశ్రవా । ఘనచింతామణి ముఖ్యవ
స్తువులు వేట్కన్ బాత్రమందిచ్చి పా । వనతం జెందితినంచు మో
దమున సీహారాశి నాట్యంబొన । చెన్నరీతింగనుపట్టు భాసుర
నవహాలమిన్ స్ఫూర్తుల లంబోర్మియుక్ ॥ మ॥ వ్యాసనాయుండ
పుడిట్లనెన్ జలధిభాస్వద్వంశములనోపత్య ముత్సవముప్పన్ స్ఫు
రియింపుచున్ గ్రమగతిన్ సౌపాన సౌభాగ్యమై । భవమున్
చూపును లక్ష్మియా జలధి శోభాసంస్థి జన్మించికే । వనుపతుప్స్థ
లమందుసిల్చి కృపనిత్యంబెల్ల బ్రోచుంజుమీ ౪౭ వ॥ అనిన

లకుఁ డిట్లనియె నంబుధి కన్యకామాధవహాటకో। భవనాగాసీమభా
గణవి కృపారసరాజదపాంగలోకనా। ననిసకలాగమాంత
గణవర్ణిత పాదసరోజ వైల్కుతో। దనయునిదల్లి పోచినవి
థంబలరన్ సనుబోధదుగావుతన్॥ చ॥ అమరవధూశిరోజ
కుసుమార్చితమై నిరుపద్ర వాంచితో। త్వముపిభవప్రదంబ
ఋపదంపడిభాసిలు నీపదారవిం। దముభజయించుతునీమృదువ
దంబున కేమునుతెల్లమొ స్కెమో। కుమునశబోదురంచు న
నకప్రముఖుల్ వచియింతురింపిరా ౪ వ॥ అనిలక్ష్మీప్రార్థనం
బుగావించి వివేకుండు సుమతితో నిట్లనియె విష్ణువల్లభయ
గుఁరమారమణిని సేవించు సజ్జనులు సంసార సముద్రంబు దరిం
చి పునరావృత్తి రహితంబగు విష్ణులోకంబున వసియింతురు
నీవు సాగరకుమారికాంశ సంభవవని తోచుచున్నయది సౌం
దర్యసౌకుమార్య సౌశీల్యాది మంగళ గుణసంపదలు నీయందే
సంబునైయున్నయది యనిన సుమతి వివేకునితో నిట్లనియె దే
వాలక్ష్మీసామ్యంబు నాయందు సంస్థాపించుట విష్ణుత్వంబు నీ
యందుసిద్ధంబై యుండుట ప్రకటంబయ్యెననిన వ్యవసాయుండి
ట్లనియె దేవి పురుషాకారంబులెల్ల విష్ణుస్వరూపంబులనియు వ
నితాకారంబులెల్ల లక్ష్మీస్వరూపంబులనియును పౌరాణికులు
వచింతురుగాన పురుషోత్తముండగు నివ్వివేకుండు విష్ణుం డ
గుటకు సంశయంబు లేదు పతివ్రతా శిరోమణివైన నీవు
లక్ష్మీదేవి వగుటకు సందేహంబు లేదనిన వివేకుండిట్లనియె
స్త్రీపురుషాకారంబైన ప్రపంచంబు నిజేచ్ఛం గల్పించు
పురాణదంపతులగు లక్ష్మీనారాయణులకు నమస్కరిం
చెదనని వేరొక్క పరమేశ్వర రూపంబు జూచుటకు నిచ్ఛ

యించిన వ్యవసాయుండలని కీర్తనిత్తు॥ మ॥ ప్రళయాంభోనిధి
మగ్నంబైన ధరణీభాగంబు దంష్ట్రాగ్రమున దలఘు స్ఫూర్తిని
నిల్పి శ్లాఘ్యుడు వరాహాకారియై వేట్కచెన్నలరన్ భాసిలు చుండు
నిద్ధరదదీయస్థాల దంష్ట్రాగ్రంబుల దలరుగ్ గేళివిలగ్నపంక్తి
ల వ్యావాహముం బూనుచున్ ॥ చ॥ అని వ్యవసాయుడుబ్బల
మహాకిటిరూపము జూపినన్ ముదంబునన వివేకుడాకిటికి
మ్రొక్కెనమస్కృత వారిధారక ప్రాంజలిన జారగ మొయిగను
ద్భోషవన్ గరముల్ మొగిడ్చి సజ్జనులలరన్ నుతించె వ్యవ
సాయుడు చెచ్చ సనేకభంగులన్ ॥ క॥ ఖురదగ్ధమైన విల
యాంఖరదబ్ధిన్ మునిగినట్టిభూమినిసీపు ఉద్ధరణంబు జేసి తిమిము
రహర ముస్తంబోలె సూకరాకారమున్ ॥ చ॥ మునిజనపూ
జ్యస్సంభిత సముద్రవిహార సమర్థ భూతలావన నిపుణోగ్ర
దంష్ట్రి బుధవత్సలదైత్య భయంకరాకృతి సనసనందనాది
మునిసన్నుత చిత్రచరిత్రవైభవ దనమొనరింతు నన్నుసతతం
బు గృపంగనుగొమ్ము ప్రీతితో ॥ మ॥ పిలయాంభోనిధి వీచి
కాసమరవాస్ఫోరు ఘోణంబు కేసలదంష్ట్రాగ్ర విరాజ
మాన వసుధావ్యాపార మాదిత్య మండలసంస్తుత్యము శాం
బరకిటిపరివ్రాత్యంబు దీపింప మంజులవృత్తిన్ స్మమువోచు గా
త దురితస్తోమంబు మాన్పుచున్ ॥ చ॥ తొలుత వరాహరూ
పుడగు తోయజనాభునిచేత భోగభృన్నిలయమునన్ సము
ద్వాహన నిశ్చితమైన మహీపురంధ్రికిం బ్రియయ పయోనిధి
ధ్వనులు భాసురమంగళ వాద్యనాద మలరించెవహించె వే
డుకనుజూడగదే సరసీరుహాననా ॥ చ॥ గరుడతురంగుడంబు
నిధి కన్య నురస్థలమందు బూనుచై ఖరిభుజగాధి నాయకుడ

ఖండితతర ప్రతిపన్న భోగుఁడై । శిరముల మీఁదినీసతినిశ్రమముగా
వహియించె నైటభాసురహారుఁడైన విష్ణుసఖసుందరి శయ్యా
సుమీ యతఁడిలన్ ॥ వ॥ అనిన సుమతి వివేకునితో నిట్లని
యె ॥ ఉ॥ ఆదివరాహమూర్తి ప్రళయాంబుధిలోన మునింగి
నట్టి యీ । మేదిని నశ్రమంబునను మీఁదికిఁ దెత్తె నరీతి నీవు మో
హోదిక దుఃఖ భీకరమహాంబుధిలోన మునుంగు జీవునిన్ ।
మోదముతోడ మీఁదికి సముద్ధరణంబొనరించు వేల్మిడిన్ ॥
వ॥ దృఢతర దంష్ట్రాగ్ర విదారిత హిరణ్యాక్ష వక్షస్థ్సలని
గళిత రక్తప్రవాహ పాటలీకృత సముద్రోదకుండగు య
జ్ఞవరాహ మూర్తిన్ యొనర్చిన రణంబు చందంబున మహా
మోహునితో నీవు రణంబొనర్చి విజయంబు గైకొనుట వీ
క్షింపవలయునని తలంచెదననిన వ్యవసాయుండిట్లనియె దేవ
నీవు సంకల్పించిన ప్రయోజనంబు రయంబున సిద్ధింపంగలద
నిన వివేకుండు వ్యవసాయుంగనుంగొని పరమపురుషునిదివ్య
నరసింహరూపంబు జూపుమనిన వ్యవసాయుండు వివేకునితో
నిట్లనియె । క॥ కనకాక్షుండగు దైత్యవ । కనుజన్ముండైన దా
నవాధీశ్వరుఁడా । కనకకశిపుండు హతుఁడ । య్యెనునరహరి రూ
పుఁడగు రమేశునిచేతన్ ॥ మ॥ విలయాగ్ని ప్రతిమాన భీకరత
పోవిద్యావిశేషంబునన్ । జలజాప్తున్ దమందజేసి వరముల్
సంప్రాప్తిగాఁ జెంది నిశ్చలుడై లోకములెల్ల నేలు దనుజప్ర
మిప్పి లోకించి కేవలభీతిన్ భజియించు దద్దితిసుతున్ వాఁ
డెల్లప్పుడున్ ॥ మ॥ వచనాగోచరకీర్తిభాసురుఁడు దుర్వార
ప్రతాపస్ఫురణా । విచలించి జరనాథ సైన్యాలు జగద్విఖ్యాతు
డైనట్టి రాత్రిచర శ్రేష్ఠుని పాదపీఠమున డై లేయుం మరగాఁ

దనుజుల్ । ప్రచురార్తియ కిరీటముల్ బొరలఁగా బ్రొద్దింతు
కెల్లప్పుడున్ ॥ గీ॥ ఈహిరణ్యకశిపుఁడాహరిభక్తుఁడై । నట్టిసుతు
నికష్టపెట్టఁదలఁచి । హరివసించునెచట ననిన బ్రహ్లాదుఁడం । కట
ను గలఁడు శౌండ ధన్వియనియె ॥ఉ॥ పుత్రునితో హిరణ్య
కశిపుండు రమారమణీ ధవుండు సర్వత్ర వసించునంచు జేలు
వంబుగ బల్కెదవా ముకుందుడీ । చిత్రపు గంబమందున వసిం
పడా కోయని కేలుజూపగా । శాత్రవు లుల్కిదోచె వడి శౌరి
నృసింహ శరీరధారియై ॥చ॥ పరుషసటా పరిభ్రమణ పాటవ
కంపితలోకుఁడైన శ్రీ । నరహరి శైలపక్ష హరణంబొనరించిన
వజ్రధారకున్ । వెరవనియాసుపర్వ రిపుఁడీరుసిభార్గవదుర్ఘనలం
బు నిర్జరులు నుతింపఁజించె నఖప్రకర ప్రబలాసి ధారలన్
చ॥ అనిన వివేకు డిట్లనియె నద్భుతముల్ నృహరి ప్రభావ
ముల్ । ఘనతరదారు సంతతిశిఖావర్గ్యమై నరసింహ చేతనం
దనపతియై శితావహ శితావహియై దగు వైదికంబవింపుగన
మముబ్రోచుగాత దనపుత్రుని నంబిక ప్రోచునై నదిన్ ॥మ॥
పవిధారాతి శయస్ఫురన్నఖ శిఖాభగ్నా సురోరస్థలీప్ర
పదుద్యద్రుధిర ప్రవాహ విలసత్సంధ్యారుచి చ్ఛన్నదిగ్వనం
దీంద్ర విరోధి సైన్యతిమిరాపత్తారి భాస్వద్రుచుండవ సభా
సీలు శ్రీనృసింహుఁడు కరంగాఁ గాన్పిత్రిం జూడగన్ ॥చ॥ పటు
మనఖాగ్రసజ్జ బలభగ్న హిరణ్యాసురూక్షవానవేంద్ర గళి
త రుధిర రక్తజనిత ప్రబలాద్భుత సాంధ్యరాగముల్ । కరకర
సన్నిభంబుల నభంబు దివ్రజ భంజనంబులై । పరగు నృసింహ
మూర్తిని పటుబాహువులాతఁడల బ్రోచుగాక పుత్రున్ ॥వ॥ అ
నినవివేకునితో వ్యవసాయుండిట్లనియె నీవు భక్తిపూర్వకంబు

గానిప్పుడు నృసింహదేవునినుతియించినశ్లోకాష్టక పరంపరల
స్త్వదభినుతార్థ ప్రకరంబులును సుందరపద బంధురంబులు
ను స్వయంవ్యక్తవచన సన్నిభంబులును నిఖిలభవభయ సం
హారకంబులును నగుచు దనరు చున్నవని మఱియు నిట్లని
యె॥మ॥ ప్రణతాపన్న మనోరథప్రదములై ప్రహ్లాద సద్భ
క్తరక్షణ దీక్షాచతురంబులై ప్రళయమేఘస్థూల నాదంబు
లై రణరంగాగతవైరి భీకరములై రాజిల్లు రాత్రించరాగ్ర
ణి సంహర్తృ మహాట్టహాసములు నిర్వాణప్రదంబుల్ సుమీ
మ॥ అమరజ్యేష్ఠునికిన్ హిరణ్యకశిపూద్యన్మంటపస్తంభ
ము గ్రమవృత్తిన్ జనకాంబనైతనర దత్స్తంభంబునంబుట్టి చ
క్రముఖాస్త్రాయుధముల్ కృశింపగ నఖాగ్రశ్రేణి దద్దైత్యు వ
క్షము భేదించిన శ్రీ నృసింహుఁడు స్వభక్తశ్రేణులం బ్రోవు
తన్ ॥చ॥ అనిన వివేకునిం గని తదంగనయిట్లనియెన్ నృసిం
హుఁడా దనుజకులాగ్రగణ్యుని మదంబణఁగించినరీతి మోహ
నిం దునుమునటంచు బల్కిన ప్రబోధముతో వ్యవసాయు
డౌ వివేకునకు ద్రివిక్రమమూర్తి ననఘున్ మహాత్మునిని జూపి
జూపినన్ ॥క॥ ఘనుడు వివేకుండా వామనమూర్తిని జూచి
మ్రొక్కి మహానియగతిన్ వినుతించి తచ్చరిత్రము లనఘ
గతిం బొగడ దలచి యవ్విధంబనియెన్ ॥శా॥ వీడాస్వాతవిరో
చనాత్మజ యశఃశ్రీవర్ధకంబై నభస్స్రోతోదార శిరోవ
తంసము ఖరక్షోభీకరంబై జగత్పీడానాశకమై సుపర్వతటి
నీ తీర్థప్రవాహాష్టకక్రీడాకారణమై చెలంగు భవదంఘ్రిం
గొల్చెదన్ వామనా ॥చ॥ అనిన వివేకునింగని తదంగనయిట్ల
నె వారిజనాథ వామనుదు విరోధులం గెలిచి మానులు మెచ్చ

పక్షాగ్రశక్తిచే ననిమిషవాహినిం బ్రబలమై చరియింపగఁజే
యురీతి మోహాంతి దనుజూడికిఁ గని సమున్నతి బొందఁగ
జేయు పీవొగిఁ ॥వ॥ తదనంతరంబ వ్యవసాయుండవు వివేకు
నిం గనుంగొని యిట్లనియె భృగు రఘు యదువంశ సంభవు
లై దుష్టజన సంహారకులై శిష్టసంరక్షకులై చెలంగుదురీము
వ్వురు రామాభిధానులలో బహుముఖ్య పుణ్యజన సంహార
కుండయ్యు మధ్యమ రాముఁడనేఁ బుణ్యజనోద్ధారకుండ వయ్యె
నిమ్మహానుభావుండు కౌసల్యాగర్భ సంజనితుండై కంచుకిత ప
రాత్పరభావుండై నరరూపంబున విహరించు ॥సీ॥ శైశవంబు
న మునిజన్నంబు రక్షించె బహుదివ్యబాణ సంపద వహించె।
బరిపంథులైన సుబాహుముఖ్యాసురాగ్రేసరులను వేట్కఁ గీ
టణంచె। రాజితమిథిలాపురస్త్రీ విలోచన కువలయంబులను
నుత్సవమొసంగె। మిత్రవంశంబు పవిత్రింబు గావించె గాల
కంఠుని కార్ముకంబు ద్రుంచె జానకిని బెండ్లియాడెను జామదగ్న్యు
బలిమిఁ గట్టిన స్వర్గసోపానములను। హానిగావించె దండ్రివా
క్యము నాదృత। సోదరాకుండ విడిచె రాజ్యంబు మహిని।

సీ॥ దండకాటవి సముత్పన్న భయంబులకు బంగపూమ
రమహీజాతమయ్యె। ఖరదూషణాదిక క్షుప మహీజములకు
దుస్సరచండ వాతూలమయ్యె। సమరదర్శన సముత్పన్నయుక్త
మైథిలీ పరిరంభణమునకు బాత్రుఁడయ్యె। మారీచునకుఁ బితామ
హాపరంపరారంభానమునకు గురుఁడయ్యె। మహిఁ జటా
యువునకు మోక్షమహిమ నొసగె। శబరి దరియింపజేసె
సంసారజలధి బవనసూనుఁ జిగురించె బద్ధ బాంధవ్యమాత్మజునకిం
పుత్రోదభయంబొసంగె ॥ఉ॥ రావణ హృద్భయంకర పరాక్ర

ము సంయుతుఁడై చెలఁగు సుగ్రీవ కపీశ్వరాగ్రజుని గీటణఁగిం
చె విరోధితమ్మునిఁ గ్రొత్త వెలయం బరిగ్రహముఁ జేసి నిజాఖిల
నాయకత్వ ముగ్రీవనలయంబునందు రఘువీరుఁడు తెల్లము చేసె
నేర్పిడిన్ ॥గీ॥ రాముఁడు బలపరిపక్వ సంరక్షకుండు। విపులా
నీతిపర్వతకల్పోరు। నేను నీయంతి తాఁత కారాతటింగిణీ మ
నోవల్లభుఁడు సుత్రామ నుతుఁడు ॥సీ॥ లంకాపురస్థిత పంకజ
లోచనా కంపనాట్యక్రియా కారణుండు। శాతశరాసార చకి
తదశాసన ప్రకటిత బాహావిక్రమబలుండు। కుంభకర్ణాది
రక్షోవీర పర్వతాద్భుత బలదళన దంభోళిధరుఁడు। శక్రజిద్భీ
కర సంగ్రామతత్పర సౌమిత్రి రక్షణోత్సాహపరుఁడు। లోకభీ
కర దశముఖానేకకంఠ। ఖండనోదిత రాక్షసకామినీ విలాప ని
నదప్రమోదితాశాపతీంద్రుఁ। బింబవదనా సమూహ మనోం
బుజుండు ॥ ఉ ॥ ఆరఘురాముఁడిట్టున దశాస్యనిభారము
భూపురంధ్రికిన్। దూరము చేసి ధర్మనిరతుండగు పఙ్క్తిము
ఖానుజన్మునిం గారుణికత్వ మొప్ప దశకంఠుని రాజ్యమునందు
నిల్పి కాంచనరథంబు మీఁద ధరపుత్రియసితోఁ వసియించె వేడు
కన్ ॥మ॥ జలజాప్తాత్మజ ముఖ్యవల్లిగొలువన్ సౌమిత్రి సే
వింప ధాత్రుతులతో మానసవీధులన్ భరత శత్రుఘ్నుల్ ము
దంబంద నివ్ర్తాతారాతి నహానుతాపరుఁడయోధ్యన్ గాపు
రంబున్న వారలకన్ లోచనపర్వదండకు చూడంబోయె సాకే
తమున్ ॥క॥ భవిత్రపాథితుఁడై దాశరథి వశిష్ఠాదిమునులు
సంతోషింపన్। సురలు నుతింప నయోధ్యాపురమేలెన్ ధర్మ
మార్గమున సానుజుఁడై ॥శా॥ సీతాసంయుతుఁడై సమస్త
నృపతుల్ సేవింప నానాజనుల్। ప్రీతింజెంద ననేక వత్సరము

యుర్వీ నేట్కొ బాలించి సాకేత స్థావర జంగమంబులను ము
క్తిం జెందఁగాఁ జేసి లోకాతీతుండు రఘూద్వహుండనఁదగు వి
శ్వాధీశుఁ డాతఁడు బ్రహ్మమే ।క। ఆత్మ దేహవల్లభు। చే విశ్వంబెల్ల సే
ము పింజింతింపం। దేహసనాధిక తమై। భావింపఁబడును దత్వ
బలసహితులకున్ ॥వ॥ అనిన విభీషణుండు ముదంబున నిట్లనియె॥
॥శా॥ పారావార పయోవిశోషణ కళాపారీణ కాలానలో।
దారస్ఫారాల శిఖాభయంకర శరాధారుండు సూనాయుధా
కారుండాశ్రిత రక్షకుండ సుకశిక్షాధాతుకి ధుర్యుఁడా। శ్రీ
రామాఖ్యుఁడు మామకాఘలతలన్ ఛేదించు నెల్లప్పుడున్॥
గీ॥ ధర్మ విగ్రహుఁడైనట్టి దాశరథియ ధర్మపద్ధతి మ
ద్యధి ధరణిలోన। జేరకుండగ జేసి రక్షింపలయునని బలి
తోడ సుమతి యిట్లనియె బ్రీతి ॥గీ॥ సేతుసంస్థాపనము చేసి చె
లగు రామచంద్రుని తెరంగునను నీవు జనులు పొగడ। ధర్మసం
స్థాపనము చేసి తనరుమలిన। చరణి కో వ్యవసాయుడిట్లనియె
బ్రీతి ॥క॥ చూడుము వివేకపుష్టిని। నాడే నందాదులెల్ల నారా
యణుడీ। ప్రోడయని నిశ్చయించిరి। వాడిమగంటిమిగట్టి వ
సుదేవసుతున్ ।క। ఈ వసుదేవకుమారుడు। కేవలమనుజుండు
గాడు గీతోపనిష। ద్భావాచార్యుడు మునిజన। సేవిత పాదా
బ్జుడైన శ్రీధరుడు సుమీ ॥ఉ॥ ఘోరసటాటభార మిలశం
బొలగించె వసించె గంసునాభీర సరోజలోచనల బ్రీతిసరించె
జయించె భూసుతుం। దోరముగా మహిం గురుసుతున్ బ్రతి
కించె గిరీటికాజిలో। సారథియయ్యె యాదవుల నయ్యనవేలె
నితండుదారుడై ॥వ॥ పూతనాశకటాసుర యమళార్జునకే
శి ప్రలంబ ధేనుకాసుర కాళియ కువలయాపీడ చాణూర

ముష్టికాది దుష్టదనుజ మర్దనుండగు గోపాల దేవుండాశ్రిత
సంరక్షణార్థంబు గోవర్ధనాచలంబు కరాగ్రంబున నెత్తెనని
న వ్యవసాయుం గనుంగొని సుశ్లోకుండగు వివేకుండిట్లనియె
వేదశిఖామృగ్యమాణ చరిత్రుండును యమళార్జున సంభ
ర్శిత బాలక్రీడా విలాసుండును । యమునాతీర చరదాభీర భా
మినీ సమాక్రాంత యౌవన ధనుండునునగు నందనందను
ను నమస్కరించి యతని పాద పల్లవంబులు హృదయాబ్జంబు
న నిలిపెదననిన వ్యవసాయుండిట్లనియె । సురుచిరాభీరవధూ
సంగీతరవంబును గోపాలబాలహస్త తాళనినాదంబును । న
టదర్భక వేషధర పూతనాసంహారిక చరణనూపురసింజా
మేడిత వంశనాళ నినదంబును । కర్ణరసాయనంబు గావిం
పుచున్నవియని మరియునిట్లనియె ౹క౹ కరినగరీ వరవాస
తి కారణములే ప్రబలప్రలంబ సంహరణ సమర్థకములే సు
రనుతాతిశయంబులు గోపికామనోహరములు నందనందనస
మగ్రచరిత్ర సక్షంబులై మహింబరగు హరిప్రభావములు భం
గశుభంబు లొసంగు గావుత ౹క౹ అనిన వివేకునితో నిట్లనె
సుమతి ధరిత్రీ భారమణంచిన యదువీరునిగతి సంసార భరంబు
నఘా నీవణగఁ జేయుమనుచుఁ బ్రీతిన్ ౹క॥ అతరువాత వివేకు
డు। ప్రీతింగౌశికిస్వాయంభువ బీతాంబరులో। కాతీతుఁ హరిఁగనగో
ని। చేతోగతినిట్లు వినుతిజేసె వినతుండై ౹సీ౹ విష్ణుయశోనా
మ విప్రునికుదయించి కలికథా కాలుష్యములనడంచి । సక
లమ్లేచ్ఛగణముల సంహారమొనరించి భూభారమెల్లను బాలియ
జేసి । తర్కింపగాభావి దశమావతారమై కలికనామంబున జె
లగునితడు । పాణిపద్మాంచత్కృపాణ ధారాధర ధారాజలం

బుల ధరణియందు। గృతయుగోచిత ధర్మ సంతతుల నెల్ల నంకురింపగ జేయు నిరంకుశముగ। నీమహాత్మ్యముమది భజియించునట్టి। మనుజులకుముక్తి కరతలామలకమనఘ ౺౪౫॥ అనిన వ్యవసాయుండు వివేకునితో నిట్లనియె భూతవర్తమాన భవిష్యద్భగవదవతార దశకంబు గానంబడియె। నేతదవతార సమగ్రాతిశయ ప్రభావంబులు వర్ణింప నిగమాంతంబులు నివర్తిత వ్యాపారంబులయ్యె నన్యులకుశక్యంబే యిచ్ఛాకల్పిత మహామత్స్యస్వరూప క్రీడాకచ్ఛప యజ్ఞవరాహరూప మహానరసింహ రమ్యోహామన భృగువంశ పవిత్ర కరుణాకాకుత్స్థ నీలాంబర గోపికామనోహర కలికి స్వరూపయని ప్రత్యహంబు గీర్తించు జనులకు సకలపుణ్యంబులు సంభవించు నింకొకటి విన్నవించెద నాకర్ణింపుమని మరియు నిట్లనియె॥

క॥ తలపగనీయవతారం। బులలో నతిశీఘ్రముగను బురుషులకుమహా। ఫలదంబెయ్యది తెలుపగ। వలెననినవివేకుడనియె వ్యవసాయునితో ॥౪౬ మదికింపగు నవతారము। వదలక సేవించునట్టివానికి బహుసం। పదలు లభించును వినుమీ। పదియవతారములు శీఘ్రఫలదములనఘా॥ గీ॥ శ్రుతిశిఖా వాక్ప్రమాణనిశ్చితములైన। యీశ్వరుని రూపములలోన నెద్దియైన సజ్జనులు పూర్వజన్మవాసనల కనుగుణంబుగ భజంతురదియె నిర్ణయమునుమిగా ॥గీ॥ శిల్పమెల్లను వేట్కజూచితిమి శిల్పకారుడైతనరారు సంస్కారునకును। బారితోషిక మిప్పించు భూరిమహిమ। ననిన సేనావిభుండు దానట్లోనర్చె ॥గీ॥ అనఘుడైన వివేకుడా వెనుకసుమతి। జూచియిప్పుడె వైరుల సాంప్రణంగ। జేయగావలెనంచు సవింపుచునుసు। సైన్యుడై వేట్క

కోడ నిష్కళంకుడయ్యె ॥శా॥ పారావార గభీర భీగహిత ధ్యవ్యధ్యానన వ్యూహాసం । హారాహార కిరీటముఖ్య మణిభూషాధార ధారాధరో । దారశ్యామల దేహకాంతి దళితాంతర్వాణి సందోహాసం । సారాసారసగర్భ వధిగత సదాచారారమావల్లభా ॥క॥ ధారాధర నీలాంగప । యోరాశి సుతాసముజ్జ్వల రోభవరా । శ్రీరాంకిత వక్షస్థల । నారాయణ వాసుదేవ నారదనినుతా ॥ మాలిని ॥ కరివరదముకుందా ఖండితారాతిబృందా । సురనుత ముచికుంద స్తుత్య సత్కీర్తికుందా । సరవినుతసమస్తానందసందోహకందా । మురహర పరమాత్మామోదితాభీరనందా ॥ గద్య ॥ ఇది శ్రీ వేణుగోపాల కరుణాకటాక్ష వీక్షణ పరిలబ్ధ సకలసామ్రాజ్య విరాజమాన రావు వంశ కలశ పారావార పరిపూర్ణ చంద్రసమాన నిఖిలశాస్త్ర వాసనాసముదిత విజ్ఞాన శ్రీ మన్మహా రాజ రాజశ్రీ వేంకట రంగారాయ నరేంద్ర పుత్ర రాయ రాహుద్వేగ భుజంగ సర్వజ్ఞాది మహాబిరుదాధేయ సమర విదళితా మిత్ర రాజాధిరాజ మహారాజ రాజతేజోనిధి మహారాజశ్రీ రాయడప్ప రంగారాయ నామధేయ ప్రణీతంబైన సంకల్ప సూర్యోదయంబను వేదాంత నాటకంబునందు శుభాశ్రయసంధారణంబను సప్తమాశ్వాసము.

సంకల్ప సూర్యోదయము.

శ్రీకంఠాంబుజసంభవ। పాకారాతిప్రముఖ సుపర్వనుతగు
ణా। నీకపయోరాశిశయనా। శ్రీకౌస్తుభరత్నసహిత జగదీశహ
రీ। అవధరింపుము ౪క॥ ఆతర్వాతనుగర్వా। న్వితుండై వచ్చె
సభనివేశుడు నాతో। భూతలమున సముడెవ్వడు। ప్రీతిన్మోహా
నకు గూడబెట్టెదు ధనముల్॥ మ॥ భువిసప్తవ్యసనంబులన్ ల
రాల జొన్పునన్ద్రప్తాపంబువి। ఘ్నవిధుల్ గూడిన బట్టెనట్టిపని
నెన్నన్ మానుకోనీయని। దరిపికాసక్తిసమస్తదుఃఖముల నా
ద్యంబంచు వాదించుమా। నవ్వై నంద్యాజియింపనేను దమలో
నన్ విశ్రాంతినైయుండుటన్ ౪గి౪ మోహునకుముఖ్యమంత్రినై
సాహసమున। మామకభార్యయగులోభ నామధేయ। జనని
లోమామకీన సాహాయ్యమునను। భువనముల నెల్లగెల్చు న
ద్భుతముగా ౫౪ గీ॥ నేను లోభునకనుజుడ సిరసింప। దోడనె
మోహునివిభవంబు కడగియూవి। వేకుడధ్యాత్మవిద్యభావిం
పు మనుచు। బురుషునకు సంతతంబు దెల్పును ముదమున॥
క॥ ఇలనుమతాంతరములదు। బలవృత్తి వివేకుడెరుపర
నబురుషుం। డెలమిని గామక్రోధా। దులబారగ ద్రోలి ముక్తి
త్రోవమెలంగున్ ౧క॥ పురుషుడు నియమస్థానము। పరికించె
ను ధారణావిభవము గ్రహించెన్। గురుతరవృత్తిన్ యోగి
శ్వరుడై వహించె। దమము శమమును దయయున్ ॥క॥ కా
మక్రోధాదులను। గ్రామంబున। వ్యర్థటికలచే జగమున్

ప్రేమన్ జయించినోత । ద్ధ్యములచే నిపుడు గెల్వబడి రబ్రహ్మ
ణుఁడ ॥క॥ అనినం దెరలోఁ బలికిం । జను దెంచి తదీయభర్తృసతి
యగుదుర్వా । సనయిట్లనె బతివ్రతసి। వన్నృతము బలికితివి వి
జితుఁడా కామాదుల్ ॥క॥ కామప్రముఖులు మహిని మహా
మోహాలుని కార్యదక్షులటువంటిసమ। గ్రామాక్ష్యలోడుదు
రెనా। గీమణులకు దగునె యన్నృతవృత్తి, వచింపన్ ॥గీ॥ అని
న యభినివేశ హాగ్రహంబుననన్న । సత్యవాదియనుచు శంకలే
క। పలుకుచున్న యుట్టి బానిసరండ పే। రెవ్వరోయటంచు నా
ప్వానాడ ॥వ॥ అనిపలికిన యభినివేశుని చెంతకు దుర్వాసన
చేరంజని జఠరాగ్నిసాక్షిగా దావకకరగ్రహణంబొనరించి భ
వదితర పరాఙ్ముఖనగునన్న సువాసినియని వచియించితి విది
యసత్యవాదిత్వంబు గాదా యనిన నభినివేశుండకాంతతో
నిట్లనియె మదీయ వచనంబన్నృతంబని దూరంబుననుండి పలు
కుటవలన నీవని గ్రహింపంజాలక యెవ్వతోయని కోపంబున
వాక్పారుష్యంబు గావించితి నీవు బహుదినంబులనుండి దుర్మ
తిసేవగావింపుచు లోకవ్యవహారంబెరంగక నన్ననృతపరాయ
ణునిగా నాలోచించితి వివేకుని సామర్థ్యంబున గాముడు
జుగుప్సచేతను గ్రోధుండు క్షమవలనను లోభుండు తృష్ణవల
నను నహంకారుం డాత్మవిద్యవలనను జయింపంబడిరీ ప్రకా
రంబు నీవెరుంగక నన్నాక్షేపించితివనిన దుర్వాసన యిట్లని
యెను జుగుప్సాదులు కామప్రముఖుల జయింపందలంచి తత్ప్ర
యత్నంబులొనర్చుట దీపంబులార్చుటకు శలభంబులు
ప్రయత్నంబు సేయు చందంబునంగానంబడు దీపంబు చం
దంబున గామప్రముఖు లలరారుచురు శలభంబుల చందంబున

జుగుప్సాదులు నశియింతురనిన నభినివేశుండిట్లనియె వనితా సందేహాస్పదంబులైన కార్యంబు లీతెరంగున జరుగునని నిర్ణయింప నెవ్వనికైనను శక్యంబె యొకానొక సమయంబుల శలభ పాతంబులవలన దీపంబులు నశింపవేయనిన దుర్వాసనయిట్లనియె। భవదీయ వచనంబు లూహించిన మహామోహప్రముఖులకు వినాశంబును వివేకప్రముఖులకు విజయంబును సంభవించునని తోచుచున్నయది। భవదీయ జీవనంబునకు హానిరాకుండ వేరొకయుపాయంబు చింతింపవే యనిన నభినివేశుండిట్లనియె। సకలవిషయభోగ సంపూరితంబైన మహామోహుని మందిరంబు పరిత్యజించి వివేకుని చెంతకరిగి మోక్షేచ్ఛా పురస్సరంబుగా నతనినాశ్రయించి సమాధ్యభినివేశ నామంబున జిరకాలంబు జీవించెద నీవును బూర్వస్థితదుర్వర్ణంబు పరిత్యజించి సుసాంగత్యంబున సువాసనాభిధానవైనన్నొడబాయక యుండుదువనిన నక్కాంత సంతసించి బహువిధంబుల భర్తనభినుతులు చేసె దత్సమయంబున దివ్యాంతరిక్షభౌమంబులగు మహోత్పాతంబులు పొడమిన గమ్మర భార్యతో నభినివేశుండిట్లనియె ప్రియ। గ్రద్దలు తోరణంబులదగ వసియింపదొడంగె వాత్యలా। పద్దశ గేతనాగ్రపటంబులకుంగలుగంగ జేసె దివ్యధ్వనవహ్ని ధూమములు పద్దశ మేఘములంకురించెనో। ముద్దియ కాలకింకరులు మొత్తముల విహరింతురుగత॥ సీ॥ విను నారదుండు నివృత్తిధర్మముఖ్యుని సకలలోకములందు సంచరించు। దుంబురుండీనారదుండు వివేకున శాంతరంగికుల మర్యావతంసు। లజలలోకంబులకహితుడైనట్టి నారదుడిప్పుడీనగరమున ప్రజ్ఞ। శోకచందమున పె

ట్టనుప్రవేశించెను కలహామాతనికి భక్ష్యంబునుమ్ము । విప్ర
లు భకవస్యుడై వీరుడీప్రపంచమందున దనకించెజరుడు లేడ
నంచు దుశ్శీలయంబున సంచరించు । మోహుడల్లాటమదికి
సందేహమగును ॥ గీ ॥ దైవవశమునగార్యముల్ ధరణిజర్గు
గు । మోహునిజయాపజయములే నూహసేయు । చందమున
నెట్లుజరుగు బూర్ణేందువదన । యనుచుసతిదాను జంతినున
వసరమున ॥ సీ ॥ గోడుగులుగగనంబు గడవనెత్తుడుచలి
యింపజేయుడుచామరములు । కాహళాదులువేడుకను మొర
యింపుడు జరిపింపుడోగిని నిస్సాణతతులు । తరిమిసేయుడువే
త్రధరులు బరాబరుల్ పూనుడాయుధముల బోటుదొరలు।
స్థాపింపుడెలమి భాస్వత్కేతనంబులు నడిపింపుడు రథాశ్వనా
గములను । సాహసస్ఫూర్తిశోభిల్ల మోహుడఖిల । సైన్య
ములతో వివేకునిసంగరమున । నోటుపరచుటకే తెంచుచున్న
వాడ । టంచునేపథ్యమునను వాక్యములువ్రెడమె ॥ వ ॥ త
ద్వాక్యంబులాకర్ణించి యభినివేశుండు దుర్వాసనతో నిట్ల
నియె । మహామోహుండు వివేకునితో సంగ్రామంబుసేయ
నేతెంచుచున్న వాడిద్దినసంబున జగంబునందు వివేకుండైన
ను మోహుండైననిరువురిలోనొక్కండు సపరివారంబుగా న
శియించనట్లగుట విషయ భోగభాండాగార పరాఙ్ముఖులును
నిర్ముక్తసంసారులునగు శమదమాదులు రయమ్మునరాకుండ
మార్గమధ్యంబున గాలాయు సకంటకంబులు స్థాపింపవల
యునని భార్యతోసలెండు నిష్క్రాంతుండయ్యె దదనంతరం
బు ॥ క ॥ అతిరయమున మోహుండు దుర్మతివారదసహితు
డై సమగ్రస్ఫూర్తిన్ । శ్రుతులలరవచ్చి యాశత । ధృతి తన

యుంజూచి ప్రతినిట్లనిపలికెఁ ॥ చ ॥ అజతనయుండవై దిగధి
పార్చితపాద సరోరుహుండవై । సుజననుతుండవై స్ఫటిక శు
భ్రశరీరుడవై సమస్తలో।కజన విచిత్రచరిత వంబు క్రాలునినుం
గనుగొంటినీపదా।ంబుజ యుగళాంకితంబులయి పొల్పుల రారె
మదీయగేహముల్ ॥ క ॥ మానిశిఖామణిమన్నా।యానగరం
బెల్లదావ కాగమనముచే। బూనె బవిత్రతయునినం। దానిట్లన
నారదుండు తన్మోహునితో ॥ గీ ॥ వినుమహామోహతావక
వీర్య శౌర్య। స్థైర్య గాంభీర్య వైభవౌదార్యముఖ్య। భాగ్య
ములుజూచి సంతోషపడితిననిన। మోహుడద్భుతా దులొస
గెనత్తునివరునకు ॥ వ ॥ మోహునింగనుంగొని నారదుండి
ట్లనియె దులశీవన వాసినియగు ద్వాదశిని బూజించుపర్యంతం
బు నాచేతనుపవాసవ్రతంబంగీకరింపంబడియె । నట్లగుట భవ
దపేక్షితంబగు పూజాద్రవ్యంబుగై కొననని మోహుండాశ్చర్య
సముద్రమగ్నమానసుండై సంతసించినారదునకిట్లనియె॥

॥ చ ॥ లలితమృదులాస్య సంయుతవిలాసము సీగితిక్రవిశంచి
కుం। జులరవసంయుతంబు గుణశోభితయొన్న గనీశరీతము।జ్వల
తరచంద్రికావిమలవై భవముల్ వహియించుభోగముల్। కలు
ములుగల్గు నీచరణకంజములచర్చన సేయువారికిన్ ॥ మ ॥ జ
డుడీ మోహుడువైపరీత్యములు విశ్వంబందుబుట్టించు దాన
దుపం డెప్పుడు ధర్మమార్గమున నన్యాయస్ప్రుహాంద్రిష్ఠు
రుం। జెడుశీఘ్రంబున వీడటంచు మదిలో జింతించి నవ్వా
త్మలో। బొడమన్మోహునితోడ నిట్లనియె శుభ్యాల్ సంగసం
బందగన్ ॥ గీ ॥ తామరాకురీతి దనరు నిలిప్తుడై । పుణ్యపు
రుష్టి పురుషపుంగవునకు। సకలభోగములను సంభవింపగ జేసె

తనఘనిన్ను బొగడనజుని వశమె ॥ మ ॥ చకితారాతిశిరో
మణి స్ఫురిత భాస్వత్పాదపీఠంబుతో। సకలోగ్రారి మదేభ
దంత రచనాంచత్పార్శ్వ భాగంబుతో । బ్రికటస్ఫూర్తిఁ జె
లంగుచుండును భవద్భద్రాసనంబుర్వదా। వకసన్నాహజభీతి
జెందుదురు దేవతోమమధ్యల్ మదిన్ ॥ ఉ ॥ ఆసమయం
బునందు బ్రతిహారియొకండరుదెంచి మ్రొక్కి మో। హో సుమ
తీశ చాకు డొకడాగతుడయ్యె నటంచు బల్కు బుద్ధ్యాసనసంద
నానుమతినాతని దోట్కొని రమ్మటంచు భ్రూభాసిత సంజ్ఞ
చే వెలియ ల్కిన నట్లొనరించె వేడుకఁ ॥ గీ ॥ ఆవివేకు
ని మాత మోహాంతికమున । రాహుసన్నిధి నున్నట్టి రాత్రిక
రుని। చందమునను న్న కలహాభోజనునిజూచి వందనము జేసె
వినయపూర్వకముగాఁగ ॥ చ ॥ సురముని మోహభూ
పతిని జూచి ముదంబున నిట్లనెన్ శరస్ఫురణ జెలంగ జంఘి
కలబూనిన ఘంటల నాదముల్ దిగంతరముల బర్వహయాళిప
వృదండ చలింప శ్రీమాంబవుల్ కళేబరమున సంచరింపగ
శుభస్థితి వచ్చెనితండు చూడుమీ ॥ వ ॥ వినుముగాతదం
డ్యుండు గాడుగావున బహుమాన పురస్సరంబుగా సంభా
షింపవలయుననిన మోహుండట్లసేయుదు ననినాసు దత్సమ
యంబున దూత మోహుని సమీపంబున కేతెంచి మామ
క విభుండగు వివేకుండు తమ పేర లిఖయించిన లిఖిత ఋచి
త్రగింపవలయునని వివేక కరలిఖిత భూర్జపత్రంబుచేతి కం
దిచ్చిన మోహుండు దానింగని యుష్మద్దేశ లిపిపరిచయంబ
స్మదీయు లెరుంగరల్లగుట నేతద్భూర్జ పత్రలిఖితాక్షరం
బులు నీవుపఠియింపవలయుననిన నారదుముఖంబు గనుంగొని

తదను మతంబున నఖాగ్రవిదళిత లాక్షారామునగ్రీఇుండె యి
ట్లని పఠించె స్వస్తి శ్రీశ్వేత ద్వీపమంటప నివాసుండగు వి
వేకమహీమండల నాయకుండుమహామోహునకు వ్రాయిం
చిన సమాచారంబు బహుజనాపకారణంబగు ఖండనంబు
నీచులగువారలు గోరుదురు సజ్జనులగువారు సంధికార్యంబవ
లంబింప గోరుదురట్లగుటఁ గృతయుగంబె తెంచు పర్యంతంబు
దక్షిణ భూములుమాకొసంగవలయు దక్షిణదేశాధికారం
బులునే తద్దక్షిణ భూములనుద్భవించిన స్థావరతిర్యగ్జంతుసం
బంధంబగు నధికారంబు భవదధీనంబు గావించెదమీ ప్రకారం
బునకునీవుసమ్మతించిన నుభయకులంబులకు హానిసంభవింపదు
స్వాతంత్ర్యంబని తథ్యంబని సకలలోకులెరుంగుదురు నీమనంబు
న సంశయింపకు మేతత్ప్రకారంబు కృతయుగారంభ పర్యం
తంబు జరుపుద మట్లగుట సందేహింపక సంధికార్యంబు న
కు సమ్మతింపవలయునని దూతపఠియించిన విని కోపోద్దీపిత
మానసుండగుమహామోహుండిట్లనియె ॥ క ॥ దురమునకు
న్నీ చాత్ముఁడు । గోరుకట సామంబుసేయ జూతురటమహా । పురు
షులు వింటివెనారద । విరసములైనట్టి యావివేకునిమా
టల్ ॥ గీ ॥ శక్తిలేనట్టి వారెల్ల సామవచన । రచనజీవించెద
రుపరాక్రమసమేతు । లైనభూవల్లభులు సమగ్రాహవమున ।
వైరులనుగెల్చెదరుసంశివారికేల ॥ క ॥ భువినినిరాటంకసామ్రాభ
వమున దగు మాకుదాను భాగ్యమొసగుటల్ । దరిద్రుణంబు
కుబేరునకు । రవికిందేజంబొసంగు రహిదోచు జుమీ ॥
మ ॥ అనినన్నారదుడాత్మలోపలను మోహాహంకృతికా
శ్చర్యపడె। తనకాహారము సంభవించునిదితథ్యంబంచు జింతిం

చి మో॥ హరునింగని యిట్లనె దావకీన విభవప్రాద్యోగంబు వీ
క్షింపని। న్నని లో నెవ్వఁడు గెల్వఁజాలఁడని నాయాత్మం దలంతుం జు
మీ ॥ చ ॥ తడయక నీవు కన్నొసమగదల్చిన లోకములెల్ల భీ
తితో। గడగడలాడుచున్ వడకగాదొడగుం భవదాజ్ఞ ధాత్రి
లో। గడవగలేరు సంస్మృతిసుఖంబులు గోరెడువారు వేట్కనీ
యడుగులమీఁద మోపెదర జూచి సురల్ నిజమౌళిరత్నముల్
గీ ॥ ముక్తిబీజములను మొలవంగనీయవు। ధైర్యమం
దరుఁడవు శౌర్యనిధివి। సంధి సేయనీకుజను నెయన్యునితోడ। సం
పుతోఁ బరాక్రమింప వలయు ॥ చ ॥ ఎలమి నిభర్తతోడ
నపుడిట్లనె దుమర్తి నీము కోరథం। బలవడ సంధి సేయుదానను
హాంకృతి మానసవివేక నీవు నా। నిలయము చేర రమ్మనుచు నే
ర్పుల రంబిలిపించి శృంఖళం। బులు దగిలించి యెమ్యెడకు బోవగనీ
యనెమీ శుభంబగున్ ॥ మ ॥ అనినందుమర్తితోడని
ట్లని యెసాహంకారుఁడై మోహుఁడంగన యుష్మద్వచ నపరిశ్రా
మునదృక్షు ద్వేషులంజేయవ। చ్చును గాకల్పుల కింతయేల వి
లసచ్ఛ్వాచ్యగరిమం బైన మే। దినినేవారికొసంగ సంగరధరిత్రిం
గూల్తు విద్వేషులం ॥ గీ ॥ సకలశ్రమలు గెల్చిన శౌర్య
శాలి। మోహుఁడపరిమితైశ్వర్యగేహుఁడనుచు। మదినిగానక
నన్ను సామాన్యునిగద। లంచి వంతిష్మటంచు బల్కంగ దగునె
మ ॥ కలహాహారుడనై సనాతపము పక్వంబయ్యె మోహుం
డు ని। శ్చలుఁడై పట్టిన పట్టు మానడనుచున్ సాంతంబునం భీరి
తి జె। న్నలరందుమర్తి జూచి నారదుఁడు పతాంతొ త్యాక్షురా
ధరంబు ఫీనుల జొన్నఁ దగునన్న దూతచది వేం నోరెత్తి తా
నీగలిం ॥ క ॥ ఈసమయంబున సంధి। వ్యాసంగము జరుగకున

వస్త్రముసమర। హారిసంగికులగుయమనియమా। సనముఖభ
టులతో మహాజియొనర్చెఁ ॥శా॥ కాముక్ గోధుని లో
భునిందును ముదుఁర ఖండింతు దంభుఁ బల। స్తోమాన్వీతముగా
వధింతుగుహానా సూయాభిమానాదులఁ।భూమిఁ గెల్చెదనీ
చమూపతుల నంభోజాక్షు కారుణ్యా వీ।క్షామాహాత్మ్యమునం
గలింగృతయుగోత్కర్షంబుగావించెదఁ ॥క॥ అని దూత
సదువ మోహుడు। విని నిజభృత్యులను జూచి వీని వధింపుం।డని
పల్కినవిని నారదుం।డను చితమికార్యమని తదాగ్రహాముడి
పెన్ ॥గీ॥ మోహుడిట్లనెంజమూపతులనుజూచి। వీనిబట్ట
ణంబు వెడలగొట్టు।డనిన దూతమంహాసమ్ము జేసి నే।పథ్యస
రణిజనియె బ్రజలు వొగడ ॥క॥ కోపోద్దీపిత మానసు।డై పె
టపెట పండ్లు కొరికి యప్పుడు మోహాత్మో।పతివివేక దూతా
లాపములు మనంబులో దలచియిట్లనియెఁ ॥మ॥ చెడెబ్ర
హ్మాండమునిండియుండిన యశఃశ్రీవైభవంబీయెడం। జెడె శ
క్రాదిసుపర్వులెల్ల గడిమిఁ సేవించుపాదాబ్జముల్। చెడె దో
ర్దండయుగప్రతాపము సభాసీమఁ వివేకుండు పే।ర్మిముడితో
బంపిన దూతపలుక వచనంబుల్ వినులఁ సోకటఁ ॥వ॥
అని ముహూర్త మాత్రంబు చింతింపుచు దుర్మతింజూచి
మోహుండిట్లనియె। వివేకప్రతాప్యమానుండగు మజ్జనకుం
డు దుఃఖితుండగుననుచు జింతించెద గతజలసేతుబంధనంబు
గావించువాని చందంబున గజస్నానంబు గావించువాని తెరం
గున। గణికా పరిణామోత్సుకుని విధంబున విహారించు వివేకు
మాయలంబడి కులపతియగు పురుషుండుభయ సుఖంబులకు
బాహ్యుండగునో యని విచారించెదననిన నారదుండిట్లనియె

బురుషుండు భవదనుమతంబున వర్తించుగాని వేరొకచోఁ జం
దబున విహరింపండనిన మోహుండిట్లనియె మహాత్మా వివే
కుండు పురుషునకశేషభోగనిర్మూలనంబు గావింప నూహిం
చెననిపల్కి వివేకునాత్మనుద్దేశించి దురాచార,విశ్వ విద్వేష,
మూఢస్వభావ, నన్నెరుంగవా యనుచు నిట్లనియె ॥శా॥ రా
జీవాసను డాదిగాఁగ దృణపర్యంతంబు నాయాజ్ఞ వి|భ్రాజత్స్ఫూ
ర్తిం జరించు వేదవచనార్థ(ప్రోద్భవాచార పా|థోజాతంబుల
దంతిచందమున ద్రోస్తో బెల్లగింతుఁ గుమా|(గ్రాజిన్ నిన్ను వధిం
పజాలనె వివేక లోక విచ్ఛేదకా ॥వ॥ అనినన్మోహునిజూచి
దేవమునియాహ్లాదంబుతో నిట్లనెన్|వినుత (ప్రాభవసంయుతుం
డవగుచున్ విశ్వంబులో వెల్గు నిన్ననఘా నెమ్మదిలో నెరుంగని జ
నుండంభోజ గర్భాండ|సీమను గానంబడ డెన్నఁ గాదర మె నీ
మాహాత్మ్య మెవ్వారికిన్ ॥వ॥ అనిన మోహుండిట్లనియె ॥చ॥
శతమఖుసన్నిధిన్ స్వపరసంజ్ఞ విభేద మెరుంగలేక నే । నతనుర
ణంబు సేయుసమయంబున జంభ రుని విధుంతు ద। (ప్రతినిధినై
మహో(గ్రగతి బట్టిరథంబున గట్టిపెట్టితిన్ । శతధృతి పుత్ర మా
మక భుజదర్పయవి(క్రమ మెన్న శక్యమే ॥వ॥ అనిన నారదుండం
తర్గతంబున నీమోహుండున్మత్తా(గేసరుండని యూహించి
మఱియుమనంబున నిట్లనివితర్కించె ॥సీ॥ కోతికంబళిగప్పకో
నిసభగీతంబు పాడుచున్నదియని పలికినట్లు ।పరమ దరి(దుంను
బంధువులకునిచ్చు బహువిత్తములటంచు బలికినట్లు । పంగుం
డు గడియలోపల లంఘనము సేయు జలరాశిననుచును బ
లికినట్లు। వీణావినాదముల్ వినిసంతసింతురు బధిరులటంచును
లికినట్లు। మోహుడనుచిత వాక్యముల్ సాహసమున। బలు

కజొచ్చెను సంభవింపదు వివేక। విభునితో సంధికార్యంబు వీనికనుమ। తంబుగా బ్బల్లవలె విరోధంబుతగదు ॥వ॥ నారదుండివ్విధంబున నాలోచించి మహా మోహునితో నిట్లనియె ॥మ॥ అరవిందాప్తుఁడు పశ్చిమాంబుధికి సంధ్యావంగనాథఱంబు సత్వరవృత్తిం జనురీతి నస్తగిరి చెంతన్ జేరె గాలోచితా। సురకార్యంబులొనర్ప బోదుమని సంగ్రామాశనుం డేగినఁ। బరిరంభంబొనరించె మోహుఁడు నిజప్రాణేశ్వరిన్ వేడుకఁ ॥గీ॥ మోహుఁడీరీతి నవ్వేళ ముదముతోడ। నంకపాళిసుఖంబు దాననుభవించి। మంజులంబగు మోము చుంబనము జేసి। వనజముఖితోడ నప్పుడిట్లనుచుబలికె ॥మ॥ ధరణింగుంకుమ మిన్నుజల్లుగతి సంధ్యారాగమొప్పారె దిక్తరుణుల్ కాటుకవెట్టికొన్నగతి జీకట్లంకురించెఁ నభంబుర మేశాంఘ్రియుటంచు గుండకుసుమంబుల్ దేవతల్ పూజజే। సిరనందాగకో లొప్పె గంతుని జయశ్రీ పెళ్ళియాడుందమిఁ ॥గీ॥ తరుణి సంసార సౌఖ్యనిదాన భూతమైన కందర్ప కేళీ సమగ్రభోగ విభవసూచన గావించు విధముదోప। నరుణరుచితోడ దనరారె నవసంధ్య ॥మ॥ రవిదీప్తుల్ గిరులెక్కె తత్క్షణమె దూరంబయ్యె దృగ్వ్యాధికిం। జెనిసోకెఁ మిగులం దృతీయ సవనాశ్రీ నాగమాగావ ముత్సవముల్ వత్సలు జెంద నీడముల చెంతంజేరె బకసుల్ తమిప్రవితానంబు పఁ గారి కంఠరుచులన్ రాజిల్లె దిక్సీమలన్ ॥మ॥ తరుశీచీకట్లు లంబుసీమలను గాదంబంబులయ్యెన్ మహాంబరసీమం జలదంబులయ్యె గరులై భాసిల్లె శైలంబులఁ। సరసీజంబులు దోటులయ్యె నికుంజంచ చ్ఛిరోజంబులై। పరగెఁ నీకచవీథిపై గువలయప్రాపీర్యముల్ చూ

పెఱ్ఱె ॥మ॥ అనిశందుర్మతి భర్తకిట్లనె వివేకాదుల్ సమ
గ్రాహవంబునకే తెంతురటంచు నీవెరిగి సంభోగాహ్వ వా
క్యంబులిం। పునభాషింతువు ధైర్య శౌర్య విభవంబుల్ నీయ
ధీనంబులై। తనరుణ నిన్నునుతింప శక్యమెయనందానిల్లనెం
బత్నితోన్ ॥ చ॥ నిరుపమ శౌర్యసన్నుతుడనేను జమూపతు
లగ్రగణ్యులం। బరమయినం బగిల్చెదరు మామకసైనికులాజి
లోపలం। దరశివి వేళ నీరనిధిదాటుట కంగజతంత్రదక్షులై। ప
రగినవారితో మరుని బ్రార్థన సేయుట సేకువైతగుణ ॥ గీ॥
అన్యదేవార్చనము సేయుటనుచితంబు। కలహాసీమ వివేకుని
గెలుచుటకును। గామతంత్రాధిదేవత్వై మెలంగు। నిన్నుశర
ణంబు వేడెద నీరజాక్షి ॥ గీ॥ కేళిసదనంబులో నిన్నులోలన
యున। కూడిసుఖనిద్రనొంది వేకువవివేక। విజయమున కేగెద
నటంచు స్వజనులలర। గాంతతో నప్పుడతడు నిష్క్రాంతుడ
య్యె ॥ క॥ ఆరాత్రి చనినవేకువ। నారదతుంబురులు ముదము
నన్ వీణెలుజె। న్నారగమోడ్రియింపుచుబ్రం। ద్వారకమార్గ
మునవచ్చి దర్శించిరినుణ ॥ వ॥ బాలసూర్యదర్శనానంతరంబు
న నారదుండు తుంబురునింజూచి యిట్లనియె త్రిలోక కంట
కుండగు మోహుని నిర్జించుటకు వివేకుండేతెంచుచున్నవా
డు వివేకుని విజయంబు వీక్షించుటకై వివస్వంతుండు విచ్చే
సెనని తోచుచున్నయది వినుమని మఱియునిట్లనియె॥చ॥ ఉ
దయగిరీంద్రకూటమునసుత్పలముల్ ముకుళింపజీకటుల్। బె
దరి బిలంబులంజొరగ బుద్ధ్యాచరస్థిర భేదశక్తిసొం। పొదవమ
నుష్యకోటికి సమున్నతిగల్గగ వేదమూర్తినై। ముదమునసా
క్ష తేజము సముద్భవమయ్యెను గన్గొనందగున్ ॥ తుంబు

రుండు సంతసించి నారదునితో నిట్లనియె॥ శా॥ ప్రాచీనాచల తుంగశృంగ నికటప్రక్రీడ ద్దేంద్రదేహశుం। డాచార్యర్యజ ధాతు ధూళి నిభముల్ నానాదిగంతస్థితా। నీచ ధ్వాంత తమాలవృక్షపటలీ నిర్మూలనోద్యుక్తముల్। ప్రాచుర్యంబున బాలభాను కిరణవ్రాతంబులొప్పారె దివిన్॥ వ॥ అనిన విని నారదుండు వివేకు విభవంబు వృద్ధిబొందంగలదని మఱియు నిట్లనియె॥

గీ॥ సకలజన దృక్ప్రచారముల్ సన్నపరచి। దిక్కులమునుంగఁ జేసి ధాత్రినిఁ జరించు। నలిన తిమిరంబులను భానుమండలంబు। కిరణసముదాయములను భక్షింపదొడగె॥ గీ॥ రావణాయుద్ధదర్శన సముద్భ। వోత్సవము విస్మృతంబయ్యె వత్సపెక్కె। వత్సరము లేగుకతనదదుత్సవము వి। వేక మోహాఖ్యులవలన నావిర్భవించు॥ గీ॥ గాఢవైరమూలకదనవృక్షంబున। సంభవించినట్టి స్వాదుఫలము। తనువు గందకుండ దగ వివేకుండు వై। కొనగలండు నమ్ముకొమ్ము మదిని॥ చ॥ దితిజ సుపర్వసైన్యముల తెంపువహించి చెలంగు తచ్చమూ। ద్వితయమునందు మోహుడు వివేకుడు భాసిలుచున్నవారును। ప్రతుమ విలక్షణోరు కరవాలధరుండు ప్రమాతనుత్రుడై। క్షితిదగుతద్వివేకుడు నశింపగఁజేయు సపత్నసైన్యముల్ ॥మ॥ వరవిద్యాబలవర్ధితంబులు ద్విజవ్రాతోత్తమవ్యాప్తభా। సురశాఖాలలితంబులై తగుత్రిశుతిస్మృత్యంఘ్రిప శ్రేణికిన్। విరసత్వంబుదయింపఁజేయు ఖలులన్ విధ్వస్తులంజేసివే। మరు భాసిల్లు వివేకు మౌళి గురియున్ మందార పుష్పౌఘముల్॥ వ॥ అనిన దుంబురుండు నారదునితో నిట్లనియె జయాపజయంబు లీశ్వరాధీనంబులు గావి తరిగింప వాటంబుగా బెట్టినిన సుబలులు జయించుట

యు బలవంతులోడుటయు ప్రత్యక్షంబులై సత్ప్రత్యక్షంబుగాఁ
రుగు వివేకుండు గెలుచునని మీ రెవ్విధంబున నిర్ణయించితి
రనిన నారదుం డిట్లనియె। భవద్వచనంబులు తథ్యంబులుగా
వ నందగదక్కైనను మదీయవచనంబ మోఘంబగుట వివేకు
నకు జయంబు సంభవించునని నారదుండు సంభాషించునెడ నేప
థ్యంబున నొక్క మహాకలకలంబుదయించిన దత్కాల కలం
బిరువురానంద పూర్వకంబుగా నాకర్ణింపుచు ముహూర్త
మాత్రంబు మౌనంబు వహించిరి। తదనంతరంబా నారదుం
డిట్లనియె॥ క ॥ భేరీమృదంగ కాహళ। ఘోరనినాదములు చె
వులకుఁ బ్రీతిగనీ। చేరువ నుదయించెను ముద।మారగ విను
మనిన నారదుఁ డిట్లనియెఁ॥ మ ॥ గిరితుంగోరు రథంబుల
స్సభముద్విక్షిప్తంబుగా నీతద।స్ఫురణన్మత్తగజంబులన్ని దెస
లన్ శోభిల్లగా ఘోటకో।త్కరదీవ్యత్స్ఫుట ఘట్టణంబులను లో
కంబుల్ వణంకఁ గళే।బరలోభంబులు పాదచారులుత్యాజం
వంబూని యుద్యద్గతిఁ॥మ ॥ శరవర్షంబులు వేల్కతో గు
రియుచుఁ జండాసిధారా పరం।పరల న్నెత్తురు లోలకజేయు
చును గోపస్ఫూర్తిఁ శోభిల్లసం।గరముల్ సేయు విశేషమో
హుల సమగ్రవ్యూహముల్ సూడగా। ధరపై నొక్కటిగాఁగ
నంబడును దంతాదంతిగా బోరుటల్॥ చ ॥ రణమునసూచి భే
ద్యతి మిరంబు జనింపఁగఁజేసె భూరజం।బణకువలేక వీరభటులుం
దరు సేసిన సింహనాదముల్। వణకుజనింపఁజేసెను దివంబున
కుంగరవాలకల్పిత।వహ్నిజనితోరు రక్తములు వాహినులై ప్ర
వహించె వాహినిఁ ॥ చ ॥ జలదభయంకర ధ్వజవిశాల శి
ఖాంశుక మాలికా మహో।జ్జ్వలరుచివంచిత త్రిదశవాహిను

లైన రణస్థసైన్యముల్। కలహముసేయుచుండ్రి నిజకాంతల
కిమ్ము పిశాచముల్ రణస్థలిబ్రవహించురక్తము లు చంటికతో
రకపాలపాత్రల౯॥ ఉ॥ దుర్గముత్కృష్టలుసేయువేళను బదా
తుల్ భీతులై రేనుకుల్। ధర్మబీనగులై పడె౯ విడచెనుద్య
ద్వాహముల్ దేహముల్। శరభిన్నాంగముగై శతాంగము
లు సంగ్రామాంగణంబులె సచ్చిరిప్పు బోణు లలంకరించు కొని
రుత్సాహంబుతో దేహముల్॥ చ॥ తవిని ఃవేక మోహ
నముదగ్రిబలంబులలో జెలంగువీరమణాలు రెంట మీఱ స
మరంబుల వర్పున నుండ స్వస్థిరిక్రమము వివేకి చెంగటనా
శాంత దీయ విరోధచింతనో। కమలజ యొంచ ఃహాను గం
దించె౯ జయలక్ష్మి నమ్మదిగ౯॥ మ॥ అనుచుం దుంబురు
నారదుల్ రణవిధంబన్యోన్యమున్ బలుచుచుండి వేర౯ రుధి
రప్రవాహమునిలోనిర్మించి బాసిల్లుభానునిచందంబుననీ వి
వేకమును జేందుర్దండంచు భాషించుచున్। జని మేఱ బెక్కువి
శ చబృందములు తత్సాయమాప్య మాగ౯ంబున॥ ౯॥ సుర
ముని యుపుడిల్లిన దుంబురునిం నిద్వంద్వయుద్ధము లు జరు
గను వేర్పరిలోభుకలప్యని! కరణేజన్మదేంచి గోరికయె
యరదముగ౯॥ మ॥ అనినంమంబురుడిట్లనెన్ వనయాన వ్రా
పార సంచారుడాధుని కానేక వ్యవాసనాస్యలు నందోహుం
డు దుష్టప్రియాభినివేశోజ్వలనూతనైరిజనతీ భీతిల్లగా
సంగరంబున లోభంచుచరించు దుర్మర్తాశ్వరంబు౯ గేలగిలిం
పుద౯॥ మ॥ అనినన్నారదుడిట్లనెన్। ధనముల న్వ్యాయంబు
సంగూర్చుటల్। జనసంతాపకరాధిప చయముల్ సంద
ర్శముల్ సేయుటల్। తనుమాత్రోద్ధరణగ్రహానులకుసం

ఖ్యానంబునం గుంకుటన్। వినుమీ లోభుని శక్తి చేజరుగునే.
ర్త్యన్మయ్యుమీ నిమ్మర్దిన॥ వ ॥ అనిన దుంబురుండిట్లనియె। లో
భుండిప్పటికిని జయేచ్ఛ చే సంగ్రామంబున నిశ్శంకంబ పతితుం
డు మున్న నాడనిన నారదుండిట్లనియె ప్రియసఖా దిశాభా
గంబుల సకల వదనంబులు చంద్ర కిరణ పాండురంబులైన తె
రంగున గాంబకుమున్నవి వరేక ప్రతాపంబై నయెుకానొక
దేవుభాగ్యానికురుయు గలదని కుంఠిమున్మలితలోచనుండై
కిన్నర చిట్లనియె। సకలేంద్రియ సంతోషంబను సహజంబతో
కీర్తంబుగానే తెంచి లోభమూపక గ్రహాంబుగావించెనని
దుంబురుండిట్లనియె। నానా లోకంబులో భవిధ్వంసంబున
విన్నపంలో కాయక మతంబుగా గానంబకునని మరియు నిట్ల
నియె ఉ॥ శాంతరసామృతంబు విలసన్గతి గోటుచు ప్రొ
ద్దు వచ్చువేదాంకులు హరిదర్శనభయంబున గానకుబారుభీ
రులు। త్లింతయు నిల్వలేకపరుగెత్తుచు నవ్యయగేహసీమకాత్యం
త భయంబునంజని ధనాపగనీరము నోలలాతురే॥ శా॥
సంతోషుండు వివేకభూధవుని యాజ్ఞాలోభునిందుంచి య
త్యంత ప్రీతిచెలంగగా దరిని నిముల్ న్యాయార్జితస్ఫూర్తులై
తై। చింతల్ వాయుచు దత్తభక్తఫలదోత్సేకంబులై దుర్గతి
ధ్వాంతధ్వంసకరంబులై తనరుని ప్రాప్తిన్ విచిత్రంబుగన్॥మ॥
అనిన న్నారదుడిట్లనెన్ దిగ్భువనవ్యాపారముల్ మానసం
బున జంతించిని దుర్వివేకులను లోభుండాక్రమించుకా మహో
మునుమాయుర్బలభూతు లెల్ల నయుతంబుల్ బహ్మకా బ్ర
హ్మ యూర్లుగ నాన్యత్కటందు మానిరిపుమీ లోభపరివారం
బిలన్॥ గీ॥ నిష్కరహితమగు వివేకంబు లోభుని బారదో

గి హృదయపద్మమందు। బరమపురుషు పాదపద్మంబునిల్పి లా
భాంతరంబు గోరదనుదినంబు॥ గీ ॥ నలనహుషముఖ్యులైన
మానవుల విభవములువిరించి పురందరాదుల విభూతుల పరి
మితములు వారిదుర్వ్యథలుచూచి।విషయ భోగంబులాశించు
వెఱ్ఱిగలడె॥ గీ ॥ జనులబ్రతుకు నిమిషసమమైనశించు తృణా
గ్రజలములట్లు యణగుసిరులు।ద్రవిణమోహ తాప మవనీశ్వర
ద్వారమందు గాని తొలగదజ్ఞులకును॥ శా ॥ వైరాగ్యంబు వ
హించి గంధగజ కర్ణప్రక్రియా యాతయాతారంభాస్ప
దదుఃఖయుక్త సురలోకాపేక్ష వర్జించి సంసారోపద్రవ భే
షజంబు గతదోషంబార్తి హీనంబశేంద్రారాధ్యంబతి భా
గ్యదంబగు ముకుందాంఘ్రిన్ భజింపన్ వలెన్॥ వ ॥ అనిన విని
తుంబురుండు నారదునకిట్లనియె విరించినందనా కనుంగొను
మసహ్యవేగుండును మహావీరుండునునగు నొక్కరథికుండు ప
లాయమానంబగు మోహసైన్యంబునకు మేఘగంభీర నిన
దంబున భయంబొనంగి।క్రమ్మర దత్సైనికులం బురికొల్పి। యు
ద్ధమధ్యను ప్రగల్భారూప వరూధినీ సహితుండై వివేకున క
భిముఖంబుగా నడుచుచున్నవాడనిన దెల్లంబుగా గనుంగొ
ని నారదుండు తుంబురుకిట్లనియె॥ చ ॥ మలయ మరుత్సఖుం
డు కుసుమప్రదరుండు మదాళిమాలికా। కలిత ధనుర్గుణుం
డు కలకంఠవధూ కమనీయ కంఠకాహళ రవకంపితాఖిల ము
హాముని మానసుడుగ్రవైరిమం। జులమకరధ్వజుండతడుసూ
నశరాసనుడే గణింపగన్॥ చ ॥
ముదమలరార జిత్తినులు ముందరమందగతిన్ నటింపగా। బ
డపడి వామభాగమున బద్మినులుం జనుదేర వెన్కజెన్నొద

జగ హాస్తినుఁగ్నడుమ నున్న శిదక్షిణ సీమ శంకినురా। వదలక
గొల్వమన్మథుఁడువచ్చె జతుర్విధసైన్య యుక్తుఁడై ॥౩౪॥ ఈ
మీనకేతనుఁడు సంగ్రామమున వివేకరథము రాజవాహ్యాస్త్ర
మముతో జుట్టుకొనం। గా మదిలో నూహచేసి గాబోలు జూ
మీ॥వ॥ అనిన దుంబురుండు నారదునకిట్లనియె ॥మ॥ మదసం
యుక్తలు నతనాలసలు కామగ్రస్త లభ్యశ్రమా। స్పదగా
త్రల్ ప్రణమూజిశాంతలు ఋతుస్నాతల్। నవ్యుఘాంగనల్ ము
దమొప్పన్ భజియింపగా గుసుమ ధర్మం డేగు దెంచెన్ స్వప
ట్పదమాక్ష్వీరవముల్ వివేకుని చెవిన్ బ్రాకన్మదోన్మత్తుఁడై॥
మ॥ అనినన్ నారదుడిట్లనెన్ మదనుడత్యంత ప్రతాపాన్వి
తుండనవచ్చెదబలుండు నిర్భయుడు శౌర్యైశ్వర్య గాంభీర్య
ధుండన చాతుర్యములన్ స్వతంత్రుడసమాన ప్రాభవుం డీమ
హాత్ముని కేలా వనితాసహాయ విభవంబుల్ బుద్ధిదర్కింపగన్
చ॥ వినుము వివేక సన్నిధిని వేట్కనటించు విరక్తివార
కాంతను జికురంబుబట్టి సముదగ్రత నీడ్వడలంచి మీనకేత
నుడపవగన్ మాగన్ పరతం జనులుండ కయుండ సంగరా। వ
నికరు దెంచె జూడుమనివార్యపరాక్రమ మొప్పుచుండగన్
వ॥ అనుచు వచియింపుచుండ నేపథ్యంబున గంభీర భాషణం
బుదయించిన నిరువురు తద్భాషణం బాలించిరి తదనంతరంబా
నారదుండు తుంబురునకిట్లనియె స్వభతన్ వ్యంజగు పితృమా
తృ భార్యా పుత్రప్రభృతి జనంబు బరిత్యాగంబు గావించిసన్య
సించుట యోగ్యంబని దయారహితయై వచియించు విరక్తి
ని జయించెదనుచు మన్మథుండు వచియింపుచున్నవాడు వి
షయము విషయరసనై ముఖ్యకారిణియగు విరక్తిం దెగడుచు

న్న వాఁడనిన దుంబురుండిట్లనియె నీ మన్మధుండు భయాకులచి
త్తుండై యుండుఁ బోలె దైన్యంబు వహించె నీ పరిజనులు వె
లవెలంబోవుచున్నవారు మన సమయంబు మాని నీవచనము
ధ్యసంపర్కోజ్జృంభితవకుల కుసుమసంఘటిత మదనధనుర్దం
డ మౌర్వీభంగ సముజ్జనిత నినాద ప్రతినిధియగు మం
జీరధ్వని గావించుచు బలా మనోవ్యాప్తలై భామినులున్నవా
రని నారదుండు తుంబురునకిట్లనియె॥ క॥ ఈవిషమాస్త్రు
ని గర్వప్రాపిత్యము ధీరతయు బరాక్రమగతి భావించువి
వేక ధరిత్రీవిభుఁడు తృణంబుగా మదిలోఁ వెరవకుమీ। సుమ
శరుఁడు వివేకుని విక్రమముం జూచి సహింపలేని గతి దెలిసియు యు
ద్ధము సేయుటకై తెంచెను గమ్ము భవుని వాతె గడవగా వశ
మగునే. చ॥ జగములు వ్రేఁగి మ్రొగ్గి మధుకర చాపబలంబున నే
ట్కుజిమ్ముచుఁ జిత్తశరీర యంత్రము సముద్ధతి దుష్పథ
మంబు గూర్చుచుఁ ముగిసి నడిపే జలజ్జ్వలితముల్ వడిగ్రుం
గిన మీలక్ష్మీవకుంభోగయీకోన్న తీమరు పోయున నైనను మ
తి ప్రయాణముల్॥ వ॥ విను మీ మనుజుండు నిరంతర మాయా
పరిపూరితంబై దురితరూప ఘటనావిలసితంబై తను నొకర్తు
శిల్ప ప్రభావంబున వివేకయూధ విఘటనంబు గావింపంబూ
నియున్నవాఁడు మానినీ రత్నమండిత గంధగజ స్యందన తు
రంగఘట పరివృతుండై రతియువతీసమేతుండై మధురధ
నుర్ధరుండై మకరధ్వజుండు సంగరంబునకేతెంచెనని పలి
వ దుంబురుండిట్లనియె। విలాసమాత్ర బలసహితలగు కామి
నీ సేనలం గూడి యవ్వాయు సూనుండగు పంచబాణుండు మ
హాబలసంపన్నులయిన వివేక వ్యవసాయ శమదమాదుల వ

హాయాసంబున జయించదలంచె మందహాస మధురంబు నగు కటాక్ష వీక్షా విలసితంబును గుటిల భ్రూవల్లికా విలసితంబును శోణాధర శోభితంబును నగు సుందరమణి వదనారవిందంబునందు బద్ధాదరుండై సక్తుండై యున్నవాడనిన నా దుండిట్లనియె ప్రియసఖా నారీకేనాసమేతుండై యునంగుండు సంగరంబున కేతెంచునని బుద్ధినూహించి విజయులక్షణలక్షితుండగు వివేకుండు విరక్తియను పేరం బరగు వెలందిని విరివింటివాని వేగంబు గెలువుమని నిశ్చయించెననారదరంభాసంభోగంబు చింతింబుననిస్సారంబై నరిమశీ సంభోగంబు బుధుండెన్వడిచ గించు మాంస గ్రంథులగు జఘనస్తన ప్రభృతి బాలికావయవంబులవి మోహాంధున నెరంక నంసారఘోరజలధితరళవీచికలగు విబిబోకులయందు వివిధ సుఖంబులు గలవని వివేకహీనులూహించెదరనినేకధ్యంబు నొక్కకలకలంబుద యించిన విని నారదుండిట్లనిరా ప్రియసఖా యుద్ధసన్నద్ధయగు విరక్తివచనంబు వింటివేయనిన దుంబురుండిట్లనియె మ॥ మనుసంతుష్టి హరించె లోభనమర్మ మోదంబుతోడన విరక్తినిబంపించె వివేకభూపతి నన్నుంగెల్వంగనంచుకే మకరం । డనుమానింపక తాకినన్ దృఢతేజ దృఢజ్వాలల గ్రస్తరణ నవిల్కాని విరక్తిచంపె జగమానందింపగా వెల్వికిన్ ।గీ॥ నారనాసీర వీరశృంగార రశక్తి । భాసమానవిరక్తి వైభవమువలన । గలననేక్వేకికిని సైనాకనరాక । చక్రవాళాద్రి చరదేశమునకరిగెను మ॥ విలసద్బాహ్య వలయాచలాపరదిశా స్వాంతాంధకారంబులా । శిలలన్ స్వాంగము దాళబుట్టినరౌద్ర శృంగార మొక్కమ్మడిం। దొలగించెందివిజావరో

ధమణితో ద్యోగంబు కామాగమా। దులకుఁ గణాఁ రసాయ
నంబొసఁగె ధీరుల్ శేట్కృతో నెన్నఁగన్ ॥౧౫॥ అనినఁ నారదు
డిట్లనెం దివిజనాథారాధ్యత్రైనట్టి స్వర్గవనితావహాఖుల దివ్యసుం
దర శరీరంబుల్ విచారింపగా। వనజాతాసను దృష్టిమాంస రు
ధిరత్వక్ఛ్వభక్ష్య మజ్జాద్యవా। వన దుర్వస్తువులన్ సృజించెను జు
మియాహ్వామోహ మేలామదిన్। చ్యు తనువులు సప్తధాతున
హితంబులనే మలాన్వితంబులో। యున రుధిరేంద్రియోద్ధిత
ములన్న చకె ష్క వివర్ధితంబులం। చునుమునివ్రుంగవుల్ శు
తులు చూచి వచింపు మరింతయే లయుం। గనలిల జర్మభ్రస్త్రీకలు
గాక సువర్ణమె తచ్ఛరీరముల్ ॥గీ॥ గహీనతానేకదోషసం
కరములైన। మానిసీదేహముల రక్తుఁడైనవాడు। ప్రబలదుఃఖా
స్పదంబైన రౌరవమున। దాఁ బ్రవేశించి విపుల యాతనలఁ జెందు
వ॥ అనిన దుంబురుండిట్లనియె బూర్వంబున సకలలోకం
బులు తనకు వశంబు జేసికొనిన మన్మథుండిప్పుడు హీనదశం
జెందెనని మఱియు నిట్లనియె ॥గీ॥ చైత్రుఁడు భజింప దుర్మార్గ
సన్నుతింప। సకలజగములు గెలిచి ఖ్యాత్యద్విభూతి। దనరు మ
రుఁడిప్పుడిట్లయ్యెఁ దైవబలము। పౌరుషముకంటె నధికమై పర
గుభువిని ॥మ॥ తరుణీభోగము మోక్షమంచు బలుకున్ దండిం
చునన్మార్గులన్। గిరిజేశానుల శొక్కటే తనువునంగన్ గో
పికాస్త్రీలతో। నరకారిన్ రమియింపజేసెను మనోనారాము
డితండునం। గరసీమంబలె క్రోధుడెట్లు నిలువంగా నేర్చు యు
ద్ధంబునన్ ॥వ॥ తుంబురునితో నారదుండిట్లనియె క్రోధుండ
తిబలపరాక్రమ సంపన్నుండతని సామాన్యులగు వీరులలోన
లెగణనసేయుందగదు లోభకాముల ననాయాసంబున వివేకు

డు జయించుటకు సహింపంజాలక రణంబునకరుదెంచుచున్న వాఁడియో భార్గవేసరుని క్షుధానలజ్వాలకు శైలంబు లింధనంబులగు నీమహాబలునిపిపాస సప్తసముద్రోదకంబులందీరదు వినుమీతని భుజాబలంబు హాటకాద్రినైన భేదింపంజాలు వీడనాయాసంబునం జయింపంబడడనిన దుంబురుండిట్లనియె నతిఘోర చేష్టితుండగుఁడు సకల జగద్విధ్వంసనంబున నైన బరితృప్తుండుగాడని తోఁచుచున్నది శైలకానన సముద్రసహితంబుగా మహీమండలంబొక్కుమ్మడి మ్రింగంగలడని మునులు వచియింతురనిన విని నారదుండిట్లనియె॥ క ॥ క్షితిని జఘాంసాభార్యాన్వితుడై దేహులనుపీడువిభజన సేయున్।సతతము వధ్యులువీరి। ధ్వతిఘాతకులనుచు దనదు తాత్పర్యమునన్॥ క ॥ కరవాలాదులుసహజ। స్ఫురణందగు చరణహస్తములు రదనఖముల్। పరిపంథులజంపగ నుప। కరణములుగ గ్రోధుడాగిని గావించెజుమీ॥ క ॥ అనివార్యశౌర్యుడగుక్రోధునిశౌర్యప్రబలశక్తిదునుముమునంచున్। ఘనుడువివేకుడభంగాం। బునిధివలెన్ నిశ్చలత్వమున దనరారున్॥మ ॥ వనరాశిధ్వనులన్ హసించుచు గిరివ్రాతోదితోరుప్రతి।ధ్వని నామ్రేడితమై మరుత్సరణి భేదంబుగ్రతంజేయుచున్। మునిచిత్తంబులు వ్రచ్చుచున్ మనుజులన్ మూర్ఛిల్లగాజేయుక్రో। ధునిహుంకారమణంచె శాంతిసతి తోడ్తో మందహాసంబునన్॥

మ॥ కలుషక్రోధ జహంకృతిన్ భువినడంగం బర్వతాత్యున్నతం। బులువజ్రప్రతిమాన దంతభయదంబుల్ శ్వేతసంఘాతము। తులుతత్క్రోధుని దంతులప్పుడు రణోద్యోగంబు చాలించెను। తురంగ్యలు సంగ్రామము సేయగా దలతురే క్రో

ధంబు క్షీణించి వినర॥ మ ॥ అనినం దుంబురుం డిట్లనెన్ సురము
నీంద్రా ఫాలనేత్రా త్రిశూ। సనులందిశము వేట్కాతో నిలిచి శ్వం
బున్ జలింపంగజే। సెను శాంతిక్షుభితాత్ముడై యిపుడు సంక్షో
భాత్మమ్ముం జెందనీ। తనిదంతుల్ మశకాకృతిం గనదగుక్ష్మాదత్రై
నికశ్రేణికిక॥ వ ॥ సురమునీంద్రా ప్రళయకాల కాదంబినీ జ
నిత భయంకర గర్జిత సన్నిభంబై కులాచల గుహాజనిత ప్ర
తిరవామ్రేడితంబై బధిరీకృత త్రిలోకంబై పరగు క్రోధునిసిం
హనాదంబు విని సముత్సాహంబున సముద్ధతియగు శాంతి త
త్రోధుని మందీకృత పరాక్రమునిం జేసిన సతంబు లజ్జితుం
డై రణంబుచాలించి శోభాశూన్యంబైన స్థాణువు చందంబున
నిశ్చేష్టితుండై యున్నవాడు చూడుమనిన నారదుండిట్లనియె
మిక్కుటంబుగా నార్తి సంభవించిన సమయంబున నెంతశూ
రుండైన నిట్లుండుననిన దుంబురుండిట్లనియె దర్జన భర్జన
తాడన వధాది దుర్వృత్తి సమేతుండై సకలజగద్వ్యాపకుం
డై యవైదిక హింసాపరాయణుండై పరగు క్రోధుని క్షమా
దేవి బ్రతుకనీయదు। దక్షాధ్వర ప్రముఖ సత్కర్మ విఘాతకుం
డును। గురువధ క్రీడాచతురుండును। సకలసుఖనాశంకరుండు
ను। నగు క్రోధ వైశ్వానరుండు క్షణమాత్రంబునఁ క్షమాకా
దంబినీముఖ నిర్ముక్త మందస్మిత వర్షధారా పరంపరం జల్లా
రెననిన నారదుండిట్లనియె। నేతత్ క్షమా వధూమణి నిజతిర
స్కార సమయంబున నైన మాలిన్యంబు వహింపదని మఱి
యునిట్లనియె॥ చ ॥ క్షమవహించినట్టి కనకక్షితి భృద్వర
మభ్ర దంతివే। గముగను వప్రకేళులు వికల్పగతిం జరిగించుచు
న్న శృంగముల మదంబునింపినను గర్వమునం బడఘట్టెం

ములు। గ్రముగనొసఁగెనఁ మదిని గండునై నిశ్చలవృత్తి మా
ను నే ౪ క ॥ క్షమ చేతగాని క్రోధుఁడు। శమనగృహంబునకు జన
డు శాపముచేఁబా। ణముచే పిశునవాక్కులచే। సమదద్విరద
ముల చేత జావఁడు సుమ్మీ ॥ గీ ॥ పరుల చేత నెపుడు హానియుం
పబడక భేద్యంబుగాక ధరణిఁ దనరుచున్న। శాంతికంకటము వె
స ధరించినవాఁడు। గెలుచు సకలలోకముల జయమున ॥ గీ ॥
ఘనతరుండైన యీ వివేకునకు సమర। శేషమిట మీఁద నే క్రీతి
జెలఁగఁగలదొ। యనుచు చింతించి నారదమునివరుండు। తుంబు
నితోడ నిట్లనుచుం బలికెను। గీ ॥ పడిరి క్రోధుండు లోభుండు
పంచశరుఁడు। మోహుఁడే తెంచునో యుద్ధమునకు నభిని। వేశునిం
బంపునో యీ వివేకవిభుని। చింతకని నీవు మదిలోన చింతపడ
కు ॥ వ ॥ వినుము తుంబురుఁడ స్వభావం బభినివేశుండతండు
రణంబునకే తెంచునని తోఁచుచున్న యది యవిన దుంబురుండి
ట్లనియె। ప్రత్యక్షీకృత బలపరాక్రమ సంపన్నుండగు వివేకునింగ
నుంగొని ప్రతిహతమనోరథుండయ్యును మోహుండభినివేశు
నిం జూచి క్రన్నన శత్రుజయం। బిచ్చగింపుచున్న వానికిను వ్య
ధానుల మరణంబులు గనుంగొనుచు గప్పరు మోహుండుపర
ణంబు సేయుండగదనిన తుంబురునితో నారదుండిట్లనియె పర
హృదయ భేదన సమర్థుండగు గర్వుండు ప్రసిద్ధుండతని సెర
గెరింగించెద నాకర్ణింపుము ॥ క ॥ తనకంటె నెవ్వనికైన। త
ను గొప్పతనంబు గల్గునాండు నుచున్ సుజ్ఞులు యనువత్వ...
డై। కొనసాగు చుండదనరు నోచుకోలది నటించున్ ॥ వ ॥ నీ
సు జైనదవ ... ని నసిపక కరాళ భయంకరాకారులై। వీక
ణ్యులై తగు వివేకుపై భీతి వహింపఁ జాల్తులో। వారణకుంభ మూర్

సమరివార్యగతిఁ భుజియించినట్టి కంసు। రవమేలతల్లడిలు డెంద
ములో శునకంబు కూసినన్ ॥ గీ ॥ చిత్రమీఁద పుఁడాయిందరి
జిత్తురీతి। యవని కావిద్యఫగానినాఁడను చదోచు। గొంతదడ
వెవ్వారికిని నగోచరుండు। గోచరుండయివతిఁ యించు గొంతదడ
వు॥ గీ ॥ మేఘనాదుని మాయ సౌమిత్రివలన। జగతిలోన నశిం
చినచందమునను। దపుఁడొనరించు మాయవిధ్వంసముగు వి
వేకభూపతి విజ్ఞానవీక్షణమున ॥ చ ॥ ధనకులశౌర్య శైర్య
బలదార్ఢ్యఁ విలాస విభూతి ముఖ్యసాత్వనల ననేకరూపు
డగు దర్పుని మేను వివేక భూవిభుండనఘుత రేతు ణాగ్నులను
సూన్నునిమేను పినాకపాణి కాల్చినసరణిం దహించెను బలి
ష్ఠవిరోధము గూడ దేకికిఁ ॥ మ ॥ అనసం దుంబురుడిట్లనెంగ
ళయుగోద్యత్తాటకా ఘోరవాతఁనన్నై శీఘ్రమె యుభ్యసూ
య సమయారంభంబు సేయంగవచ్చెను దీనిస్మృతిశాంగనాబ
లసముత్కంబునఁ సంగరావనిజయించె వివేకభూవిభుడు దు
ర్వారప్రతాపంబునన్॥ మ ॥ అనినఁ నారదుడిట్లనెఁ రణము
లో న్నాఫనుడైనట్టి దర్పునిగర్వంబణగం దసంగన మహారో
షంబుతోడఁ వివేకుని గెల్వంజను దెంచి పూతన నగ్రంత్రై
న గోపాలదేవునిచే జచ్చినరీతి జచ్చెను భయప్రాప్తిఁ తులత్
నూడఁగఁ ॥ వ ॥ అనిన దుంబురుండిట్లనియె। కాగలకార్యంబు
లు కాకుండంజేయుట యెవ్వరికైన నశక్యంబు గాదు సిరశిఖా
మణులైన దిపాఁదులిపాద్యదులగు ధర్మసన్నులతో దీర్ఘ
స్త్రియింజే.డరి। వినుమనిన నారదుండిట్లనియెు నిది చిత్రంబుగా
దు మహారాత్రిమునమున్నొకుతైన మనుకైటభాదులకైన ము
క్తంబు దప్పుందు సొనవశంబు గానేస్నునే మోహాముత్రులు పు

దర్పాదులు కాలగతింజెందిరని చింతింపకు నిరవశేషులై నిజచమూపతులందరు రణంబునంబడిరి గోపోద్దీపితమానసుండై మహామోహుండు దశముఖుండు దాశరథితో రణంబొనర్పం జనుదెంచు తెరంగున వివేకునితో యుద్ధంబు సేయందలంచి చనుదెంచుచున్నవాఁడు రణంబునకివ్విధంబున నరుదెంచు మోహునింజూచి శత్రుబల నిర్మూలనక్రియానిపుణ సమర సంరంభుండగు వివేకుండు సురగణంబులునుతింప దదభిముఖంబుగా జనుచున్నవాఁడితండు ధర్మగుణసంపన్నుండు గావున జయించునని మఱియు నిట్లనియె ॥మ॥ శ్రుతిమార్గేతర జల్పకేభహరియై యుక్త్యోక్తివాదస్ఫుటాక్షితి భృద్వ్రజసమానుఁడై హరికథాక్షేపప్రవీణాగ్రిమా॥యుతుఁడై భ్రాంతిలతాగ్నియై కలికతారుండై మద క్రోధ కామ తమిస్రారుణుఁడై వివేకుఁడనిలో మర్దించు మోహాఖ్యుఁ రహిన్ ॥౫॥ అనినం దుంబురుడిట్లనెం జకిత మోహాసికమైయాగమార్ణవనితుల్యంబయి కల్పకాలజలధిధ్వానాధికంబై త్రివిష్టపటనత్తత్ప్రభ యంకరంబయి వివేకస్థూల శరీమహా॥ నినదం బప్పమునిండె మోహుని బలోన్మేషంబు క్షీణింపగన్ ॥౬॥ అనినన్ నారదముని యిట్లనియె వివేకునిమనోరథాంకురము లెల్లను సాఫల్యమును వహించుచున్న నీవెన్నటికి జులంజూడకు మిత్రునిఁ యనుచు మనమాత్సర్య తిరస్కృతి వ్యసనదుర్మానాధకారాతి సుఖము లెల్లను గోలునంగ మోహుఁడు వివేకస్ఫూర్తిస్ఫోటనతో గడనఁ జయింపవచ్చెను సమగ్రస్ఫూర్తిన్ వేదాంతకో విదుఁడైయున్న వివేకునిం గావనర్హిన్ శ్రీ వ్యాప్తి యేమిరికేయు శౌ॥ చెరన్యచ్చు వివేకునింగని వ్యథాక్షేపంబు గాపించుచుఁ । నాగోచంబు శరాసనంబునను

సంధానంబు గావింపుచున్। రారమ్మంచును దుమారింబిలు।చుచున్ రాగాబ్ధిలోమున్గుచున్। బారం బెక్కంగలేని మోహుడు జయభ్రాజిష్ణుడై నేమహిన్ ॥వ॥ అనినదుంబురుండిట్లనెన ముద్భట కబంధ తాండవ భయంకరంబై కాక గృధ్రోలూక కబళితనిర్జీవకళేబరంబై పరగురణభూమికిరథయూథమాగణంబున మోహుండేతెంచి తనరథంబు చక్రాకారంబుగా నంచరింపంజేయుచు ఘోరంబుగా రణంబు గావింపం గొడంగెనని మఱియు నిట్లనియెను ॥ ఉ ॥ జలనిధులింక శైలములు సంచలనంబొనరింప సూర్యచంద్రులుగతిదప్ప మేదినివిరుద్ధగతిం గదలం దిగంతరంబులు తిమిరంబులం గలయ మోహవిభుండు వివేక సైనికుల్। వెలవెలబోవ సంగరము వేడుకతో నొనరించుచుండునా! క॥ అనినన్ నారదముని యిట్లనియెన్ దుంబురునితో మహా మోహ విభుండనుపమ శౌర్యుండట్లైనను బరిమార్చును వివేకుడతనిరణమునన్ యిచ్చ। అమరులకైన రాక్షసులకైనన లంఘ్యము మోహబాహు విక్రమమట్లైననేమి త్రిజగజ్జన సంసృతివాసనల్ క్రమక్రమమున నివివేకుడనఘస్ఫురణం దొలగించుటన్ గృశత్వముపహాయించె మోహునిజవంబునిదా ఘనదంబు కైవడిన్ ॥గీ॥ కైటభాసుర నిభ మోహ కఠినతరువు। ఘనతర వివేక దంభోళి ఘట్టనమున। నవనిమీదను నిర్మూలమగుచుబడియె। దైవగతులెవ్వారికైన దాటవశమె। మ॥ అనినం దుంబురుడిట్లనెన్ సితపివేకాస్త్ర ప్రపాతంబులన్ వినుమీ మోహుడు మూర్ఛ జెందె మరలన్ పిరప్రవతో పేతుడై ॥ముసభీకృద్దనుజప్రియుండగుచు దామూరోద్ధితుండై రణంబొనరించున్ వికటాట్టహాసరవమత్యుగ్రంబుగా జేయుచున్।

వ॥ అనినఁ నారదమౌని యిట్లనియె నాహ్లాదంబుతో నీ
వుచెప్పిన చందంబున మూర్ఛదేఱి సమరప్రీతిఁ బ్రవర్తించు
మోహునికున్నాఁడె వివేకభూవిభుఁడు యుద్ధోర్వీస్థలిఁ గ్రమ్మరఁ
గనుగొమ్మా ధరణీస్థలింబడియె దత్కాయంబు పీతాసువై ॥
గీ॥ వీని రణభూమిలోన వివేకవిభుడు। సంహరించినకతము
న జగతియందు। ప్రథమ యుగధర్మమిటమీఁద ప్రబలమగు
ను। శమదమాదులు వెలయు మోక్షము లభించు॥ శా॥ వీరా
గ్రేసరుఁడైన మోహుఁడు రణోర్విన్ వేదవేదాంత విద్యారూ
ఢుండగు తద్వివేకుని సమగ్రాస్త్రప్రభావంబునన్। మారాదుల్
బలెనీల్గె లోకములు ధర్మస్ఫూర్తి భాసిల్లె దుష్టారంభంబు
లుమాని మానవులు మోక్షారంభులై రందరున్॥ చ॥ మును
లు మదిం జెలంగగను మోహుని ద్రుంచి వివేకభూవిభుండిను
నితెరంగునందనరె నింద్రభయంకరుఁడైనపంక్తికంఠుని రణ
మేదినీస్థలి బటుప్రదరంబుల దున్మి విక్రమంబున దనరారు
రాఘవునిబోలి సురల్ మదినెన్నుచుండగన్ ॥ మ ॥ విను
మీదుమఱి తిముఖ్య మోహావనితల్ వేవేగ నేతెంచి లోచన
ముల్ బాష్పజలంబులం గురియ వక్షఃపీఠిపాణిద్వయంబున సం
క్షోభము జెందవే నలిముఖాంభోజంబులం దేండ్లగి తిని నర్తింప
గ నేడువం బొడగిరాత్రిఁ గీరనాదంబునన్॥ వ॥ అనినం
దుంబురుండు నారదమునితో నిట్లనియె సురాసురసమరనాటక
సూత్రధారుండగు విష్ణుదేవుని సూత్రరచనాపరిపాకంబే తత్సం
గరంబనిన నారదుండిట్లనియె ॥ క ॥ మృతభర్తృకయగు త
ద్ధుర్మతిమూర్ఛన్ననిగి సమరమహిం బోరలగ నుద్ధతిదృష్టాది
లతాంగులు। వితతగతిఁ దెసలుపగుల విలపింతురొగిన్ ॥ గీ॥

చామరంబులు వీచు గచ్ఛరలకంకణధ్వనుల్ వినుమోహభూ
నాయకుండు। దుర్మతిప్రముఖాత్మజఘూవిలాప। రవము విను
చును దీర్ఘనిద్రను వహించె ॥ మ ॥ అనినం గుంభజుఁడిట్లనెం బ్ర
బలమాయాన్వితుఁడీ మోహుఁడిట్లు నిర్విరోధిచే దండింపఁబడియెనో
లీలంబుగాఁ బ్రాణముల్। తనయష్టిఁ బసియించునో నిదుర చే
తంబొప్పెనో చచ్చెనో। యనఘా నామదిలోన సందియము వా
యంజాలదు మోహించిరన్ ॥ వ ॥ అనిన నారదుండిట్లనియె మో
హునకీదుష్టదశ సంభవించునని పూర్వంబె దెవ్వండైన నూ
హించె నే భవదీయసంశయంబు నివర్తింప జేయ నెవ్వని తరంబు
వివేకుఁడై భవంబు వీక్షింపవలయు నీ వివేకుండు మధుకైటభసం
హరణానంతరంబున భాసిల్లు పరమపురుషుని చందంబున మహా
మోహుని మర్దించి దివిజులు నుతియింప వసరుచున్నవాఁడ
నిన దుంబురుండిట్లనియె ॥ చ ॥ అనలసుఁడైన మోహుని మహా
హవమందు వధించి విక్రమంబున దగు తత్వవేకుని సముజ్వల
మాలిమఘూళికాద్రమైతనరగ పుష్పవృష్టిసముదగ్రగతిం
గురిపించె నభస్సీమను వసియించి నిర్జర సమాజములింపు ద
లిర్పఁ చుండగన్ ॥ వ ॥ అనిన నారదుండిట్లనియె ॥ సీ ॥ బ
హుదినంబులనుండి బవరంబు చూడని కన్నులకతితృప్తిఁ గలు
గఁజేసె। నీ వివేకుండీ మహీవల్లభుని విక్రమాతిశయంబు నీవ వని
మీఁద। జాటంగ జనుము దోస్సారనిర్జిత సర్వశత్రువీరుఁడు
లోకసన్నుతుండు। విబుధుఁడైనట్టి వివేకుని పట్టాభిషేకోత్సవము
సముత్సేకముననుఁ। జేయుటకును బ్రయత్నంబు సేయుచున్న
శమదమాదుల కెల్ల నుత్సవముగాఁగ। వచ్చుటికి నేను విచ్చేతు
ననుచు బలికి। సంతోసముతోడ నపుడు నిష్క్రాంతుఁడయ్యె ॥మ॥

॥ కనకక్ష్మాధరచాప పద్మభవ ముఖ్యామర్త్యచారిత్ర కాంచనచేలాంచిత నీలగాత్ర దనుజధ్వాంతార్తిదపూత్ర సన్మునిచేతోజలజాతమిత్ర కరుణానూనోజ్జ్వలన్నేత్ర పావనయోగిస్తుతిపాత్ర మిత్ర జనజీవంజీవనై వాత్సకా ॥ క ౪ కరుణాపూరితలోచన। శరణాగత సకలయోగి జనపాప విమోచన [illegible] భముఖ్యాసుర। వనరుహాపత్త్రేభవాసవస్తుత నామా।మాలిని॥

ముదితహరిదధీశా ముక్తభాస్వన్నివేశా। [illegible]తభవపాశా విశ్వాధారమీశా। వదనజితనిశేశా వం[illegible]కాశకేశా కదనజితపలాశా ఖండితాఘౌఘలేశా ॥ గద్య ॥ ఇదిశ్రీవేణుగోపాల కరుణాకటాక్ష వీక్షణ పరిలబ్ధ సకలసామ్రాజ్యవిరాజమాన రావువంశ కలశపారావార పరిపూర్ణ చంద్రసమాన నిఖిలశాస్త్ర వాసనాసముదిత విజ్ఞానశ్రీమన్మహారాజరాజశ్రీ వేంకటరంగారాయ నరేంద్రపుత్ర రాయరాహుత్త[illegible] భుజంగ సర్వజ్ఞాది మహాబిరుదాధేయ సమరవిదళిత మిత్రరాజాధిరాజ మహారాజ రాజతేజోనిధి మహారాజశ్రీ రాయణప్ప రంగారాయ నామధేయ ప్రణీతంబైన సంకల్పసూర్యోదయంబను వేదాంత నాటకంబునందు స్థానవిశేష సంగ్రహంబను సప్తమాశ్వాసము॥

సంకల్ప సూర్యోదయము.

నవమాశ్వాసము.

శ్రీపారావారకుమారీపీనపయోధరస్ఫురితకుంకుమపత్రోపేత చారువక్షా। దీపితసత్కౌస్తుభాది దివ్యాభరణా ॥ అవధరింపుము ॥మ॥ అరుదెంచెన్ వ్యవసాయయుక్తుఁడు మహామోహాంభోధి కుంభోద్భవుం। డురుశౌర్యుండనఘుండు ముక్తిఘటనోద్యోగుండు విజ్ఞానమం।దిర దీపాకృతి గష్టశాస్త్ర తిమిరాదిత్యుండు దుఃఖద్రుమ। ద్విరదుండైన వివేకుఁడాప్తులలరన్ దేదీప్యమానోన్నతిన్ ॥వ॥ ఇవ్విధంబున నేతెంచి వివేకుండు వ్యవసాయునితో నిట్లనియె దేవ దానవదుర్జయుండును। సర్వదోషపరివృతుండును ప్రబలపరాక్రమోపేతుండును। నగు మోహుండు భవత్సాహాయ్యంబున। నాచేతం జయింపంబడియె ననిన బ్రాంజలియై వ్యవసాయుండిట్లనియె దేవా। వాహనాదుల తెఱంగున నుపకరణమాత్రులమగు మమ్ము నుతియింపందగునే ప్రధానభూతుండవగు నీవు చేసిన మహాసంగ్రామంబు హృదయంబున కద్భుతకరంబయ్యె నెట్లనిన భ్రూయుగ్మంబునందు వికారంబును నేత్రాబ్జంబులయందు రక్తిమయును। లలాటంబున స్వేదబిందువులును। గాత్రంబున గంకపత్రవ్రణంబులును గానంబడకుండ గదన కర్కశులగు కామక్రోధలోభమోహాదిశాత్రవుల నుదయకాలంబున దిమిరంబణగించు మార్తాండుని చందంబున సంహరించితివని మఱియు నిట్లనియె॥

క॥ త్రిగుణాత్మకమగు తెరచే। భగవద్రూపంబు గానబడకు

దన్ జేయఁగఁబూనిన మోహునిజంపఁగ నితరులవశమె శత్రుబ
లవిధ్వంసీ॥ క॥ లంబాలకత్రై నిజనయ, నాంబువులంగములఁ ద
డుపనయంబును మోహాంబుజముఖులేత్తురు భువనంబుల శౌ
శౌర్యలక్ష్మి నాట్యమొనర్పఁగఁ జ॥ అనినవివేకుఁడిట్లనియెనచ్యు
తశక్తిబలంబునన్నభంబున విహరించుదారలిలపూను జరస్థి
రభారముర్వికిఁ వనధులు మహాంతమైనకు వారిరిఁగాఁగలకార్య
ముల్ తమంతనెజరుగుఁ దదన్యులు స్వతంత్రులుగారనినమ్మ
నెమ్మనెఁ॥ గీ॥ అస్వతంత్రుడనైన నన్ననఘనీవు మోహాము
ఖ్యుల రణములో సాహసమున సంహరించితివనుచును సన్ను
తింపఁదగునె సకలంబు విధివశంబగుట దెలసి॥ మ॥ తమభారంబు
ముఁగంకుపైనిడి తపోధ్యానాది సత్కర్మముల్ కమనీయస్థి
తి జేయువారలకు వేట్కఁ గోరికల్ శ్రీరమా రమణుండి
చ్చునటంచు వేదములు శాస్త్రంబుల్ పురాణంబులాగమ
ముల్ దెల్పును దన్గురూక్తులు విలంఘ్యంబుల్ బుధశ్రేణికిఁ॥
క॥ విలసద్భవ సంరక్షణములకున్ గారణముఁ పరమపు
రుషుండు తదన్యులదద్విభుండుఁ ద్రిప్పను విలుకాడస్త్రముఁ ద్రి
ప్పువిధము వత్సా॥ క॥ నీవినయవచనమహిమ భావింపభవ
త్రపతాపవటిమకుఁ దుల్యంబై వినుతికెక్కు జగమున దైవబ
లోపేతుడవుగదా నీవరయఁ॥ చ॥ సమరమునందు దానవని
శాతశరవ్రణ మార్గనిర్గళత్సముచిత రక్తనిర్ఝరవితాన
విరాజిత మోహదేహశైలము దివిజాముకోల్ భుజబలంబున
వార్ధి మథించువేళ ధాతునిభ్రమిత మందరాచలగతిన్ వహి
యించెను విభ్రమించుచున్॥ గీ॥ అస్త్రనుంబున నీవు మోహాది
దుర్జయులను నిర్జించి యది దైవయోగమనుచు నిలను

సీనవృత్తి వహింపదగును. కట్టుకొనవలె వేదాంతపట్టమనఘ!

శా॥ శ్రేయోమార్గము కంటకంబగుచు నీ చేతన్ బ్రకా
శించె విద్యాయోగంబున మోహముఖ్యుల ననాయాసంబు
నన్ దేహముల్ వాయంజేసితి విప్ర హాగిమశిఖా పట్టాభిషేక
క్రియల్ సేయంబూనితి నీకు నీభటులు నాశీరంబునన్ వేడుకన్

క॥ అనినవివేకుడు వ్యవసాయునితో నిట్లనె సమాధియో
గ్యత బుధేషుండనఘా చెందకయుండను జనునె యభిషిక్త
స్థయ సచివులకెల్లన్ ॥ చ॥ కలుషసముద్భవప్రకృతి కర్మన్ వి
జృంభితమై నిజేంద్రియాశ్వాంతరధానసానుగుణ సాధకమై వి
షయాల్పసౌఖ్య చంచలదశజూపుమాయను విశాలమనీష జ
యించి మానిమంజులగతి మాటిమాటికిని జూచున పేట్కు
ను మోక్షమార్గముల్ ॥ గీ॥ కఠినమైనాచేత మోక్షమార్గం
బు చూడ బడియెనిప్పుడు సాధింపబడినమాత్రమునను సిద్ధింప
నేరదు పురుషునకును దక్ష్యమైనట్టి బ్రహ్మసందర్శనంబు॥

గీ॥ కర్మశృంఖలసహితుడై కష్టదశను బాధపడు జీవుడె
ట్లు విభ్రాజమానమగుదు రాగోహపర మవిద్యాపదంబు నం
దు నాలంబనములేక యధివసించు ॥ చ॥ ధరనవలంబహీనుడగు
దైవమస్పృశ్యతబూనుగాక బంధురతరసత్వవిస్ఫురిత తోడవి
జృంభిత సావలంబనస్మరణముచేత జిత్తము ప్రసన్నమతిన్ గ
డుస్పృశ్యమైతగును హాతికని నాకు భేదమరయంగను లేదనవ
చ్చునతర్తిన్ ॥ క॥ తనుమిథ్యాపురుషుకు బురుషుండని వేదాంతము
లు వలుక నతడసేసంచును దత్త్వరక్షుడు వచియించిన వైరు
ధ్యంబుగలదె సిద్ధాంతగతిన్ ॥ వ॥ అనినవ్యవసాయుండిట్లనియె
దేవా చిత్తంబున నిప్పటికిని సంశయించం బనిలేదు పురుషుం

ఉ స్వశరీరంబునందాత్మబుద్ధి బరిత్యజించి నిజాత్మయందు బర
శరీరత్వబుద్ధిం బ్రవర్తించుననిన విశేషంబెట్లనినను! తత్వజ్ఞా
నంబు పరిశుద్ధంబై దురితారంభంబు నణంచుచున్నది! మనో
నైర్మల్యంబింద్రియ జయంబు గావించుచున్నది మనశ్చాప
ల్యంబు పలాయమానంబైనను! బ్రతిదిన ప్రవర్ధమానంబగు
సమాధి భస్మచ్ఛన్న వైశ్వానరకల్పంబై దూషణ భూషణ తి
రస్కారాది వాతోద్ధతంబై పరగు ప్రాకృత సంస్కార బు
ద్ధిం చలింపంజేయును గ్రమక్రమ పరిపక్వ కర్మసంస్కారంబుల
వలన నిరుధ్యమాన చిత్తంబై వివశత్వంబు వహించి వ్యాపా
రాంతర విహీనుండయ్యును బ్రధానభూతుండైన పరమేష్ఠియై
నను బహిర్విషయానంద స్మరణంబు గావించు! వినుమట్లైన
ను స్వతంత్రానుగ్రహ దత్తహస్తుండనగు నేనప్పురుషు నుద్ధరిం
చెదనని తలంచితిని నేనుదలంచిన కార్యంబు ఫలితంబుగానే
రదు వినుము సంస్కార సమయంబున ఫలనంబైనను గ్రమ్మర
స ఘటనంబు గావించెద నంతస్సాగౌరవ సమేతంబయ్యె
ను బహుజన్మార్జిత పాపపుంజంబులవలన నల్పంబుగాగాన
వచ్చు పరమాత్మధ్యానంబు బహిర్విషయారణ్యంబుల గ్రీడిం
చు చిత్తంబున నెట్లు నిరోధించునోయని తోచుచున్నయది
యనిమఱియు నిట్లనియె!! మ || అనఘంబై లఘువృత్తి భాసిలు
హరిధ్యానంబు చాంచల్యవర్తన బాహ్యస్థలులం జరించెడు
మనోధర్మంబులన్నిల్పజాలునె శైలంబుల గ్రీడజేయు కరులం
లూతాగుణశ్రేణి చేతనుబంధింపగ శక్యమే యనుచు జం
తంబెందుమర్త్యనెమ్మదిక్ ||క||అనిన వ్యవసాయుండిట్లని మెంబ్ర
హ్మ్యాహ్లాదితాత్ముడు లసి! మనమున సంకల్పించిన! పనులిటు

మీఁదటను సఫలపద్ధతిజరుగుౘ॥గీ॥ సకలసంశయములు శాం
తింపజేయుచు। వివిధశాస్త్రమహిమ సమములను గడ। దనరునీ
మనిషమ్మైన సమాగత। సౌఖ్యములమలను జలితయగునె
॥క॥ అనినవివేకుండిల్లనె। ననఘా సిద్ధించుగార్యమనునుమౘ మ
దివో।చిః నేమికార్య శేషంబనుమాఁనొప్పదము బుధలెయ్యె
డునుస్మ్రిక॥ కామక్రోధాములు సంగ్రామంబునబడిన నేమిప్రబ
లతరావి।ద్యామృత సంజీవని విద్యామహిమ నశింపవలెగదా
సేనాని॥వ॥ అనిన వ్యవసాయుండిల్లనిట్లు భవిష్యద్యాబలంబు
న నవిద్యాశయించు దురితపసంబు నిర్మూలంబుగాక వఫౘ
మానంబగుచున్న నవిద్యానశింపదని చింతింపకు భవద్విద్యా
యోగంబు కల్పవృక్షచందంబున నశియింపజేయు। ప్రజలవిద్యా
సంపన్నులౌదురు నీచేతనవలంబింపంబడిన పురుషుండు చెత్కా
రంబు కాలకూటంబనుమను। దపించులు మాంసపిండంబుల
నుచు। దేహబంధవ్వ లురగంబులనుచు దలంచి తత్తదను
రాగంబులు పరిత్యజించుచున భారంబు స్థైనంబు చింతిప్ప నిష్ఠుం
డునిలిపి సర్వసంగపరిత్యాగంబుగావించి భగవద్యాన్యాహ
వ శ్రుతిస్మృతి మార్గంబుల నటియించుచు మోక్షవ
ర్యంతంబు శరీరమాత్రధారియై యుండునని మఱియు నిట్లని
యె॥వ॥ అనఘ మనిషుడై సముచితాశ్రమ కర్మములాచరిం
పుమౘ। వంధుతాభినాథ పదవారిరుహాదర్శన జేయుచుౘ
విరక్తిని వహియించి మోదములు ఖేదములాత్మను జెందకుం
డ సుజ్జనుడగువాఁడు మోక్షగతి సంతతమున్ బరికించు శేము
షీ॥చ॥ అవనిభవద్ధ్రాశ పుసమాధిని జేసుకు విష్ణుపాదప
ల్లవయు।భక్తిజాహ్నవి కళాసుధిశేఖర ధార్యమూర్తియై। భ

వశీకృదగ్ధదేహ పరిపాకమై ఘనతీక్ష్ణవైరాగ్యమై। ప్రవర
మహాప్రత్యాగి యయి శాంతసంస్తవనీయ కీర్తియై।

చ॥ తనువుపయింబుగుప్ప హాసితంబు స్వభోగములందు గో
పము స్వని పనులందుభీతి బహుబాంధవులయందును గర్వనిష్ణ
మంటనుపమితార్తి నిస్పృహ ఫలాగమమందు సముత్సవం
బు శోభనసంగతియందు ప్రీతిహానిపై నిమశాంతుడు విష్ణుభక్తి వే

॥ వ ॥ అవశిష్టసంస్కారంబులకు విఘ్నంబులు సంభవించునో
యని చింతింపందగదు। పటుతరదృఢ ప్రత్యాహారక్రియా బ
లంబున బాల్యకౌమార యౌవనాద్యవస్థాన్వితంబై శాస్త్రీ
మాగం పరిష్కృతమై పరగుశబ్దాదివిషయవాసన నశించునని మ
రియునిట్లనిరి॥ మ॥ హరితత్త్వామృతపాన సౌఖ్యహారణా
ధ్యహాస్తిష్ఠపరిదేతర మంత్రంబులు మానిమాధవపురద్వా
రస్ఫురద్బంధురాగరసంభేదరవప్రతిధ్వనిసిభవిద్యున్నమం
తోత్సవ స్ఫురణాధైర్యసమేతుడై పురుషుడేపొందుచుండి
చుంజాము॥ గీ॥ అనిసవ్యవసాయుతోడ నిట్లనెవివేకుడంస్వ
తంబులు నీవల్కినైననేమి। పురుషుడకలంకుడై ముక్తిబొందు
దాక। నిశ్చలానందమాత్మలో నిలువదనఘ॥ గీ॥ పుణ్యము
లుసేయుచును పాపములు పరిత్యజింపుచును నిష్కళంకుడై
జీవుడెలమి। నొందుపర్యంతమును మదియందుజపల। వృత్తి వ
సియించు నొరంగించువిశదగతిని॥ ఉ॥ కామముడించి క్రోధగ
తి ఖండనజేసిమనంబు ననఘన। ప్రేమదొలంగజేసియురిరీతిని బం
ధువులంద్యజించి నిష్కాములగూడి మాధవవశంకరుడై నిత
సంస్కృతవ్యథోత్కారిమ సమగ్రిహేతువగు కాయమున్నైకొ
నుయోగి శాంతుడై॥ మ॥ అనసందద్వ్యవసాయుడిట్లనె వి

వేకా స్వప్నబోధోపమేశన తుల్యంబగు భోగమోక్షయుగ
ళోల్లాసాంతరాళంబులన్ । మనుజుల్ శేషదినంబులాత్మకృతక
ర్మస్ఫూర్తిన్ వర్తింతురీశునియంకృతి నిప్పి సత్క్రియము
ముక్తాప్తిం శోభిల్లుచున్ ॥ శా ॥ ఈషన్మ్నానమనోరథుండ
వగుచీనేలా విచారింతువే। భాసల్ నానుము మోహముఖ్యాం
ను దర్పంబొప్పగా జంపినిన్ దోర్దర్పస్ఫూర్తిన్ జరింపుమున్ మి
గులన్ రంకోళింపగా వచ్చునే। శేషాల్పాల్పమనోరథార్థము
లకు త్సేకంబు వర్జింపుచున్ ॥ చ ॥ అనిన వివేకుడిట్లనియె నై
హిక ర్మవిదేశికంబులై । యనఘ విముక్తిదేశికములై తర్కశా
సక కశ్యపాదిసజ్జన ప్రముభాషితంబులను సంస్మృతి యోగము
రీతి గన్పడున్ । గొనకొని తత్ప్రశాంతికి ముకుందభిషగ్వరు నా
శ్రయించెదన్ ॥ చ ॥ జననమృతి క్రియాసరణి సంచరణంబొ
నరించు జీవునిన్ । వినుతపదంబునన్ నిలుపు నీక్ష నిరీక్షణసేయున
త్కృపావననిధియైన మాధవుడు వావిరి దత్సమయంబునందు జి
జ్ఞాసునకు గన్గజేయు బెలుచన్ భవబంధవిమోచన క్రియల్
॥ వ ॥ వినుమత్యాసన్నంబగు వైభవంబున బురుషుని సం
తోషంబు వహింపంజేయవలయునను నెడ సమీపవర్తులకు
గర్ణరసాయనంబుగా గలహంసరవంబుల దిరస్కరించు చ
రణకిసలయమంజీర ధ్వనులతో దలోదరి యగుసుమతి సను
దెంచి నేపథ్యాగ్రభాగంబున నిలిచి నెచ్చెలిం జూచి యిట్లనియె
మోహాదుల ననాయాసంబున జయించి విజయలక్ష్మీసమేతుం
డై విస్సల్లు వివేకుని వీక్షింపవలయుననిన నచ్చేటికయిట్లు కా
వింపందగుననిన మందయానంబున వివేకుని చెంతకుం జను నెడ
వివేకుండు వ్యవసాయునితో నిట్లనియె యోగసిద్ధివలన బురుష

ని బరమానందసుఖంబునందు నిలుపందలంచుచున్నయస్మదా
దులకు మంగళకరంబైన శకునంబు చందంబున సుమతి యే
తెంచెంగనుంగొనుమని య సతండు వివేకవిజయకీర్తనలు సే
యుచు గానంబునప్సరలు గావింపుగానంబు వినుచు జేటి
కానపేతయైచనుదెంచు సుమతింగనుంగొనినె దదనంతరం
బ సమీపంబునకేతెంచిన సుమతింగనుంగొని వివేకుండిట్ల
నియెయ్యెగీ॥ నీసహాయమునను నిఖిలశత్రువులను। సంగరమున
జంపి జయముగంటి గమలగంధి యింక గాగల కార్యంబు ల
క్షణము సిద్ధమగుచునున్న॥క॥ విలయస్థితి జనములకు। గ
లకంటివినుము ముఖ్యకారణమగుచుం। జెలగుపర మేశ్వరునిశ్క
వ। వలనన్ సకలంబుజరగు వసుమతిలోనన్॥ మ॥ హరిశాఖే
య నిహామ్య శేషముఖ పర్యాదన్ జగంబంగనై। పరగం
దజ్జగమున్నస్థితి లయోపాయంబులెల్లం దదీశ్వరలీలం బురు
షుండు వేదుకను విశ్వంబీశ్వరాంగంబుగా। బరిభావింపవలెంజు
మీ నిగమస్ఫూర్త్యాదివ్యదన్యప్రలక్షణవ॥ అనిన వివేకునితో వ్య
వసాయుండిట్లనియె నీవాక్యంబులు సత్యంబులైనను బురుషుం
డు సమాధిసంపన్నుండగువాడు మును సమాధి రహితంబైన
గమనాగమన విచ్ఛేదంబు గానేరడు కర్మాంబు సంభవింప
దట్లగుట మహాస్వప్నంబును దెలిసిన ననుసరింపవలయు। నను నె
డ గగనంబున నఖండచంద్రోదయంబు తెరంగున నొక్క తే
జంబు గనంబడిన వివేకుండిట్లనియె। నతకీలాలోద్భూతంబై యు
విజిత కారణంబై క్షీరపారావార పూరప్రవాహ ధవళంబై
ధవళీకృత దశదిగంతరాళంబై యపూర్వస్ఫురితంబై యింద్ర
జాలంబుతెరంగున। నొక్క తేజంబు గానంబడు నిదినారదము

హా మునితేజంబు గాదుగదా యని నిరీక్షించు సమయంబున॥
గీ॥ వంశనాళాంచదధరప్రవాళుమస్త।మౌంగకలితమయూ
ర పింఛాన్వితుండు। జలదనిభమూర్తి కృష్ణుండు సంతతంబు।
మానసములను నెల్ల బ్రహ్మైకమానసగాత॥ గీ॥ అనుచు సంగీతము
సరించు వనజనాభు। పాదపంకేరుహాంకిత భావ్యుడైన। నారదు
నికంఠరవము కర్ణములు సోక। దనవిభునితోడ సుమతి యి
ట్లనుచు బలికె॥ గీ॥ మీరు నారదమునితో సమీపహితముగ। వ
రసవేదాంత వాక్యప్రసంగములను। సంతసింపుడటంచును సు
ఖులతోడ। శాంతరసము గ్లానింప నిష్క్రాంతయయ్యె॥ వ॥ తద
నంతరంబ వివేకుచెంతకు నారదుండేతెంచి సంభావితుండై
సమీప వర్తులతో నిట్లనియె। ననాదిసంసార సాగర నిర్మ
గ్నుండగు పురుషుని నాధ్యాత్మిక విజ్ఞాన యానపాత్రంబున నిలి
పి బోధపాషండాది జలజంతుభయంబు దొలంగించి సమాధి
పారంబెక్కించి బ్రహ్మానందంబొసంగుటకు మిక్కుటంబుగా నీ
వివేకుండు ప్రయత్నంబొనరింపుచున్నవాడు కామాద్యంతశ్శత్రు
వుల జయించి విషమమార్గంబులు పరిత్యజించి సుమతిసమేతుం
డై సాత్త్వికప్రధానంబైన నిజస్వరూపంబున మహాత్ముండగుని
ర్వివేకుండు పురుషునకు మోక్షకారణంబుల కుచితంబులగు
ప్రవృత్తులుత్పన్నింపంజేయునని మఱియు నిట్లనియె॥ మ॥ సుమతి
స్ఫూర్తి నవహించి ద్వంద్వగతి సంక్షోభింపగా జేసి దోషము
లడంచి యయత్నలబ్ధరతుండై సారంబు భృంగంబు చంద
మునం గ్రోలుచు సంగముల్ విడిచి నిత్యంబీశ్వరధ్యాన మా
ర్గమునన్ సంయమి సంచరింపుచు సముత్కర్షం జెలంగు
ఛమీ॥ చ॥ అనిన వివేకుడిట్లనియె నమ్మునితో సురదైత్య వ

దనీ యునివినుబూజ జేసివిభ ప్రాన్నతిజెందితి ధాత్రినైవశా। క్రిని
నశియించినట్టి బహుకిల్బిషయూస్త్రల మోహముఖ్యాలం। దుని
మె వివేకుడంచు విబుధుల్ నుతియించెదర౯ బ్రవ్వు కొన్యోధుల౯॥
అనిన నారదుం డిట్లనియె॥ మ॥ జితమోహ ప్రముఖుండవైపర
గు నీచేతన్ గలిస్ఫూర్తిగాని। గతమయ్యెన్ విలసన్మనోరథు
డవై కన్పట్టుచున్నట్టిని। పతిమోదంబున జీవన్మోక్షరతి సౌ
ఖ్యాబ్ధిన్ వడిన్ నిల్పిని। జితవోషుల్ నుతియింతు రుత్తమజ
నక్షేత్రంబులన్ నిత్యమున్॥ చ॥ జయరమ యుష్మదీయ విలస
ద్భుజ శృంగములన్ నటింపుమున్। నియతి వహించె దాని తరు
